Vol. IV

No. 5

25th March, 1981.
(Wednesday)
Chaitra 1903 S.E.

THE ANDHRA PRADESH
Legislative Assembly Debates
OFFICIAL REPORT

CONTENTS

PAGES.

Oral Answers to Questions. .. 469

Short Notice Questions and Answers. .. 494

Matter Under Rule 329 :

re: Implementation of the agreement between the Beedi Workers and Employers. .. 503

Calling Attention to Matters of Urgent Public Importance:

re: (1) Demolition of T.T.D. Travellors' Bunglow at Tirumala.. 504

re: (2) Smuggling of cheaper variety cloth meant for Girijans... 506

Papers Laid on the Table. .. 507

Papers Placed on the Table. .. 510

Announcement:

re: Messages from the Chairman, Legislative Council. .. 513

Business of the House. .. 514

[Contd. on 3rd Cover.

PRINTED BY THE DIRECTOR OF PRINTING GOVERNMENT OF ANDHRA PRADESH
AT THE GOVERNMENT CENTRAL PRESS HYDERABAD
1985

THE

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

OFFICIAL REPORT

Twenty-Second Day of the Eighth Session of the Andhra Pradesh Legislative Assembly

---

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Wednesday, the 25th March, 1981.

The House met at Half-past Eight of the Clock.

(Mr. Speaker in the Chair)

ORAL ANSWERS TO QUESTIONS

Filling of the Vacant Posts of Staff Nurses in Telangana Region

233—

*8027-(I)-Q—Sri B. Sitaramaiah (Shujatnagar):— Will the Minister for Health and Medical be pleased to state:

(a) whether it is a fact that (300) three hundred posts of staff nurses are vacant in Telangana region;

(b) if so, the reasons therefor?

(c) since how long the said posts are vacant;

(d) whether there are any proposals from the Medical Directorate in this regard; and

(e) if so, the action taken thereon?

వైద్య ఆరోగ్య శాఖా మంత్రి (శ్రీ) ఎ. మదనమోహన్ :—

(ఎ) అవునండీ.

(బి) తెలంగాణా ప్రాంతంలో అర్హురాలైన అభ్యర్థుల కొరతయే ఇందుకు కారణం.

(సి) 5 సంవత్సరాలనండీ.

(డి) అవునండీ.

(ఇ) మిగిలు బ్యుడ్జెట్ నుంచి [illegible] తీసుకొడానికి వైద్యవిధాన శాఖ డైరెక్టరుకు అనుమతి ఇవ్వడం జరిగింది.

శ్రీ బి. శీతారామయ్య :— ఆ అనుమతి ఉత్తర్వులు ఎంతకాలంలో అమలు చేస్తారు ?

శ్రీ ఎ. మదన్ మోహన్ :— ఇది సిక్స్ పాయింటు ఫార్ములా క్రింద వచ్చిన ఇబ్బంది. మీకు తెలుసు. 371 డి క్రింద సెంట్రల్ గవర్నమెంటు వ్యవహారం ఇది. స్టేట్ గవర్నమెంటుకు పూర్తి వ్యవహారం లేదు మేము లా డిపార్టుమెంటు నుంచి ఎగ్జామిన్ చేయించి సెంపరరీగా వేకెన్సీలు ఫిలప్‌చేసి క్రమేణా క్వాలిఫైడ్ నర్సులు రాగానే వీరు అటు పోయేట్లు మేము ప్రయత్నం చేస్తున్నాము. గవర్నమెంటు ఆఫ్ ఇండియాతో సంప్రదింపులు చేస్తున్నాము

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల) :— తెలంగాణా పాంతంలో నర్సుల కొరతనింగుకు ప్రత్యేకమైన ఏర్పాట్లుచేసి అవి భర్తీ చేయడానికి పయత్నం చేస్తున్నారా ?

శ్రీ ఎ. మదన్ మోహన్ :— ఇది 1977-78 లో వచ్చిన పరిస్థితి, ఫేజ్డ్ పోగ్రాంగా ఫైనాన్సియల్ పరిస్థితినిబట్టి పెంచుతూ ఉన్నాము. 50 వేకెన్సీలు ఉంచే కరిమేణా 1980 వచ్చేప్పటికి 125 కు పెంచాము. ఈ విధంగా పెంచి ఈ క్వాలిఫైడ్ నర్సులు ఉంచే భర్తీ చేయడానికి నిశ్చయించాము

శ్రీ ఎన్. వి. సుబ్బారెడ్డి :— ఒక్క తెలంగాణాలోనే వేకెన్సీలు ఉన్నాయా ఆంధ్రా పాంతంలో లేవా ? అక్కడివారిని ఇక్కడ వేయడం వల్ల పనిచేస్తున్నారు. ఆంధ్రా పాంతంలో ఉన్న వెకెన్సీలు కూడా భర్తీ చేస్తారా ?

శ్రీ ఎ మదన్ మోహన్ :— అప్పుడు సెంపరరీ వెకెన్సీలు ఉంచే అక్కడి నుంచి తీసుకొని వచ్చిన తరువాత ఆంధ్రా పాంతంలో వెకెన్సీలు వచ్చాయి వీరిని అక్కడికి వెళ్లమంచే రెసిస్టు చేస్తున్నారు. మాకు అడ్మినిస్ట్రేషన్ డిఫికల్టీ ఉంది.

శ్రీ వి. రంగారావు (బందరు) :— ఈ నర్సులు లేక పోవడం వల్ల వైద్య సౌకర్యంలో చాలా అసౌకర్యం కలుగుతున్నది. ఆంధ్రా పాంతంలో కొరియినింగు అయినవారు ఖాళీగా ఉన్నారు. వారిని అబ్జార్బ్ చేస్తారా ?

శ్రీ ఎ మదన్ మోహన్ :— అక్కడ వేకెన్సీలు వచ్చాయి. ఇక్కడ సెంపరరీగా ఉన్న వారిని అక్కడికి మేము ట్రాన్సఫర్ చేయడం జరిగింది. వారు పోవడానికి అయిష్టత చూపిస్తున్నారు వారిని అక్కడికి పంపించడానికి ప్రయత్నం చేస్తాము వీరు అక్కడికి పోతే అక్కడ వేకెన్సీలు ఉండవు

Loans under D.P A.P. Scheme for Milch Cattle

234—

*7831 Q - Sri M Jayaramulu (Wanaparty) .—Will the Minister for Animal Husbandry be pleased to state:

(a) whether it is a fact that the Government are providing loans to the public through Nationalised Banks under D.P.A.P. scheme of milch cattle';

(b) whether it is also a fact that the Government are paying them (at the rate of) only Rs. 1-30 per litre of milk; and

(c) whether the Government considers the said rate to be remunerative to the producer?

పశు సంవర్ధక శాఖా మంత్రి (శ్రీ బి. రాందేవ్):—

(ఎ) అనావృష్టి ప్రాంతాల కార్యక్రమం క్రింద పాడి పశువులు పొందిన సన్నకారు రైతులు, చేవ రైతులు, వ్యవసాయ కూలీలు, గ్రామీణ చేతివృత్తివారు, వ్యవసాయేతర కూలీలకుజాతీయం చేసిన బ్యాంకులు, సహకార బ్యాంకులు ఇచ్చిన రుణాలకు గాను ప్రభుత్వం సబ్సిడీ ఇస్తున్నది.

(బి) లేదండీ. ప్రభుత్వం ఉత్పత్తిదారుల నుండి పాలను నేరుగా కొనుగోలు చేయదు. ఉత్పత్తిదారులు, తమకు సరఫరాచేసే పాల నాణ్యతను బట్టి పాడి పరిశ్రమాభివృద్ధి సంస్థ వారికి సగటున గేదెపాలకు గాను లీటరు ఒక్కంటికి రూ 1.65 నుండి 1.70 వంతునను, అవుపాలకు లీటరు ఒక్కంటికి రూ. 1 50 నుండి 1.55 వంతునను చెల్లిస్తున్నది.

(సి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ ఎం. జయరాములు.— ఈనాడు పాడిపరిశ్రమ వివరీతంగా పెరిగింది పాల ఉత్పత్తిదారులకు గిట్టుబాటు ధర రావడం లేదు. మీరు ఇచ్చే చాలా రేటు కూడా వివరీతంగా పెరిగింది. కాబట్టి ఆ చాలా రేటులో సబ్సిడి ఇస్తే బాగుంటుంది. అట్లాగ ఇస్తారా?

శ్రీ బి. రాందేవ్ :— చాలాకు కిలోకు 10 పైసలు సబ్సిడి ఇస్తున్నాము. డార్జిలింగ్ ఏరియాలో కిలోకు 35 పైసలు సబ్సిడి ఇస్తున్నాము. పాల ధర విషయం గురించి నేను డిమాండు డిస్కషనులో సమాధానం చెబుతూ చెప్పాను. ఆ రేట్ను 2, 3 రోజులలో రివైజు చేసి ఎనౌన్సు చేస్తాము

శ్రీ డి. చిన్నమల్లయ్య (ఇందుర్తి) :— కృష్ణా జిల్లాలో ముంబడుగు స్కీములో లీటరు పాలు 1.5 పైసలకు తీసుకొంటున్న మాట వాస్తవమా? దాని మీద ఎటువంటి చర్య తీసుకొంటారు.

శ్రీ బి. రాందేవ్:— ఈ విషయం ఇప్పుడే నా దృష్టికి వచ్చింది. దాని మీద ఎంక్వయిరి చేసి చర్య తీసుకుంటాను?.

శ్రీ ఎం. విజయరామరాజు (నాగూరు) :— మంత్రి గారు 170 పైసల చొప్పున కొంటున్నారని చెప్పారు. అది వాస్తవం కాదు. 130పైసలు చొప్పున కొంటున్నారు. కావాలని అంటే ఇప్పుడే వారికి వ్రాతమూలకంగా ఇస్తాను. వారు 1—80 పైసలకు కొని 2—50 పైసలకు అమ్ముతున్నారు అదికూడ వెన్న తీసిన

పాలు. ఈ ఒక్క కార్పొరేషను వారే కాదు ప్రైవేటు కార్పొరేషనువారు కూడా ఉత్పత్తి దార్లను ఎక్స్‌ప్లాయిట్ చేస్తున్నారు ఆ ఉత్పత్తిదార్లకు గిట్టుబాటు ధర ఇస్తారా లేదా?

శ్రీ బి. రాందేవ్:— ఫ్యాట్ బట్టి ఇస్తారు. దానికి ఒక లిస్టు కూడా ఉంది. సీజను బట్టి కూడా ఉంటుంది.

మిస్టర్ స్పీకర్:— మినిమం రేటు 1-65 పైసలు చెప్పారు. దానిలో ఎంత ఫ్యాటు ఉంటుంది.

శ్రీ బి. రాందేవ్ :— 6% ఉంటుంది. 5% ఉంటే రేటు తగ్గుతుంది. అది దృష్టిలో ఉంచుకొని ఆలోచన చేస్తున్నాము. మేము రేట్సు రివైజుచేయ బోతున్నాము.

శ్రీ పి. సుబ్బయ్య (మార్కాపూర్):— 5.5% ఫ్యాట్ ఉంటే 2-30 పైసలు ఇమ్మని పాల ఉత్పత్తి దారులు ప్రభుత్వాన్ని కోరారా?

శ్రీ బి. రాందేవ్:— కోరారు.

శ్రీ పి సుబ్బయ్య:—5%ఫ్యాటు ఉంటే 1-65 పైసలు ఇస్తున్నారనిచెప్పారు. కంజ్యూమర్ దగ్గర 2-50 పైసలు వసూలు చేస్తున్నారు. ప్రభుత్వం కంజ్యూమరుకు ఎందుకు తగ్గించి ఇవ్వకూడదు.

శ్రీ బి. రాందేవ్:- 2-50పైసలకు ఇస్తున్నాము. 20 పైసలు పాలథిన్ బ్యాగ్ కాస్టు. కాటిల్సులో పాలు ఇస్తూ ఉంటే అడల్టేషను జరుగుతున్నదని అనడం వల్ల ఇప్పుడు ఈ పాలథిన్ బ్యాగ్సులో ఇస్తున్నాము.

శ్రీ వి. శోభనాద్రీశ్వర రావు (ఉయ్యూరు) :—మహారాష్ట్రలో పాల ఉత్పత్తిదార్లకు అక్కడ ప్రభుత్వంకాని ఆ కార్పొరేషను కాని 2-20పైసలు చొప్పున ఇవ్వగలుగుతున్నది. ఆ విధంగా మనం ఎందుకు ఇవ్వలేకపోతున్నాము? ఇక్కడ కూడ ఆ రేటు ఇవ్వడానికి ప్రయత్నం చేస్తారా ?

8.40 a. m.

శ్రీ బి. రాందేవ్:— మహారాష్ట్రలో గవర్నమెంటు సబ్సిడీ ఇస్తోంది. అది ఆలోచిస్తాము.

Purchasing of Old Text-Books by Social Welfare Department from Private Publishers

235—

*8024- Q—Sri M. Omkar (Narasampet), Smt. Mallu Swarajyam (Thungathurthy), Smt. G. Dhana Suryavathi (Nidumolu) and Sri M. Yerraiah Reddy (Bhadrachalam):—Will the Minister for Social Welfar and Harijan Welfare be pleased to state:

(a) whether it is a fact that the Social Welfare Department had supplied the old text books of 1st and 2nd classes to all SC, St and BC students in the State during 1979-80 academic year thought

the Government had changed the syllabus and Government printed new books for that year;

(b) if so, the reasons therefor;

(c) whether it is a fact that the said old text books with Rs. 54 lakhs purchased by the Social Welfare Department from the private publishers; and

(d) the action taken against the persons responsible?

సాంఘిక సంక్షేమశాఖ మంత్రి (శ్రీ కె, రంగారావు):—

(ఎ) లేదండీ,

(బి) ఈ ప్రశ్న ఉత్పన్నంకాదు,

(సి) లేదండి,

(డి) ఈ ప్రశ్న ఉత్పన్నంకాదు,

శ్రీ ఎం. ఓంకార్:— నేను సిన్న మొన్న చూపించింది 80–81 సంత్సరానిది. ఈ ప్రశ్న 79–80 సంవత్సరానిది. ఆ పుస్తకాలు కూడా నా దగ్గర ఉన్నాయి. నేను ఆ పుస్తకాలు ఇప్పటికి ప్రొడ్యూస్‌ను చేస్తాను. ఏ ప్రయివేటు యజమానుల దగ్గర కొన్నారో ఆ కంపెనీల పేరు కూడా ఇస్తాము. ఎంక్వయిరీ జరుపుతారా?

శ్రీ కె. రంగారావు:— స్పెసిఫిక్‌గా నాకు ఇచ్చినట్లయితే తప్పకుండా ఎంక్వయిరీ జరుపుతాను.

Supply of Kerosene to the Needy Public at the Price Fixed by Govt.

236—

* 8037 Q.—Sri M. Venkaiah Naidu (Udayagiri) :—Will the Minister for Labour and Civil Supplies be pleased to state ;

(a) whether Government are aware that blackmarketing has increased due to acute scarcity of kerosene in the state ;

(b) the retail price of kerosene per litre fixed by the Government ; and

(c) the steps taken to supply Kerosene to the needy public at the price fixed by the Government ?

కార్మిక, పౌర సరఫరాల శాఖల మంత్రి (శ్రీ జి. వెంకటస్వామి):—

(ఎ) లేదండీ, వాస్తవం కిరసనాయిలు కొరత లేదు.

(బి) జంటనగరాలకు కిరోసిన్ లీటరుకు రూ. 1.68 ల చొప్పున చిల్లర ధర నిర్ణయించబడింది. జిల్లాల్లో కలెక్టరు చిల్లర ధర నిర్ణయిస్తారు. టోకు

అమ్మకం డిపోకు, చిల్లర డిపోకు మధ్యగల దూరం ఆధారంగా ఒక ప్రదేశానికి మరో ప్రదేశానికి ధరలో తేడా వుంటుంది.

(సి) నామినేటు చేసిన చిల్లర వర్తకులు లేనిచోట్ల ప్రత్యేకించి, గ్రామీణ ప్రాంతాల్లో నామినేటు చేసిన చిల్లర వర్తకుల్ని నియమించ వలసిందని కలెక్టర్లం దరికీ ఆదేశాలు జారీ చేయబడ్డాయి. అంతేగాకుండా, జిల్లాకు కేటాయించిన నిల్వల నన్నింటినీ టోకు వర్తకులు తీసుకుపోయేలాగున, వారి నుండి నామినేటు చేసిన చిల్లర వర్తకులు కేటాయింపు తేదీ నుండి ఏడు రోజుల్లోగా నిల్వలను తీసుకు పోయేలాగున చూడవలసిందని కూడ కలెక్టర్లకు ఆదేశాలు పంపడం జరిగింది. పెట్రోలు ఉత్పత్తుల దొంగవ్యాపారం, దొంగ నిల్వ చేయడం వంటి వాటికి పాల్పడ్డ వర్తకుల మీద చర్య తీసుకోవడం జరుగుతున్నది.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :— ప్రశ్న వేసినప్పుడు ఈ వేళ అనికాదు. రాష్ట్రంలో జనరల్‌గా వచ్చే విషయాన్ని గురించి ప్రశ్న వేస్తాము. ఈ ఒక్క సంవత్సరంలోనే 45 సార్లు స్కేర్‌సిటి వచ్చింది. సకమంగా అందరికీ చేరడం కోసం మీరు తీసుకున్న చర్య ఏమిటి ? మీ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ ఏమిటి?

శ్రీ జి. వెంకటస్వామి :— ఈ టోకు ధరల వ్యాపారస్తులకు ఇండియన్ ఆయిలు కార్పోరేషను ఖాయము చేస్తుంది మేము చేయము అదే ప్రకారంగా మొత్తం హైదరాబాదు సిటిలోపల దాదాపు 25 పంపులసేలు డిపోలు ఉన్నాయి. మొత్తం రాష్ట్రంలో దాదాపు 300 ఉన్నాయి. మన సిటిలో చిల్లర వ్యాపారస్తులు 1200 మంది ఉన్నారు. వెయిరు పర్సియను పాప్పులో కూడా ఇస్తారు ?. జిల్లాకు 350 రిటెయిలు పాప్పు ఉన్నాయి. టోకుగా ఇండియన్ ఆయిల్ కార్పోరేషను నుంచి తీసుకుంటారు. మొత్తం రాష్ట్రానికి 40,000కిలో లీటర్ల అవసరము అయితే గవర్నమెంట్ఆఫ్ ఇండియా 35,000 వరకు ఇస్తున్నది. తక్కువ అయిందని ఎక్కడా లేదు సరిపోతూనే ఉంది. ఆ 10.000 కి. లీ. లకు కూడా ప్రయత్నం చేస్తాము.

శ్రీ శ్రీనివాసరావు(నాగర్‌కర్నూలు):— హోలుసేలు డీలర్సు వారే సేలు చేసుకుంటున్నారు. వారు రిటేలు డీలర్సుకి సరిగా డిస్ట్రిబ్యూట్‌చేసి సరిగా సప్లయిచేసేటట్లు ఆదేశాలు జారీ చేస్తారా ? రెండు మూడు గ్రామాలకు కలిసి ఒక రిటేలు పాపు ఉంటున్నది. అట్లా కాకుండా ప్రతి తాలూకాకు రేషను ఇచ్చినట్లుగా ప్రతిగ్రామానికి సెపరేటుగా రిటేలు కిరోసిన్ డీలరుని ఏర్పాటు చేస్తారా ?

శ్రీ జి. వెంకటస్వామి :— కలెక్టర్లకు ఆదేశాలు ఇచ్చాము. ఎక్కడెక్కడ అవసరముందో అక్కడక్కడ ఇవ్వమని.

శ్రీ కె. వి. ఆర్. ఎస్. పద్మనాభరాజు(ఉత్తరపల్లి):—రూరల్ పరియాస్‌లో కూడా కార్డు సిస్టమ్ ఇంటర్‌డ్యూస్ చేయమని చెప్పడం జరిగింది. ఇప్పటివరకు ఇవ్వడం జరగలేదు అన్ని రూరల్ పరియాస్‌లోను వెంటనే ఇచ్చే ఏర్పాటు చేయమని ఆదేశాలు ఇస్తారా ?

(శ్రీ ఎ [illegible] ము.—అందరికీ ఇచ్చారు. లేవు అన్న ఇన్ఫర్మేషను లేదు. మెబరు-రు ఇచ్చిన ఇన్ఫర్మేషను తీసుకొని తప్పకుండా చర్య తీసుకుంటాము.

(శ్రీ ఎన్. పి వెంకటేశ్వర్ చౌదరి (చిత్తూరు) :— ఒక్కొక్క రిటేలు డీలరుకి 200, 100 లీటర్లు ఇస్తున్నారు. వారికి లీటరుకి 6, 7 పైసలు వస్తుంది. కాని ట్రాన్స్‌పోర్టుకి అంతకన్నా ఎక్కువ అవుతుంది. అందుచేత వారు తీసుకోవడంలేదు. అట్లాకాకుండా పెద్దడీలరుకి ఇది ఇచ్చే ఏర్పాటు చేస్తారా లేకపోతే కమిషను పెంచే వీలు ఉన్నదా?

(శ్రీ జి. వెంకటస్వామి:—కమిషన్ విషయాలలో ఏ డీలరు రిప్రజెంటు చేయలేదు. ఎం ఎల్.ఏ గారు తప్ప ఎటువంటిది ఏమైనా ఉంటే పరిశీలన చేస్తాము. ఎక్కడైతే తక్కువ ఉందో అక్కడ డీలర్సుని ఖాయము చేయాలని ఆదేశము ఇచ్చాము.

(శ్రీ కె. గోవిందరావు (అనకాపల్లి):—ఇట్లా కిరసనాయిలుకి ఒక పద్ధతి పంచదారకు ఇంకో పద్ధతి ఒక తాలూకాకి ఒకపద్ధతి ఇంకోతాలూకాకిఇంకో పద్ధతి కాకుండా ఈ పబ్లిక్ డిస్ట్రిబ్యూషను సిస్టమ్ అన్ని గ్రామాల్లో కూడా కార్డులు ఇచ్చే విధానం చేస్తామని ఏమైనా ఎష్యూరెన్సు ఇస్తారా?

(శ్రీ జి. వెంకటస్వామి:—ఈ విధానాన్ని మార్చాలని ఉద్దేశం ప్రభుత్వానికి ఉంది. మేము ఆపోజిషను మెంబర్సుతో కూడా కన్సల్టు చేసి చేయాలని ఉద్దేశం ఉంది.

(శ్రీ ఎం. వెంకయ్యనాయుడు:—తాలూకా హెడ్ క్వార్టర్సులో హోలు సేలు డీలర్సు లేరు. ఉదాహరణకి ఉదయగిరి తాలూకాలోను, వింజమూరు తాలూకాలలోను లేవు. వారు దూరమునుంచి తెచ్చుకోవలసి వస్తోంది. దీనికి ప్రభుత్వము ఒక విధాన నిర్ణయం తీసుకొని కనీసం ప్రతి సమితి హెడ్ క్వార్టర్సులో కూడా హోలుసేలు డీలరు ఉండేటట్లు సివిల్ సప్లయిస్ కార్పొరేషను చొరవ తీసుకొని ఇండియన్ ఆయిల్ కార్పొరేషనుకి చెప్పి చేస్తుందా?

(శ్రీ జి. వెంకటస్వామి:—మార్చాలన్న ఉద్దేశం ఉంది. తప్పకుండా ప్రయత్నం చేస్తాము.

మిస్టర్ స్పీకర్:—హోలుసేలు డీలర్సును అప్పాయింట్ చేసేది ఇండియన్ అయిల్ కార్పొరేషన్ కదా వారికి చెప్పి అప్పాయింట్ చేయిస్తారా?

(శ్రీ జి. వెంకటస్వామి:— తప్పకుండా.

Construction of Ramalayams in Harijan Colonies

237—

*7923 Q.—Sri G. Mallikarjuna Rao (Gurazala) :—Will the Minister for Endowments be pleased to state;

(a) whether the Govt have decided to construct Ramalayams in Harijan colonies:

(b) if so, the source from which the expenditure will be met ;

(c) the no. of temples sanctioned so far together with their location ; and

(d) the estimate cost for each temple ?

దేవాదాయ శాఖ మంత్రి (శ్రీ పి. వి. చౌదరి):—(ఎ) లేదండీ.

(బి) (సి) (డి) :—ఈ ప్రశ్నలు ఉత్పన్నం కావు.

శ్రీ పూల సుబ్బయ్య:—మంత్రి లేదన్నారు. మాకు లేఖల ద్వారా—ప్రతి హరిజన కాలనీలో, ఒక్కొక్క శాసనసభ్యుడి నియోజకవర్గంలో, ఒక రామాలయం కట్టిస్తామని, దానికి వెయ్యిరూపాయిలు కేటాయించామని తెలియజేశారు. ఇప్పుడు లేదంటున్నారు. మంత్రికి ఆ విషయం తెలియదా? లేక దానిని రద్దు చేశారా?

శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి (కల్వకుర్తి) :— పాయింట్ ఆఫ్ ఆర్డర్ అధ్యక్షా. ప్రశ్నకు జవాబుగా ప్రభుత్వం కట్టించడం లేదు అని చెప్పారు. టెక్నికల్ ఇస్యూస్ మీద వారు సమాధానం ఇచ్చేప్పుడు ఇంత టెక్నికల్‌గా చెప్పడం ఏమిటి? ఏ సమాధానం సభ్యుడు కోరుతున్నాడో ఆ సమాధానం కాకుండా పోతున్నది. ఎక్కడైతే ప్రశ్నలో చిన్న లోపం ఉంటే దానిని సవరించుకుంటూ వారు సరైన సమాధానం ఇవ్వాలి.

Mr. Speaker:—To mark the arrival of Sri Jaipal Reddy, the point of order has been raised. His attendance is marked.

(LAUGHTERS)

శ్రీ పి. వి. చౌదరి:—ఇప్పుడు నేను చెప్పవలసిన విషయం జైపాల్ రెడ్డి గారు చెప్పారు. ప్రభుత్వం అంటే కాము అన్నాను. కామన్ గుడ్ ఫండ్ నుంచి ప్రతి శాసనసభ్యుడి నియోజక వర్గం నుంచి గౌరవసభ్యుడు వెయ్యి రూపాయలు విరాళం పంపించినట్లయితే, మిగతా వెయ్యిరూపాయలు శ్రమదానం తీసుకొని, ప్రతి హరిజనవాడలో ఒక దేవాలయం కట్టే నిర్ణయం తీసుకున్నది. ఇప్పటికప్పుడే 70 దేవాలయాలకు వెయ్యిరూపాయల చొప్పున రావడం జరిగింది. అందుకోసం కొంత ఫండ్ రిలీజ్ చేయడం జరిగింది.

మిస్టర్ స్పీకర్:—జైపాల్ రెడ్డిగారు రైజ్ చేసిన పాయింట్ వేలిడ్ పాయింట్. Supposing, there is no supplementary, it will be misleading. Everybody knows that the policy is that we should construct temples in Harijanwadas. లేదు అన్నప్పుడు ఎవరూ ప్రశ్న వేయలేదు అనుకోండి. It gives, a wrong impression.

శ్రీ పి. వి. చౌదరి:— ఈ ఎకుమాసం ఏయిల్ నాటి వచ్చినప్పుడే వచ్చిన డిపార్టుమెంటు వారితో చర్చించడం జరిగింది. కాని ప్రభుత్వం అన్నప్పుడు అలా చెప్పడం జరిగింది.

శ్రీ దోరణంరాజు సత్యనారాయణ (పెందుర్తి). అధ్యక్షా, విశాఖపట్నం జిల్లా నర్సీపట్నంలో ఒక బడి ఒక గుడి కట్టాలని నిర్ణయించారు. బడి సోషల్ వెల్ఫేర్ నుంచో, గడి ఎండోమెంట్సు నుంచి కట్టాలని, దేవాదాయ శాఖ వెయ్యి రూపాయలు వసూలు చేయాలని, రెండు రూపాయలు ప్రభుత్వం కామన్ గుడ్ ఫండ్ నుంచి ఇవ్వడానికి నిర్ణయించి శాసన భ్యులకు ఉత్తరాలు వ్రాసారు. ఆ మేరకు డబ్బు వచ్చిందని కూడా మంత్రి చెప్పారు. అది ఎప్పుడు మంజూరు చేస్తారో స్పష్టంగా దేవాలయాలు నిర్మించడానికి తగిన చర్యలు తీసుకుంటారా?

శ్రీ పి. వి. చౌదరి —ఆ కార్యక్రమం అమలు పెట్టడానికి కావలసిన చర్యలు తీసుకుంటాము.

శ్రీ వి. శోభనాద్రీశ్వరరావు:— మా నియోజకవర్గంలో వచ్చాము. తిరిగి కూడా వచ్చాము. నిర్మాణం కూడా పూర్తవుతున్నది. ఇదే విధంగా ఎ. సి. లు ఉండే ప్రాంతాలలో కూడా వారు నాలుగో ఏంతో, అయిదో వంతో కడితే వారికి కూడా ఈ పథకం ఎక్స్‌టెండ్ చేసే విషయం ప్రభుత్వం ఆలోచిస్తుందా?

శ్రీ పి. వి చౌదరి:—ఈ విషయం కామన్ గుడ్ ఫండ్ నిర్వహకులతో ఆలోచించవలసి ఉంటుంది ఇప్పుడు ఎస్. సి ఎస్. టి. వారికి మాత్రమే ఈ అవకాశం ఉంది. సభ్యుడు చెప్పిన సలహా ఆక్కడ పరిశీలించడానికి ఎటువంటి అభ్యంతరం లేదు.

శ్రీ బి.ఆర్.దొరస్వామి నాయుడు (కుప్పం):— ఈ దేవాలయానికి ఒక ప్లాన్ డిజైన్ చేసినారు. అట్లా కట్టాలంటే ఇక్కడ ఉన్న మేసన్స్‌తో కుదరదు. మామూలు మేసన్స్‌తో కుదరదు. ఆ డిజైన్ మార్చి మామూలు పద్ధతిలాగా కట్టడానికి ఆదేశాలు ఇస్తారా?

శ్రీ పి. వి. చౌదరి:—ఇప్పుడు పరిస్తుతమున్న డిజైనులో మండపం గర్భగుడి, గోపురం ఉన్నాయి. గోపురం తీసివేస్తే మనవాళ్లు కట్టవచ్చు. అక్కడ ఉన్న సభ్యులు కోరినట్లయితే అక్కడ ఉన్న కాలనీస్‌లో కొంత మార్పు చేసి నిర్మించే విషయం పరిశీలించవచ్చు.

శ్రీ ఎమ్. ఓంకార్:— ఎండోమెంట్ డిపార్టుమెంట్ పరిపాలించే మంత్రి ప్రభుత్వ కన్సాలిడేటెడ్ ఫండ్ నుంచి జీతం తీసుకుంటాడు. ఉద్యోగస్తులు కూడా కన్సాలిడేటెడ్ ఫండ్ నుంచి జీతాలు తీసుకుంటారు. ఈ కామన్ గుడ్ ఫండ్ కూడా మొత్తంమీద ఈ ప్రభుత్వ ఫండే. ఆ ఫండ్‌ను ఈ విధంగా వినియోగించడం మన సెక్యులర్ సిద్ధాంతానికి విరుద్ధం కాదా? ఈ పద్ధతిని ప్రభుత్వం మానివేస్తుందా?

శ్రీ పి. వి. చౌదరి:—ఇది పూర్తిగా వారన్నట్లు కాక సంచిత నిధి నుంచి ఈ దేవాలయాల పరిపాలనకు అడ్వాన్సుగా ఇవ్వడం జరుగుతున్నది. తరువాత దేవాలయాలనుంచి వచ్చే ఆదాయం నుంచి ఒప్పజెప్పడం జరుగుతుంది.

(శ్రీ బి. సీతారామయ్య: ...గూడూరు జిల్లాలో దేవాలయాల గురించి వచ్చిన నాయకులలో ఒక భావం ...మాకు ...గా దేవుడు లాకరులోనున్నాడు అన్నట్లుగానే ఉంచుతా ...అంటున్నారు. ...దుకని ...డుగా ...మాలలో ఉన్న శిథిల దేవాలయాలను ...చేసి, వాటి ...పవేశించడానికి అవకాశం కల్పిస్తారా?

(శ్రీ పి. వి. చౌదరి – ...ప్రత్యేకంగా వారికి పెట్టలేదు ...ఒద్దేశం కాదు. గౌరవప్రభుత్వానికి ...ము, ...మ తెలుసు ...పెను ...రికి ఎక్కువగా తోడ్పడాలని ప్రభుత్వ ...గట్టి ప్రయత్నం ...ను ...డు ...వారికి ...లలో ...ట్టగా అక్కడికు పెట్టినప్పుడు ...కాలంలో ...దవాలయ ...పాలని వారి ధోరణిని ...దర్భంలో ...లా చేయడం ...గుతున్నది. శిథిల దేవాల ...పునర్నిర్మాణం ...కుండా ఈ ఫండ్ నుంచి ...డ ...రుస్తున్నది ...ఒద్దేశం వారిని వేరుచేయడం ...కాదు.

Appointment of High Power Committee to Fix Higher Price Payable to Sugarcane Growers

238—

*6779 Q.—Sarvasri V S bhanadreeswara Rao and E Subba Rao (Kuchinapudi) :—Will the Minister for Sugar Industries be pleased to state:

whether there is any proposal with the State Government to appoint a High Power Committee immediately to fix higher price payable to the Sugar cane growers, as in Harvana and Uttar Pradesh States?

చక్కెర పరిశ్రమల శాఖ స్టేట్ మంత్రి (శ్రీ ...లాలాజాడ్):—లేదండీ.

9-00 a.m.

(శ్రీ వి.శోభనాద్రీశ్వరరావు:—మంత్రిగారు లేదని ఒక మాట చెప్పారు, చాలా అవ్యాయం దీనితో మేము పోయ్యాము, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలలో మాదిరిగా చెరకు ఉత్పత్తిదార్లకు చెల్లింపు నిమిత్తం అధిక ధరను నిర్ణయించడానికి వెంటనే ఒక ఉన్నతాధికార సంఘాన్ని నియమించే ప్రతిపాదన మీ ప్రభుత్వ పరిశీలనలో ఉన్నదా అని అడిగాము ఆ రాష్ట్రములలో కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన స్టాటుటరీ మినిమమ్ ప్రయిస్ కన్నా కొంత ఎక్కువ గిట్టి కేన్ గ్రోయర్స్ ఇంటరెస్టును కాపాడడానికి, కొంత నిపాయం చేసి కేన్ కర్టి చేయడానికి ప్రోత్సహించి, ఫ్యాక్టరీల లాభాలను తగ్గించే చానికి నియమ్, అగ్రికల్చర్ మినిస్టర్, కొంతమంది ఆఫీషియల్స్, కొందరు నాన్-ఆఫీషియల్స్‌తో ఒక స్టడీ వర్క్ కమిటి వేసారు. It has got every right to decide the price వారు నిర్ణయించిన ధరను ఫ్యాక్టరీల వారు కొడ్ అయి యిచ్చారు. ఈ ...మవ రాష్ట్రాలు లో కిష్ట పరిస్థితుల్లో ...ల నుంచి అరగడం లేదు, ...ది వరకు ప్రభుత్వం

ఫిక్సేషన్ కమిటీ వుండేది ఈ రాష్ట్రములో ఈ షుగర్ కేన్ గోయర్స్ ఇంట రెస్టు రావాడం కో ం హైలెవల్ కమిటీని నిర్ణయించడం అవసరం. ఇప్పుడు పునరాలోచించి దానిపై చర్యలు తీసుకోడానికి పూనుకుంటారా?

శ్రీ టి. బాలాగౌడ్: ఇంతకు ముందు యు పి. వీరు రాష్ట్రాలలో ఇటువంటి హైపవర్ కమిటీలు వున్నాయని అన్నారు కాని ఆ రాష్ట్రాలలో లేదు. మహారాష్ట్రలో ఉన్న దాని గురించి మాకు సమాచారం లేదు. మేము వారికి వ్రాస్తాము. ఇటువంటి హైపవర్ కమిటీ పెట్టాలనే వుద్దేశము తో ఆ సమాచారము తెలుసుకొని.

మిస్టర్ స్పీకర్:—అది మంచి నుకుంటే మీరు పెట్టవచ్చు కదా!

శ్రీ టి. బాలాగౌడ్:—చెరకు పండించే రైతులకు రేటు ఎక్కువ చేయాలనే వుద్దేశము తోటి సెంట్రల్ గవర్నమెంటు రు 185 చెప్పినా కూడా మేము ఫ్యాక్టరీల వారిని కూర్చోబెట్టి వారితో సంప్రదించి కాలిక్యులేషన్సు వేసి దానికి రు. 147 అవుతుంది అంటే రు. 185 ఇవ్వాలని చెప్పి ఫ్యాక్టరీలకు సబ్సిడీ ఇవ్వడం జరిగింది హైపవరు కమిటీ లేకున్నా ప్రభుత్వ కేబినెట్ సబ్-కమిటి వుంది. ఫ్యూచర్ లో ఎప్పటికప్పుడు ఏమి చేయాలో ని ఈ సబ్-కమిటీ ఆలోచిస్తూ వుంది.

శ్రీ సిహెచ్.—రాజేశ్వరరావు —మంత్రిగారు ఇక్కడ కమిటి ఇప్పుడు వున్నా లేకున్నా యిది వుంటే మంచిది అన్నప్పుడు మన రాష్ట్రములో రు. 180 అనుకున్నా న్యాయం కాదని రు.185 చేశాము కదా! ఈ విధంగా ఆందోళన, రావడం అప్పుడు అవసరాలను గుర్తించడం అప్పుడు మంత్రివర్గం పరిశీలించడం ఇలాంటి వుత్పత్తులపై గిట్టుబాటు ధరను నిర్ణయించడానికి ఒక బాధ్యతాయుత మైన సంస్థను ప్రభుత్వం నెలకొల్పితే కేంద్ర ప్రభుత్వం యిచ్చిన సలహాలను సూచనలను గైడ్ లైన్సు పెట్టుకొని మనము చేయవచ్చు కదా ఒక పాలసీ నిర్ణయం ప్రభుత్వం చేయవచ్చు కదా?

శ్రీ టి. బాలాగౌడ్:—యింతకు ముందే మనవి చేశాను రైతులు పండించే దానికి గిట్టుబాటుధర యివ్వాలనే ఒకసబ్ కమిటీనిపెట్టి ఆలోచిస్తున్నామని చెప్పాను. వుద్యమం రాకముందు ఎప్పటికప్పుడు పరిశీలించి ఫ్యాక్టరీలకు ఎట్లాగ జరగాలి, రైతులకు గిట్టుబాటు ధర ఎక్కువ చేయాలనే విషయం పరిశీలిస్తున్నారు.

Setting up of Bureau for Recruiting Candidates for going Abroad for employment

239. [illegible] Shri B. Rama Subba Reddi (Kanigiri) and B [illegible] (Parkal):—Will the Minister for Employment be pleased to state:

(a) whether there is any proposal will the State Government for setting up of a Bureau for recruiting candidates intending to go abroad for employment;

(b) if so, when it will be set up and

(c) the details of the same?

యువజన సర్వీసులు, ఉపాధి కల్పన శాఖల స్టేట్ మంత్రి (శ్రీ పి జనార్దన రెడ్డి):— (ఎ) (బి) (సి) ఈ విషయాన్ని ప్రభుత్వం చురుకుగా పరిశీలిస్తున్నది.

(శ్రీ వి. సమ్మయ్య —ఈ ప్రభుత్వం చురుకుగా పరిశీలిస్తున్నదని చెప్పారు. అసలు ఏమేమి పరిశీలించింది, ఏమేమి చేయబోతున్నది-ఆ వివరాలు చెప్పవలసిందిగా కోరుతున్నాను.

(శ్రీ పి జనార్థనరెడ్డి— బ్యూరోను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం పరిశీలిస్తున్నది అదే విషయాన్ని చెప్పాను.

(శ్రీ పూల సుబ్బయ్య: —కేరళ ప్రభుత్వం ఇలాంటి బ్యూరోను స్థాపించింది వారు కువైట్ వగైరా దేశాలకు పంపుతున్నాము పంపితే ఒక్క డి నుంచి ఎక్కువ డబ్బు ప్రభుత్వానికి, ప్రజలకు వస్తోంది ఆ విధంగా మనము ఎందుకు చేయకూడదు. అలాచేయడానికి వేంటనే డెసిషన్ ఎందుకు తీసుకోకూడదు. ఆవిధంగా చేసి కొంత మంది నిరుద్యోగులను తగ్గించవచ్చు కదా.

(శ్రీ పి. జనార్థనరెడ్డి:—కేరళ ప్రభుత్వం లాగా పంపుతున్నారని వానిని చూడాలని కార్పొరేషన్ నుంచి తెప్పించడం జరిగింది. అదే విధంగా చేయాలని పరిశీలన చేస్తున్నాము.

(శ్రీ కె. పి. సుబ్బారెడ్డి —ఇక్కడ మనము నిరుద్యోగులతో బాధ పడుతున్నాము. ముస్లిం దేశాలలో ఎక్కువగా ఉద్యోగాలు కల్పిస్తామనీ ప్రయివేటు ఏజన్సీలు నిరుద్యోగుల నుంచి రు 2 వేలు, రు. 5 వేలు తీసుకొని ఉద్యోగాలు ఏర్పాటు చేస్తామని మోసము చేస్తున్నారు. మన ప్రభుత్వం కేరళ ప్రభుత్వం లా చేసి మనమే పంపించడానికి ఆలోచన చేస్తే బాగుంటుంది.

(శ్రీ వి. జనార్థనరెడ్డి·—పరిశీలిస్తామని చెప్పాను.

Powerlooms in Antargam Co-op. Spinning & Weaving Society in Karimnagar Dist.

240—

*8028-(G) Q.—Sarvasri Ch. Rajeshwara Rao and Poola Subbaiah :—Will the Minister for Handlooms and Textiles be please to state :

(a) the Strength of the powerlooms that are installed and member of them actually running in the Antargam cooperative spinning and weaving society in Karimnagar district ;

(b) the steps taken by the Government to restore and repair one thousandquarters which are dilapidated; and

(c) the steps taken by the Government to appoint the doctors in the local hospital where the medical staff is idle without the doctors for a number of years ?

చేనేత జౌళి శాఖ మంత్రి (శ్రీ జి. నాగేశ్వర రావు) :—(ఎ) అంతర్ గామ్ జౌళి సహకార ఉత్పత్తి, విక్రయ సంఘం మొత్తం 180 మగ్గాలను సేకరించింది వీటిలో 150 మగ్గాలను నెలకొల్పారు ప్రస్తుతం 100 మర మగ్గాలు మాత్రము పని చేస్తున్నాయి

(బి) నిర్మించిన వేయి ఇళ్లకు గాను, 410 దబ్బినిన్నాయి మిగిలిన వాటిలో 220 ఇళ్లకు మరమ్మత్తులవసరం ఈ ఇళ్లు సహకార సంఘానికి చెందినవైనందున, ప్రభుత్వం వాటి మరమ్మత్తులు చేపట్ట లేదు. సంఘం ఇళ్ల మరమ్మత్తుల పైన పైకాలను వెచ్చించ గల స్థితిలో లేదు.

(సి) అంతర్ గామ్‌లో ఒక సిఏలు ఆసుపత్రి, ఒక ఇ ఎస్ ఐ. చికిత్సాలయం కూడా వున్నాయి. సివిలు ఆసుపత్రిలో 1978 వరకు డాక్టరు. ఇతర సిబ్బంది ఉన్నారు. ప్రస్తుతమిలా ఆ ఆసుపత్రిలోని సిబ్బందికి కొనసాగింపు లేదు. కరీంనగర్ సహకార స్పిన్నింగు మిల్లు అండ్ వీవింగు యూనిట్లు సిబ్బంది, పని వారందరుకు కూడా ఇ. ఎస్ ఐ పథకం వర్తిస్తుంది. ప్రస్తుతం ఇ. ఎస్. ఐ. ఆసుపత్రిలో ఒక డాక్టరు, ఇతర సిబ్బంది ఉన్నారు

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు: ఈ అంతర్ గామ్‌లో 180 పవర్ లూమ్స్ సేకరించామని చెప్పారు. అందులో 150 నెలకొల్పామని, 100 మాత్రమే పని చేస్తున్నాయని చెప్పారు నేను ఈ మధ్యనే అక్కడికి వెళ్లాను ఆ 100 మర మగ్గాలలో 40,45 కి మించిపనిచేయడంలేదు. 100,200 నెలకొల్పుతూంటే 60,80 పని చేస్తూ ఉంటే అనేకమంది కార్మికులు నిరుద్యోగులుగా ఉన్నారు నివాస గృహాలు 1000 నిర్మిస్తే 410 కి మాత్రమే రిపేర్స్ అవసరం అన్నారు. 1000 లో 100 కంటె తక్కువ గృహాలు మాత్రమే నివాసయోగ్యముగా ఉన్నాయి. దాదాపు 900 పైన దెబ్బతిన్నాయి. వాటిలోకి తేళ్లు, పాములు వస్తున్నాయి ఎండాకాలం వానాకాలం అందులోనే జరుగుతున్నాయి. వెంటనే శ్రీఘ్రమైన చర్యలు తీసుకొని పవర్ లూమ్స్ స్టార్టు చేస్తారా ? వెంటనే అందరికి గృహవసతి కల్పిస్తారా? మూడపది అక్కడ డాక్టరును ఏర్పాటు చేశాము అన్నారు అక్కడ డాక్టరు లేడు. నర్స్, కంపౌండరు 2,3 సంవత్సరాల నుంచి ఊరికే జీతము తీసుకుంటున్నారు. వారికి పనిలేదు. వెంటనే డాక్టరును వేసి వారిని ఆదుకుంటారా? ఈమూడు అంశాల పైన చెప్పమని కోరుతున్నాను.

శ్రీ జి. నాగేశ్వరరావు:—నాకు ఉన్న విషయాల ప్రకారం 100 మర మగ్గాలు పని చేస్తున్నాయి. వారు వెళ్లిన సైములో క్రమంగా పని చేస్తున్నాయో లేదో మామూలుగా పని చేస్తున్నాయి. వాటికి సరిపోయిన స్టాఫ్, వర్కర్లు ఉన్నారు. అందరికీ వేజెస్ వే చేస్తున్నారు.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు:—పని లేదు.

శ్రీ జి. నాగేశ్వరరావు:—1000 ఇళ్లకు 410 దెబ్బతిన్నాయని చెప్పాను. 410 కాకుండా ఇంకో 220 ఇళ్లకు మరమ్మత్తులు కూడా అవసరం, మొత్తంగా [illegible] అవసరమవుతాయి కానీ, దెబ్బతిన్నవి కాని వాటిలో [illegible] కోఆపరేటివ్ సొసైటీ క్రింద ఉన్నాయి. వాటిని

ప్రభుత్వం క్రింద లేవు. కోఆపరేటివ్ సొసైటీ ... లేవు. ... ట్లాచేయాలని అన్నది ఆలోచించవలసి ఉంది మినిస్ట్రీ ... ఫండ్స్ పార్టిసిపేట్ చేస్తారు. వారు ... ఫండ్స్ ఇవ్వమని చెప్పారు. నేను కూడా వెళ్లి వచ్చాను. అక్కడి వర్కర్స్ కూడా ... కూడా ... ఎడ్యుకేట్ చేశారు ప్రభుత్వం ఏమి చేయాలన్నదే ... చిసోగి ... నే దానికి మార్గము కనుక్కొని తప్పకుండా ... ట్లు ... ... ట్ కు సంబంధించి డాక్టరు ఉన్నారు. ఫ్యాక్టరీ ... క్రింద దీని ... పుతున్నారు దానిలో ఇతర సిబ్బంది డాక్టరు ఉన్నారు. బబ్బులూ ... పిల్ ... ట్లలో ... ంబ ధించినది చెప్పి ఉంటారు. అక్కడ 7, 8 నెలల నుంచి ... బాని గురించి మేము కూడా డిపార్టుమెంటుకు వ్రాశాము. ... ం ... ధించిన ... కాబట్టి ... రెస్టు తీసుకొని వ్రాశాము. ... ధించినంతవ ... క్టరు ఉన్నారు.

9-10 a.m.

శ్రీ ద్రోణంరాజు సత్యనారాయణ: ... ... ఎక్సిక్యూటివ్ నుంచి 'కాదు, అవును' అని ప్రశ్నలకు ... ధానంగా ... పంపిస్తే ఇక్కడ చదవడం జరుగుతున్నది ప్రశ్నోత్తరాలు కూడా సందిగావ్ళ్లో ... ంటున్నాయి ప్రశ్నలోని ఏ భాగంలో కరీంనగర్ జిల్లాలో ... అంటే ... ల సహకార స్పిన్నింగు ఎత్ పీవింగ్ సొసైటీ ... లెర్ ... ల్పబడిన మరమగ్గాల సంఖ్య ... ంత. ... వాటిలో వాస్తవంగా ఎన్ని పని ... స్తున్నాయని అడిగారు. ... భాగంలో వాడు పడిపోయిన వేయి ఇండ్లను మరమ్మత్తు చేయడానికి ... ధుల ... లిగుకున్న చర్యల గురించి అడిగారు. ఇకపోతే ... భాగంలో ... స్థాని ఆసుపత్రిలో ... ంట్టర్ల ... ియామక గురించి తీసుకున్న చర్యలేమిటని అడిగారు. ది ... నే చూరా ... పెల్లి సుబ్బమ్మ చావు అన్నట్లుగా ఉంది. ఒకవైపు మరమగ్గాల ... రించి, మరొక వైపు ఆసుపత్రుల గురించి ఉంది మంత్రిగారు కూడా చెప్పారు మాకు సంబంధం లేదని అయినా కూడా రికమండ్ చేస్తానని అన్నారు ఈ ప్రశ్న ఎవరికి సంబంధించింది? ఇ.ఎస్.ఐ. హాస్పిటల్ అని వారనుకొంటే ఆదిలాబాద్ ... ల్ ఎస్పిటల్ అని నేను అనుకొంటున్నాను. ఇది ఎవరికి సంబంధించి దో ఆ మంత్రిగారికి వ్రాసి వివరాలు తెలుసుకొని సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ జి. నాగేశ్వరరావు:—అలాగే.

శ్రీ ఎ. జనార్ధన్ రెడ్డి (కమలాపూర్):—గత 8, 4 సంవత్సరాలు కరీంనగర్ లో ఇది ఒక బర్నింగ్ ప్రాబ్లమ్‌గా తయారైంది. 8, 4 సార్లు మం గారికి రిప్రజంట్ చేసాం. ఇది కాండిడేట్లకు సంబంధించిన విషయం. సెంట్రల్ గవర్నమెంట్ ఫండ్స్ ఇవ్వాలన్న సమస్యకాదు. చాలామో లేవని మూడు, నాలుగు సంవత్సరాలనుంచి అంటున్నారు. ఇవి స్మాల్ ఇండస్ట్రీస్ చిన్న పరిశ్రమలు. మన ప్రభుత్వం స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్‌కు చిన్న చూపు చూస్తుందో ఈ వ్యవహారం వల్ల తెలుస్తున్నది. కాబట్టి ... నుంచి గ్రాంట్స్ రాకపోయినా వీటిని ఏకో యనిటీగా డిక్లేర్ చేసి ...

నుండి గాని, ఇతర బ్యాంకులనుండిగాని లేక ఇండస్ట్రీస్ డిపార్టుమెంటునుండి గాని డబ్బు తెచ్చుకొని కాని పీటిని నడిపించే ప్రయత్నం గత రెండు, మూడు సంవత్సరాలనుంచి ఎందుకు చేయడం లేదు. కాబట్టి ఇప్పుడైనా ఆ పని చేస్తారా?

(శ్రీ జి. నాగేశ్వరరావు :—ఆర్థిక పరిస్థితి బాగులేదు కాని ఆ మిల్లు ఇంటెగ్రేటెడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ అధ్వర్యంలో నడుస్తూనే ఉంది. దాని కండిషన్‌ను ఇంప్రూవ్ చేయడానికి కావలసిన చర్యలన్నీ తీసుకొంటున్నాం.

(శ్రీ పి. జనార్దన్ రెడ్డి: — వెయ్యి పవర్ లూమ్స్‌లో 100 మాత్రమే నడుస్తున్నాయి.

(శ్రీ సిహెచ్. రాజేశ్వర రావు :—నూలు మిల్లు వేరు, పవర్ లూమ్స్ వేరు ప్రభుత్వం కొన్ని చర్యలు తీసుకోవడంవల్ల నూలు మిల్లు పరిస్థితి మాత్రం కొంత మెరుగు కావడం అది నడవడం జరుగుతూ ఉంది. పవర్ లూమ్స్ గురించి చెపుతూ వంద నడుస్తున్నాయని చెప్పారు. వంద నడవడంలేదు. మేము ఇది చెపితే మీరు వెళ్ళినప్పుడూ మేము వెళ్ళినప్పుడూ లెక్కలు వేరు వేరు ఉండవచ్చు నని కూడా వారు అన్నారు. అయితే అక్కడ పవర్ లూమ్ కార్మికులకు పీస్ రేట్ ఇస్తున్నారు. 1, 2 రోజులలో చేయవలసిన పనిని అప్పుడప్పుడు అరగంట చొప్పున, గంట చొప్పున 15 రోజులలో చేయించుకొని పీస్ రేటును బట్టి డబ్బు ఇస్తున్నారు. కాబట్టి నడవకపోవడంమంటూ కాదు కాని ఈ విధంగా నడవడం జరుగుతున్నది. అందువల్ల ప్రభుత్వం పుల్ ఫెడ్జెడ్‌గా 150 మగ్గాలకు పూర్తిగా పని ఇప్పించడానికి తగిన చర్య తీసుకొంటుందా ?

(శ్రీ జి. నాగేశ్వరరావు :—సాధ్యమైనంతవరకు వాటిని నడిపించడానికి ప్రయత్నం చేస్తాము.

Separate Co-op. Central Bank for Vijayanagaram Dist.

241—

*7992 Q. **Sri M. Adeyya (Payakaraopet)** :—Will the Minister for Corporation be pleased to state

(a) whether a separate Co-operative Central Bank will be established for Vijayanagaram district ;

(b) the reasons for the delay in establishing the said Bank ; and

(c) in case it has already been established, since when it is functioning ?

[illegible]

శ్రీ ఎ. గోవింద్‌రావు :— ఒకటవది దీనిలో పొరపాటు పడిందేమో తెలీదు కాకా జయనగరంలో కాదు, విశాఖపట్టణంలో. విజయనగరంలో ట్రాన్స్ పోర్టు సెంట్రిక్ బ్యాంకు ఇప్పుడు ఉందని అందరికీ తెలుసు విశాఖపట్టణంలో కూడా అగ్రికల్చరల్ సెంట్రిక్ బ్యాంకు పెట్టే ప్రతిపాదన చేస్తున్నారా? చేస్తే ఏ స్టేజీలో ఉంది?

శ్రీ ఎన్. అమర్‌నాథ్‌రెడ్డి : వారు విజయనగరంగురించి అడిగితే నేను విశాఖపట్టణంగురించి చెప్పడం రికార్డు తమరు అంటారు, అందుకే చెప్పలేదు ఇప్పుడు చెప్తున్నాను : తమరి పర్మిషన్‌తో విశాఖపట్టణంలో ప్రత్యేకంగా ఒక బ్యాంకు పెట్టాలని ఒక కమిటీని కూడా వేసి ప్రభుత్వం నిర్ణయం తీసుకొంది. రిజర్వ్ బ్యాంక్ కంకరెన్స్ కోసం పంపించడం జరిగింది. వారు కొంత స్టాటిస్టిక్స్ అడిగారు వారినుండి ఆసుమతికూడా వస్తుంది కాబట్టి రెండు మూడు నెలలలో విశాఖపట్టణంలో ప్రత్యేకమైన బ్యాంకు పని చేయడం ఆరంభిస్తుంది.

Certain Demands of Employees of Govt Printing Press, Hyderabad

242—

*8027-(G) Q —Sarvasri N Raghava Reddy (Nakrekal) Smt Mallu Swarajyam and Sri M. Omkar :—Will the Minister for Commerce and Export Promotion and Printing be pleased to state:

(a) whether it is a fact that the former Chief Minister Dr Chenna Reddy on the occasion on the centenary celebration of the Government Printing Press, Hyderabad held in 1980 declared that he would order (1) introducing 3rd shift while paying O.T. compensation (2) Opening of model canteen to supply tiffen and meals at subsidised rates and (3) allotment of land for Colony to the workers whose number is more than 3000 ;

(b) whether it is also a fact that so far they not been implemented ?

(c) if so, the reasons therefor.

Minister for Commerce and Export promotion and Printing (Sri M.M Hashim) :—(a) Yes, Sir.

(b) and (c) : - The proposals are under active consideration of Government.

Sri M. Omkar ; How much time will be taken for the finalisation of these proposals ?

Sri M M. Hashim :— It is under consideration.

Mr. Speaker :—As early as possible.

Sri M. Omkar : Will the Government consider the necessity for opening other Printing Presses, to relieve the burden on this Press in different centres like Vijayawada and Warangal?

Sri M.M. Hashim :—They are all under consideration. For that labour what is possible definitely we will do. The Ministers in this Cabinet and the Government have more consideration for labour problems.

Sri Poola Subbaiah :—Is the Minister aware that his predecessor has categorically assured that he is going to start one Regional Press at Vijayawada and it is also ready. Are they shifting the machinery and the workers

Sri M.M. Hashim ;—Sir, that is separate question.

Sri Poola Subbaiah :—How can that be a separate question ? It cannot be a separate question. They are going to open Regional Presses one at Warangal and the other at Vijayawada. The Machinery and the workers have to be shifted to Vijayawada, because the Government has categorically assured.

Mr. Speaker :—Whether it is a fact that the former Chief Minister Dr. Chenna Reddy, on the occassion of the Celebrations of the Government Press held at Hyderabad in 1980 declared that in introducing the third shift while paying Over Time compensation etc.. So, Vijayawada does not arise.

L.A.Q. Postponed from 13-3-1981. to 25–3–1981
Turning of Rayalaseema into a Desert

94—

*5229 Q. Sri K. B. Siddaiah (Puttur) :— Will the Minister for Forests be pleased to state :

(a) whether it is a fact that the Minister for Forests made a statement at Hyderabad on 18-7-1979 that Rayalaseema will said to be a desert after some time.

(b) the reasons for the said opinion; and

(c) the steps proposed to be taken by the Government to avert this danger ?

Minister for Forests (Sri M. A. Aziz) :—

(a) No, Sir.

(b) and (c) : Does not arise.

[illegible]

(శ్రీ ఎం.ఏ.అజీజ్:— డెజర్ట్ అవుతుందని ఎక్స్‌పర్ట్స్ కూడా ఎవరూ చెప్పలేదు ప్లాంటేషన్ చేసి సోషల్ ఫారెస్ట్రీ పెంచడం తదితర చర్యలు తీసుకొంటున్నాం. కాబట్టి ఆలాంటి అవకాశం లేదు.

9-20 AM 6 డా. వి. శివరామకృష్ణారావు (బద్వేల్):—అసలీశాఖామాత్యులు ప్రకటన చేశారా అంటే సీమ అని చెప్పవచ్చు. There are specific reports tha Rayalaseema is going to be a desert. జియాలోజికల్ సర్వే రిపోర్టులు ఉన్నాయి. వారు చేసిన పబ్లికేషన్స్ ఉన్నాయి. మంత్రిగారికి యిస్తాము నిజమే అయితే దానిని నివారించే దానికి మంత్రిగారు ఏమి చర్య తీసుకుంటారు ఆ చర్యలలో భాగంగానే కృష్ణానదీ జలాలు యిస్తారా అని అడిగాము.

(శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు:— ఇది అరణ్యరోదన. నీళ్లు కావాలని అడిగితే శాఖామంత్రిగారిని అడుగుతారా? నీళ్లు యిస్తే ఎడారి కాకుండాపోతే అడవి అవుతుంది. చెట్లువేసి అడవి చేస్తాము అన్నారు.

డా.వి.శివరామకృష్ణారావు: ఈ ప్రశ్న ఈ రకంగా యిన్ డైరక్ట్‌గా వచ్చినది. రాయలసీమ కొంతకాలానికి 10 సంవత్సరాలు గాని 20 సంవత్సరాలుగాని ఎడారిగా మారే ప్రమాదం వున్నది. ఆప్రమాదం నుంచి ఎట్లా రక్షిస్తారు? మంత్రిగారు స్టేట్‌మెంట్ యిచ్చారా లేదా అనేది వేరే క్వశ్చన్ ప్రభుత్వం దగ్గర ఏవిధమైన ప్రణాళిక వున్నది?

Sri M.A.Aziz:—The Director of Ground water Department who has been consulted has reported as follows: The Rayalaseema area is under the influence of both the South-west and North East monsoons. The analysis of rainfall in the area indicated it highly variability and intractability. An analysis of rainfall acros areas sown and total crop production also indicate that the area sow and crop production were affected during the years of low rainfall bu from the rainfall data recorded during the last 76 years, it is observe that there was no continuous decreasing trend in the rain-fall received Hence the possibillty of Rayalaseema area becoming a desert in th foreseable future is very remote. That is what the Director has said

(శ్రీ కె.వెంకటరామయ్య (గుత్తి):—వారు చెప్పకపోయినా ఎక్కడా నీళ్లు అవేవి లేవు. నీళ్లు ఫారెస్ట్ కోసం యివ్వమని కాము. ఎడారి కాబోతున్నట్లు సూచనలు కనబడుతున్నాని కాబట్టి ఎడారి కాకుండా వాటర్ షేబుల్ పెరగడానికి వర్షాలు రావాలి. ప్రకృతి వికృతిగా మారి మా పరిస్థితి అధ్వానంగా వున్నది కాబట్టి ఎఫారెస్టేషన్ చేసినట్లయితే వర్షాలు పడతాయని ఆశిస్తున్నాము. ఎఫారెస్టేషన్‌కు అయినా సహకారం చేసి డైరక్షన్ యిచ్చి ఆ పరియాలో వర్షాలు వచ్చేటట్లు చేస్తారా?

(శ్రీ ఎమ్.ఎ. అజీజ్:—చేస్తాము.

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు —గడచిన 70 సంవత్సరాల లెక్కల ప్రకారంగా వర్షపాతం తగ్గు ముఖం పట్టినట్లుగాకనబడడం లేదని చెప్పారు తగ్గు ముఖం పట్టకుండా పెచ్చుముఖం పట్టే పద్ధతిలో చెట్లు మొలిపించే అవకాశాలు ఉన్నాయి. అలాంటి ప్రత్యేకమైన మొక్కలు ఉన్నాయని ప్రధానమంత్రిగారు కూడా చెప్పారు అటువంటి మొక్కలుసంపాదించి వర్షపాతాన్ని పెంచే పద్ధతిలో ప్రణాళిక తయారు చేస్తారా?

Sri M. A Aziz:— I have already informed that we have taken up forestry. I think, it is common plant There is no special plant

Sri Ch. Rajeswara Rao—There are certain plants which can grow low in rainfall areas

Sri M.A. Aziz.—I will examine it and if there is any special plant I will see that those plants are also planted in these area.

శ్రీ కె.ఐ.చెన్నమల్లప్ప (రాయదుర్గ్) .— ఫారెస్ట్ ఏరియాలోనే పెంచుతారని అంటున్నారు. ఫారెస్ట్ ఏరియాలోనే కాకుండా ప్రైవేట్ లాండ్స్ ఉన్నాయి. అనాది కాలం నుంచి బీళ్లు ఉన్నాయి. అటువంటి ప్రాంతాలలో యూకలిప్టస్ చెట్లు వేసేటట్లుగా, అవసరం అయితే ప్రభుత్వం ద్వారా కొని వేసేటట్లుగా చేస్తారా? రోడ్లకు యిరుప్రక్కల 10 కిలోమీటర్స్ హాడోవర్ చేసుకొని మొక్కలు పెంచవచ్చు. దాని మంచి రెయిన్‌ఫాల్ రెయిజ్ అయ్యేదానికి అవకాశం వున్నది దీని తప్పకుండా చేస్తారా?

Sri M.A. Aziz:— We will certainly undertake it. We have already taken up avenue forestry, social forestry, river bank plantations, canal bank plantations. We will certainly take this into consideration.

శ్రీ ఎన్ పి వెంకేశ్వరచౌదరి : మంత్రిగారు ఆ స్టేట్‌మెంట్ యివ్వలేదని చెపుతున్నారు పోతులూరి వీరబ్రహ్మంగారు చెప్పారు ఎడారి అయిపోతుందని. ఇక్కడ క్రొత్తగా అడవి పెట్టకపోతే మానె. ఉండే చెట్లు కొట్టి వేస్తున్నారు. ప్రతి చోట అడవి కొట్టి పుల్లలకు తగలించుకొని పోతున్నారు. పేపర్ మిల్స్ పెట్టారు, పేపర్ మిల్స్ వారు ఫారెస్ట్‌లో ఉండే చెట్లు కొట్టుకొని తరలించుకొని పోతున్నారు. వారు ప్రైవేట్‌గా పెంచుకొని పేపర్ మిల్స్‌కు ఉపయోగించుకొనే అవకాశాలు ఉన్నాయి. అటువంటిది చేస్తారా ?

శ్రీ ఎమ్. ఎ. అజీజ్ :—ఇండస్ట్రీస్ డిపార్ట్‌మెంట్‌తో నెగోషియేట్ చేస్తున్నారు వారు కూడ ప్లాంటేషన్ మొదలు పెట్టాలి. గవర్నమెంట్ ప్లాంటేషన్ మీద డిపెండ్ అయితే లాభం లేదు. ఇక మీటింగ్ అయింది. ఇంకో మీటింగ్ జరగబోతున్నది. ఆ యాస్పెక్ట్ కూడ కన్‌సిడరేషన్‌లో పెట్టాము.

LAQ. postponed from 17-3-81.

Non-Distribution of Palmolien Oil to the Public

187—

*6803-Q. :—Sri Ch. Vittal Reddy (Nerasapur)—Will the Minister for Labour and Civil Supplies be pleased to state.

(a) Whether it is a fact that ten thousand tons of Palmolien Oil is being supplied every month. by the Centre to the State;

(b) if so, the quantity of Oil being released to each district

(c) the steps taken for the proper distribution of the O released, to the public;

(d) Whether it is a fact that more than fifty percent of the oil allocated to the fair price shops is being smuggled by the business people to Tamil Nadu State without reaching the Public; and

(e) if so, the steps taken or proposed to be taken to prevent such whole sale diversion of the oil to Tamil Nadu?

(శ్రీ) జి. వెంకటస్వామి:—

(ఎ) 1980, ఆగస్టు నుండి భారత ప్రభుత్వం పదివేల టన్నుల పామోలిను నూనె పరిమాణాన్ని కేటాయించింది. అంతకు ముందు, కేవలం 5,000 టన్నుల నుండి 8,000 మెట్రిక్ టన్నుల వరకు మాత్రమే కేటాయింపులుండేవి.

(బి) ప్రతి జిల్లాకు విడుదల చేయబడిన నూనె పరిమాణాన్ని తెలియ జేయు వివరణ దీనికి జతపరచబడినది.

(సి) రేషనింగ్ దుకాణాలకు నూనెను ప్రత్యేక వ్యాపారి పద్ధతి ద్వారా సక్రమంగా పంపిణీ చేయుటకుగాను కలెక్టర్లకు హైదరాబాదు ప్రధాన రేషనింగు అధికారికి ఇదివరకే ఆదేశాలు జారీ చేయబడ్డాయి

(డి) లేదండీ.

(ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

STATEMENT SHOWING THE QUANTITY OF OIL RELEASED TO EACH DISTRICT

1.	Annantapur	377	M.tonnes.
2.	Chittoor	369	,,
3.	Caddapah	343	,,
4.	Kurnool	276	,,
5.	East Godavari	655	,,
6.	Guntur	628	,,
7.	Krishna	568	,,
8.	Nellore	335	,,
9.	Prakasham	364	,,
10.	Srikakulam	326	,,
11.	Visakhapatnam	81	,,

(1)	(2)	( )
12. Vij yanag : m	350	M. Tonnes
13. West Godava.i	541	,,
14. Ad, abad	4 4	,,
15, Hyder bad	555	,,
16. Karimnagar	5 7	,,
17. Khammam	327	,,
18. Mahboobnagar	4 0	,,
19. Medak	333	,,
20 Nalgonda	375	,,
21. Nizamab d	2 7	,,
22 Ranga Re dy	2_0	,,
23. Warangal	355	,,
24. Managing D rector, Andhra Prades State Civil Supplies Corporation Ltd, Hyderabad.	400	,,

(శ్రీ వి. నారాయణస్వామి (తెక్కలి) :— మా ఆగాడు కేంద్ర మీద పెట్టినట వంటి స్టేట్‌మెంట్ ప్రకారం (శ్రీ ఒక్కరు జిల్లాలో ఎన్ని టన్నుల పామోలిన్ నూనె సరఫరా చేసినట్లు ఉంటుంది. గమనిస్తే, డిసెంబరు, 1980, జనవరి 198 ఈ మూడు నెలలలో శ్రీకాకుళం జిల్లాలో ఏ ఒక్క కిరాణాని, ఏ ఒక కుటుంబాని గాని మొత్తం జిల్లాలో ఒక్కరికి ఎన్ని టన్నుల నూనె సరఫరా కాలేదనే విషయం మంత్రిగారికి తెలుసా? దాన్ని గురించి కంప్లయింట్స్ ద్వారా ప్రభుత్వానికి తెలియపరచినప్పటికీ సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ ఏ విధమైన అణుకు రెణుకు లేకుండా వున్నది. ఒకర్ధరు డీలర్స్ దొంగతనంగా పేరు పట్టి ఎక్కువ రవాణా చేయడానికి ప్రయత్నిస్తే పట్టుకొని కంప్లయింట్ ఇచ్చి పట్టుకొన్న పామోలిన్ నూనె 870 టన్నులు. ఇంకా 308 టన్నుల వరకు ఏమి అయినదో దాని వివరాలు అందలేదు. దానిని గురించి మంత్రిగారు వివరాలు చెపుతారా? ప్రత్యక్షంగా తీసుకోబోయే చర్య ఏమిటి? ఆఫీసర్స్ కూడా యిన్‌వాల్వ్ అయి ఉన్నారు. సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ అసిస్టెంట్ మేనేజరు ఆంజనేయులు అనే ఆయన యిన్‌వాల్వ్ అయినట్లు వెలిసినది. అతనిమీద ఏమి చర్య తీసుకున్నారు? ఏమి అయినది?

(శ్రీ జి వెంకటస్వామి :— అన్యాక్రాంతం, వారిని అరెస్టు చేశారా, ఇంతకంటే 9-30 a m
ఏమి చెప్పాలి.

(శ్రీ వి. నారాయణస్వామి :— మూడు నెలలు ప్రభుత్వం ఏమిటి చేస్తున్నది? కంప్లయింట్స్ యిచ్చి. దొంగము పట్టుకున్న తరువాత మీరేదో చర్య తీసుకున్నామని చెబుతారేమిటి? ప్రభుత్వం శనంతట మాను ఎటువంటి చర్యా

తీసుకోవడం లేదు, మీ సివిల్ సప్లయ్స్ డిపార్టుమెంటు గాని, విజిలెన్స్ ఆఫీసర్‌ను కూడా వేశారు, వారుగాని, వారికింద కొంత స్టాఫ్ వేశారు. వారు గాని ఎవరూ కూడా పట్టుకోలేదు. ఒక్క కిలో కూడా అక్కడ అంచనా పోతే సరుసగా కంప్లెయింట్స్ యివ్వడం జరిగింది నవంబరులో, డిశంబరులో, జనవరిలో కూడా కంప్లెయింట్స్ ఇవ్వడం జరగింది. మూడు మాసాలు ప్రభుత్వం ఏమి చేస్తున్నది?

శ్రీ కె. వి. ఆర్. ఎస్, పద్మనాభరాజు :— ఈ ఆయిల్ విలేజెస్‌కు రిచ్ అయిందా, లేదా? సేల్ చేశారా? ప్రతి గ్రామంలోను ముగ్గురు విలేజ్ ఆఫీసర్లు వుంటారు, వారికి రిచ్ అయినట్లు వారి సంతకాలు తీసుకునే పద్ధతి ప్రవేశ పెడతారా?

శ్రీ జి. వెంకటస్వామి :— ఆలోచన చేస్తాము.

శ్రీ కె. వి. ఆర్ ఎస్. పద్మనాభరాజు :— దీనికి కూడా ఆలోచన దేనికి?

శ్రీ జి. వెంకటస్వామి :— మీరిచ్చిన సలహా తప్పక ఆలోచన చేస్తాము.

శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి :— ప్రశ్నలో (డి)కి సమాధానం చెబుతూ 'నో' అన్నారు. తరువాత, అనుబంధ ప్రశ్నకు సమాధానం చెబుతూ మేము డీలర్సును అరెస్టు చేశాము, లేక ఆ ఆఫిషియల్స్‌ను అరెస్టు చేశాము అన్నారు. అంటే – బ్లాక్ మార్కెట్ జరిగిందని ఒప్పుకున్నట్లే గదా. మొదట 'నో' అన్నారు. తరువాత, బ్లాక్ మార్కెట్ జరిగితే, ఎంత జరిగింది? డిస్ట్రిక్టు కలెక్టరుకు గాని, ఆఫిషియల్స్‌కు గాని సంబంధం లేకుండా ఎట్లా జరిగింది? ఒక సంవత్సరం మొత్తం వారు అమ్ముకున్న తరువాత అరెస్టు అన్నారు ఇంక, దీని ప్రయోజనమేమిటి?

శ్రీ జి. వెంకటస్వామి :— అధ్యక్షా, ఎక్కడయినా, ఎవరినయినా అన్యాయంగా అరెస్టు చేస్తే లాభం లేదు. ఎక్కడయినా ఒరిగితేనే అరెస్టు చేస్తూ వచ్చాము ఎంతో ప్రయత్నం చేయవలసి వస్తుంది. ఎందుకంటే వారు చాలా జాగ్రత్తగా చేస్తారు. వారిని వాచ్ చేసి చెయ్యవలసి వస్తుంది. ఆ ప్రయత్నం చేస్తున్నాం. ఎవరెవరయితే ఇందులో ఇన్‌వాల్వ్ అయినారో ఆ అయిదుగురు డీలర్సును వేపనల్ సెక్యూరిటీ ఆర్డినెన్స్‌క్రింద అరెస్టుచెయ్యడం జరిగింది. ఆ ఆఫీసర్‌ను కూడా సస్పెండుచేశారు. అక్కడ వుండే ఆఫీసర్‌పై యాక్షన్ తీసుకున్నాం. అన్ సెసెసరిగా ఎవరినీ పెట్టే ప్రయత్నం చెయ్యలేదు. అనుభవాన్నిబట్టి యాక్షన్ తీసుకుంటున్నాం.

శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి:—సంవత్సరమంతా బ్లాక్‌మార్కెట్ జరిగిందని ఒక్క తాలూకాలో కూడా డిస్ట్రిబ్యూట్ అయినట్లు మేము ఎరుగము. సంవత్సరమంతా బ్లాక్‌మార్కెట్ జరిగినతరువాత వీరిని అరెస్టు చేశారు. బ్లాక్ మార్కెట్ చేసేటప్పుడే ఎందుకని మీరు అరెస్టు చెయ్యలేదు? వీరితో జాయింట్ జిల్లాలలో వీరితో సంబంధం వున్న అధికారులపై ఎందుకు చర్యలు తీసుకోలేదు

(శ్రీ జి. వెంకటస్వామి:—నేను చెప్పాను, తీసుకున్నాం. ఇంకముందే యాక్షన్ తీసుకోవడం జరుగుతున్నది

(శ్రీ ఎన్. విజయరామరాజు:—అధ్యక్షా, మేము ఇటువైపున వున్నాం మీ దృష్టిలో పడడం లేదు. ఎప్పుడు అనుమతి స్తే మీ దృష్టిలో పడడం కోసం ముందుగా కూర్చుంటాము.

విజయనగరం జిల్లా, పార్వతీపురం తాలూకా మునిసిపాలిటీకి గత మూడు నాలుగు మాసాల నుంచి యూ పామోలిన్ ఆయిల్ సప్లయ్ చేస్తున్నారు. కాని, మిగతా గ్రామాలకు ఇవ్వడం లేదు ఈ కోటా బ్లాక్‌మార్కెట్ చేస్తున్నారా, లేక డీలర్సు పంపిణీ చెయ్యడం లేదా? సమాధానం చెబుతారా?

(శ్రీ జి. వెంకటస్వామి:—మొత్తం రాష్ట్రానికి రెండు వేల టన్నులు వస్తున్నది. రెండు కిలోల చొప్పున ఇచ్చినా 20 వేల టన్నులయితేనీగాని ప్రతి నెలా మేము సప్లయ్ చెయ్యలేము.

(శ్రీ వి. శోభనాద్రీశ్వరరావు:—మంత్రిగారు రెండు వేల టన్నులు అంటున్నారు, పదివేలు అని ఇంతకుముందు సమాధానంలో వున్నది.

(శ్రీ జి. వెంకటస్వామి:—ఆ కొచ్చెను సెప్టెంబర్‌ది.

(శ్రీ ఎం వెంకయ్యనాయుడు:—పామోలిన్ ఆయిల్ విషయం అయితే సెప్టెంబరు సమాచారం, కిరోసిన్ అయితే మార్చి సమాచారం చెబుతారా ఏమిటి?

(శ్రీ జి. వెంకటస్వామి:—ఈ కొచ్చెన్ సెప్టెంబరుది అప్పటి సమాధానం యిస్తున్నాను. ఆగస్టు 1979 లో 2,280, అక్టోబర్‌లో 4 వేల టన్నులు. . . .

(శ్రీ వి. శోభనాద్రీశ్వరరావు:—అధ్యక్షా, మంత్రిగారు హౌస్‌ను మిస్‌లీడ్ చేస్తున్నారు. ఆ క్వాంటిటీ యిప్పుడు వారు సప్లయ్ చెయ్యడం లేదు . . .

(శ్రీ జి. వెంకటస్వామి:—పది వేల టన్నులకుపైన సెప్టెంబరులో వచ్చింది. కొచ్చెన్ సెప్టెంబరుది....

(శ్రీ వి. శోభనాద్రీశ్వరరావు:—మాకు లేటెస్టు ఆన్సర్ చెప్పాలి. మూడు టన్నులు కృష్ణా జిల్లాకు అన్నారు, అక్కడ ఒక విలేజ్‌కి కూడా ఏమీ రావడం లేదు.

(శ్రీ పూల సుబ్బయ్య:—మంత్రిగారు లేటెస్టు ఆన్సర్ యివ్వాలి.

మిస్టర్ స్పీకర్:—ప్రస్తుతం జరుగుతున్న దాని గురించి మీ వద్ద ఏమైనా సమాచారం వుందా? వుంటే చెప్పండి.

(శ్రీ జి. వెంకటస్వామి:—వున్నది, సభ్యులకు మొత్తం ఇన్‌ఫర్‌మేషన్ నేను యిస్తున్నాను. ఆగస్టు 1979 నుంచి కూడా మా వద్ద ఇన్‌ఫర్‌మేషన్ వున్నది. అది యిమ్మంటే మీరు ఆపేశారు. హౌస్‌ను మిస్‌లీడ్ చేస్తున్నానన్నారు, అది కరెక్టు కాదు. ఆగస్టు 1979లో 2,900 టన్నులు, అక్టోబరు 1979లో 4 వేలు,

నవంబరులో 4 వేలు, డిశంబరులో 5 వేలు, జనవరి, ఫిబ్రవరి కలిసి 5 వేల టన్నులు, మార్చిలో 8 వేలు, ఏప్రిల్ లో 9 వేలు, మే లో 9 వేలు, జూన్-జూలై కలిసి 9 వేలు, ఆగస్టులో 10 వేలు, సెప్టెంబరులో 10 వేలు టన్నులు. యూరియా విషయంలో ఇంపోర్ట్ అయింది. ఈ వివరాలు గమనించినట్లయితే నేను తీసుకున్నది 1 80 లక్షల్లో 10000 మెట్రిక్ టన్నులు. 1980 నవంబరులో 9000 మెట్రిక్ టన్నులు డిసెంబరులో ఏమీ లేదు. జనవరి 1981 లో 2000 మెట్రిక్ టన్నులు ఫిబ్రవరి 1981 లో 5000 మెట్రిక్ టన్నులు వచ్చింది ఆ లెక్క ప్రకారంగా ప్రతి కుటుంబానికి రెండు కిలోల చొప్పున సప్లయి అవుతున్నది

9-40 a.m.

శ్రీ వి కోదిసాదీశ్వరరావు :—ఇదులో కృష్ణా జిల్లాకు 100 టన్నులు ఇచ్చినట్లు వచ్చారు. ఆ ప్రకారంగా ఇవ్వడం లేదు గ్రామాలలో రెండు కిలోలు వ్యవసం లేదు.

శ్రీ జి వెంకటస్వామి :— సెప్టెంబరులో అడిగిన ప్రశ్న కాపున సెప్టెంబరుకు సంబంధించిన సమాచారం ఇచ్చాను. ఇప్పటి పరిస్థితి ప్రకారం కలెక్టర్లకు రెండు కిలోల చొప్పున డిస్ట్రిబ్యూట్ చేయాలని చెప్పడం జరిగింది

(అనేకమంది గౌరవ సభ్యులు సప్లిమెంటరీ ప్రశ్నలు అడిగినందున నిమిత్తం తమ స్థానాల్లో నిలబడిరి)

మిస్టర్ స్పీకర్ :— ప్లీజ్ రెజ్యూమ్ యువర్ సీట్స్ — డిస్ట్రిక్ వైజ్ ఎలాట్ మెంటు లేక్కెట్టి ఫిగర్సు మీ వద్ద ఉంటే చెప్పండి.

శ్రీ జి.వెంకటస్వామి :— ఉన్నాయి ఫిబ్రవరి 1981 వరకు ఉన్నాయి. శ్రీకాకుళం జిల్లాకు 210 మెట్రిక్ టన్నులు, విశాఖపట్నం జిల్లాకు 896 మెట్రిక్ టన్నులు, విజయనగరం జిల్లాకు 168 మెట్రిక్ టన్నులు తూర్పు గోదావరి జిల్లాకు 888 మెట్రిక్ టన్నులు, పశ్చిమ గోదావరి జిల్లాకు 210 మెట్రిక్ టన్నులు, కృష్ణా జిల్లాకు 168 మెట్రిక్ టన్నులు, గుంటూరు జిల్లాకు 210 మెట్రిక్ టన్నులు, ప్రకాశం జిల్లాకు 151 మెట్రిక్ టన్నులు, నెల్లూరు జిల్లాకు 80 మెట్రిక్ టన్నులు, చిత్తూరు జిల్లాకు 151 మెట్రిక్ టన్నులు అనంతపురం జిల్లాకు 168 మెట్రిక్ టన్నులు. కడప జిల్లాకు 168 మెట్రిక్ టన్నులు, కర్నూలు జిల్లాకు 168 మెట్రిక్ టన్నులు, ఆదిలాబాదు జిల్లాకు 122 మెట్రిక్ టన్నులు, మహబూబ్ నగర్ జిల్లాకు 53 మెట్రిక్ టన్నులు, నల్గొండ జిల్లాకు 106 మెట్రిక్ టన్నులు, ఖమ్మం జిల్లాకు 84 మెట్రిక్ టన్నులు. నిజామాబాదు జిల్లాకు 01 మెట్రిక్ టన్నులు వరంగల్ జిల్లాకు 147 మెట్రిక్ టన్నులు, మెదక్ జిల్లాకు 40 మెట్రిక్ టన్నులు, రంగారెడ్డి జిల్లాకు 82 మెట్రిక్ టన్నులు, హైదరాబాదుకు 699 మెట్రిక్ టన్నులు — ఈ విధంగా ఉంది

శ్రీ ఎ. వెంకయ్య నాయుడు :— శ్రీకాకుళం జిల్లాలో ఎన్ని [illegible] డిస్ట్రిక్ట్ [illegible] మిగిలి [illegible] [illegible]

హోల్సేలర్లు కలిసి పామాలీన్ నూనె మొత్తం ఎలాట్ మెంటు అమ్ముకుంటున్నట్లు కలెక్టరుకు ఫిర్యాదు చేసిన మాట నిజమేనా? దానిని ఏఫ్ ఐఆర్ కింద తీసుకుని కేసు పెట్టిన మాట వాస్తవమేనా ? 1974వస ంవత్సరంలో ఎసెంషియల్ కమోడిటీస్ చట్టం కింద అరెస్టు ఐన వ్యక్తికి మీరు కంట్రాక్టు ఇచ్చిన మాట నిజమేనా ?

(శ్రీ జి. వెంకటస్వామి :—గౌరవ సభ్యులు చెప్పింది నాకు తెలియదు. నేను పరిశీలన చేయిస్తాను. ఈ సంవత్సరం మాత్రం ఆటువంటిది లేదు.

Sri M. Venkaiah Naidu :—For your information I am telling you that the person who is arrested by this Government was released by the High Court yesterday on the ground that this Government has blindly given the contract to him. హైదరాబాదులో అరెస్టు చేసిన వారిని పెరోల్ మీద విడుదల చేసారు.

మిస్టర్ స్పీకర్ :—హైకోర్టు వారు ఎందుకు రిలీజ్ చేశారో తెలియదు కాని మీరు చెప్పిన కారణాలు సరిగా లేవు.

(శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :—ఎందుకు ?

మిస్టర్ స్పీకర్ —తెలిసో తెలియకో వెనుక ఎప్పుడో జరిగిన దాని కారణంగా తిరిగి కంట్రాక్టు ఇవ్వకూడదని ఎక్కడ ఉంది ?

(శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :—కలెక్టరు రిపోర్టును ఎఫ్ ఐఆర్ కింద తీసుకున్నారా ?

(శ్రీ జి. వెంకటస్వామి:—చర్య తీసుకున్నాం, అసిస్టెంటు డిస్ట్రిక్ట్ మేనేజరును సస్పెండ్ చేసాము. ఎఫ్ ఐఆర్ క్రింద కూడా తీసుకున్నాం.

(శ్రీ ఎస్. విజయరామరాజు :— పామాలిన్ నూనెను మునిసిపాలిటీలలో మాత్రమే పంచి గ్రామాలలో పంచడం లేదు. దీనికి కారణం ఏమిటి ?

మిస్టర్ స్పీకర్ :—ఇంతకు ముందు పద్మనాభరాజు గారు ఇదే సప్లిమెంటరీ అడిగారు.

(శ్రీ జి. వెంకటస్వామి :—కలెక్టర్లకు అధికారం ఇచ్చాం. జిల్లాలో కాటాలకాల్లో ఇచ్చిన తరువాత గ్రామాల్లో పిల్లలందరకు ఇస్తున్నారు.

Sri S Jaipal Reddy:—I am quoting the Rule No. 155. 'The Minister shall furnish to the House an explanatory note regarding the working of the department during the year atleast one day before the day on which he moves the demand for that grant and he may make a statement explaining the policy underlying the demand while moving the demand for a grant.' There can be no constitution in the world where every situation is covered through a written provision. The two inevitable implications of the rule are 1) he should submit an explanatory note a day in advance and 2) he should move the demand Why is he compelled to perform these two duties? It is done so that he would be able to enlighten the members to listen to them and given reply to them. If the Minister concern does not listen how does he reply?

Mr. Speaker :—Even with relation to this particular Rule which you have quoted now, it does not mean that the Ministers should be present when the Debate is going on. It would be better "if possible" or "whenever it is possible" and "it is not otherwise impossible" – the Ministers should follow the Debates.....

Sri S. Jaipal Reddy :— Sir. it was agreed to in the Business Advisory Committee that the Ministers are compelled to be present in the House.

Mr. Speaker :— No

Sri M. Venkaiah Naidu :— Sir, otherwise why should be conduct the Assembly and do all these things and waste money?

(BELL)

Mr. Speaker :— I am going to the next progrmme.

11. 10 a m.

సిహెచ్ రాజేశ్వరరావు:—రూల్స్ నిబంధనలు కోట్ చేసిన తరువాత లిటరల్‌గా చెక్నికల్‌గా మాట్లాడడం కంటెంప్ట్ ప్రొవైటీ చూడండి.

మిస్టర్ స్పీకర్ :— నేను చెప్పాను కదా.

Sri Ch. Rajeswara Rao:—Sir, it is improper to the Ministers concerned to be absent during the Session from the Debates.
వారు హైం ఎడ్జస్ట్ చేసుకోవాలి. అందుకు తగిన పద్ధతి చూడాలి.

Mr. Speaker:—I have already observed alike-unless it is otherwise impossible, he should be present.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు:—అదర్ వైజ్ ఇంపాజిబుల్ అనేది మీరు చూడాలి.

Annual Financial Stamement (Budget) For 1981-82.

Voting of Demands for grants

—Administration of Religious Endowments-Excise-Dist. Administration-Land Revenue departmet-Stamps&Registration-Relief on Account of Natural Calamities-

Commercial Taxes Admn. Compensation and Assignment to local Bodies of P. R. Institutions, Political and other Pensions, Civil Supplies Administration.

శ్రీ సి. నారాయణరెడ్డి (మంత్రి) :—అధ్యక్షా, ఈ రోజున సభ వారి ఎదుట ఉన్న డిమాండ్లను బలపరుస్తూ నేను కొన్ని సూచనలు చేయదలచుకున్నాను. వారు ప్రవేశపెట్టిన బడ్జెటులో 12 సూత్రాల కార్యక్రమం గురించి చెప్పలేదు. ఇందిరాగాంధీగారు ప్రతిపాదించిన 20 సూత్రాలతో బాటు 12 సూత్రాల కార్యక్రమం కూడా వారు అమలుచేయాలని చెప్పి ఉన్నారు. వాటి అమలుకై తగిన చర్య తీసుకొనుట లేదు. ఇది శోచనీయమైన విషయం. 12 సూత్రాల కార్యక్రమం అమలు చేయని కారణంగా ప్రతి వాడలో, ముఖ్యంగా కార్మికులు నివసించే వాడలలో, అధిక సంఖ్యలో ఈ దుకాణాలు ఏర్పాటు చేయబడ్డాయి. జీతాలు తీసుకునే రోజులను డ్రై రోజులుగా చేయాలనిఅన్నప్పటికి దానిని అమలు

చేయడం లేదు. ఇందువల్ల త్రాగుడు విపరీతంగా పెరిగిపోయింది. గ్రామాలలో సాయంత్రం పైటకు వెళ్లడానికి లేని పరిస్థితులు ఏర్పడుతున్నాయి. 12 సూత్రాల కార్యక్రమం గట్టిగా అమలు చేస్తే బాగుంటుంది. లేనినాడు వెనక బడిన బలహీన వర్గాల ఆర్థికాభ్యున్నతికి మనం చేసే కార్యక్రమాల వల్ల ఫలితం సున్న అవుతుంది. వారు అధికంగా సంపాదించిన డబ్బును త్రాగుటకే ఖర్చు చేస్తున్నారు కనుక 20 సూత్రాల కార్యక్రమంతో బాటు 12 సూత్రాల కార్యక్రమం కూడా ప్రత్యేకంగా అమలు చేయాలని మనవి చేస్తున్నాను ఎక్సైజు శాఖలో వంకోట్లు వస్తున్నాయని సంతోషపడుచున్నారు. కానీ ఆదాయం కొరకు మాత్రమే చూడడం సబబైనది కాదు. వేరే రూపాలలో ఎంత వ్యయం అవుతున్నది మాన్ డెస్ ఎన్ని నష్టపోతున్నాము, ఎంతగా అనారోగ్యానికి వారు గురి అవుతున్నారు ఇ.ఎస్.ఐ. హాస్పటలులో వారు గురి అవుతున్నా వ్యాధులకు ఎంతటి న్యాయం కలగచేస్తున్నాం అనేది గమనిస్తున్నట్లు లేదు. కమర్షియల్ టాక్సుల రూపంగా యింతకు రెండతలు మూడింతలు సంపాదించుకోగలుగుతాము. కొన్ని లీకేజిలు వున్నాయి అనుకొండి. వాటిని అరికట్టితే యింకా ఎక్కువ సంపాదించవచ్చును. ఆదాయంకొరకు యితర శాఖలతో పోటి పడవద్దని యిందుమూలంగా గ్రామా సీమలను పాడుచేయవద్దని ఎక్సైజ్ శాఖ మంత్రిగారిని కోరుతున్నాను. మనం చెపుతున్న సిద్ధాంతాలను ఓట్లకు నోట్లకు దగ్గర సంబంధం వుడడం వల్ల అమలు చేయడం లేదనే భావం గ్రామాలలో వుంది. About alchohol, according to the Dictionery and by the Supreme Court it has been decided as Injurious article.. (Shri A. Esware Reddy in the Chair)

దీనిని తయారుచేయడానికి సిర్పంధాలు తప్పనిసరిగా అవసరం. మన రాష్ట్రంలో ప్రస్తుతం 181/2 ఫ్యాక్టరీలు మాత్రమే వున్నాయి. తెలంగాణా ప్రాంతంలో రెండున్నర మిగితావి కేంద్ర ప్రాంతంలో వున్నాయి. ఆంధ్రా ప్రాంతంలో ఉన్నవాటిలో ఒక్కటి తప్ప మిగితావి ప్రైవేటు రంగంలో వున్నాయి. ఆల్కహాలు తయారు చేయుటకు ప్రవేటు రంగాన్ని అనుమతించుట చాలా డేంజరస్. వీటిని జాతీయం చేయాలి. వీటిని అన్ని బిల్లాలకు లభ్యమయేటట్లు చేయాలి. జహీరాబాదులోను కృష్ణాలోను కర్నూలులోను స్థాపించడం అవసరం. ఈ విషయంలో తగినచర్య తీసుకుంటారని ఆశిస్తున్నాను. ఆల్కహాలును లైఫ్ సేవింగ్ డ్రగ్సు తయారి చేయడానికి వుపయోగిస్తారు. కనుక దానిని ఈవెస్ గా డిస్ట్రిబ్యూట్ చేస్తే బాగుంటుంది. నిన్న కొంతమంది గౌరవ సభ్యులు గీత పారిశ్రామికుల సమస్యల గురించి మాట్లాడారు. గీత కార్మికులు హక్కుమాలిఖానాను నేరుగా రైతులకు చెల్లించాలని అంటున్నాము. అది మంచి చర్యయే. ఇదివరకు రైతులు వీరిని చాలా బాధలకు గురిచేసే వారు. యిప్పుడు కూడా రైతులు హక్కుమాలిఖానాను తీసుకోడానికి నిరాకరిస్తే ఏమి చేయాలో గీత

కార్మికులకు తోచుటలేదు. ఏ చెట్టునైతే వారికి ఎలాట్ చేసారో దానికి సంబంధించిన హక్కుమాలిఖానాను తహసీలులో జమ చేయడానికి కాని రైతుకు ఎంవో ద్వారా పంపించడానికి కాని అవకాశం కలిగిస్తు రూల్సులో మార్పు చేయాల నిఁరుతున్నాను.

(శ్రీ ఎ. ఈశ్వర రెడ్డి చైర్మన్‌గా అధ్యక్ష స్థానంలోవున్నారు)

రైతు బాగుంటే రాజ్యం బాగుంటుంది. వారి విషయమై రెండు సూచనలు చేస్తున్నాను. హరాజు పద్ధతి అనుసరించడం వల్ల వేల కోట్ల రూపాయలు వేలం వాడుతూండడం వల్ల తప్పనిసరిగా కల్తీ కల్లు తయారుచేయవలసిన అవసరం వస్తున్నది అందువల్ల వెనుకటి పద్ధతిలో అప్‌సెట్ ప్రైస్ మీద వారికి ఇస్తే గీత కార్మికులు ప్రతికగలుగుతారు అందుకే ఆదాయం కోరకు ఇతర శాఖల వారితో పోటీ వద్దని ఎక్సైజ్ అమాత్యుల వారికి చెబుతున్నాను. మానిక్ రావ్ గారితో పోటీ పెట్టుకుంటే వారిని ఏ కోశాన చేరలేము బడ్జెట్‌లో కాని వేరే కాని. రెండు మూడు కోట్లు నష్టమైనప్పటికి అప్‌సెట్ ప్రైస్ మీద ఇవ్వాలని మంత్రి గారికి సూచిస్తున్నాను అధికసంఖ్యలో చెట్లు పెంచాలని ప్రతి సారి చర్చిస్తున్నాం కాని ఒక నిర్ణయానికి రాలేకపోతున్నాము. హరిజనులకు గిరిజనులకు నేద్యానికి భూములు కేటాయిస్తున్నాము. ప్రభుత్వ ఆధీనంలో ఉన్న భూములలో పిలైతే చెట్లు పెట్టవచ్చును. నేను త్రాగాలి అని చెప్పడం లేదు. కల్లు మరువండోయ్ అనే పాట నాకు జ్ఞాపకం ఉంది. సారా బ్యాన్ చేసి నీరా పెట్టిస్తే బాగుంటుంది అది ప్రోటీన్ ఫుడ్ అన్నారు. జస్టిస్ కృష్ణచంద్ గారు అన్నారు. He is supposed to be adict of prohibition. "There was no harm if Neera is taken." చెట్ల సంఖ్య పెంపొందించాలని మనవిచేస్తున్నాను. ఆంధ్రప్రదేశ్‌లోనికి పెద్ద ఎత్తున ప్రక్క రాష్ట్రాల నుంచి స్మగ్లింగ్ అవుతున్న సంగతి అందరికి తెలుసు. మంత్రి గారి దృష్టికి వచ్చిందో లేదో తెలియదు. దానిని అరికడితే గీత కార్మికులకు అప్‌సెట్ ప్రైస్‌కు ఇచ్చినందువల్ల వచ్చిన నష్టాన్ని మరంభర్తీ చేసుకోవచ్చును 15–16 కోట్లు సంపాదించుకోవచ్చు ఇక రివెన్యూ శాఖకు సంబంధించి ఏ క్రొత్త ప్రభుత్వం వచ్చినా, క్రొత్త ప్రభువు వచ్చినా, స్ట్రీంలైనింగ్, ఓవర్‌హాలింగ్ అంటూంటారు. ముక్కుకు చీమిడి వస్తే ముక్కు కోసుకున్నట్లు. చివరకు చేసింది ఏమిట లేదు రివెన్యూ బోర్డును రద్దు చేసి కమిషనర్లను పెట్టారు. 28 జిల్లాలలో 28 కింగ్‌డమ్స్ ఏర్పాటు అయాయి. వారిపై ఎవరికి నిఘా కాని నిగరాణి కాని లేదు ఇదివరకు ఒక రివెన్యూ బోర్డు మెంబరు వెళ్లాడంటే చక్కగా పరిపాలనకు సంబంధించి ప్రభుత్వం ఇచ్చిన సూచనలు అమలు జరిగాయో లేదో చూసి పర్యవేక్షణ చేసే వాడు. రివెన్యూ బోర్డును మళ్లపెడితే బాగుంటుంది ఎన్ని నిర్బంధాలు పెట్టినప్పటికి ఒకరికి భూమి ఇచ్చిన తరువాత భూమి అమ్మకూడదని చెప్పినప్పటికి భార్య ఆరోగ్యం నిమిత్తమో పిల్లల విద్య నిమిత్తమో అమ్మడం అవసరం అవుతుంది. ప్రభుత్వ భూములు రోజూ అమ్ముకుంటాడు. రిజిస్ట్రేషను ఎక్కడికో పోయి చేసుకునే బదులు గ్రామాలలో ఉన్న పట్వారీలకు ఆ అధికారం ఇచ్చినట్లయితే ఆదాయం వస్తుంది, వారికి

సౌకర్యంగా ఉంటుందని సూచిస్తున్నాను. కనీసం కొన్ని గ్రామాలను ఒక గ్రూపుగా తీసుకొని ఐనా విలేజి ఆఫీసర్లకు రిజిస్ట్రేషను చేసే అధికారం ఇస్తే బాగుంటుంది. 978 లో మనం రికార్డు ఆఫ్ రైట్స్ తయారు చేయాలని అన్నాము. పెద్ద ఎక్సర్‌సైజ్ జరిగింది. లక్షలాది రూపాయలు వ్యయం చేసాము. దీనివల్ల లాభం ఏమైనా కలిగిందా? నేను పరీక్ష చేసి చూస్తే ప్రయోజనం సున్న. రికార్డు తయారు చేసినప్పుడు వచ్చే జమాబందీలో దానిని అమలుచేయాలని చెబితే కొంత ప్రయోజనం ఉంటుంది. కాని అట్లా జరగడం లేదు. ఎక్సైజుకు సంబంధించి కన్‌స్యూమరుకు కూడా కొన్ని ప్రయోజనాలు కలుగచేస్తే బాగుంటుంది. ఈ డిపార్టుమెంటు నుంచి ఏ విధమైన సదుపాయం రావడం లేదు కన్‌స్యూమరుకు. ఆరోగ్యాలు పాడుచేసుకుంటున్నారు, స్త్రీలు ఎంతో బాధలు పడుతున్నారు, శాంతి భద్రతల సమస్య కూడా వస్తున్నది. గీత పారిశ్రామికులకు కొన్ని సౌకర్యాలు కలిగించిడానికి కన్‌స్యూమర్‌కు కొన్ని సౌకర్యాలు కలిగించడానికి ఈ ఆదాయంలో కొంత ఖర్చు చేయాలని కోరుతున్నాను. గిరిజనులువారే గీసుకుని త్రాగే హక్కు కావాలంటున్నారు. అటువంటి అనుమతి ఇవ్వడం మంచిది కాదని మనవిచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

11-20.a.m

శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ(హిమాయత్ నగర్):- అధ్యక్షా, దేవాదాయ ధర్మాదాయ శాఖకు సంబంధించి మాకు ఇచ్చిన నోట్ మూడవ పేజీలో ఇట్లా ఉంది: It has taken up the renovation programme of the important temples like TRIPURANTHAKESWARA SWAMY temple, Tripuranthakam in prakasam District; SIDHOUTESWARASWAMY Temple, Sidhoutam in Cuddapah District, UMAMAHESWARA-SWAMY Temple, Umamaheswaram in Mahaboobnager District; which are started to be traditional Gateways of Srisailam... మంత్రిగారు నాలుగవగేటును పూర్తిగా మరచి పోయినట్లున్నారు. అదే ఆలంపూర్. తుంగభద్రా నదీ తీరాన ఉంది. కోట్ల సంవత్సరాల చరిత్ర ఉందని చెబుతారు. స్కందపురాణంలో శివుడు చెబుతాడు-శ్రీశైలమునకు తూర్పున త్రిపురాంతకము, దక్షిణమున సిద్ధవటము, పశ్చిమము అలంపురము, ఉత్తరమున ఉమామహేశ్వరము మహాద్వారములు. దీనిని బ్రహ్మేశ్వర క్షేత్రమని అంటారు. బ్రహ్మేశ్వరుడు రసలింగంగా చెప్పబడినాడు. అలంపూర్ కాశీతో పోల్చబడింది. దీనిని దక్షిణ కాశీ అంటారు. రెంటికి ఎన్నో పోలికలు చెబుతారు శ్రీశైలస్య పశ్చిమో భాగే అలంపురాఖ్య క్షేత్రస్య బ్రహ్మేశ్వర లింగో జాయతే. దీనిని దక్షిణ కాశీ అని చెప్పడానికి కాశీలో విశ్వనాథుడుంటే ఇక్కడ బ్రహ్మేశ్వర స్వామి ఉన్నాడు అక్కడ అమ్మవారు విశాలాక్షి ఉంటే ఇక్కడ జోగులాంబ ఉంది. అక్కడ గంగానది ఉంటే ఇక్కడ తుంగభద్ర ఉంది కాశీలో 64 ఘట్టాలు 18 తీర్థాలుంటే ఇక్కడ కూడ 64 ఘట్టాలు 18 తీర్థాలున్నాయి. అక్కడ గంగా: జమున నదులుంటే ఇక్కడ కృష్ణా, తుంగభద్ర ఉన్నాయి. అక్కడ వరుణ, ఆని ఉంటే ఇక్కడ వేద, నాదావతి ఉన్నాయి. అక్కడ గయలో గదాధర స్వామి ఉంటే

ఇక్కడా గదాధరుడున్నాడు, పాపనాశనిలో. ఇంతటి గొప్ప క్షేత్రాన్ని రినొవేట్ చేయలేదు. ఇది ఏమిటో కూడా జ్ఞాపకం లేదు. మన దేశం మొత్తంలో ఉన్న 18 శక్తి పీఠాలో ఆలంపూర్ ఒకటి 18 శక్తి పీఠాల్లో ఈ విధంగా చెప్పబడిఉన్నాయి:

లంకాయాం శాంకరీ దేవి కామాక్షి కాంచికాపురే
పద్మ్యామ్నే శృంఖలాదేవి చాముండి క్రౌంచ పట్టణే
అలంపురే జోగులాంబా శ్రీశైలే భ్రమరాంబికా
కొల్లాపురే మహాలక్ష్మి మహురే ఏకవీరికా
ఉజ్జయిన్యాం మహా కాళి పీఠ్యాంచ పురుహూతికా
ఓఢ్యాణే గిరిజా దేవి మాణిక్య దక్ష వాటికే
కురుక్షేత్రే కామరూపి పర్ణియాగే మాధవేశ్వరీ
జ్వాలాయాం వైష్ణవీదేవి గయే మాంగల్య గౌరికా
వారణాస్యాం విశాలాక్షి కాళ్మీరే తు రస్వతీ
అష్టాదశేషు పీఠేషు శక్తయో ముని సంస్తుతా

దక్ష యజ్ఞం సందర్భంలో పార్వతి అగ్ని ప్రవేశం చేస్తే ఆ శవాన్ని శివుడు తీసుకపోతుంటే ఆక్కడా అక్కడా దేశంలో ఒక్కక్క ముక్క పడ్డట్లు ఆ విధంగా పడ్డ ప్రతి చోటు ఒక శక్తి క్షేత్రమైనట్లు చెబుతారు. చెవ్వు భాగం ఆలంపూర్ లో పడిందని పురాణాల్లో వర్ణించారు. చారిత్రకంగా కానిఅధ్యాత్మికంగా కాని ఇంతటి ప్రాధాన్యత ఉండడం మాత్రమేకాక అక్కడి శిల్పసంపద మానవులను విభ్రాంతి పరుస్తుంది. మానవుడు ఎంత చక్కని శిల్పాన్ని తయారు చేయగలిగాడు అనిపిస్తుంది. రససిద్ధులు అక్కడ చేసారని చెబుతారు. ఎర్రటి శిలలు. వైతే అక్కడ మనకు కనిపిస్తాయో అవి అక్కడివి కావు కర్నూలు నుండి బండ్లలో వాటిని తెచ్చేవారు. కంచెన బండ్లు తెచ్చే కాదన వోలే నేటి కర్నూలు అయినది. నాటి హేమలాపురి నేటి అలరపురమైంది, ఇటువంటి మహాక్షేత్రాన్ని శిల్ప సంపదను పరరక్షించి డెవలప్ చేయాలని ప్రభుత్వం అనుకోడం లేదా ? ఎందుకు నెగ్లెక్ట్ చేస్తున్నారు ? ఎందుకు పట్టించుకోడం లేదు? కేంద్ర పురావస్తు శాఖ వారు అక్కడ ఒక మ్యూజియం ఏర్పాటు చేసారు.

ఆర్కియలాజికల్ డైరెక్టరుగారు ఈ శిల్పాల గురించి ఒక చక్కని పుస్తకాన్ని ప్రచురించారు. అలంపూర్ లో ఒక స్కల్పచర్ ఇన్‌స్టిట్యూట్ ని పెడతామన్నారు ఆలాంటి ఇన్‌స్టిట్యూట్‌ని అక్కడ ఏర్పాటు చేస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను. దేవాలయాలు మునిగిపోకుండా అనేక విగ్రహాలను అక్కడకు తరలించారు. మంత్రిగారు యిక్కడకు వచ్చి నిర్ణయాలను తీసుకోవాలని రెనొవేషన్ ప్రోగ్రామ్‌ని అక్కడ కూడా ప్రారంభించాలని కోరుతున్నాను. ఆర్కియలాజికల్ డిపార్టుమెంటు మ్యూజియంలో వున్న శిల్పాలు చాల మహత్తరంగా వున్నాయి. యాత్రీకులు వచ్చినపుడు వుండటానికి గెస్టు హౌస్ లేదు. రూమ్స్ లేవు. బాత్ రూమ్స్ లేవు సరియైన పబ్లిసిటీ లేదు. యాత్రీకులు 11.30 a.m.

రాష్ట్రాలనుకున్నా సౌకర్యాలు లేకపోవుటవలన రాలేకపోతున్నారు. తిరుపతి కూడా ఒకప్పుడు ఇదేపరిస్థితిలో వుండేది శ్రీశైలం పరిస్థితి తెలుసు. భక్తులు వచ్చినపుడు వుండేదానికి సౌకర్యాలు కలుగచేయవలసిన ధర్మం ప్రభుత్వం పైన వుంది. అందువలన గెస్టుహౌస్, రిఫ్రెషింగ్ రూమ్స్ ఏర్పాటు చేయాలి, వేద పండితులు అక్కడకు వచ్చి పెండ్లిండ్లు చేసుకోవాలంటే ఎలాటి సౌకర్యం లేదు. కల్యాణ మండపమును నిర్మించాలని కోరుతున్నాను. అర్చకుల వసతి సౌకర్యాలు లేవు. ఏర్పాటు చేయాలి. గోడకట్టినందువలన బయటకు పోవాడానికి ఇంబ్బందిగా వుంది. అందువలన గ్రామములో లేవేటరీలను కట్టించాలి, యజ్ఞమండలము కట్టించాలి. బస్ సౌకర్యాలు కలిగించాలి. ఎంతో కష్టపడి తిరుపతిని అభివృద్ధిలోకి తెచ్చిన అన్నా గారి వంటి పెద్దల సలహాలను తీసుకోవాలి. యాత్రికులు రావడానికి, టూరిస్టులు రావడానికి ట్రాక్టిప్ స్పాట్ గా చేయడానికి ప్రయత్నం చేయాలి నా నియోజకవర్గములో పాతకాళింది. అను దేవాలయం వున్నది. పాత దేవాలయం. దాని రెనోవేషన్‌కి తిరుపతి దేవస్థానం వారు 88 వేలు ఇవ్వడానికి ఒప్పుకున్నారు. స్థానికులు 25 వేలు కట్టాలంటే అక్కడున్న హరిజనులు 25 వేలు ఎక్కడ నుంచి తీసుకువచ్చి కడతారు? 6000 వరకు వసూలు చేసారు. మిగిలా మొత్తమును మాఫీ చేసి వారిచే 88 వేలను శ్రమదానం చేస్తే ఈ దేవాలయం ఏర్పాటుకు అవకాశం వుంటుంది. ప్రజలు భక్తితో డబ్బు యిస్తున్నారు. దానికి ఒక రూపం ఇవ్వాలి. వచ్చిన డబ్బును మెటీరియల్ సైడ్‌నే ఖర్చు పెట్ట కూలీవరకు స్పిరిచ్యువల్ సైడున కూడ ఖర్చు చేయడం అవసరం.నేషనల్ ఇంటిగ్రేషన్ గురించి మాటాడుతున్నారు. నీతి గురించి మాట్లాడుతున్నారు. మిషనరీ జీల్‌తో పనిచేసినపుడు సమాజాన్ని వున్నత మైన స్థితికి తీసుకురాగలుగుతాము హిందువు అనగానే ముస్లిమ్స్‌కి ప్రతిరేకము అని అనుకోవడం పొరపాటు, కొన్ని మతాల గురించే పొరపాటున ఆలోచించేవారు యిటువంటివి లేవనెత్తారు Hinduism is not a religion It is a cult folowed by the people beyond the Indus and it is all absorb In Latin 'religion' means going back to the region. అందుచేత పరిమితి చేయడం మంచిది కాదు. స్పిరిట్‌తో ప్రోపగేట్ చేయాలి రెలిజియన్ అంటే లేటిన్‌లో గోయింగ్ బ్యాక్ టు దిరిజిన్. అంటే పరిశోధన కొరకు అని. సంస్కృతం డెవలప్ మెంట్ అన్నారు. వేదాలు నశించిపోకుండా రీసెర్చి చేయడానికి, గీతా స్టడీస్, యోగాసనాలు, ఇటువంటివి వీటిలో వున్న మహత్తులను కోఆర్డినేట్ చేయడానికి ఒక స్కూల్ఫచర్ సెంటర్, యోగవేదాంత యూనివర్సిటిని ఎండోమెంట్ డిపార్టుమెంట్,ఎడ్యుకేషన్ డిపార్టుమెంటువారి కలసి తిరుపతిలో ఏర్పాటుచేయాలని మనవి చేస్తున్నాను. సమయం లేదు రెవెన్యూ ఎక్సైజ్ వద్దులమీద మాట్లాడడానికి, కొన్ని చోట్ల ఇల్లీటాడిని కల్లులో కలవడం వల్ల ఆరోగ్యం దెబ్బతింటున్నది. ఇటువంటి కల్లీ చేయకుండా వుండేట్లు చూడాలని మనవిచేస్తున్నాను.

(శ్రీ ఎన్. రాఘవరెడ్డి:—అధ్యక్షా, రెవిన్యూ డిమాండులో శిస్తు వసూలును చూపించారు. ఈ సంవత్సరం 14 జిల్లాలలో తీవ్రమైన కరువు పరిస్థితి వుంది 1989 ఫసలీలో అన్నారు. 1989 ఫసలీలో 88 కోట్లువసూలు అయినట్లుగా చూపించారు. అది ఏమిటో అర్థము కాకుండా వుంది. వివరించాలని కోరుతున్నాను. 14 జిల్లాలలో తీవ్రమైన కరువు పరిస్థితి వుంది కన్‌సమ్‌ప్షన్ లోన్స్ డిస్ట్రిక్ట్స్ తక్కువిగా యిస్తారు. ఈ సంవత్సరం చాలా కొంచెము కూడ కేటాయించకపోవడం వల్ల పని లేని వారు చాలా యిబ్బంది పడుతున్నారు. దూర ప్రాంతాలకు పోయి పని చేసుకోగలిగిన వారు పోయి పని చేసుకొంటున్నాగు ఎక్కడకు పోకుండా అక్కడే వున్న వారు యిబ్బంది పడుతున్నారు. 5 ఎకరాల లోపు తరి, 10 ఎకరాల మెట్టవున్న వారికి శిస్తు మాఫి చేసామని చెబుతున్నారు. అది యింతవరకు అమలుపరగడంలేదు. "మేము ఆర్డర్స్ వేశాము" అని యిందులో చూపించారు. ఏ జిల్లాలో ఎంత మాఫీ పచ్చిందో చూపిస్తారని అనుకున్నాను. అది కూడ ఏమీ లేదు, దీనిలో ఆర్డర్ వేశామని వచ్చింది కాని ఆర్డరు ఆర్డరుగానే వుంది. అమలు జరుగలేదనేది మా అనుభవం పత్రికలలో వస్తే కూడ కలెక్టర్సును ఆదేశించామని చెప్పారు. మంత్రిగారు మా నల్గొండకు వచ్చినవుడు వారి దృష్టికి తీసుకువచ్చాము. బావులక్రింద సేద్యము అయిన దగర 5 ఎకరాల లోపల వారి నుంచి కూడాశిస్తు వసూలు చేశారని వారి దృష్టికి తీసుకువస్తే ఏమీ కాదు అన్నారు కాని ఇంతవరకు ఏవిధమైన చర్య తీసుకోన లేదు.

(శ్రీ ఎన్. జనార్దనరెడ్డి:—ఎవరి దగ్గర కలెక్ట్ చేశారో స్పెసిఫిక్‌గా ప్రాసి యివ్వాలని అడిగాను. ఫలానా గ్రామం అన్నారు. ఎవరి దగ్గరనుంచి వసూలు చేశారో ఇప్పటికీ చెప్పకుండా ఈ విధంగా అభియోగం చేయడం మంచిది కాదు.

(శ్రీ ఎన్. రాఘవరెడ్డి:—నల్గొండ జిల్లాలో సేద్యము అయిన ప్రతి ఎకరానికి వసూలు చేశారు. మనుష్యుల పేర్లు చెప్పాలి అంటే నాదగ్గరే వసూలు చేశారని చెబుతున్నాను.

(శ్రీ ఎన్. జనార్దనరెడ్డి:—వసూలు చేశారని కాగితము మీద ప్రాసి యివ్వండి.

(శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— మొదట వూరు చెప్పాను, తరువాత పేరు చెప్పమన్నారు, ఊర్ల పేరు మనుష్యుల పేరుతో సహా చెప్పాను. ఇది వున్నటు వంటి పరిస్థితి. అందుకని దానిని సక్రమంగా అమలు జరపడానికి చర్య తీసుకోవాలి ఇక పట్టెదారు పాసు పుస్తకాల విషయం 71 లక్షలు అంటున్నారు. అందులో 48 లక్షలు కలక్టరు వారికి పంచారంటారు ఆ 48 లక్షలను కలక్టర్లు పంచితే అవి తీసుకువెళ్ళిన కారణాలు మాత్రం అందులో సగం కూడా పంచలేదు. అపి కరణాల వద్దనే వుండిపోయినవి. ఖిగిలావి కలక్టర్ల వద్ద వున్నవి. పాసు బుక్స్ గురించి చెప్పబట్టి రెండు సంవత్సరాలు అయింది. 100 పర్సంటు పంచకుండా వుండడానికి కారణాలు ఏమిటో మంత్రిగారు వివరించాలి. పట్టెదారు పాసు పుస్తకాలు బ్యాంకుల నుండి అప్పులు యివ్వడానికి బ్రహ్మాండంగా ఉపయో 11-40 a.m.

గపడుతుందని డిమాండులో చెప్పారు అప్పులు యివ్వడంనికి వాటిని బ్యాంకులు గుర్తించడం లేదు, గుర్తించే విధంగా మార్చాలి. దానికి కావలసిన చట్టాలు తీసుకువస్తే తప్ప లాభం లేదని మంత్రిగారి దృష్టికి తెస్తున్నాను. పోతే రికార్డు ఆఫ్ రైట్సు — 71 చట్ట ప్రకారం -వంద కాలంలో పూర్తి చేశామన్నారు. రికార్డు ఆఫ్ రైట్స వాస్తవ రికార్డుగా లేదు, ఎందుకంటే డిప్యూటీ తహసిల్దారు ముందుకు వచ్చినటువంటి అప్లికేషన్సును తీసుకోవాలని వుండడం వల్ల చాలా మంది రైతులకు తెలియక వారు అప్లికేషన్సు పెట్టుకోలేదు. వాస్తవ, స్వాధినదారు — రికార్డు ఆఫ్ రైట్సులో — వున్నట్లు చేయబడ లేదు. పైసలు అని చేసిన తరువాత 50 పర్సంటు వాస్తవ సాగుదారులు రికార్డు ఆఫ్ రైట్సులో లేరు చానిని ఆధారం చేసుకోవాలంటే కష్టం పోనీ అపీలు చేసుకోవాలంటే ఎంతకుముంచు అప్లికేషను పెట్టి వుంటే అది రిజక్ట్ అయి వుంటే తీసుకుంటాను అని తహసిల్దారు అంటున్నాడు అది శుద్ధ తప్పు. అలాంటి చోట వాస్తవ సాగుదారులు రికార్డు ఆఫ్ రైట్సులోకి తీసుకువచ్చే విధంగా రూల్సును మార్పు చేసి ఆ విధంగా యివ్వాలని చెబుతున్నాను. రెండవ దశ మూడవ దశ కార్యక్రమాలు అమలు జరుగుతున్నాయంటున్నారు, వెంటనే ఆదేశించాలి, తెలంగాణా ప్రాంతములో చాలా చోట్ల కొన్నవాటికి సాదా కాగితాల మీద వ్రాసుకొని సాగు చేసుకుంటున్నవి వున్నవి, అవి ఇంతవరకు రికార్డులోకి ఎక్కలేదు, ఒక సారి క్లారిఫికేషను యిచ్చారు., రిజిస్ట్రేషను యాక్టు ప్రకారము రిజిక్టు అయినవి ఎక్కించాలి అని. రెండవసారి యీ కాలం నుండి తీసి ఆ కాలం లో పెట్టాలన్నారు. ఇప్పటికి అ క్లారిఫికేషను కలక్టర్లకే అర్థం కాలేదు, మళ్ళి క్లారిఫికేషనుకు వ్రాస్తే ఆది ఇక్కడనే పడి వుంది అంగకని స్పష్టంగా వ్రాయించి రికార్డు ఆఫ్ రైట్సు సక్రమంగా అమలు జరిగే విధంగా తిరిగి ఆదేశాలు జారీ చేయవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను, ఈ కోఆపరేటివ్సులో అప్పులు తీసుకున్నప్పుడు న్నకారు చిన్న కారు రైతులకు రిజిస్ట్రేషను ఫీజు మాఫి వుంది గాని గ్రామీణ బ్యాంకులను యితరవాటి వద్దకు పోతే రిజిస్ట్రేషను ఫీజు మాఫి లేదు, అది అర్థం కావడం లేదు, అందుకని సన్న కారు చిన్న కారు రైతులు అప్పు తీసుకున్నప్పుడు రిజిస్ట్రేషను ఫీజు మాఫి చేయాలని మినిస్టరు గారిని కోరుతున్నాను, భూములు కొన్ని సందర్భంలో ఆంధ్ర ప్రాంతములో ఒక పద్ధతి తెలంగాణ ప్రాంతములో ఒక పద్ధతి వుంది, ఆంధ్ర ప్రాంతములో వున్న పద్ధతి—భూమి కొని రిజిస్ట్రేషను చేసుకుంటే వెంటనే ఆర్డరుతహసిల్దారుకు పోతే అక్కడి నుండి ఆయన ఆర్ . ఐ. కి పంపితే అతను వట్వారికి పంపిస్తే రిజిస్టరులో ఎక్కించే పద్ధతి అమలు ముఖ్యంగా జరుగుతున్నది తెలంగాణాలో అయితే జమాబంధిదాకా ఆగాలి. పట్వారీ వుంటే వుంటుంది, లేకపోతే పది ఏండ్ల క్రింద రిజిస్టరు అయినా అట్లాగే వుంటుంది. అందుకని ఆంధ్రా పద్ధతిని తెలంగాణాలో అమలు చేయడానికి ప్రయత్నం చేయాలి. ప్రధానంగా సర్వేసు యినామ్ములు తెలంగాణాలో పట్టాలు యిచ్చే వుద్దేశమందని బాగానే చెప్పారు. కాని ఆగు, ఏడు ఏండ్లుగా చూస్తున్నాము. ప్రధానంగా మీరు బలహీనవర్గాలు, బలహీనవర్గాలు అని

పార్టీదున శేచిన నుండి అంటారు ఆ బలహీనహీనవర్గాలకు చాకలి, కమ్మరి, కుమ్మరి యిలాంటి వారికి యినాములు వున్నవి. వాళ్ళ మీద అప్పులు దొరకడం లేదు, బ్యాంకులు అప్పులు యివ్వడం లేదు. తక్షణమే అని పట్టాలు అయ్యే విధంగా ఆర్డరు వేయాలని వారికి వాటి మీద అప్పులు తీసుకోడానికి అవకాశం కల్పించాలని కోరుతున్నాను. ఇది లేక పోవడం వల్ల హరిజనులకు, చాలా మంది బిలో పావర్టీ లైను వున్నవారికి ఎంతో నష్టం వస్తున్నది అందుకని తక్షణమే యినాములకు పట్టాలు చేసే కార్యక్రమం తీసుకోవాలి. ఇక ఎక్సయిజ్ డిపార్టుమెంటు విచిత్రమైనటువంటి పద్ధతిలో వుంది. గీత పారిశ్రామికులకు గీసేవాడికి చెట్టు అని టి. ఎఫ్. టి. అని ఏఫ్ అని యిస్తున్నారు. కాని హరాజ్ సమయములో నో డ్యూస్ సర్టిఫికెటు తెమ్మంటున్నారు. ఆ కాయాల లిస్టును హరాజ్ చేసే అధికారి ముందు పెట్టే ఏర్పాటు చేస్తే బాగుంటుంది. వారికి మామూళ్లు ముట్టాలనే విధంగా యీ నో డ్యూస్ సర్టిఫికెటు అనేది వుంది. అది అయిన తరువాత మళ్ళీ లైసెన్సు యిచ్చేప్పుడు నో డ్యూస్ సర్టిఫికెటు తెమ్మంటారు. అంటే పాటకు ముందు, తరువాత కూడ వారికి మామూళ్లు చెల్లించాలనే పద్ధతి తప్ప యిందులో యింకొకటి లేదు. బకాయల లిస్టును తెప్పించి అధికారి ముందు పెట్టుకునే పద్ధతిని రూపొందించాలి. రెండవది. ఎక్స్టెన్షన్ కు సంబంధించి. కాడిశెట్లు అదనంగా వుంటవి, అయితే సారా కాంట్రాక్టర్సుకు అయితే ఎంత సారా కావాలన్నా అదనంగా ప్రపోర్షనల్ రెంటు లేకుండా యిస్తారు. వీరికి అయితే ఎక్కువ ప్రపోర్షనల్ రెంటు యిస్తేనే యిస్తామంటారు. సారా కాంట్రాక్టర్సుకు గీత పారిశ్రామికులకు వ్యత్యాసం ఎందుకు వుండాలి? ఎక్స్ట్రా ప్రపోర్షనల్ రెంటు లేకుండా చెట్లు యిస్తే మంచిదని ప్రతిపాదిస్తున్నాను. ఎక్స్ గ్రేషియా విషయం. చెట్టు మీది నుండి పడి చచ్చిపోతే రెండు వేలు యివ్వడం వల్ల ఆ కుటుంబానికి ఏమి వస్తుంది? కనీసం పది వేల రూపాయలకు అయినా మార్చాలి. గీత పారిశ్రామికుల నుండి వచ్చే ఆదాయములో పది పర్సంటు వారి సంక్షేమ నిధికి కేటాయించి దాని నుండి కొంత యిచ్చే పద్ధతిని రూపొందిస్తే ఆ కుటుంబాలకు వుపయోగపడుతుందని మనవి చేస్తున్నాను. ఒక గ్రామములో మూడు చెట్లు వాలుగు చెట్లు వస్తున్నవి కనీసం 15 చెట్లు అయినా వుండాలి. మాగ్జిమం పెట్టారు గాని మినిమం 15 చెట్ల కంటే తక్కువ వుండకూడదని చేస్తే తప్ప లాభం లేదు మీకు పన్ను కట్టాలి, వారి కుటుంబాలను పోషించుకోవాలి. అందుకని 15 చెట్ల కంటే తక్కువ వుండకూడదనే నిబంధనను రూపొందించి అంతకంటే ఎక్కువ వుంటే యింకొక గ్రామానికి కేటాయించాలని కోరుతున్నాను. కొత్త చెట్టు గీసివప్పుడే పారదు. అటువంటి వాటికి మూడు సంవత్సరాలు మినహా యింపు ఇవ్వాలని కోరుతున్నాము. పోతే 60 ఏండ్లు దాటిన గీత పారిశ్రామికులకు వృద్ధాప్యపు పెన్షను యివ్వాలి. అనేక రకాల ఫ్యామిలీ బెనిఫిట్ ఫండు స్కీమ్సు అని గ్రాడ్యుటి అని పెట్టి ఎంతో మందికి ఇస్తున్నాం. 60 ఏండ్లు గీచి ప్రభుత్వ ఖజానాకు డబ్బు సమకూర్చిన తరువాత చేతకాకుండా పోయినప్పుడు అతనికి వృద్ధాప్యపు పెన్షను యివ్వకపోతే కోడలు బువ్వ పెడితే తింటాడు లేకపోతే

బజార్లోకి వెళ్ళి చివ్వ పట్టుకొని అడుక్కు తినవలసిన పరిస్థితి వస్తుంది. అందుకని గీత పారిశ్రామికుల వంశపారంపర్యాన్ని దృష్టిలో పెట్టుకొని పాత వృద్ధాప్యపు పెన్షన్స్ యివ్వాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ సి. వి. శేషారెడ్డి (సర్వేపల్లి) :—అధ్యక్షా, పరిపాలనాదక్షులు, చైతన్యవంతులైన ఆరుగురు మంత్రులు ప్రవేశపెట్టిన డిమాండ్సును బలపరుస్తూ కొన్ని సూచనలు చేస్తాను. ముఖ్యంగా రెవిన్యూ డిపార్టుమెంటులో ఎన్నో సంస్కరణలు చేసిన తరువాత కూడ లోపాలు లేకుండా పోలేదు. భూస్వాధీన వారోత్సవాల సందర్భములో అనేకమంది పేద ప్రజలకు భూములు పంచారు అదే విధంగా జాయింటు పట్టాల విభజన జరిపారు, పాసు పుస్తకాలు చేశారు. పట్టాదారు పాసు పుస్తకాలు చాలా ముఖ్యమైనవి వాటి పంపిణీ యిప్పటికి కూడ కొనసాగలేదు. ముఖ్యంగా యీ గ్రామాధికారులు అధికారం వున్నంతవరకు గ్రామ పరిపాలనలో మార్పు రానంతవరకు యివి జయప్రదంగా జరుగవని మనవి చేస్తున్నాను. పట్టాదారు పాసు పుస్తకాలు గాని జాయింటు పట్టాల విభజన గాని చట్టం ద్వారా యుద్ధ ప్రాతిపదిక మీద యీ రెండిటిలోపల జరుగాలనే నిబంధన తీసుకురావాలి. అలాగాకుండా రావణాసురుడి కాష్టం లాగా పట్టాదారు పాసు పుస్తకాలు పంచుతూ వుండడం ధర్మం కాదు. పేద ప్రజలు, బలహీన వర్గాలవారు ఏ అప్పుకోరకైనా బ్యాంకులకు వెళ్లాలన్నా పట్టేదారు పాసు పుస్తకాలు లేనిదే సాధ్యం కాదు. గ్రామాధికారుల దగ్గరకు పోతే ప్రతి రోజు వాయిదాలు వేస్తారు ఆ గ్రామాధికారుల సమస్యలు పరిష్కరించడంలో ఈ ప్రభుత్వం ఎంతో ముందంజ వేసింది కాని ఆ గ్రామాధికారుల వ్యవస్థలో ఎంతటి మార్పు రాలేదని మనవి చేస్తున్నాను. 20 అంశాల ఆర్థిక కార్యక్రమం మీద, పేద ప్రజానీకం సంక్షేమం పట్ల ఈ ప్రభుత్వం ఎంతో విప్లవాత్మకంగా పని చేస్తున్నది. ప్రతి ఒక్కదానికి ఈ గ్రామాధికారులు ఆ గ్రామంలో ఉన్నటువంటి భూస్వాముల పేరంట్సుగా పని చేస్తున్నారని నేను ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఒక రెవిన్యూ ఇన్స్పెక్టరు పట్టాపంపకానికి ఎంపిటా విచారణకు కాని ఆ గ్రామానికి పోయి ఆ గ్రామాధికారి ఇందులో కూర్చొని ఆయన చెప్పిన రిపోర్టును వ్రాసుకోవడం జరుగుతున్నది కాని ఆ గ్రామంలో దండోరా వేసి ఎవరైతే అర్జీ పెట్టారో వారిని పిలిపించి ఒక ముఖ్య ప్రదేశంలో కూర్చొని ఎంక్వయిరీ చేయుటం లేదని మనవి చేస్తున్నాను. ఈ భూములు పట్టాలు ఇచ్చేప్పుడు అనేక ఇబ్బందులు కలుగుతున్నాయి. బూజు పట్టిన ఫీజులు పెట్టుకొని వాటి ప్రకారం వ్యవహరించాలని అధికారులు చెబుతున్నారు. ఉదాహరణకు ఒక విషయం తెలుపుతాను.

11.15 a. m. సొంపోరంబోకు అని ఒక భూమి ఉంటే దానిని వెరిఫై చేసి ఇక్కడ సొనా లేదు పట్టా భూమి సాగుకు లాయకీ అయిన భూమి అని దెవ్వూటి తహశీల్దార్ రిపోర్టు ఇస్తే స్వయంగా ఆర్.డి.ఒగారు ఆ భూమిని చూసి ఇది సొన కాదని ప్రాసేదాకా వాయిదాలు వేస్తూ ఆ పేద ప్రజలను కాలూకా కార్యాలయం

చుట్టూ త్రిప్పుతున్నారని మనవిచేస్తున్నాను. ఆ విధంగా కాకుండా ఆ భూమిని ఒక డెప్యూటీ తహశీల్దారు చూసి సర్టిఫై చేసిన రోజున, ఇది పొరంబోకు కాదని చెప్పిన రోజున ఆయనకు పట్టా ఇవ్వడం మంచిదని మనవి చేస్తున్నాను. వెల్లూరు జిల్లాలో 80 సంవత్సరాల నుంచి అనేక చెరువు భూములను పేదప్రజానీకం సాగు చేసుకొంటున్నారు. ఆ చెరువులను డిస్‌మాంటిల్ చేసి ఆక్కడ రైతులు వంటలు పండించుకొంటూ ఉంటే ఈ రోజుకు కూడా రైతులకు పట్టాలు రాలేదు. ఆ పట్టాలు కావాలంటే ఏదో క్యాబినెట్ డెసిషను తీసుకోవాలి లేకపోతే పి.డబ్ల్యు.డి. అధికారులు ఎంక్వయిరీచేసి దీనిలో ఇబ్బందిలేదని ధ్రువీకరిస్తేగాని పట్టాలు వస్తాయని అంటున్నారు. కాబట్టి ఈ ప్రభుత్వం ముందుంజవేసి ఆటువంటి ఆటంకాలు లేకుండా చూసి ఆ పేద ప్రజలకు పట్టాలు ఇచ్చేట్లు చూడాలని మనవి చేస్తున్నాను, డబుల్ ఎసెస్‌మెంటు టాక్సు అని ఒకటి ఉంది ఆ చెరువులో 8నెలలు నీళ్ళు ఉంటే ఈ డబుల్ ఎసెస్‌మెంటు టాక్సు వేస్తారు పూర్వపు రిపోర్టును ఆధారంగా చేసుకొని 8 మాసాలు నీళ్ళు లేని చెరువులను కూడా డబుల్ ఎసెస్‌మెంటు క్రింద చేర్చారు. వాటిమీద అప్పీలు చేసినా ఈరోజు వరకు నిర్ణయం తీసుకోలేదు. ఆటువంటి విషయంలో ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధవహించి ఈ రైతులు యిబ్బందులు పడకుండా చూడాలని మనవి చేస్తున్నాను.

తాలూకా కార్యాలయాలలో కాని జిల్లా కార్యాలయాలలో కాని ఎవరు ఏమి ఆర్జీ పెట్టుకున్నా దానికి ఎప్పుడూ ఎకనాలడ్జి చేయరు. ఆ అధికారికి, ఆ కార్యాలయంలో ఉన్న గుమాస్తాకు ఆర్జీ పెట్టిన వ్యక్తి కనిపించే వరకు ఆ కాగితాన్ని ముందుకు తీయడం లేదు. ఆ విధంగా కాకుండా ప్రతి కాగితాన్ని ఎకనాలడ్జి చేయాలని కోరుతున్నాను తాలూకా కార్యాలయాలలో కాని జిల్లా కలెక్టరు కార్యాలయాలలో కాని ఎప్పుడో 80 సంవత్సరాల నాడు నియమించిన స్టాఫ్ ఇప్పటికి ఉన్నారు. ఈనాడు రెవిన్యూ డిపార్టుమెంటులో అనేక సమస్యలు పెరిగాయి? ప్రతి సమస్య, ప్రతి అభివృద్ధి కార్యక్రమం ఈ రెవిన్యూ డిపార్టుమెంటు చేతిలో ఉంది ఆటువంటి పరిస్థితులలో స్టాఫ్‌ను పెంచకుండా కేవలం అధికారాలు తీసుకుంటే లాభం లేదని మనవి చేస్తున్నాను. ఎన్.జి.ఓలు కొర్రీలు వేయడంలో ఆఖండులు. వారు పేద ప్రజలకు పట్టాలు ఇచ్చేదానిని గురించి ఆలోచన చేయకుండా అక్షేపణలు తెలపడంలో స్పెషలైజు చేశారు. ఆ ఫైలు మీద కొర్రీలు వేసి ఆ కార్యాలయానికి ఈ కార్యాలయానికి తిప్పుతున్నారు. ఆ విధంగా చేయవద్దని ఎన్.జి.ఓ మిత్రులను కోరుతున్నాను.

అగ్ని ప్రమాదాలకు సంబంధించి ఒక సూచన చేయదలచుకున్నాను. అగ్ని ప్రమాదాలకు ఎప్పుడో నిర్ణయించిన జి.ఓల ప్రకారం ఒక ఇల్లు కాలిపోతే 150 రూపాయలు ఇస్తున్నారు, మామూలు పరిస్థితులలో హరిజనులు, గిరిజనులు, వెనుకబడిన కులాల వారికి ఇల్లు కట్టుకోవడానికి వెయ్యి రూపాయలు ఇస్తున్నప్పుడు వీరికి 150 రూపాయలు ఇవ్వడం చాలా అన్యాయం. ఆటువంటి

జి.ఓ ఉందని మంత్రి వర్యులు చెప్పే బదులు ఆ జి ఓను ఎందుకు పంస్కరించ కూడదు? ఇల్లు కాలిపోయినప్పుడు తన సర్వస్వాన్ని కోల్పోతున్నాడు. అటు వంటి వ్యక్తికి వెయ్యి రూపాయలు యిచ్చి ఆదుకోవడంలో తప్పేమి ఉందని అడుగుతున్నాను. అగ్ని ప్రమాదాలలో ఇల్లు ఆహుతి అయిపోయినప్పుడు అతనికి వెయ్యి రూపాయలు ఇచ్చే చట్టాన్ని తయారు చేయాలని మంత్రిగారికి మనవి చేస్తున్నాను.

ఎక్సయిజు గురించి కూడా ఒక విషయం చెబుతాను. నెల్లూరు జిల్లాకు సంబంధించి దీనిలో ఒక స్పెషలైజేషను ఉంది. రాపూరు తాలూకాలో బ్రాహ్మణపల్లి, విరుదవోలు అని రెండు గ్రామాలు ఉన్నాయి. ఆ రెండు గ్రామాలలో వరుసగా సంవత్సరం పొడుగునా ఒక కర్మాగారం క్రింద పెట్టి కాపురు సారా కాస్తూ ఉంటారు. ఈ విషయం మేము అనేక సార్లు ఈ హౌస్ లో చెప్పడం జరిగింది. గత మార్చి నెలలో బడ్జెటు చర్చలలో చర్చిస్తే ఆ రోజే ఎన్ ఫోర్సుమెంటు అధికారి, నీతి నిజాయితి కలిగిన అధికారి శ్రీ శంకరమ్‌గారు వెళ్లి పట్టుకుంటే 90 వేల ప్రోపర్టీ దొరికింది. ఆరోజు నుంచి ఈ రోజు వరకు అక్కడ మరల దాడులు జరుగ లేదు. అక్కడ ఒక కర్మాగారం క్రింద తయారు చేస్తూ ఉంటే ప్రభుత్వానికి ఆదాయం ఏ విధంగా వస్తుందో ఒకసారి ఆలోచించండి. ఇంటికి ఒక సారా బట్టీ పెట్టి తయారు చేస్తున్నారని ఒక శాసన సభ్యుడు చెప్పి యాక్షను తీసుకోలేదు. శ్రీ జగన్నాధరావుగారు చురుకైన మంత్రిగారు. వారు ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఆ కర్మాగారాన్ని నిర్మూలించడానికి ప్రయత్నిస్తారని ఆశిస్తున్నాను. నేను ఈ ఎక్సయిజు డిపార్టుమెంటుకు ఒక సూచన చేస్తున్నాను. ఈ సారా దుకాణాలను గ్రూపులుగా చేసి ఆతను వెడుతున్నారు. దానివల్ల ఈ సారా వ్యాపారాన్ని మోనోపలి చేస్తున్నారు. ఒక్క సంపన్నుడు మాత్రమే ఈ ఆక్షనులో పాల్గొనగలుగుతున్నాడు. కాబట్టి ఒక్కొక్క గ్రామం ఒక యూనిట్‌గా ఉంచే ఆ గ్రామంలో ఉన్న ప్రతివారూ పాల్గొనడానికి అవకాశం ఉంటుంది. కాబట్టి దీని విషయంలో మంత్రిగారు ఆలోచించి చేయాలని మనవి చేస్తున్నాను.

దేవాలయ లకు సంబంధించి ఒక విషయం చెబుతాను. అనేక వేల ఎకరాలు ధర్మకర్తల పేరుతో ఎప్పుడో చెనంట్సుగా పరిగణింపబడి భూస్వాముల చేతులలో ఉన్నాయి ఆ విధంగా కాకుండా దేవాలయాల భూములను విభజించి హరిజనులకు, గిరిజనులకు, వెనుకబడిన వర్గాలకు వచ్చే ఏర్పాట్లు చేయాలి. ఈ చెనంట్సు పేరుతో ఆ ధర్మకర్తలు అనుభవించడం. ఆ దేవాలయాల సొత్తును కాజేయడం అన్యాయమని మనవి చేస్తున్నాను. వీరో కాంట్రిబ్యూషను ఇస్తే హరిజనవాడలలో దేవాలయాలు కట్టిస్తామని అన్నారు. అది మంచి ప్రతిపాదన. కాని దేవాలయం లేని గ్రామంలో వారు కొంత కంట్రిబ్యూషను ఇస్తే కొంత ధనం ప్రభుత్వం ఇచ్చి ఏర్పాటు చేయాలని మంత్రిగారికి మనవి చేస్తున్నాను. తమరు ఈ అవకాశం ఇచ్చినందుకు అభివందనములు తెలుపుతూ సెలవు తీసుకొంటున్నాను.

(శ్రీ పి. అమ్మిరెడ్డి (ఆనపర్తి :— అధ్యక్షా, మంత్రివర్యులు నేడు ప్రవేశ పెట్టిన డిమాండ్సు నన్నింటినీ బలపరుస్తూ నేను కొన్ని సూచనలు చేయదలచుకున్నాను. ఇంతకుముందు కొంతమంది సభ్యులు మాట్లాడుతూ హరిజన వాడలలో దేవాలయాలు కట్టించాలని చెప్పారు. గతంలో తిరువతి దేవస్థానం ఫండ్సు నుంచి ఈ దేవాలయాలకు డబ్బు యివ్వడం జరిగేది నా నియోజక వర్గంలో కొమరిపాలెం, రాయవరం, పొలవల్లి మొదలైన గ్రామాలనుంచి అనేకమంది హరిజన ప్రజలు 2, 3 రోజులు ఊరికే పనిచేసి 1/2, 1/3 కాంట్రిబ్యూషను చేసి సి.జి.ఎఫ్. నుంచి డబ్బు తిమ్మని కోరడం జరిగింది. 2, 3 సంవత్సరాలు అయినా ఇంతవరకు ఆ మాంచింగు గ్రాంటు ఇవ్వడం జరుగలేదు. మేము ఆ గ్రామాలకు పోయి వచ్చినప్పుడు మా చేత డబ్బు కట్టించారు కాని మాకు దేవాలయాలు కట్టించలేదని అంటున్నారు. లేకపోతే మా డబ్బులో మేమే కట్టుకునే వారం అని కూడా వారు అంటున్నారు. కాబట్టి వెంటనే వారికి సి. జి. ఎఫ్. నుంచి మాంచింగు గ్రాంటు ఇప్పించే ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. అలాగే ఎక్సయిజు డిపార్టుమెంటు. ఈ గీత కార్మికులకు 4, 8 గ్రామాలకు కలిసి ఒకే చోట పాపు పెట్టి నాలుగు ఆయిదు మైళ్ళ దూరము తీసుకువెళ్ళి అమ్ముకోవల్సిన పరిస్థితివస్తోంది చెట్ల దగ్గర అమ్ముకోడానికి వీలులేదు. దానివల్ల పొలాలలో తీసిన శ్రేష్టమైన కల్లుని అక్కడికక్కడ త్రాగడానికి వీలు పడడంలేదు. ఆ పొలంలో పనిచేసుకుంటూ కూడా ప్రక్కనే తీసిన కల్లుని త్రాగడానికి లేకుండా ఎక్కడికో వెళ్ళి తాగి మరల వెనక్కు వచ్చి పనిచేసుకోవలసివస్తోంది. దూరము తీసుకు వెళ్ళడంవల్ల కల్లులో కల్తీ అయే అవకాశం కూడా ఉన్నది అందుచేత గీత కార్మికులు తీసిన చెట్ల దగ్గరనే కల్లు అమ్ముకునే అవకాశం కలుగ జేయమని కోరుతున్నాను. తాలూకాలను, సమితులను రీఆర్గనైజ్ చేసే ఉద్దేశముతో కొత్త తాలూకాలు ఏర్పాటు చేశారు. కాని వాటికి తగిన బిల్డింగ్సు ఇతర ఎమినిటీసు ఏర్పాటు చేయలేదు. రాయవరమునకు తాలూకా ఏర్పాటు చేసినప్పటికి కూడా అక్కడ తాలూకా ఆఫీసు బిల్డింగు లేదు. రెజిస్ట్రీ ఆఫీసు లేదు. పోలీసు స్టేషను లేదు. అటువంటి పరిస్థితిలో తాలూకా చేసినా ఉపయోగము లేదు, క్రొత్తగా ఏర్పాటు చేసిన తాలూకాలకన్నిటికీ ఇటువంటి ఏర్పాట్లు వెంటనే చేపట్టవలసిందిగా కోరుతున్నాను. జిల్లా ఎడ్మినస్ట్రేషను విషయంలో, రివెన్యూ ఆఫీసులో రిపోర్టు తెంచేషను పెట్టుకుంటే దానికి మళ్ళీ పెషనులోకివెళ్ళి పర్మ్యూ చేస్తేనేగాని వారిని కలుసుకుంటేనే గాని ఏమీ జరగదు. ఆర్థిక స్థోమతు ఉన్నా లేకపోయినా అక్కడికి వెళ్ళి వారిని కలుసుకొని ఏదో ఏదో అమ్ముకొని అక్కడికి పోవలసిన పరిస్థితి ఉంది. తరువాత అక్కడ ఆఫీసర్లు మూడు, నాలుగు రోజులు క్యాంపులలో ఉంటారు. అట్లా కాకుండా వారు ఫస్టు ఫార్టునైట్‌లోగాని సెకండు ఫార్టునైటులో గాని తప్పకుండా ఆఫీసులో ఉండేలాగ, వృధాగా ప్రజలకు 10, 15 రూపాయలు ఖర్చు కాకుండా వారు ఆఫీసులో దొరికేలాగ ఏర్పాటు చేయించమని కోరుతున్నాను. లాండు రివెన్యూ కలెక్షన్సు పూర్వం జనవరి ఫిబ్రవరిలో చేసేవారు. ఇప్పుడు నవంబరు డిసెంబరులోనే మొదలుపెడుతున్నారు. అప్పటికి

12-00noon

ధాన్యం అమ్ముకోవడం పూర్తి కాదు రైతులకు ఇబ్బంది అవుతుంది. కాబట్టి లాండు రెవిన్యూ జనవరి, ఫిబ్రవరి మాసాలలో వసూలు చేసేట్లు ఏర్పాటు చేయించ మని కోరుతున్నాము స్టాంప్సు అండ్ రిజిస్ట్రేషన్ విషయంలో ఎకరానికి 80 వేలు స్టాంపు డ్యూటీ పెట్టాలని రైతు ఎంతకి కొనుక్కున్నా సరే 80,000 కి స్టాంపు పెట్టాలని నిర్ణయం చేస్తున్నారు. కాని కాంపెన్ సేషను ఇచ్చేప్పుడు ఆ రేటున ఇవ్వడం లేదు. కాంపెన్ సేషను ఇచ్చేప్పుడు మాత్రం ఈ మార్గదర్శక సూత్రా లను పాటించడంలేదు. లాండు ఎక్విజేషనుకి మాత్రం 15 వేలు 20 వేలు ఇవ్వడం జరుగుతోంది. కాంపెన్ సేషను కూడా స్టాంపు డ్యూటీకి ఫిక్సు చేసిన రేటునే ఇప్పించాలని మనవి చేస్తున్నాను. అట్లా కాక ఆ ప్రకృతి రేట్లు అడిగి చాల తక్కువ ఇవ్వడం తరువాత వారు కోర్టు లకు పోవడం దానికి ఎంతో డబ్బు ఖర్చు కావడం జరుగుతోంది. ఆ డబ్బు రైతులకే ఇస్తే వారు మీతో సహకరించే అవకాశం ఉంది. తప్పనిసరిగా మార్కెట్ వేల్యూ ప్రకారం కాంపెన్ సేషను ఆది ఒకే పర్యాయము ఇవ్వాలని కోరుతున్నాను. ఇండస్ట్రీస్ అన్ని సిటీస్‌లోనే పెట్టడం జరుగుతోంది. వాటిని గ్రామాలకు తరలించి 25 పర్సంటు కన్‌స్ట్రక్షన్‌కి ఇవ్వడము, టాక్సు ఎగ్జంప్షను ఇవ్వడము మొదలైనవి ప్రభేళ పెట్టాలని మనవి చేస్తున్నాను. నిత్యావసర వస్తు వులు ఇదివరకు ఫుడ్ కార్పొరేషను ద్వారా, సివిల్ సప్లయీస్ సెంటర్స్ ద్వారా కొనుగోలు చేస్తున్నారు. కాని ఈ సంవత్సరం సివిల్ సప్లయీస్ కార్పొరేషన్ వారు కొనమని ఫుడ్ కార్పొరేషను వారే కొంటారని అంటున్నారు. అట్లా కాకుండా సివిల్ సప్లయీస్ కార్పొరేషను కూడా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ఒకే పర్యాయము కొనుగోలు చేయాలని కోరుతూ హృదయ పూర్వకముగా ఈ డిమాండ్సుని బలపరుస్తూ నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేసుకుంటూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎం. వెంకయ్య నాయుడు :— ఇక్కడ మంత్రులు లేరు. అవలు మంత్రులు ఎన్ని రకాలు ఉన్నారో నాకు అర్థం కాదు. ఎవరు అసెంబ్లీకి వచ్చే మంత్రులు ఎవరు రాని మంత్రులు తెలుస్తునే ఉంది నిన్న పార్ల మెంటు మెంబరే దామోదర్ రెడ్డిగారు అన్నారు. దౌర్భాగ్యపు మంత్రులు ఉన్నారని, అవలు ఈ పరిస్థితులకి ఏదైనా పరిష్కారము ఉందా ? మేము చెప్పే విషయాన్ని సీరి యస్‌గా తీసుకు అమలు చేస్తారా ? ముఖ్యమంత్రిగారు వేరే మంత్రులను పెట్టాను నేను రానక్కర లేదు అంటారు. ఇక్కడ మంత్రులు కనబడరు. అధి కారులు కనబడరు. మేము ఎవరికి చెప్పుకోవాలి ? ఇప్పుడు నేను కొన్ని విషయాలు మాత్రం మీ ద్వారా సభ దృష్టికి తీసుకువస్తాను. పౌర సరఫరా మంత్రి ఏమి సరఫరా చేయిడానికి పోయారో గాని ఇక్కడ కనబడరు. బజారులో చెక్కర కనబడదు, సిమెంటు కనబడదు, ఇక్కడ మంత్రి కనబడరు. ఈ పౌర సరఫరాల విషయంలో మంత్రిగారు పెద్దనోటు పెట్టారు. ఈ పంపిణీ వ్యవస్థ యొక్క అవస్థ యొక్క అవస్థ ఏమిటో చెప్పాడు. వాడకం చార్లకు పైయిరు పర్మిట్ పాస్సు ద్వారా సప్లయి చేస్తున్నాం అని చెప్పాము అని చెప్పాడు.

ఎప్పుడైనా సరే ఈ రాష్ట్రంలో సివిలు సప్లయిస్ స్టోర్స్ ద్వారా ఈ వస్తువులు దొరికినాయా? ఈ సంవత్సరం కాంగ్రెసు (ఐ) పార్టీ గెలిచిన తరువాత నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయి ఇదివరకు కిలో 1-80 అమ్మే బియ్యం ఇప్పుడు కిలో 2-40 అయింది. 2-30 ఉండే చక్కెర ధర పేదలకోసం ఏర్పడిన ఈ ప్రభుత్వంలో వారి పాపపు ద్వారా 6-00 రూపాయలు ఉంది. సిమెంటు 20,21 రూ. లు ఇదివరకు కంట్రోలు రేటు ఉంటే ఈ ప్రభుత్వంలో ఇప్పుడు కంట్రోలు రేటు 80 రూపాయలు ఉంది. మరి ఎందుకు ఈ పెరుగుదల జరుగుతోందో నాకు అర్థం కావడం లేదు. సరకు ఎప్పుడు దొరుకుతుందో తెలియదు. వెంకటేశ్వరస్వామి కలలో కనిపించి చెబితే తెలుస్తుందేమో గాని లేకపోతే ఎవరికి తెలియదు.

అధ్యక్షా. వారు దానికి ఏమి నిరోధక చర్యలో చెప్పాలా, మళ్ళీ పాడిందే పాట అసలు పౌరుషం అణించడం లేదా అని అడుగుతున్నాను. మీ ద్వారా సివిల్ సప్లయిస్ మినిష్టరును నియ్యం నిత్యావసర వస్తువు చక్కెర అత్యవసర వస్తువు కిరోసిన్ ఎసన్షియల్ కమోడిటీ Cement is a part of Our Developmental activity every day. With out Cement no Progressive developmental activity can go ahead. టీ. కాఫీ చాదాపు అదే పరిస్థితికి వచ్చింది. పామూలిన్ ఆయిల్ కూడా, నూనే ధర రు. 20 వరకు పోయిందని మొన్న అధ్యక్షుల వారే మంత్రిని ప్రశ్నిస్తున్నారు. మంత్రి వర్యులు రు. 16 అన్నాడు అనుకోండి. నూనె ధర 6-80 ఉండ ప్రభుత్వం పడిపోయేప్పుడు రు. 8 కి వచ్చింది. ఇప్పుడు రు. 16 కు రు. 20 కు వచ్చింది. ప్రభుత్వం పామోలిన్ నూనె మార్కెట్‌లోకి దింపడం ద్వారా విదేశాల నుంచి దిగుమతి చేసుకోవడం ద్వారా నూనె రేటు తగ్గించాలని ప్రభుత్వ ఉద్దేశం. మన రాష్ట్రానికి 10 వేల టన్నుల నూనె వస్తుందని చెప్పారు. ఈ వచ్చిన 10 వేల టన్నులు సక్రమంగా పంపిణీ చేయవలసిన బాధ్యత సివిల్ సప్లయిస్‌కు ప్రభుత్వం యిచ్చింది ఈ బాధ్యత విఫలం చేస్తారా, లేక సక్రమంగా నిర్వహిస్తారా అని అడుగుతున్నాను. ఈ సివిల్ సప్లయిస్ వ్యవస్థ లేక అవస్థ వెంకటస్వామి గారి చేతుల్లో ఉందో వీరప్పగారి చేతుల్లో ఉందో, గంగారెడ్డిగారి చేతుల్లో ఉందో, ఉంది వారందరి చేతుల్లోను పడి నలిగిపోయింది. గోపాలరెడ్డి అనే ఆయనకు అరెస్టు చేశారు. ఆయన 6 జిల్లాలకు కంట్రాక్టరు. అయనకు 1974 సంవత్సరంలో వీసా క్రింద ఎసన్షియల్ కమోడిటీస్ హెర్రిజైజర్స్, స్మగ్లింగ్ చేస్తున్నారని అరెస్టు చేసింది అప్పటి కాంగ్రెసు ప్రభుత్వం, అలా వీసా క్రింద అరెస్టు చేసిన వారికి మీరు మళ్ళ కంట్రాక్టు ఎలా ఇచ్చారు? ఆ వ్యక్తి అంతా దుర్వినియోగం చేస్తున్నాడని డిశంబరు నెలలో శ్రీకాకుళం కలెక్టరు రిపోర్టు ఇస్తే మీ అసిస్టెంటు సివిల్ సప్లయి ఆఫీసరు దీనితో సెరిఖు వరకు అయ్యాడని రిపోర్టు ఇస్తే దానిని ఎఫ్.ఐ ఆర్ క్రింద జమ చేసినారట. ఇప్పుడు యాతను తీసుకొన్నారు? అయన కాంట్రాక్టు 18-2-81కి ఎండ్ అవుతుంది. మీరు ఆయనను అరెస్టు చేసింది. 18-2-81న అనుకుంటాను, 18వ కంట్రాక్టు అయిపోతే, డిశంబరులో మీ దృష్టికి వస్తే మీరు ఫిబ్రవరి ఆఖరు

వరకు నిద్ర పోతున్నారా? మేల్కొన్నారా! మీ ప్రభుత్వం, మీ సివిల్ సప్లయిస్ కార్పొరేషన్, మీ నిఘా విభాగము అసలు ఉందా అని అడుగుతున్నాను. మీకు పౌరుషం అనిపిస్తే, నేను చెప్పేది తప్పు అనిపిస్తే you come on challenge and disprove what I say...
మళ్లీ మీరు కాంట్రాక్టు ఇచ్చి. కోట్ల రూపాయలు లాభాలు తెచ్చుకున్న తరవాత డిపార్టుమెంటు వారు, వారు కలసి పంచుకున్న తదుపరి దొంగలు పట్టడం ఆరు నెలలకు కుక్కలు మొరిగి నట్లుగా-ఇప్పుడు ప్రభుత్వం అరెస్టు చేశాము అంటున్నది. ఆ అరెస్టు చేయడం — మీరు కనీసం గవర్నమెంటు ప్లీడరును కన్సల్టు చేసి, ఆ డిశ్చార్జ్ ఆర్డర్సు పాస్ చేసేప్పుడు, మేజిస్ట్రేటు కాస్టు బుద్ధితో ఆలోచించి చేస్తే బాగుంటుంది సివిల్ సప్లయిస్ కమీషనర్ ఆర్డర్సును రెక్మెండల్ గ్రౌండ్సు మీద హైకోర్టులో కొట్టి వేశారు. మీరు డిశ్చార్జ్ ఆర్డర్సు పాస్ చేయడంలో డిపెక్టివ్ ఆర్డర్సు పాస్ చేస్తారు కావాలని, Because you have vested-Interest - your department is having vested interest.

శ్రీ జి. వెంకటస్వామి;-అధ్యక్షా వెంకయ్యనాయుడు గారు చాలా పొరపాటుగా మాట్లాడుతున్నారు. మేమూ చేసింది లా డిపార్టుమెంటుకు, లాయర్సుకు చూపించిన తర్వాతే చేశాము. వారు అంటున్నారు అరెస్టు చేయడములోను, చార్జెస్ ఫ్రేమ్ చేయడంలోను మేము కావాలని డిఫెక్టివ్‌గా చేశామని ఆది పొరపాటు, వచ్చి అబద్ధం.

Sri M. Venkaiah Naidu:—Still hold the charge, మన లాయరు తెలివి తేటలు అలా ఉన్నాయి. మనం పెట్టు కొన్న ప్లీడరు తెలివి ఇలా తెల్లవారు తుంది అన్నమాట. చూడండి ఎంత కడుపు మంటో. హైకోర్టులో కొట్టి వేశారు. ఇలా మీరు చేసే అన్ని ంటికి కోర్టును తీసుకోవచ్చు, కోర్టు యొక్క రెప్యూటేషన్ తగ్గించడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఎందుకు It is a part of grand designs of your leader.

శ్రీ జి వెంకటస్వామి —అట్లా చేయడం లేదని మనవి చేస్తున్నాను. అది మీరు హైకోర్టు జస్టిస్‌ను అడగండి. మేము పెట్టిన చార్జెస్‌లో కరక్టు వుంది. ట్రూత్ వుంది మొత్తము రాష్ట్రములో అయిదుగుర్ని పెట్టాము. ధైర్యంగా పెట్టాము. ఇది అనడం పొరపాటు.

Sri M. Venkaiah Naidu:—I still held the charges. ఇప్పుడు హైకోర్టు తీర్పు ఇచ్చింది రెక్మెండల్ గ్రౌండ్స్ మీద కొట్టి వేసింది. మన పర్సన్ సర్వే అయిందా? కాంట్రాక్టు పీరియాడ్ అయిపోయింది. It was Misused.

మీ సభ్యులే చెప్పారు. శ్రీకాకుళం జిల్లాలో ఒక్కొకిక ఒక కిలో, రెండు కిలోలు, కూడా రాలేదని, అవే ఆరోపణలు ప్రతి సంవత్సరం చేస్తున్నారు. వరుసగా దొరకకపోతే మీ ప్రభుత్వం ఏమి చేసింది? హైదరాబాదులో అరెస్టు చేసింది వారిని.

మీ ప్రభుత్వం పెరోల్ మీద ఎందుకు రిలీజ్ చేసారు? ఎందుకు వారిని అలాంటి అవకాశాలు ఇస్తున్నారు? పెరోల్ ఎందుకు ఇస్తారు? ఎసన్షియల్ కమోడిటీస్ స్మగుల్ చేసేవారికి అటువంటి పెరోల్ ఇస్తారా? ఎల్లయ్యగుప్త సంగతి ఏమిటి ఆయన దగ్గర ఎక్సెస్ స్టాకు ఉందని పట్టుకున్నారు. ఇంతకంటే ఘనుడు అచంట మల్లన్న దొరకడని మళ్లీ ఆయనకే ఇచ్చారు It speaks even if you are getting angry Venkataswamy garu. I cannot help it, I am sorry.

(శ్రీ). జి. వెంకటస్వామి —ఐ యామ్ సారి, సర్ సభ్యుడికి పూర్తి సమాచారం లేదు. నేను వారిని రిజెక్టు చేశాను. చేసిన తరువాత వారు కోర్టుకు వెళ్లారు.

Sri M. Venkaiah Naidu:—I am speaking about Venkataswamy, Gangareddy, Veerappa and all the Ministers who are responsible to the Civil Supplies since 1978. It is not about a particular Minister.

(శ్రీ) జి. వెంకటస్వామి —78ది ఇప్పుడు 81లో మాట్లాడుతారా?

(శ్రీ) ఎమ్. వెంకయ్య నాయుడు:—మాట్లాడుతాము. 78లో ఏమిజరిగింది, 79లో ఏమి జరిగింది, 80లో ఏమి జరిగింది— వారికి జ్ఞాపకము ఉండదు మేము అంతా చూస్తాము. 78 నుంచి ఈ ప్రభుత్వము వచ్చినప్పటినుంచి ఎలా నడుస్తున్నది చూస్తాము. ఇన్‌కమ్ టేక్సు విషయములో—లాభాల కోసం—లాభాలు పెరిగిన తరువాత—ప్రభుత్వానికి ఇన్‌కమ్ టేక్స్ ఎగవేయడానికి—కంపెనీ బోర్డుమార్చి వేస్తారు. అలాగే ఈ మిల్లు నడతాయని, విమర్శలు ఏస్తాయని ఈ ప్రభుత్వం ఆలోచించుకొని—చెన్నారెడ్డిగారు గానీ అంజయ్యగారు గానీ అప్పుడప్పుడు మంత్రులను డ్రాప్ చేయడం, మంత్రులను తీసుకోవడం, పోర్ట్ పోలియోలు మార్చడం చేస్తూ ఉంటారు. ఎందుకు ఇన్‌కం టేక్స్ ఎగగొట్టాలి అనుకుంటూ ఇది వేరే కంపెనీ అని చెప్పడానికి దీంట్లో వెంకటస్వామిగారికి భాగస్వామ్యం ఉందని ఎలా అంటాను? ఈ భాగస్వామ్య ప్రభుత్వంలో వారూ భాగస్వామ్యం. ఈ సివిల్ సప్లయిస్ డిపార్టుమెంట్ ద్వారా సిమెంట్ ఎక్కడైనా కంట్రోలు చేటుకుదొరుకుతున్నదా?

(శ్రీ) జి. వెంకటస్వామి:—అది సివిల్ సప్లయిస్ డిపార్టుమెంట్ కాదు ఇండస్ట్రీస్ డిపార్టుమెంట్ డీల్ చేస్తున్నది

Sri M. Venkaiah Naidu:—Thank you for your information Sometimes Civil Supplies Department dealt with cement; sometimes State Trading Corporation dealt with cement and sometimes traders dealt with cement. ఎప్పుడు ఎవరు ఆ డీల్ ను బట్టి ఆధారపడి ఉంటుంది ఈ మూడు సంవత్సరాలలో మూడు డీల్సు మారాయి. అలు జనంసంగతి లేకుండా అయిపోయింది సివిల్ సప్లయికు రిప్లయ్ గాని సప్లయ్ లేదు ఎప్పుడూ? ఎసన్షియల్ కమోడిటీస్ సప్లయ్ ఫెయిల్ అవుతూ ఉంటే ఎందుకు మీరు చర్యతీసుకోరు.

పదో నలుగురు హోటల్ వారిని పెదిరించేది. హోటల్ వారి మీద జి.ఓ. జారీ చేశారు. మనకు కనీసం సిగ్గుచేటు అనిపించడం లేదా? మనం జి.ఓ. ఇస్తే—మనతో చర్చలు జరిపి హోటలు పనిషలు దానిని అమలుపరచకపోతే—మీకు పౌరుషం రావడంలేదా అని అడుగుతున్నాను నేను ఇంత మాట అంటే కోపం వస్తుందే మీకు. హోటలు వారు మీ మీద తిక్కరించి—మీకు వ్యతిరేకంగా రేట్లు పెంచితే మీకు పౌరుషంగా వుంటుందా? వారికి మీకు సంబంధం ఏమిటి? హోటల్సులో మీకు వాటాలు ఉన్నాయా? ఇంకా వేరే విధంగా వాటాలు కలిసాయా? రోషయ్య గారు చెప్పినట్లు. ఈ ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న రోషయ్యగారు హోటల్సు వ్యవహారంలో కొన్ని లంచాలు దుర్వినియోగం జరిగిందని ఆ రోజు ఎష్టంగా ఆరోపించారు ఆ రోజు మంత్రిగా ఉన్న రాజారాం గారు ఎగ్జిక్ట్ చేశారు—అటువంటి వారి ప్రక్కన మంత్రిగా కూర్చోవడం అవమానమని. మీ వాళ్ళు అంటే పర్వాలేదా? సర్దుకుంటారా? మేము అంటే ఊరుకోవడం? ఈ ప్రభుత్వం యొక్క ఫంక్షనింగ్ ఎలా ఉందీ మీచ్చారా వారి దృష్టికి తెస్తున్నాను ఇది కేవలం మీ ఒక్కరి చేతిలో లేదు I cannot hold you alone responsible for this This speaks how the Government of Andhra Pradesh is functioning under the leadership of Channa Reddy or Anjaiah or whoever is going to come tomorrow అందుకే నేను మనవి చేశాను. ఈ డిపార్టుమెంటును స్ట్రీమ్‌లైన్ చేయండి మీ వి.ఐ.పి.లను వి.ఐ.పి. స్ట్రెంథన్ చేయండి ఈ హోటల్ రేట్లు తగ్గించడం మీ చేతకాకపోతే ఈ జి.ఓ.ను విత్ డ్రా చేసుకోండని అడుగుతున్నాను. కనీసం ప్రభుత్వ గౌరవం కాపాడుకోవడానికైనా జి.ఓ.ను అమలు చేయడం కోసం మీడియన్ ఫోర్స్ చేయండి కాంట్రాక్టరు మీరు గోపాలరెడ్డిగారు కోటి రూపాయలు సంపాదించలేదని Can you say that the people who have been arrested for these acts amassed wealth in the last two years, పామాలిన్ ఆయిల్ కాకపోతే ఇంకో దానివల్ల సంపాదించి ఉంటారు. ఈ విధంగా నిజాలు మీకు తెలుసు—అంగీకరిస్తారా? మీరు చెప్పిన రేటుకు హోటల్సులో భోజనం ఇస్తున్నారా? టిఫిన్ ఇస్తున్నారా? హోటల్సు సుప్రీంకోర్టుకు వెళ్ళి స్టే తెచ్చుకొన్నాయి. పోసి మిగతా హోటల్సు అమలు చేస్తున్నాయా? మన క్యాంటీన్ అమలు పరుస్తున్నదా? మీరు అన్నారు అమలుపరుస్తున్నదని. నేను అమలుపరచడం లేదు అంటున్నాను.

శ్రీ వి. వెంకటస్వామి :—ఒక హోటలు పేరు చెప్పమనండి. నిన్ననే మీటింగు పెట్టాము ఎవరయితే స్టే తెచ్చుకున్నారో వారు పెంచుకున్నారు స్టే తెచ్చుకున్నవారి దగ్గరకే పోతారు అయన వారావాలని. వారు కాస్త పైసా స్టాండర్సుది చేస్తారని.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :—నేను ఎప్పుడు ఏ హోటలువారి దగ్గిరకు పోతానో అప్పుడు వెంకటస్వామిగారు ఆ హోటలు యజమానులతో మాట్లాడుతూ

ఉంటారు కనుక చూస్తూనే ఉంటారు అనుకొంటా. అక్కడ ప్రస్తుతం క్యాంటీన్ ఉంది. అక్కడ క్యాంటీన్‌లో రేట్లు ఏమిటి ? 50 పైసలకు అమ్ముతున్నారు. మీరు 40 పైసలకు నిర్ణయిస్తే.

(శ్రీ జి. వెంకటస్వామి .. గది అబద్ధం. ఇప్పుడు తెప్పించండి.

(శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు :— అందరికీ తెప్పించడం. ఇది ఛాలెంజి కాదు. మీరు నవ్వుతూటగా తీసుకుంటున్నారేమో. హైదరాబాదు సిటీలో ఉంటూ మనల్ని మనం ఆత్మ ద్రోహం చేసుకుంటే చెప్పలేను. ఏ హోటల్లో మీరు పెట్టిన రేట్లు ఇస్తున్నారు ? మీరు పెట్టిన రేట్లు అన్ని హోటల్స్ సమగ్రంగా అమలుపరుస్తున్నారని రిజుపు చేసిన రోజుకు—నేను జరిగిన దానికి పశ్చాత్తాపం ప్రకటించి, శాసనసభకు రాజీనామా చేస్తాను. Let the Minister accept the challenge, తమిళనాడులో బియ్యం మన కన్నా తక్కువ ధరకు అమ్ముతున్నారు. We are rice producing State వారు తక్కువకు అమ్ముతున్నారు ఎందుకంటే—ఫుడ్ కార్పొరేషన్ వారు రిలీజ్ చేసిన బియ్యం మీద మనకన్నా వారికి క్వింటాలుకు రు. 50 తగ్గుతున్నది. కారణం ఏమిటి ? ఎడ్మినిస్ట్రేషన్ చార్జెస్ ప్రభుత్వం భరిస్తున్నది - కన్స్యూమరుకు తక్కువ రేటు రావాలనే ఉద్దేశంతో, మనం ఈ ఎడ్మినిస్ట్రేటివ్ చార్జెస్ సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ మీద వేస్తున్నాము. వారు రిటయిల్ డీలర్స్ మీద వేస్తున్నారు. వారు జనం మీద వేస్తారు. ఇక సామాన్య మానవుడికి—బడుగు వర్గాల వారికి హరిజన, గిరిజన, కార్మిక, కర్షక, తాడిత, పీడిత ప్రజానీకం అని చెపుతూ ఉంటారే మీరు పెద్దాక—వారికి బియ్యం దొరకాలంటే ఏ విధమైన మార్గాలు మీరు అవలంభిస్తున్నారు అని అడుగుతున్నాను. మీ ప్రభుత్వానికి చిత్త శుద్ధి ఉంటే ఒకసారి ఆలోచించి సబ్సిడీ ఏదైతే ఉందో దానిని మదర్స్‌కులో 12-20 p.m. ఇప్పించినట్లుగా కన్స్యూమర్‌కి ఇప్పించండి. ఆ విధముగాబియ్యం రేట్లు తగ్గించండి. మీరు సామాన్య జనాన్ని ఆదుకోండి. మీరు సివిల్ సప్లయిస్ కార్పొరేషన్‌కి ఇచ్చిన షేర్ కేపిటల్ ఎంత. కార్పొరేషన్ వారు తిరిగి ప్రభుత్వానికి ఇచ్చింది ఎంత? ఎక్కడి నుంచి ఇచ్చారు ఈ డబ్బులు. లాభాలు సంపాదించి ప్రభుత్వానికి కడుతున్నారు. ఎక్కడి నుంచి వచ్చింది ఈ లాభం? ప్రయిసెస్ ఎక్కువగా ఉన్నాయి. ఈ ప్రయిసెస్ తగ్గించి సబ్సిడీ ఇచ్చి సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ ఎడ్మినిస్ట్రేటివ్ ఛార్జెస్ అన్నీ ప్రభుత్వం భరించవలసిన అవసరం ఉంది. ఇకపోతే ఈ వస్తువుల ధరలు విపరీతంగా పెరిగి పోతూ ఉంటే ఇది నేషనల్ ఫినామినా అని, వరల్డ్ ఫినామినా అని ఎవరు తెలివిని వారు ఉపయోగించి జగ్లరీ చేసి జనాన్ని మోసము చేస్తూ ఉన్నారు. మీకు ధరలు పెరిగాయని అనిపించడంలేదా. మీ ఆడవారు అడగడంలేదా? కిందటి సంవత్సరం ధరలులాలా ఉన్నాయి, ఈ సంవత్సరం ధరలు ఇలా ఉన్నాయని అడగడంలేదా? మమ్మల్ను అడుగుతున్నారు. మనము ఇక్కడ చూస్తూ ఉన్నాము. మా అమ్మగారు, లక్ష్మీకాంతమ్మగారు, పెద్దామె, వెళ్ళిపోయినట్లున్నారు. ఆమెకు

కూడా తెలుసు. వంటచేసుకునే ప్రతి గృహిణి ఈ బాధలు అనుభవిస్తోంది. ధరలు తగ్గించడం మీకు సాధ్యంకాదు కాని మీరు చెప్పిన రేటుకు వస్తువులను సక్రమంగా అమ్మించేటట్లు చూస్తున్నారా? ఇది సాధ్యంకాదని సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ ద్వారా మనము చూస్తూనే ఉన్నాము. It is a total failure. మీరు కాదంటే ఎట్లా? సిమెంటు ఇండస్ట్రీస్ డిపార్టుమెంటు ద్వారా దొరుకుతోంది అన్నారు, సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ అన్నారు కాని ఎట దొరుకుతోంది. మీరు 250 మంది ఉన్నారని మేము తక్కువ మంది ఉన్నామని మీరు దొరుకుతోందని అనుకుంటే అది రాజుగారి కొత్త గుడ్డలా మెత అవుతుంది వారు అపార్థము చేసుకుంటారు. మీ మీద గౌరవం తగ్గిపోతుంది. కిరోసిన్, షుగర్, రైస్, నిత్యావసర వస్తువులు కార్డు సిస్టమ్ మీద గ్రామము నుంచి సిటీ వరకు అందరికి ఒకే పద్ధతి మీ సప్లయి చేసే విధానాన్ని ప్రభుత్వాన్ని ప్రకటించమనండి. ఈ విజిలెన్సు సెల్ను ఒకసారి ప్రక్షాళనము చేయండి. సివిల్ సప్లయిస్ కార్పొరేషన్లో ఈ విధంగా ఎప్పుడు కాంట్రాక్టును ఇచ్చిన వ్యక్తులను కనుక్కొని పరీక్షించి పారేయండి, మీకు నిజముగా చిత్తశుద్ధి ఉంటే మీకు వారితో మేరింగు లేకుంటే – ఇది నా సలహా.

భూముల పంపకం, ఇళ్ల స్థలాల పంపకం – మీ పార్టీ పుట్టినప్పటి నుంచి ఇవి మీకు వెట్ థియరీస్. వారు ఎడ్వర్ చైజ్మెంటు ఇచ్చారు. జనార్థన రెడ్డిగారు చూశారో లేదో. వారు మంత్రి అయ్యాక వచ్చిందో, ముందే వచ్చిందో, ఈ ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవాల సందర్భముగా ఒక నెలలో భూముల పంపకం, ఒక నెలలో ఇళ్ల స్థలాల పంపకం, ఇంకోనెలలో ఏనిమల్ హజ్బెండరీ, నెలకి ఒక సబ్జక్టుగా డివైడ్ చేసి డిస్ట్రిక్టువైజుగా పెట్టారు. మన ఆంధ్రప్రదేశ్ అవతరణ వైభోగాన్ని సంతరించుకొని, రంజరించుకొని ఒక్కొక్క నెలలో ఒక్కొక్క వీక్ పిటి పెట్టారు. నెలకు ఒక సబ్జక్టు కేటాయించారు. ఏమైంది? మీ డిస్ట్రిక్టు ఎడ్మినిస్ట్రేషన్ దీని గురించి చెప్పిన మాటలేదు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రావతరణ ఉత్సవాలు ఆయిపోయాయి. మళ్లీ వేరే దినోత్సవాలు వస్తున్నాయి. కావాలని కొందరు అక్కరలేదని కొందరు వారి గొడవలో వాళ్లు ఉన్నారు. ఎవరి దినాలు అయిపోతే వాళ్ళు వెళ్లిపోతారు. కొత్త దినాలు వస్తూ ఉంటాయి. నేను చెప్పేది ఏమిటంటే. You have forgotten about distribution of land and distribution of house sites. . .

లాండ్ రాకటింగ్ ఉంది. రెవెన్యూ మినిస్టరుగారు, హౌసింగు మినిస్టరు గారు, మున్సిపల్ కార్పొరేషన్ హుడాకి సంబంధించిన విషయం హైదరాబాదు నగరములో ప్రభుత్వ ఖాళీ భూములను, ప్రైవేటువారి ఖాళీ భూములను ఆర్గనైజ్డ్ గూండాస్ I can say backed by power politicians in the ruling party, they are occupying the lands. . . మీరు ఏమి చేస్తున్నారు? అడిగితే కాదని డిసైడ్ చేస్తారా? ఈ హైదరాబాదు నగరములో లాండ్ గ్రాబింగు, ఫోర్సుపుల్ ఆక్యుపేషన్–దళారీలు అమ్ముతున్న పద్ధతి ఉంది. దానికి ప్రభుత్వములోని వ్యక్తుల ప్రోత్సాహము లేకపోతే ఇది అయగుతుందా అని మేము

అడుగుతున్నాను. ఆ మధ్య ఆక్రమించి గుడిసెలు వేస్తే వాటిని కొంత కాంట్రాక్టు రేటు మీద అమ్మేస్తే The Commissioner of Police was present there. He took snaps with them . . . . . మరి కమిషనర్ ఆఫ్ పోలీసు లాంటి వ్యక్తి ఇటువంటి దారుణాలకు ఒడిగడుతూ ఉంటే ఇక సామాన్య జనం, క్రింది ఉండే వారి భూమి ఆక్రమించుకుంటే రక్షణఉందా? భూములు ఆక్రమించిన వారికి ఇళ్ల స్థలాల పట్టాలు ఇస్తామనే విధాన నిర్ణయం ఏమైనా ఉంటే ప్రకటించండి. మధ్య దళారీలు—ఈ మధ్య ఇబ్రహీంఖాన్ అన్నారు ఎంతమంది ఖాన్‌లు ఉన్నారో. హైదరాబాదులో హాంఫట్ ఖాన్‌లు అనేమంది మధ్య దళారీలు భూములు అమ్మితే మరునాడు ప్రభుత్వం మీరు కొనుక్కున్నా మాకేమీ సంబంధములేదు పెకేట్ చేయమని It has become a drama. Kindly put an end to this. . . దీనిని స్టాప్ చేయించండి. అంజయ్యగారు వచ్చాక పేదల పాలిటి పెన్నిధి అని గుడిసెలు వేసుకొని సంజయనగర్ అని, అంజయ్యనగర్ అని పేరులు పెట్టుకుంటున్నారు. మంచిదే, మన ముఖ్యమంత్రిగారు పేరు పెట్టుకోవడం నేను కాదనను అందులో దేవుడు పేరు కూడా ఉంది. పుణ్యమూ, పురుషార్థమూ రెండూ కలిసివస్తాయి. ఎవరి మీద భక్తి ఉంటే వారికి. కాని సమస్య ఏమిటంటే ప్రభుత్వ భూములు అన్యాక్రాంతము అవుతూ ఉంటే - మధ్య దళారీలు చేస్తూ ఉంటే మనము ఏమి పక్షను తిసుకున్నాము?

గ్రామ మునసబుల పరిస్థితి చూస్తున్నాము. గ్రామాధికారుల పరిస్థితి చూస్తున్నాము. రెవెన్యూ మంత్రి, అధికారుల దయాదాక్షిణ్యాల మీద వీరు ఆధారపడి ఉండాలా? వీరి దయ ఉంటే మిసపోప్రిపియేషన్ చేసినా తిరిగి రీఇన్‌స్టేటు చేస్తారు. దయలేదూ మిసపోప్రిపియేషన్ చేయకపోయినా, కోపము వస్తే రాజీనామా ఇచ్చి వెళ్లాలి. నిన్నగాక మొన్న నా నియోజకవర్గంలో రెవెన్యూ మంత్రిగారు కరువు పాంతములో నుడిగాలి పర్యటన చేశారు. అక్కడికి ఒక గ్రామాధికారి వచ్చాడు. వారికి వీరికి పాత సంబంధాలు ఉన్నాయి. ఆ సంబంధాలు బెడిసి కొట్టినట్లు ఉంది, వీరు ఏదో అన్నారట, వారు రాజీనామా ఇచ్చారట. జామీన్ రైతు వార్తపత్రికలో దీని గురించి వచ్చింది. మంత్రిగారికి గ్రామాధికారులపైన కోపం ఎందుకని నేను అడుగుతున్నాను. మీ అధికారం యొక్క కారణమును మీకు వ్యతిరేకముగావున్న రాజకీయ ప్రత్యర్థులమైన మాపై చూపించినట్లయితే మేము ఎదుర్కొడానికి సిద్ధముగా ఉన్నాము కదా! మన మంత్రిగారు వారి డ్యూటీ ఎంత అసెస్టుగా పెర్ ఫాం చేస్తున్నారో అనడానికి ఒక ఉదాహరణ చదివి వినిపిస్తాను. తణుకు తాలూకా, ఇరగవరం గ్రామం పెర్మనెంటు మునసబు అయిన ఎ. రంగనాయకులు అనే ఆయన మీద రూ. 19,459-11 పైసలు దుర్వినియోగం చేశారని ఛార్జెస్ పెట్టారు. A detailed enquiry was conducted and it was revealed that the village munsif has misappropriated an amount of Rs. 19,459–11. After following the procedure, regular charges were framed against him. The Revenue Divisional Officer duly considering the explanation held all

the charges were proved and dismissed him from service in his Order Rc. No B. 296k/78. . . ఆర్.డి.ఓ, కలక్టరు , మీనరు కూడా డిస్‌మిస్ కన్‌ఫరం చేస్తే, ప్రభుత్వానికి అపీలు చేసుకుంటే ప్రభుత్వములోని పెద్దలు ఇది మంచిది కాదని ప్రభుత్వ దృష్టికి తెచ్చినా ఆర్డర్స్ పాస్ చేశారు. ఏమని పాస్ చేశారో చూడండి. The Government have examined the revision petition carefully with reference to all the connected records. It is on record that the amount misappropriated was made good by the revision petitioner. He has been out of office for two years Taking into consideration all relevant aspects the Government hereby set aside the orders and again reappoint him. . .

అంటే ఆయన తినేసిన డబ్బును తిరిగి కట్టివేశాడు. ఎంపం చాలా తక్కువ తిన్నాడు. వాళ్ళలు లిచే స్వాములవారికి పెద్ద పరోబరి అని పెద్దలు, మహానుభావులు అతులు కోట్లు మింగుతూ ఉంటే ఆయన గురించి ఎందుకు అంటారు, ఒప్పుకుంటాను. ప్రభుత్వం అందరికి ఒకే రూల్ అన్వయి చేయాలి. ఇలాంటి ఇనస్ట్రక్షన్స్ మినిపోపియేషన్ చేసిన మనం బుందరికి అప్లయి చేస్తున్నారా? ఎంత మినపోపియేషన్ చేస్తే డిస్మిస్ చేస్తారు. ఎంత మిసప్రొపియేషన్ చేస్తే తిరిగి రీఇనిస్టేట్ చేస్తారు? ఆ రెండు పరికటి పెడితే దాని పరికారంగా రాష్ట్రములో పరిపాలనా వ్యవస్థ .రపుకోవచ్చు. డిస్ట్రిక్టు ఎడ్మినిస్ట్రేషన్ ఉంది ఈనాడు శాసన సభ్యులను కాని, శాసనమండలి సభ్యులను కాని జిల్లా కలెక్టర్లు ఈ డిస్ట్రిక్టు ఎడ్మినిస్ట్రేషన్‌లో నిజముగా ఇస్ వాల్యూ ఇస్తున్నారా, వారి సలహాలు తీసుకుంటున్నారా?

12-30 p.m. అందువల్ల నేను మనవిచేసేది డిస్ట్రిక్ట్ అడ్మినిస్ట్రేషన్‌లో లొసట్లేట్లగా మాటకు విలువ ఉండాలి. లెజిస్లేట్లను కన్సల్ట్ చేయాలి. మేము ఇచ్చిన ఉత్తరాలకు సమాధానాలు రావు, గివ్ వెన్సెస్ నెల్. కంప్లెయింట్ సీట్ అని పెట్టారు. ఈ నెల్‌సన్నింటిని ఏ నెల్‌లో పెట్టి ఆఖరు వీళ్ళతో మాకు చెపితే మేము తాళంచెవి ఎక్కడ ఉందో కనుక్కొని వాటిని ఓపెన్ చేయడానికి ప్రయత్నం చేస్తాం మేము ఉత్తరాలు వ్రాస్తే సమాధానం ఇవ్వరు. మంత్రులకు వ్రాసినా, ముఖ్యమంత్రిగారికి వ్రాసినా సమాధానం ఉండదు. కలెక్టరు గారికి వ్రాస్తే మీ ఉత్తరం చేరింది అని వ్రాస్తారు. మంచిదే. మీ ఉత్తరం చేరింది. ఇంతే సంగతులు పోయి రావలెను అనేనా? ఇదేనా సమాధానం నాకు అర్థం కావడంలేదు. లెటర్ వ్రాసినప్పుడు దానిమీద ఏ చర్య తీసుకొంటున్నారు, ఏ స్టేజీలో ఉంది అని తెలియజేయవలసిన కార్యత ఈ ప్రభుత్వానికి లేదా అని అడుగుతున్నాను. ఇక డ్రాట్ విషయం తీసుకుంటే మంత్రిగారు చాలా ఘనంగా చెప్పారు. ప్రకృతి వైపరీత్యాలగురించి ఒక నోటు ఇచ్చారు. ఈ ప్రకృతి వైపరీత్యాలలో సైక్లోన్‌లో ఏమి జరిగిందో ఇప్పుడు అనవసరం. అది ఒక చరిత్ర. చాలమంది అధికార పక్ష సభ్యులు ఆరోజు చెప్పి ఉన్నారు. పెద్దలు శ్రీనివాసులురెడ్డిగారి లాంటి వాళ్లు చెప్పారు అందువల్ల నేను మళ్లీ రిపీట్ చేయదలచుకోలేదు.

ప్రస్తుతం ఉన్న డ్రాట్‌లో కూడా చెండర్లు పిలవకుండా నామినేషన్ పద్ధతిలో పనులు ఇస్తున్నారు. గొడవలు జరుగుతున్నాయి. డ్రాట్ అమవుంట్ మిస్ యూజ్ జరుగుతున్నది. బాధ్యతతో ఈ విషయం చెపుతున్నాను విచారణ జరిపించండి.

శ్రీ ఎస్. నార్దన్ రెడ్డి:—నేను వెంకయ్యనాయుడు గారితో మనవిచేసేది ఎక్కడ తప్పు జరుగుతోందో నాకు స్పెసిఫిక్‌గా వ్రాయమనండి, చర్య తీసుకోక పోతే అప్పుడు నిమర్శించవచ్చునండి. వారి కానిస్టిట్యుయెన్సీలోగాని, జిల్లాలోగాని లేక రాష్ట్రంలో ఎక్కడైనా సరే తప్పు జరిగితే స్పెసిఫిక్‌గా చెప్పాలి.

శ్రీ యం. వెంకయ్యనాయుడు:—వ్రాసినవాటికే ఇంతవరకు గతి లేదు.

శ్రీ ఎన్. జనార్ధన్ రెడ్డి:—నాకు రాలేదు, ఇది అబద్ధం

శ్రీ యం. వెంకయ్యనాయుడు:—అబద్ధం చెప్పడం మీ జన్మ హక్కు.

శ్రీ ఎస్. జనార్దన్ రెడ్డి: వెంకయ్యనాయుడుగారు చెప్పింది నిజం కాదు.

శ్రీ యం. వెంకయ్యనాయుడు:—జమరి చరిత్ర, జనార్ధనరెడ్డిగారు జనార్జనరెడ్డిగారు అన్న సంగతి దేశానికి అంతా తెలుసు. ఢిల్లీ నుండి ఇక్కడ వరకు 22 పేటీలలో ఎక్కి ఉంది ఎందుకు తమరు మాట్లాడడం. డ్రాట్ ఫండ్స్ చెండర్లు పిలవకుండా ఇచ్చారు.

శ్రీ సి. వి. శేషారెడ్డి:—804, 805 నిబంధనల క్రింద ఏ మంత్రి మైనా రిమార్కు చేసేటప్పుడు ముందుగా స్పీకర్ గారి అనుమతి తీసుకోవాలి. అలా పర్మిషన్ తీసుకోకుండా వెంకయ్యనాయుడుగారు మాట్లాడిన దానిని తమరు కార్డు నుంచి తొలగించాలి.

శ్రీ సి.హెచ్. శ్యామలరావు — పాయింట్ ఆఫ్ ఆర్డర్. స్పీకర్ గారు అలాట్ చేసిన సమయాన్ని మించి మాట్లాడుతున్నా తమరు అనుమతిస్తున్నప్పుడు బిజినెస్ ఎలా నడుస్తుంది ?

చైర్మన్ :— సభ్యులు కోఆపరేట్ చేయాలి.

శ్రీ సి.హెచ్ శ్యామలరావు :— సభ్యులు కోఆపరేట్ చేయనప్పుడు తమరు ఏ నిర్ణయం తీసుకోవాలో తీసుకోండి. దానికి ఒక పరిధి, హద్దు ఉంది.

చైర్మన్ :— నేను కోఆపరేట్ చేయమని అడుగుతున్నాను.

శ్రీ యం. వెంకయ్యనాయుడుగారు మాట్లాడేందుకు లేచి నిలబడిరి.

శ్రీ సి వి. శేషారెడ్డి :— నేను చెప్పినదానిపై రూలింగ్ ఇవ్వండి.

Sri M. Venkaiah Naidu :—Sir, for the convenience of the Chairman, I will read out a Ruling of the Hon'ble Speaker of the Legislative Assembly from page 207 of proceeding of 19th March 1968. The Ruling says:—

"Whenever you want to make an allegation against the Minister or against Government, you are at liberty to do so. But I am only telling that there is no adjudication in this matter in the House"

Now the Minister is here. He is competent to reply me. He will reply.

శ్రీ ఎన్. జనార్ధన్ రెడ్డి:— అబద్దపు స్టేట్మెంట్ ఇవ్వడానికి వీళ్ళు మంత్రులు ఇక్కడ ఉండేది.

(శ్రీ యం. వెంకయ్యనాయుడు :— అబద్దాలు చెప్పేటు మంత్రులుగా ఉన్నారు ఏమి చెప్పాలో అందరికి తెలుసు.

(అంతరాయాలు)

శ్రీ సి.ఎ. కేశవరెడ్డి —ఎక్స్‌పంజ్ చేయండి

చైర్మన్ :—పర్టినెంట్‌గా ఉంటే ఎక్స్‌పంజ్ చేస్తానని మాలింగ్ ఇచ్చాను.

శ్రీ యం. వెంకయ్యనాయుడు :—2.7.1980నాడు ప్రభుత్వం 1811 నెంబరు జీ.ఓ.ను ఇస్యూ చేసింది. సూళ్ళూరుపేటలోని పులికాట్ పార్శ్వంలో ఫిషరీస్ మెన్ చేపలు పట్టుకోవడానికి వీలు లేకుండా 11,512 ఎకరాల భూమిని ప్రభుత్వం తన ఉత్తర్వు ద్వారా వేదల నోళ్లు కొట్టి సువేరా ఎంటర్ ప్రైజెస్‌కు దారాదత్తం చేసింది ఎకరానికి 10 రూపాయల చొప్పున రేటు నిర్ణయించి 99 సంవత్సరాలపాటు వారికి లీజ్‌కు ఇచ్చింది. దీని ద్వారా కొన్ని కోట్ల రూపాయలు ఆదాయం వచ్చే అవకాశం ఉంది. సిన్న ఓడకార్ గారు ఈ విషయం చెపుతూ మంత్రిగారి బంధువులకు దీనితో సంబంధం ఉందని ఆరోపిస్తే మంత్రిగారు దానికి సమాధానం చెప్పలేదు. He cannot indulge in crores of funds. దీనిలో పెద్ద కుంభకోణం ఉంది. విచారణ జరపమనండి. The Minister is personally interested in this. అని మీ ద్వారా చెపుతూ లవు తీసుకుంటున్నాను.

శ్రీ డి. వెంకటరెడ్డి (కాడివేడి) :—అధ్యక్షా, గౌరవనీయ మంత్రులు ప్రవేశపెట్టిన డిమాండ్సును బలపరుస్తూ కొన్ని సూచనలు చేయదలచుకొన్నాను. నా నియోజక వర్గంలో గత జనవరి నుంచి చక్కెర పంపిణీ జరగటంలేదు. ఈ విషయమై తహసీల్దారుగారికి ఫోన్ చేస్తే సివిల్ సప్లయిస్ కమిషనర్ అలాట్ చేయలేదని చెపుతున్నారు అక్కడి ప్రజల నుంచి చాలా కంప్లయింట్స్ వస్తున్నాయి, ప్రజలు చక్కెరలేక చాలా బాధపడుతున్నారు గత నాలుగు నెలలుగా చక్కెర కోటా విడుదలచేయలేదు కాబట్టి ఆ విషయంలో సత్వర చర్యలు తీసుకొని చక్కెర కోటా విడుదల చేయించాలని మంత్రిగారిని కోరుతున్నాను. ఇకపోతే ఎక్సైజ్ వివయం తీసుకొంటే ప్రతి గ్రామంలోనూ కొన్ని అంగళ్లు పెట్టి సారా అమ్మడం మూలంగా ప్రజలు ఇబ్బందులకు గురి అవుతున్నారు. కాబట్టి దానిని తక్షణం నివారించాలని ఎక్సైజ్ మంత్రిగారిని కోరుతున్నాను.

గూడ్ సిస్టమ్ అనేది చాల దారుణంగా వున్నది. సవాల్ చెట్టే ఏర్పాటు చేయాలని ఎక్సైజ్ మంత్రిగారికి మనవి చేస్తున్నాను.

దేవాదాయ మంత్రిగారు మా జిల్లా యిన్‌చార్జి మంత్రి అయినప్పటికి శాసనసభ్యులు చెప్పినప్పుడు, వారు అసలు శాసనసభ్యులను గుర్తించడం లేదు. 12-40 pm
మా నియోజకవర్గంలో తాడిపత్రిలో చింతల వెంకటస్వామి, రామస్వామి గుడి దేవస్థానం చైర్మన్లుగా వేయాలని నేను నా లిస్టును యిస్తే నా లిస్టును వారు గుర్తించడం లేదు ఎవరో పార్లమెంటు సభ్యుడు చెప్పాడు అని చేశారు. ఉదయం సాయంత్రం మద్యపానం చేస్తూ తందానాలాడుతూ ఉండే వారిని చైర్మన్‌లుగా చేశారు. దేవాలయానికి సంబంధించిన భూములు అమ్మితే మూడు లక్షల రూపాయలు వచ్చింది. ఆ మూడు లక్షల రూపాయలు జాయింట్ కమీషనర్ చైర్మన్ గారి చేతిలో పెట్టినప్పుడు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ అపరేషన్‌తో పెట్టాలని రూల్స్‌లో ఉన్నప్పటికి ఆయన సొంత బ్యాంక్‌లో పెట్టారు. సొంత బ్యాంక్‌లో పెట్టిన తరువాత వారు దివాళా తీశారు. ఆ ఎమౌంట్‌నంతా కోర్టు ఎటాచ్ చేసినది. ఎండోమెంట్ కమిషనర్‌కు, మంత్రి గారికి రిపోర్టు పంపించినప్పటికి దానిపైన రిప్లయి యివ్వడం లేదు. మూడు లక్షల రూపాయలు దుర్వినియోగం జరుగుతున్నదని మంత్రిగారికి మనవి చేస్తున్నాను. గౌరవనీయులైన మంత్రిగారు శాసనసభలో పెట్టిన బిల్లును మనస్ఫూర్తిగా బలపరచినప్పటికి అసలు శాసనసభ్యుడిని గుర్తించకపోవడం అనేది ఎంత దారుణమైన విషయమో ప్రత్యేకంగా అధ్యక్షులవారే గుర్తించాలి అని మనవి చేస్తూ ఈ అవకాశం యిచ్చిన తమకు కృతజ్ఞతతో ధన్యవాదాలు అర్పిస్తూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జి. రామచంద్రరాజు(ఉండి):— అధ్యక్షా, గౌరవ మంత్రులు ప్రవేశపెట్టిన ఈ డిమాండ్స్‌ను అవగాహన చేసుకుంటూ బలపరుస్తున్నాను. ప్రధానమైన సమస్య మీద మాట్లాడుతున్నాను ప్రజాస్వామికంలో దురదృష్ట కరమైన పరిస్థితి కలిగింది మా ఇందిరాకాంగ్రెస్—ఇందిరాగాంధిగారు ఈ దేశంలో ప్రభ్మాండమైన మార్పులు కావాలి అని బ్యాంకులు నేషనలైజ్ చేసినది. దానితో ప్రతిపక్షాలు, అభ్యుదయ నిరోధులు అంతా కొట్లకు పోయారు. ప్రజాస్వామ్యం అంటే పాలసీల మీద ఫైట్ చేయాలి పాలసీల మీద విమర్శించాలి. దురదృష్టం ఏమంటే — ఆ ఇందిరా కాంగ్రెస్ ప్రభుత్వం అవలంభించిన పరిపాలన పద్ధతులు, పాలసీలను విమర్శించలేక వ్యక్తిగత విమర్శలకు ప్రాధాన్యత యిస్తున్నారు. ఇవ్వాళ మా మంత్రులు గాని, మా ప్రభుత్వం గాని, పెట్టే శాసనాలలో ఈ లోటు ఉన్నదనే ధైర్యం కోలుపోయింది. చెన్నారెడ్డిగారి వెనకాల రామచంద్రరాజు వెడుతున్నాడు, అనో మరేదో అంటున్నారు గాని యివ్వాళ పరిపాలనలో చెడు చేసే వారిలో ప్రతిపక్షం వారి బంధువులు, స్నేహితులు ఎంతో మంది ఉన్నారనేది నిర్వివాదాంశం. మా పాలసీలో తప్పు ఉన్నదని ధైర్యంగా విమర్శించండి. ఫలానా తప్పు ఉన్నదని విమర్శించండి. యంత్రాంగం వేరు పాలసీలు వేరు. పాలసీలు నిర్ణయం చేసి పర్యవేక్షణకు సమర్పించేది మా పార్టీ

అమలు [illegible] లోపాలు ఉన్నాయి. భీమవరం తాలూకా లో బండ, కిరణ్ కుమార్ గ్రామాలలో బండలు వున్నది. ఆ పంపకం జరగలేదు. 20 సంవత్సరాల క్రిందట సర్వేయర్లం చేస్తున్నాను. జనార్ధనరెడ్డి గారు ఫైల్స్ యిచ్చారు. కాని ఈ రోజుకు పరిష్కరించ లేదు. లోపం యంత్రాంగంలో వున్నది. మా మంత్రులకు నేను సవినయంగా చెపుతున్నాను. మనం ఎన్ని పాలసీలు పెట్టిన ఎన్ని చేసినప్పటికి ఎంత కష్టపడినా నిష్ప్రయోజనం. పరిపాలన యంత్రాంగం అమలు జరపక చెడిపోతున్నది. ఇందిరా కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళికలో యిచ్చిన నినాదాలు అమలు జరపాలంటే యంత్రాంగాన్ని ఆ మూలంగా తీర్చివేయాలి. రెవెన్యూలో అక్కడ గ్రామ కరణం మునసబులను తీసి ఎల్. డి. సి.లను పెట్టి తాసిల్దారులను వేసి ప్రతి తాలూకాలో ఐ.ఎ.ఎస్ ఆఫీసర్స్‌ను సబ్ కలెక్టర్స్‌ను పెట్టాలి. మేధావులను పెట్టి అమలు జరిగేటట్లుచేయాలి. అమలు జరగడం లేదని వ్రాస్తే అక్కడ నుంచి యిక్కడకు కాగితం రావడానికి మూడు ఏళ్ళు పడుతుంది, ఆ కాగితం ఏమి అయిందో మా మంత్రులు దానికి బాధ్యులు కావాలి. పోయినసారి గవర్నరుగారి ప్రసంగం చర్చకు వచ్చినప్పుడు రెవెన్యూ రద్దు వరచమని చెప్పారు. రెవెన్యూ వల్ల రు. 80 కోట్లు వస్తుంది. ఈ రెవెన్యూ వారు చేసే అవకతవకలు, గ్రామ కరణాలు చేసే అవకతవకలు వల్ల తలకిందులు అయిపోతున్నాయి. బంజరు భూములు పంచలేక పోతున్నాము. భూ సంస్కరణలు ఫెయిల్ అయిపోతున్నాయి. కిందఉండే గ్రామ కరణం, మునసబు, రెవెన్యూ యినస్పెక్టర్ వీరి చేతులలో ఎలిగిపోయినాయి. పంచే దృక్పథం మాత్రం లేదు ఇండియాలో కెల్లా ఆంధ్రప్రదేశ్‌లోనే భూ సంస్కరణలు బాగా చేసినది. దురదృష్టవశాత్తు కిందనున్న యంత్రాంగం వల్ల అంతా ఫెయిల్ అయిపోయింది. బ్రిటిష్ వారు ఏర్పాటుచేసిన యంత్రాంగం మార్చాలి, రెవెన్యూ రద్దు పరచాలి. సగం అంచాలు పోతాయి. కరణం మునసబుని మార్చి ఐ. ఎ. ఎస్. వారిని అక్కడ పెట్టాలి ఇక్కడ కూర్చుని పాలసీలు వ్రాస్తే గుమాస్తాలు అక్కడికి పంపిస్తారు. అమలు పరిచే దుకు మేధావులు అక్కడ ఉండాలి క్రింది స్థాయిలో ఐ ఎ. ఎస్. ఆఫీసర్స్ ఉండి వారి క్రింద కావల్లార్లు ఉండాలి. అమలు పరచాలి. మంత్రులు కళ్ళు పరిష్కారం చేయాలి. 30 ఏళ్ళ ప్రాక్టికల్ అనుభవంతో చెపుతున్నాను. యంత్రాంగంలో ఉంటే కొరత అని చెపుతున్నాను. ఒక్కసారి తప్పు చూడండి. సెక్షన్ ఆఫీసర్ ఎవరో వ్రాశారో చూడండి. జిల్లా పరిపాలన రెండవ చేతిలో వ్రాశారు. వేద వాడికి యిచ్చిన భూమి తిరిగి గవర్నమెంట్‌కు కావలసి వస్తే వచ్చిన నష్ట పరిహారం యివ్వరట. ఇది అన్యాయం అక్రమం, నెటనే దీనిని ఉపసంహరించుకోవాలని రెవెన్యూ మంత్రిగారిని కోరుతున్నాను. వారికి పరిహారం యిచ్చితీరాలి మార్కెట్ ధర యివ్వాలి. ప్రక్కన ఉన్న రైతు భూమి లేసుకుంటే యిచ్చేది మార్కెట్ ధర యివ్వండి. కొంతమంది భూమి లాగుతే పట్టాదారు, పాసుబుక్ వారు అవుతారు ఏదో కొద్దిగా 800 రూపాయలు యిస్తారట. ఈ భూమి [illegible]

బ్యాంక్‌లో అప్పుకోసం పెట్టుకోవచ్చు. అప్పు తెచ్చుకొన్న తరువాత మీరు స్వాధీనం చేసుకుంటే బ్యాంక్ వాడు వదలిపెడతాడా? పరస్పర విరుద్ధమైనటువంటివి రెండవ పేజీలో ఆఖరి కాలంలో ఉన్నది. దీనిని రెవెన్యూ వారు నవరించుకొని వేద వాడికి మార్కెట్ ధర ప్రకారం యివ్వడం ఇందిరా కాంగ్రెస్ యొక్క ప్రత్యేకమైన ధర్మమని చెపుతున్నాను. ఈ మూడు విషయాలు దృష్టిలో పెట్టుకొని పరిపాలనా యంత్రాంగాన్ని మార్చాలి. భూమి శిస్తు రద్దువరకూ మార్కెట్ రుసుము వసూలు చేయమన్నాము రుసుము వసూలుచేస్తే రైతుకు సంబంధం ఉండదు. కష్టానికి తగ్గ ఫలితం వస్తుంది. రాజాజీగారు సేల్స్‌టాక్స్ ప్రవేశపెట్టినప్పుడు వెంకయ్యనాయుడిగారి లాంటి వారు చిన్న చిన్న ప్రశ్నలు వేసి విసిగించారు. ఏ కారణం అయినా ప్రవేశపెట్టినప్పుడు చిన్నగానే ఉంటుంది. సేల్స్ టాక్స్ ప్రవేశపెట్టినప్పుడు 800 రూపాయలు వచ్చేది యివ్వాళ 400 కోట్ల రూపాయల సేల్స్‌టాక్స్ వస్తున్నది. ఈ రోజుకు 800 ఎమెండ్‌మెంట్స్ వచ్చినాయి, సంవత్సరానికి 400 జి.ఓ. లు వచ్చినాయి. పాలసీలు మార్పు చేస్తే ప్రజలకు ఉపయోగపడేటట్లు చేసే పద్ధతిలో విమర్శించండి. ఆయన ఒంటికి వెళ్తాడు, ఈయన రెంటికి వెళ్ళాడు. ఇడ్లీలు చిన్నగా ఉన్నాయని కాదు. పాలసీలను విమర్శించండి. మేము విమర్శ చేస్తున్నాము, ప్రశ్నార్థాన్ని ప్రశ్నించాలి. మీరు తిట్టడం, మేము ప్రశంసించడం కాదు. రూల్స్‌కు వ్యతిరేకంగా వెళ్తున్నారు, ప్రజాస్వామ్యానికి స్ఫూర్తులపై ఫైట్ చేయండి. సహకరించండి. ఇందిరాగాంధీ పాలసీలు ప్రశంసించి దేశంలో అభ్యుదయకరమైన పద్ధతిలో ప్రశ్నార్థాలు ముందుకు వస్తున్నాయి. మీరు మాత్రం వెనకకు వెళ్ళవద్దని మనవి చేస్తున్నాను.

12-50 p.m.

శ్రీ ఎస్. వేంకటసుబ్బయ్య నాయుడు (రాజంపేట) :—అధ్యక్షా, ఈ రోజు ఆర్థిక డిమాండ్లు [illegible] చాలా ముఖ్యమైనవి. అయితే సమయం తక్కువగా ఉన్నది కాబట్టి [illegible] రెండు మూడు విషయాలపై మాట్లాడి సమయాన్ని సేవ్ చేస్తాను. [illegible] ముఖ్యంగా రవాణాపై కొంతవరకు చర్చ జరుగుతున్నది. అందుకు మేము కొన్ని సూచనలు చేశాము. విమర్శకోసం కాకుండా [illegible] చాలామంది [illegible] వెనుకబడిన [illegible] ఉన్నాయి. [illegible] ఉన్నది. [illegible] ఉన్నది. [illegible] ఉన్నది

ఆట్లాగే, ఇప్పుడు పరిపాలనా సౌలభ్యం కొరకు మనం తాలూకాలను పెంచాము. తాలూకాలను పెంచాముగాని, ఆ తాలూకాలు ప్రజలకు పనికివచ్చే విధంగా వుడుస్తున్నవా అంటే లేదని తమ ద్వారా మనవి చేస్తున్నాను. ఎందుకంటే—పూర్వం వున్న స్టాఫే. రాపూరు తాలూకా వుంది. పొదలకూరు తాలుకా పెట్టారు. రాపూరు తాలుకా నుంచి కొంతమందిని, నెల్లూరు తాలూకా నుంచి కొంతమందిని, డైవర్ట్ చేసి ఇక్కడ కొంతమంది స్టాఫ్‌ను వేశారేగాని అదనంగా స్టాఫ్‌ను పెంచలేదు. అటువంటప్పుడు మనం ఆశించిన ఫలితాలు ఎట్లా సమకూరుతాయనేది ఆలోచించాలి. హరిజన, గిరిజన, తదితరులకు సంబంధించిన అనేక కార్యక్రమాలను మనం లేటెస్ట్ చేశాం. ఇళ్ల స్థలాలు గాని, ఎసైన్‌మెంట్, పట్టాలు తదితర కార్యక్రమాలు పెట్టి చేస్తున్నాం. దీనికి తగినంత స్టాఫ్ లేదు. ముఖ్యంగా సర్వే స్టాఫ్ తక్కువగా వుంది. ఒకడికి ఇంటి స్థలం కేటాయించాలన్నా, భూమి వసతి కల్పించాలన్నా, వాడిని వ్యవసాయ కూలీ కాకుండా రైతుగా తయారుచెయ్యాలన్నప్పుడు దానికి సర్వే స్టాఫ్ కావలసి వుంది. అందుకని, ప్రత్యేకంగా సర్వే స్టాఫ్‌ను పెంచమని నేను మీ ద్వారా కోరుతున్నాను.

అందాక మిత్రులు శేషారెడ్డిగారు చెప్పారు. ఇల్లు కట్టుకోవడానికి వెయ్యి రూపాయలు యిస్తామన్నారు ప్రభుత్వం వారు. సర్వస్వం కోల్పోయిన వారికి యీ వెయ్యిగాక, ఇంకా ఎంతగానో ఇవ్వవలసి వుండగా, ఈ వెయ్యి రూపాయలకు కూడా వెనుకాడడం భావ్యం కాదు. అందుచేత, దానిని గురించి కూడా ఆలోచించాలని నేను తమ ద్వారా మనవి చేస్తున్నాను.

అట్లాగే, యీ రోజున మరొక ముఖ్యమైన దేవాదాయ ధర్మాదాయ శాఖా మంత్రిగారు ప్రవేశపెట్టారు. దీన్ని గురించి చర్చ జరిగినప్పుడు చాలా మంది మిత్రులు—ఓంకార్ గారు లాంటి వారు కూడా—దీనికి వచ్చే నిధులు వేరే కార్యక్రమాలకు వినియోగించాలని చెప్పారు, కాని, వారి ఉద్దేశం ఒక్కటే ఇది కేవలం మనకు మతపరంగా, దైవభక్తి పరంగా, ఆ భగవంతునిపై విశ్వాసంతో ఏదో ఒక దేవతకి వారు కైంకర్యం చేయవలచుకుని ఇచ్చిన డబ్బు యిది. దానిని ఆ మతాన్ని అభివృద్ధి చెయ్యడానికి, ఆ దేవాలయాలను అభివృద్ధి చెయ్యడానికి మరి కొన్ని దేవాలయాలను పోషించి చెయ్యడానికి వినియోగించడం సక్రమం. దానిలో ఎవరికీ భేదాభిప్రాయం వుండవలసిన అవసరం లేదని మనవి చేస్తున్నాను. ఒక రెజిస్టేటర్‌కు ఒక దేవాలయం—వెయ్యి రూపాయల కడితే యిచ్చే కోటాసిస్టం పెట్టారు. ఇది బాగా లేదు. కోటాసిస్టం కాకుండా, ఎన్ని హరిజన వాడలనుంచి అయినా, ఎంత వెయ్యి రూపాయలు కట్టడానికి ముందుకు వస్తే—లేదూ దానిని రెండు వేలు చేసినా పర్వాలేదుగాని—ముందుకు వచ్చిన వారిని వెనక్కి పంపించడం మంచిది కాదు—వారికి గుడో, బడో, ప్రాకృతిక వైపరీత్యాలు వచ్చినప్పుడు తలదాచుకోడానికి అవకాశం కల్పించాలని సర్వేసర్వత్రా అనుకుంటున్నాం. మనకు దేవాలయ నిధులు వున్నాయి

కావలసినంత తిరుమతి దేవుడికి వస్తుంది ఇంకా భూములు వున్నవి, ఇతర దేవస్థానాల నుంచి కూడా డబ్బు వచ్చే అవకాశం వుంది ఈ డబ్బును హరిజన వాడలలో దేవాలయాలను అభివృద్ధి చెయ్యడానికి వినియోగించవచ్చు. దీనిని కూడ ఆలోచించమని నేను కోరుతున్నాను.

మరొక విషయం. సివిల్ సప్లయ్స్ గురించి—ఇందాక మిత్రులు వెంకయ్య నాయుడు గారు మాట్లాడుతూ చెపారు—ధరలు విపరీతంగా పెరిగిపోవడం కళ్లకు కట్టినట్లు కనబడుతున్నది, అసలివి ఎందుకు ఇట్లా పెరుగుతున్నవి ? లోతుగా ఆలోచిస్తే మనకు కారణాలు ఏమిటో తెలుస్తాయి. ఒక వైపున ధరలు పెరగకపోతే మనం అంటున్నాం—రైతుకు గిట్టుబాటు ధరలు లేవని. మధ్యదళారీ తింటేమాత్రం ఇది మంచిది కాదని సర్వేసర్వత్రా గర్హించేదే. దానిని అదుపులో పెట్టవలసిందే. ఈ రోజున 240 పైసలు బియ్యం అమ్ముతూ వుంటే నెల్లూరు జిల్లా రైతులు సంతోషిస్తున్నారు—ఎందుకంటే మదాశీసుకు బియ్యం పోతున్నవి, ధర పెరిగింది మన ధాన్యానికి మంచి రేటు వస్తున్నది. మనం ఏ రోటి కాపాట పాడేవిధానం కాకుండా—రైతు యీ రోజున సంతోషిస్తున్నాడా, లేదా అనేది ఆలోచించాలి, రైతు సంతోషించనప్పుడు కన్స్యూమర్ కొంత యిబ్బంది పడక తప్పదు. ఐతే మధ్యదళారీలను మాత్రం మనం కట్టుబాటు చెయ్యవలసిన అవసరం వుంది. దీనిని గురించి ఆలోచించాలి,

ఇంక, ఎక్సయిజ్ గురించి చెప్పాల్సి—ఇందాక మిత్రులు శేషారెడ్డిగారు చెప్పారు — అది నా నియోజకవర్గంలో జరిగినమూలం, రాష్ట్రమంతటా కూడా వారి మొనాపాలిటి పెరిగింది. ఈ రోజున ఎక్సయిజ్ కాంట్రాక్టర్లే ప్రభుత్వాన్ని నడుపుతున్నారా ? అనే పరిస్థితి వుంది. ఎందుకంటే — వారు కాదుఅంటే ప్రభుత్వం నిలిచిపోతున్నది, ఎక్కడికక్కడ ఆగిపోతున్నది. ఎక్సయిజ్ అధికారులను వారు గుప్పిట్లో పెట్టుకున్నారు. ఇది చాలా శోచనీయమైన విషయం, ఎక్సయిజ్ సూపరింటెండెంట్ నేనేమి చెయ్యలేను అని తన నిస్సహాయత ప్రకటించాడు. ఏంగ సారా కాచిన, అమ్మినా ఏమి చేసినా కూడా మేమేమీ చెయ్యలేని స్థితిలో వున్నాం అని ఒకప్పుడు ఎక్సయిజ్ సూపరింటెండెంట్ సమాధానం యిస్తే దానికి పరిత్యామ్నాయంగా యీ సంవత్సరం మా రాపూరు తాలూకాలో వేరే కాంట్రాక్టరు పాడినాడు, అతను అనేక కష్టనష్టాలకు లోనై, నెల రోజులపాటు బ్రాహ్మణపల్లి, బిరుదవోలులలో కాచే కాపుడు సారాయిని అరికట్టాడు, అరికట్టిన తరువాత పరిస్థితి ఎంత దూరం వచ్చిందంటే — యీ ఎక్సయిజ్ సూపరింటెండెంట్ మరి కొంతమంది అధికారులు, కొత్తగా పాడిన కాంట్రాక్టరు ఎవరయితే కాపుడు సారాయి కాలుస్తాడో ఆ ఘరానా పెద్దమనిషి—మధ్యవర్తిత్వం వెరపి నెలకు 9 వేల రు. లు, రోజుకు 30 కాన్స్ సారాయి సప్లయ్ చేసేట్లుగా ఏర్పాటుచేసి, మధ్యవర్తిత్వం కుదిర్చి నిరాఘాటంగా మళ్ళీ కాపుడు సారా కాయిస్తూ, ప్రతి రోజు రెండు వేల లీటర్లు బయటకు పంపించి అమ్మిస్తూ, వీరికి ఇక్కడ సప్లయ్ కూడా యిస్తూ, యీ విధంగా ప్రభుత్వాన్ని వాళ్ల చేతుల్లో పెట్టుకుని—ప్రభుత్వం లేదు, ప్రభుత్వ యంత్రాంగం లేదు, అండనా దండనా

లేదు—అనే స్థితికి దిగజారి పోతుంటే—ఏమిటి పరిస్థితి? వారితోనే రాజకీయం మనకు జరగాలంటే, ఆ రాజకీయాలు మనకు అక్కర్లేదు, వారితోనే రాజ్యం నడవాలంటే ఆ రాజ్యం కూడా మనకు అక్కర్లేదు. మనం సంపాదించుకోవడానికి అనేక మార్గాలున్నాయి. ఈ ఎక్సయిజ్ వేదతో, వేద ప్రజల రక్తాన్ని పీల్చి పిప్పి చెయ్యడం కంటే—యీ విధానం కంటే యింకా అనేక మార్గాలున్నాయి అధ్యక్షా, నీచం అనుకోకపోతే, వ్యభిచార వృత్తికి మనంటే సెన్సు యిచ్చినా తప్పులేదు. కావలసినంత డబ్బు వస్తుంది అంతకంటే—దొంగతనాలకు కూడా మనం పర్మిషన్ ఇవ్వచ్చు, కావలసినంత డబ్బు వచ్చే అవకాశాలున్నాయి. ఇంత దిగజారిపోయి యీ రోజున మనం పరిపాలన నడపడం చాలా శోచనీయమైన విషయం, ఏది ఏమైనప్పటికి, సిద్ధాంతపరంగా మన ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకున్నది కాబట్టి, విమర్శించడానికి మాకు అధికారం లేదు, అయినా మాకు కలిగిన ఆందోళనను, మా కడుపులో వున్న బాధను వ్యక్తం చేసుకోవడానికి యీ అసెంబ్లీ ఒక ప్లాట్‌ఫారం కాబట్టి, యీ విషయాలను మనవి చేస్తూ వీటి గురించి ఆలోచించమని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

1-00 p.m.

శ్రీ సిహెచ్. ప్రతాపలింగం (చేవెళ్ళ):—అధ్యక్షా, అనేక విషయాలలో ప్రభుత్వం పదేపదే ఆదేశాలు జారీ చేసిన తరువాత కూడా వివిధ స్థాయిల తరబడి అమలుకాకపోవడానికి దానిని ప్రభుత్వ యంత్రాంగంలోని లోపంగా పరిగణించాలా, లేక ప్రభుత్వ లోపమూ బలహీనతగా మేము పరిగణించాలా? దయచేసి తమరు చెప్పాలి.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు:—యంత్రాంగం కాదు, ప్రభుత్వంయొక్క బలహీనత కారణమని నేను తమ అనుమతితో సవిజేస్తున్నాను.

श्री शिवलाल (कारवान)—कध्यक्ष महोदय। सदन में रेवन्यू इन्डोमेंट एक्साईज कमरसियल टेक्स और सिविल सप्लाईज की मांगें रखी गई हैं उनका समर्थन करते हुए आपके द्वारा सरकार की दृष्टि में चन्द बातें लाना चाहता हूं।

एक्साईज मन्त्री ने जो डिमान्ड रखे है उन में बहुत सी बातें बताई गई है एल्लसिलट स्पीकर के कारोबार को खत्म करने के लिए एक योजना बनाई जारही है मैं उसकी सराहना करता हूं। यह कारोबार जो घूमफेट मैसरम आदि स्थानों परचल रहा है उसकी लीगलाईज करने के लिए स्टाफ और जरूरी मशीनरी लाना चाहिए ताकि जो गरीब लोग यह काम करते है उनको रोजगार मिल सके। जब एक्साईज के हर्राजों की बात आती है तो एक व्यक्ति का नाम हमारे सामने आता है और वह है वस्वाराज। यह आदमी मनमाने लाखों रुपयों की बोली लगाता है और गुत्ते लेता है और रातों रात लाखों रुपये कता लेता है। लेकिन गरीब लोग घाटे में रहते है। इस पर विशेष रूप से सोचविचार किया जाए। एक्साईज डिपार्टमेंट के हराज में हाईयर बिड्डरका

णा कीए । [illegible] ईद [illegible] ीद आदमी का जनाजा निकल जाता है । मुझे विश्वास है कि एक्साईज मंत्री जी इस पर ध्यान देंगे। लो लीगसाईड बारबार रेस्टोरांट है उनके लाईसेन्स के मामले मे पोलिस और एक्साईल डिपार्टमेंट के लोग अपना पावर चलाते है । इस बूसवारी को खतमकरना चाहिए और २० पाइन्ट फारमोले के तहत गरीब लोगो की मदद के लिए योजना बनाना चाहिये ।

रेवेन्यु डिपार्टमेंट की जानिब से लॅन्ड सीलिंग की बडी धुम चल रही है, आध्र प्रदेश इस मामले मे सारे देश के लिए एक मिसाल बन गया है । लॅंड सिलिंग का नाम सुनकर हमे खुशी होती है । लेकिन इस सिलसिले मे जो साजबाजो हो रही है उसे सुनकर दिल सहम जाता है । हैद्राबाद मे हर जगह खुलम खुल्ला जमीनो पर नाजायज कब्जे किये जारहे है । और फिर उनको बेच कर लाखो रुपये बनाये जारहे है। और इसमे गिरदावर डिप्टी तहसिलदार, तहसिलदार, जाईन्ट कलेक्टर, कलेक्टर, सब का हात होता हैं । विशेषकर हैद्राबाद नगरमे सरकारी जमीनात का एनकरोचमेंट हो रहा है । मैं चाहूगा कि रेवेन्यू मत्री जी इसपर विषेष ध्यान दे । और वीकर सेक्सन की सहायता देने चे नाम पद हैद्राबाद मे सरकारी जमीनो का व्यापार चल रहा है । इसको रोकने के लिए म्युनिसिपल कारपोरेशन रेवेन्यू डिपार्टमेंट और पोलिस डिपार्टमेंट को मिलकर काक करना चाँहिये ।

सिविल सप्लाईज के बारे मे गरमा गरम बहस चल रही है । सिविल सपलाईज की ओर से हैदराबाद मे काउन्टर्स और दूकानात दी जाती है । लेकिन अगर कोई आदमी दूकान लेना चाहे तो उसको रास्ता नही दिखाई देता । क्यूकि उसको सिविल सपलाईज के एजेंट के द्वारा ही दूकान मिल सकती है । सिविल सपलाईज मे ब्लैक मार्केटिंग हो रहा है । सरकल्स बनाए जाते है । ऐ आर ओ. खोले जाते है कौनसी जगह पर खोले जाते है मालूम नही राशन की दूकान पर जाते है तो न तो शक्कर मिलती है न चावल मिलते है । सरकार की ओर से जो अच्छा गल्ला दिया जाता है उसकी दूकान वाले खराब गल्ले से रीप्लेस करदेते है । मुझे विश्वास है कि मत्री जी इस पर ध्यान देंगे । बहुत से लोगो की अभी तक राशन कार्ड नही मिले । मैं समझता हू कि बीसहजार लोगो को अभीतक रशन कार्ड नही मिले । जब किसी एम. एल. से की चिट्ठी ले जाते है तो राशन कार्ड सिलता है । वर्ना शुनवाई नही होती । सिविल सपलायंज मत्री इसपर ध्यान दे ।

एनडोमेंट विभाग मदिरो का डिपार्टमेंट है । जहा भगवान की पूजा करनेके लिय लोग जाते है । झाग [illegible] ग और सीताराम बाग कैं प्रो देवल है । उसके तहत कई एकर जमीनात है । लेकिन वहा के पुजारी इन जमीनात को बेच बेच कर अपनी [illegible] दानी बढा रहे है । अगर ऐसी एन्डोड प्रापर्टी को सरकार अपने कन्ट्रोल मे लेकर उसकी आमदनी मे हरीजनो गिरिजनो और गरीबो के लिए

आलेजश खोले तो ठीक होगा । सीता रामभाग देवल के तहत पचास एकर जमीन है उसपर एन्कोचमेंट हो रहा है । अगर सरकार इसको अपने कन्ट्रोल में लेकर बीस पाईन्ट फार्मूले के तहत हरिजनों को भलाई के लिये योजनाएं बनाए तो ठीक होगा । धन्यवाद।

1-10 pm.

(శ్రీ పి. రంగారావు — అధ్యక్షా, 10 డిమాండ్స్ పెట్టి నిముషాలమీద ముగించాలనడం ధర్మం కాదు అయినా మీరిచ్చిన టైములో పూర్తి చేయాలి మా కంటే అధికార పార్టీవారే బాగా చెప్పారు మా పార్టీవారు తక్కువ చెప్పారు. మంత్రిగారికి ఈ రాజ్యం మీద — ప్రజల మీద ఏమాత్రం అభిమానము వున్న మా వారు చెప్పినది వదలి వారి పార్టీవారు భద్రరాజుగారు, ఇతరులు చెప్పినది అమలు చేస్తే వారికి ఎంతో తేలుతుంది. మేము ఏ వాగ్దానాలను చేస్తున్నాము, మన పరిపాలన ఏ విధంగా ఫండనేది అనవసరం. వారి పరిపాలన ఏ చారికి తెస్తున్నదో వాచ్చిన నోటునుబట్టి చెబుతాను. రాజకీయ వాదుల పించను అని చెప్పి లోపల ఫార్వర్డ్ బ్లాకులోకి తీసుకొని పించను ఇస్తామని చెప్పారు. గాంధీకి నాయకత్వమున క్రింద స్వరాజ్యోద్యమం నడిపినవారు కాదు అని చెప్పము, అనిపించి అంగీకరించము, లాటరీలను నడిపితే నిషేధించాలని చెప్పినవారే ఉన్నాడు ప్రజల సొమ్మును లాటరీల ద్వారా దోచుకొనే విధానము అన్యాయం, అక్రమము అని మనవిచేస్తున్నాను. దానిని ఆరికట్టాలి తీరిగి ఆ అక్రమాన్ని సిగరైట్ చేసినది ప్రభుత్వం. ఏ కొద్దిమందికో ఉపాధులు యివ్వడానికి పేద ప్రజలనుంచి కోట్ల రూపాయలు దోపిడి చేయడం ప్రభుత్వ స్థానానికి చెబ్బ. అది పంచి వర్ధిగారు భద్రరాజుగారు ఇప్పుడు యిక్కడ లేరేమో, అవిరిపోది సవాలు చేశారు. నేను కూడా సవాలు చేస్తున్నాను. ఏ తప్పుడు పద్ధతిని ఎంట పెట్టండి. ప్రజలకు రక్షణ కల్పిస్తామని చెప్పి భక్షణకు తయారైనారు. ఇది గవర్నమెంటుకు సిగ్గుచేటు అని మనవిచేస్తున్నాను. ఇతర రాష్ట్రాలవారు వచ్చి దోచుకొంటున్నారు, అందుకని తిరిగి ప్రవేశపెట్టమని చెప్పారు. ఆ ఆ పార్టీ మీ వుంచే ఇతర రాష్ట్రాల వారు యిక్కడ లాటరీ టిక్కట్లు అమ్మకుండా నిషేధించండి. వారు దోచుకుంటున్నారు అంటున్నారు నేను దోచుకుపోతాను అనడం ప్రగల్భము కాదు. ఇది చాలా అన్యాయం, అక్రమం అని ఇంకో సారి మనవిచేస్తున్నాను. కాబట్టి దీనిని తీసివేయాలని చెప్పేవారిలో నేను ఒక్కన్ని. ప్రతిగా లాటరీలు నడవకూడదు, స్కూలుకి, కాలేజీకి దగ్గరలో అమ్మకూడదు అని వరచు ఎక్కడ చాలామంది చెప్పడం వింటూవుంటాము. ఎందుకు అమ్మకూడదు? ఇంత మంది మంచిది కాదని గుర్తించినపుడు నిషేధించాలని ఎందుకనలేవు? డబ్బు కట్టి లైసెన్సు తీసుకొన్న తరువాత లాభాల కోసము అమ్మకోలేనప్పుడు ఎందుకు అమ్మకూడదు అని అడుగుతున్నాను. పేద ప్రజలు బాగు పడకూడదంటే నిషేధించండి. ఏ పేద ప్రజలను ప్రతాగుడు నుంచి స్వేచ్ఛ కాపాడాలని కొంటున్నామో వారే శాశ్వత దుర్వినానము అయిపోతే ఆ డబ్బులో రాజ్యము చేయాలనుకోవడం కన్న సిగ్గుచేటు ఇంకొటి వుంటుందా? తక్షణ నష్టం ఏమి వుంది? కూలీలు దుర్వ్యక్కరెట్లు వారు కష్టపడి సంపాదించినది యింటిదగ్గర ఉపయోగించుకోవాలంటే తాగుడును నిషేధించండి. క్లబ్బుని తీసివేయండి,

సినిమాలను క్రమబద్ధము చేయండి. కాటన్ మార్కెట్టును లీసివేయండి నైతిక స్థాయిని పెంచండి. మన పౌర ధర్మము ఏమిటో చదువుకొన్న వారికి చదువుకోనివారికి తెలియడంలేదు. ప్రజలు ఈ రాజ్యాన్ని వారి చేతులలో పెట్టారు. దుర్వ్యసనాలనుంచి ప్రజలను దూరముచేయడానికి త్యాగముచేయండి. తాగుడు, క్లబ్బు ఆలవాటు చేసి వాటిద్వారా వచ్చే డబ్బుతో కులుకుతూవుంచే ఆపాపం ఎప్పుడు బద్దలవుతుందో చెప్పలేము. ఏదో ఒక రోజున ఈ పాపానికి ప్రతిఫలం యివ్వవలసివస్తుంది. అస్థితికి చేరకముందే ఈ దేశానికి మంచిపేరు తీసుకురండి. నైతిక స్థాయిని పెంచడానికి కృషి చేయండి. రాజకీయ వాదులకు పింఛను యిస్తామని చెబుతున్నాము. త్యాగముచేసిన వారి కుటుంబాలకు తప్పక సహాయం చేయవలసినదే. కాదనడంలేదు. కాంగ్రెసు పార్టీలో వుండి పోలీసుల సహాయముతో మమ్ములను కొట్టించినవారికి పెన్షన్ యిస్తున్నారు. అనేక సార్లు జనార్దనరెడ్డిగారికి చెప్పాము. వేర్లతో సహా యిచ్చాను. ఏ మూవ్‌మెంట్‌తోను సంబంధంలేదు. రాజకీయ వాదిగా గుర్తిస్తున్నారు. చర్య తీసుకోవాలంటే చూస్తాను అన్నారు. రాజకీయ వాదులుగా, స్వాతంత్ర్య సమర యోధులుగా చలామణి అవడాన్ని ఈ కళ్లతో చూడలేకపోతున్నాము. ఎంత డబ్బు అనేది నాకు అక్కర్లేదు. నైతిక స్థాయి కావాలి. ప్రతివానికి పని దొరకాలి. ప్రతివారు పనిచేయాలి. దానికి ప్రతిఫలంగా తిండి, గుడ్డ యివ్వాలి. అది చేయలేకపోతే అధికారములో ఎవరు వున్నా ఒక్కటే. ఇందిరాగాంధిగారు కావచ్చు. నెహ్రూగారు కావచ్చు. దేశాయిగారు కావచ్చు. ఒక మూలనుంచి వచ్చిన వారే. నైతిక స్థాయిని పెంచ లేదు. మనందరం మహారాజులతో, కోటీశ్వరులతో కలిపి లిగిటిమ్ వారికి వ్యతిరేకంగా పోరాటం జరిపాము. దానికి ప్రతిఫలం ఈ నాడు అనుభవిస్తున్నాం. ఆ రోజున వెస్టెడ్ ఇంట్రెస్ట్సు వున్నాయి. వారితో పని చేయడంవల్ల స్వార్థముతో యిప్పటి వరకు పరిపాలన జరిగింది. నీతి వంతమైన పరిపాలనను జనం పుకొనలేకపోయాము. ఇప్పుడైన నీతివంతమైన పరిపాలనను తీసుకురావడానికి ప్రయత్నం చేయాలి. ఇక రెవిన్యూశాఖ గురించి కొద్దిగా చెబుతాను. డైరక్టుగా ఏదైనా వాస్తి యిస్తే చేస్తాను అన్నారు జనార్ధనరెడ్డి. గారు. ఆ కూటి అనడం మంచిదికాదేమో అనుకొంటాను. వారికి నిబ్బంది వుంది, ఐ. ఎ. ఎస్ అధికారులు ఉన్నారు. కలక్టర్సు వున్నారు, డిప్యూటి కలక్టర్సు వున్నారు, ఎంతో మంది స్టాఫ్ వున్నారు, 11-20 p.m.
ఒక గ్రామములో అన్యాయం జరిగితే దాని గురించి చెప్పినప్పుడు ఎంక్వయిరీ చేయించాలి. డైరక్టుగా ఒక మనిషి పేరు తీసుకొని రిపోర్టు చేయడం మా డ్యూటా, ధర్మమా? అది చాలా అన్యాయం. అక్కడకు కూడ పరిస్థితి మినిస్టరుగారికి చెబుతాము. గ్రామం-అని చెప్పినప్పుడు ప్రాంతం అని చెప్పిన ప్పుడు, విషయం చెప్పినప్పుడు ఆ విషయాన్ని కూలంకషంగా చర్చించి, పరిశీలించి ధర్మం నిలబెట్టడానికి మీ రాజ్యం కొరకు, మీ పాలన పేరు ప్రఖ్యాతులు

సంపాదించుకోడానికి— మీరు చేయాలి. ముఖ్యమంత్రిగారు చేయాలి. మేము కాదు, వ్యక్తిగతంగా వేగు తీసుకొని చెబితే ఏ ఏ చేతులలోనో ఒక సారాయ కాంట్రాక్టరు చేతిలోనో మేము బలి అయిపోతాము. పిలగు రడుల యివ్వరు. అందువల్ల మేము పాలకుల మీద చెబుతాము.

(చాల్)

SUPPLEMENTARY ESTIMATES OF EXPENDITURE FOR 1980-81

Shri G. Rajam (Minister for Finance) :-Sir, I beg to move that the Government be granted a sum not exceeding Rs. 303,04,86,100 for further expenditure in the year 1980-81 as per the Heads of Demands shown in the Notice, dated 21-3-1981.

Mr. Speaker :- Motion moved.

The question is

"that the Government be granted a sum not exceeding Rs. 303,04,86,100 for further expenditure in the year 1980-81 as per the head of demands shwon in Notice dated the 21-3-1981.

The Motion was adopted and the Supplementary demands granted.

ANNOUNCEMENT

re :—Time to receive the amendments to the Bills.

.....

Mr. Speaker:—I am to announce to the House that amendments to the following 2 Bills will be received upto 5.00 p.m., to-day i.e., 25th March 1981.

1. The Andhra Pradesh Gram Panchayats and Panchayats Samithis and Zilla Parishads (Amendment) Bill, 1981.

2. The Andhra Pradesh (Agricultural Produce and Livestock) Markets (Amendment) Bill, 1981.

.....

(Mr. Speaker: Now Mr. V. Rangarao will continue his talk for two minutes more)

Annual Financial Statement (Budget) for 1981-82 (Discussion on demands Continued).

(శ్రీ వి. రంగారావు: – రెవిన్యూ మినిస్టరుగారని అనడం లేదు, వారు అంటే ఇష్టమే, వారి తెలివైనవారు. వారి పరిధి కుదించి చెబుతున్నాను. రైతులకు రొక్కం గురించి ఆలోచించారు. ఎవరిది ఆలస్యం అయితే బాధ్యత ఎవరిది? ఆనాధరెడ్డిగారిది. మనుషులు, కరణాలు రైతులను బాధ పెడుతున్నారు.

ఓపి సాయబులు కుర్రోళ్ళు 20 సంవత్సరాల కుర్రోడు 30 రూపాయల శిస్తు కట్ట లేదని అతని సైకిలు ఎత్తుకుపెచ్చి గదిలో పెట్టుకుంటే, అది తెచ్చుకోడానికి వెళ్ళాడు. చచ్చాడు ఏమిటీ అంటే కరంటు తగిలి చచ్చాడు అన్నారు. కరంటు తగిలి చచ్చాడో ఎట్లా చచ్చాడో ప్రభుత్వము వారు విచారించాలిగదా అటువంటి కేసులు జరుగుతున్నాయి వేల రూపాయలు తినేవారు తింటున్నారు అవి పసూలు చేయడం లేదు. దాని 5 రూపాయలు పది రూపాయలు పసూలు చేసే దగ్గిర యిటువంటివి జరుగుతున్నాయి.

(బెల్)

శ్రీ బి. రామారావు (జగ్గయ్యపేట):— అధ్యక్షా, ఈ పద్దులను బలపరుస్తూ సైము లేబరుకు రెవిన్యూ గురించి రెండు విషయాలు చెబుతాను. అన్నవస్త్రాలు లేక అడుక్కోడానికి పోతే వున్న వస్త్రాలు పూడిపోయినట్లుంది రెవిన్యూ డిపార్టు మెంటు వారు చేసే పని. ఎందుకంటే ముఖ్యమంత్రిగారు ఆర్డర్సు వేశారు అవి అన్ని మంత్రిగారికి పంపిస్తున్నాను. ఉన్నటువంటి వారిని పసి బిడ్డలను, తల్లులను బయటకు తెచ్చి గుడిశెలను పీకి వేసిన సంఘటనలు జరుగుతున్నాయి. ఇవి అన్నీ వారికి పంపిస్తున్నాను. ముఖ్యమంత్రిగారి ఆర్డర్సును ఖాతరు చేయకుండా చేసే పరిస్థితులు వున్నవి. వారి మీద చర్య తీసుకోకపోతే ప్రజలలో అసంతృప్తి పెరిగిపోతుంది గాబట్టి వారి యివి అందజేస్తున్నాను. ఈ సర్వే నెంబరు జగ్గయ్యపేటలోనికి 342/3 లోనికి పోరంబోకు ల్యాండు. దానికి పట్టాలు యివ్వమని 6, 7 సంవత్సరాల నుండి చెప్పినా యివ్వటం లేదు. గ్రామాల్లో పోరంబోకుల్లో నివసించేవారికి 40, 50 సంవత్సరాల నుండి వుంటున్నా పట్టాలు యివ్వలేదు. అక్కడ తహసిల్దారు చేసే పని ఏమిటి అంటే సివిల్ సప్లయిస్ డిపార్టుమెంటు చూస్తున్నట్లు కనబడుతుంది. ఒక అప్లికేషను తీసుకుంటాడు, ఆ పూరులో వున్న షుగరు డీలరు మీద పడుతాడు. ఆ డీలర్ షిప్ను ఆపు చేయించే పరిస్థితి మళ్లీ తిరిగి యిచ్చే పరిస్థితి యీ రెండు కనబడుతున్నవి. పోరంబోకు ల్యాండ్సు కొరకు తిరిగి తిరిగి నిరాశ చెందడం అవుతోంది, అలాగే బంజరు భూములు పంచాలన్నా, 15, 30 సంవత్సరాల నుండి చేసుకుంటూ వుంటే కూడ ఆఫీసుల చుట్టూ తిరుగుతూ వున్నా వాటికి పట్టాలు యివ్వడం లేదు. ఇండ్ల స్థలం పంచాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఆ సందర్భములో తీసుకున్న నిర్ణయం ఏమంటే, అక్కడ వుండే స్థానిక శాసన సభ్యుడుగాని అధికారిగాని వెళ్ళి యిండ్ల స్థలం స్పాట్లో పరిశీలన చేయాలని. అయితే యివాళ ఏమి జరుగుతున్నది, ఇండ్ల స్థలాలకు పోస్టుద్వారా పట్టాలు పంపించిన పరిస్థితిని చూస్తున్నాము. స్పెసిఫిక్గా మంత్రిగారికి విన్నవించుకున్నాను. దాని మీద ఎంక్వయిరీ చేసి అలాంటివి యికముందు జరుగకుండా చూడాలి. స్థానిక శాసనసభ్యులను అందులో యిన్వాల్వ్ చేయాలి.

ఇక కొంపుల్ ల్యాండ్సు విషయం. అవి హౌస్ సైట్సుగా యిచ్చేప్పుడు హరిజనులకు, ఎక్స్మిలిట్ బేక్వర్డు క్లాసెస్ వారికి వెంటనే యిచ్చే ఏర్పాటు

చేయాలని దేవాదాయ ధర్మాదాయశాఖ మంత్రిగారిని కోరుతున్నాను. సేల్స్ టాక్సుకు సంబంధించి రెండు మూడు విషయాలు చెప్పాలి. ఇతర స్టేట్సుతో కంపేర్ చేసుకుంటే, మద్రాసులో 8 పర్సంటు, ఢిల్లీలో 10 పర్సంటు, మహా రాష్ట్రలో 6 పర్సంటు వుంటే యిక్కడ మాత్రము 16 పర్సంటు సేల్స్ టాక్స్ వసూలు చేస్తున్నాము. దానివల్ల యిక్కడికి వచ్చే ప్రాజక్టులు పోయిన పరిస్థితులు వున్నవి. అశోకా లేల్యాండువారు యిక్కడ పెట్టుకుంటామంటే వారికి సేల్స్‌టాక్స్ ఎగ్జంప్షన్ యివ్వని కారణంగా కొన్ని వేల రూపాయల ప్రాజక్టు పోయింది. ఇతర రాష్ట్రాలు, యిండస్ట్రీస్ డవలప్ అవుతాయనే వుద్దేశముతో యిండస్ట్రీ ప్రొడక్షన్‌లోకి వచ్చిన మూడు సంవత్సరాల వరకు అయిదు సంవత్సరాల వరకు టాక్సెస్‌కు ఎగ్జంప్షన్ యిస్తున్నారు. అలాగే చేస్తే యిక్కడ కూడ అభివృద్ధి చేయడానికి అవకాశం వుంటుంది. స్టేటు ఎక్సయిజు గురించి రెండు మూడు సూచనలు తాటిచెట్లకు నెంబర్లు లేవు, ఎలాగ చెట్లకు గీతలు లేవు. అట్లా యిక్కడ తగ్గిపోయిందని మంత్రిగారికి చెబుతున్నాను. పది మందిని చేర్చి భోగసు సొసైటీలను సృష్టించి కల్లు తీసుకునే పరిస్థితి వుంది. దానివల్ల ఏ ఒకరో యిద్దరో పెద్దవారు బాగు పడవచ్చు. క్రిందివారికి ఏ విధమైన టువంటి అవకాశాలు లేవు. నా నియోజక వర్గములో గంగొడ్డు, పోచారం అనే రెండు గ్రామాలు వున్నవి. వేయి ఈత చెట్లకు నెంబర్లు లేవు, మామూలుగా గీసుకుంటారు, అది అలవాటు అయిపోయింది. దాని మీద మంత్రిగారు దృష్టి తీసుకోవాలి. పోతే షాప్స్ అన్నింటికి లైసన్సు యివ్వాలి. కాని లైసన్సులు వుండవు. కొలతలు సరిగా వుండవు. ఇవి అన్ని ఆలోచించవలసిన విషయాలు. మా గ్లాస్వర్క్స్ చేట్లో 14 షాప్స్ వున్నవి. కాని లైసన్సు వున్నవి ఏ మాత్రము ఇట్లా రాష్ట్ర వ్యాపితంగా చాలా వున్నవి అన్ని నేను చూడలేదు, నాకు తెలియదు అనుకోండి. మా తాలూకా హెడ్ క్వార్టర్స్ గురించి చెబుతున్నాను. ఇందూరు పెద్దది మనవి చేసినట్లు, గుడి, బడి వున్న చోట కూడ సారాయి దుకాణాలు వున్నవి వాటిని త్వరగా అక్కడి నుండి తీసివేయడానికి ప్రయత్నం చేయాలని చెబుతూ సెలవు తీసుకుంటున్నాను.

1-30 p.m, Mr. Speaker:—Now the House stands adjourned till 4–00 p.m to-day.

(The House then adjourned to meet again at 4 00 p.m.)

The House reassembled at 4–00 p.m.

(Mr. Speaker in the Chair)

(Disccussion on Demands—Contd.)

శ్రీ వి. మల్సీందర్ రావు:— అధ్యక్షా, ఈనాడు ప్రవేశపెట్టిన డిమాండ్సు నన్నింటిని బలపరుస్తూ ముఖ్యంగా రెవిన్యూ డిమాండుకు సంబంధించి కొన్ని సూచనలు చేయదలచుకున్నాను. ఆనాడు హైదరాబాద్ ప్రభుత్వంలో ఆదిలాబాద్ బల్దా హైదరాబాద్ జిల్లా ఉండేది. ఆ జిల్లాలో సిరసిల్లా మరియు ఫాయిగ

అనే భూములు ఉండేవి. ఆ జిల్లాలో పెద్దపెద్ద జాగీర్దారులు ఉండేవారు. రాజా కిషన్ ప్రసాద్, రాజాదివ్‌దయాల్, రాజా మహాబూబ్‌కరన్, సాలార్ జంగ్ లాంటి జాగీర్దారులు ఉండేవారు. వారివే భూములు ఉండేవి. కొంతమంది ఇనాం లాండు క్రింద పట్టాలు చేసుకొని ఇప్పుడు అమ్ముతున్నారు. ఇప్పుడు సికింద్రాబాదు కంటోన్‌మెంటు బోర్డుకు ఆ భూములన్నీ అప్పటి హైదరాబాద్ ప్రభుత్వం కేటాయించింది. ఆ భూముల రిజెక్షను పవర్ మిలిటరీ అధారిటి కంటోన్‌మెంటు బోర్డువారికి ఉండేది ఓర్ పిఫ్ వచ్చి హైదరాబాద్ స్టేట్ గవర్నమెంటు బోర్డువారికి ఉండేది. ఈనాడు 80 సంవత్సరాలు, 90 సంవత్సరాలు లీజుకు ఇచ్చిన ఆ లాండ్సును కొంతమంది అమ్ముకొంటున్నారు. ఆటనర్‌షిప్ లేకుండా సికింద్రాబాద్‌లోని లాండ్సు, కంటోన్‌మెంటు లాండ్సు అన్ని లీజు పైన ఇస్తున్నారు ఆ విధంగా లీజుకు ఇచ్చిన భూములను కొంతమంది ఇప్పుడు అమ్ముకొంటున్నారు. అదే భూమిని ఈ ప్రభుత్వం అమ్మితే ఎంతో ఎక్కువ డబ్బు వస్తుంది. ఆ విధంగా అమ్మేవారిపైన ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోలేదు, వారిపైన కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను, ఆ మిలిటరీ ఏరియాలో దాదాపు 10 వేల గుడిసెలు ఉన్నాయి. ఆ 10 వేల గుడిసెలు దాదాపు 80 ఎకరాల భూమిలో ఉన్నాయి ఆ 80 ఎకరాల భూమికి ఆల్టర్ నేటివ్ భూమి చూపిస్తే అవి గుడిసెలవారికి ఇళ్ళ స్థలాల క్రింద కేటాయిస్తామని చెబుతున్నారు దాని విషయంలో రెవిన్యూ మంత్రిగారు పరిశీలించాలని కోరుతున్నాను.

ఈనాడు హైదరాబాద్ జిల్లాను విభజించారు. కొత్తగా రంగారెడ్డి జిల్లాను ఏర్పాటు చేసారు. నా ప్రాంతం మల్కాజిగిరి ఏరియా మల్కాజిగిరి, ఆల్వాల్ అలా గేదాదాపు 19 పెద్ద పెద్ద గ్రామాలు ఉన్నాయి. ఆ గ్రామాలతో ఈనాడు వల్లబునగర్ అని ఒక తాలూకా చేసారు. రంగారెడ్డి జిల్లాలో 8 తాలూకాలు చేసారు, మహేశ్వరం, మరిపల్లి, వల్లబునగర్ తాలూకాలు చేసారు. ఈనాడు ఈ వల్లబునగర్ జిల్లాలో అనావృష్టి ఏర్పడి ఉంది. దానికి సరివడు డబ్బు కేటాయించలేదు. ఒక్క లక్ష రూపాయలు కేటాయించారు. అక్కడ మంచినీరు లేక ప్రజలు నానా అవస్థ పడుతున్నారు. అక్కడ మంచి నీళ్ళు లేవని చాలా మంది రిప్రజంటేషన్సు ఇచ్చినా వాటిని పరిశీలించకుండా లక్ష రూపాయలు మాత్రం కేటాయించారు. ఆ లక్ష రూపాయలు ఆ 19 గ్రామాలకు సరిపోదు. కాబట్టి ఇంకా ఎక్కువ డబ్బు కేటాయించాలని కోరుతున్నాను. మరిపల్లి, మహేశ్వరం తాలూకాలలో బి. డి. ఓలు ఉన్నారు, తహశీల్దార్లు ఉన్నారు. ఇక్కడ మాత్రం తహశీల్దారు లేడు. రాజేంద్రనగర్ తహశీల్దారు అడిషనల్ తహశీల్దారుగా పనిచేస్తున్నాడు. అదేవిధంగా చేవెళ్ల ఆర్. డి. ఓ గారు ఇక్కడ డ్రౌట్ రిలీఫ్ వర్క్సు చూస్తున్నారు. ఆ డ్రౌట్ రిలీఫ్ వర్క్సుకు డ్రాయింగు ఆఫీసరు, బి.డి.ఓ తహశీల్దారు, ఎ.ఇ లేక పోవడం వల్ల చాలా కష్టంగా ఉంటున్నది. కాబట్టి వీరిని నియమించాలని డ్రౌట్ కార్యక్రమాలకు ఎక్కువ డబ్బును కేటాయించాలని ప్రత్యేకంగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

సభానాయకులు ఎంతో మంది ప్రసంగించారు. నేను కార్డును లేవకుండా నిలబడి ఉన్నాను. వారందరూ నేను కార్డును అడిగేసరికి చూసారు. వెంటనే స్పీకర్ మినిస్టరుగారిని కోరుతూ ఈ అవకాశం ఇచ్చినందులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ ఇలవు తీసుకొంటున్నాను.

శ్రీ వి. బి. తిరుమలయ్య (బి. ఆర్. ఎస్.): అధ్యక్షా, ఇవాడు ప్రవేశపెట్టిన డిమాండ్సు నన్నిగాటిని బలపరుస్తూ కొన్ని సూచనలు చేయదలచినాను. ఈనాడు వెనుకబడిన తాలూకాలలో మంచినీటి కొరత చాలా ఎక్కువగా ఉంది. అక్కడికి రిగ్గులు పంపించి బోర్లు వేయించి అక్కడ త్రాగు నీటి కొరత లేకుండా చూడాలని మనవిచేస్తున్నాను. పేదవాళ్ళకు సబ్సిడీలు ఏర్పాటుచేసుకునుటకు ఇళ్ళస్థలాలు ఇస్తామని అంటున్నారు. కొన్ని గ్రామాలలో ఎక్కువయి వాటి కొన్ని గ్రామాలలో దొరకలేదు. ఎక్కడైనా ఇళ్ళస్థలాలు స్థలసేకరణ ద్వారా ప్రభుత్వము కోర్టులో పోయి స్టే తెచ్చుకొని ఏర్పాటుచేస్తూ అనుచేత భూస్వాములు ఈ విషయంలో కోర్టుకు పోవడానికి వీలుకాకుండా చేస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను.

ఎక్సయిజు డిపార్టుమెంటుకు సంబంధించి ఒక విషయం చెబుతాను. సారా దుకాణాలను సంపూర్ణంగా చేయడమును పెడుతున్నాము. దీనివల్ల గుడాంబాలు, పెట్టుబడిదారులు వాటిని తీసుకొని నడుపుతున్నారు. అదుచేత ఏ గ్రామానికి ఆ గ్రామానికి ఇస్తే పేదలు వేలం తీసుకోలుగుతారు. వారిద్వారా విరుచగలుగుతారని మనవిచేస్తున్నాను.

వికారాబాద్ లోని మహబూబ్ నగర్ జిల్లాలో ఉన్న తాండూరు ఇండో మంట్సు మినిష్టరుగారికి చెప్పాను. అది వర్ధిల్లే టట్లు చేయగలుగుతుంది. ఇప్పుడు వానిమీద ఎక్సయిజు వసూలుచేస్తున్నారు. నేను ఒక విజ్ఞప్తి కూడా చేశాను. అది ఇంకా పూర్తికాలేదు. అడిగితే దానికి వచ్చే ఆదాయమును అభ్యర్థుల వారిని అడుగుతున్నాను. అనంత దేవాలయము ఒకటి ఉంది. దానికి నిధిని వేయాలని ఇంతవరకు చాలాసార్లు మంత్రిగారికి చెప్పాను. మన ప్రభుత్వం వచ్చినా కూడా ఇంతవరకు దానిని వేయలేదు. ఎంత వీలయితే అంత తగు చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

శాసన సభ్యులు ప్రభుత్వానికి ఎప్పుడైనా రిపోర్టులు ఇస్తే వారికి తిరిగి రిప్లయి ఇవ్వడం లేదు పెంగళరావుగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఏ సభ్యులవరైనా ఒక రిపబ్లిక్ ను ఇస్తే అందరికి, చేసిది రిప్లయి ఇచ్చేవారు. ఇప్పుడు ఆ పద్ధతి లేకుండా పోయిందని మనవి చేస్తున్నాను. కాబట్టి ఈ విధంగా రిప్లయి ఇచ్చేట్లు చూడాలని కోరుతున్నాను. మా నియోజక వర్గ ప్రజలు మా చుట్టూ తిరుగుతూ ఉంటారు. అందుచేత ఆ రిపోర్టు చేసిన పని అవుతుంది. లేనిది మాము తెలియజేస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను.

ముఖ్యమంత్రిగారు సభలో ఉండడం లేదని అభిప్రాయాన్ని వీడర్సు ఎంతో గందరగోళం చేస్తున్నారు. కాబట్టి 10 నిముషాలు అయినా సభలో మన ముఖ్యమంత్రిగారిని కూర్చోమని మంత్రిపర్యాలు చెబితే బాగుంటుందని మనవిచేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

4-10 p.m.

(శ్రీ బి. నారాయణస్వామి (పొక్కలి)...అధ్యక్షా, ఈ సందర్భంలో ముఖ్యంగా రైతుల లాండు రిజెన్యూ బిల్లు ఉంది అది కేవల రైతులకు సంబంధించినటువంటిది మరి నేను మన చేసేది ఏమిటంటే అప్పుడు రైతులకు, చిన్న కారు రైతులు అనే దానికి, ఈ మెట్టభూమికి ఇక్కడా తడిగా లేకపోయినప్పటికి కూడా పల్లపు భూమి అనేదానికి మాత్రము మరి కాలవకిందనో బావి అవుతున్న భూమి ఒక ఎకరము కేవల రెయిన్ ఫెడ్ అని, వర్షము వచ్చే అలాగే నింపుతాయి మరి ఇక్కడ ఇసుకను వెన్నపోతే మరుసటిరోజుకు ఖాళీ అయిపోయి ఉంటాయి. ఆ రెయిన్ ఫెడ్ టాంకుల కింద పల్లపు ఆరకట్టుకింద రిజిష్టరు అయినటువంటి భూములు అదీ ఇదీ సమానంగా ఉంచే పద్ధతిని నిర్ణయించడం అనేది కేవలం దీనికి పెదవాడమ్మ ఉన్న ఎత్తాపల్లం లాంటిది ఈ ఎకరా పల్లానికి ఈ ఎకరా పల్లానికి ఉన్నది కనీసంగా ఏ ఎకరాలు పల్లపు భూమి ఉన్న రైతుకు ఎక్కువ ఇచ్చి సన్నకారు రైతు కింద పరిగణించి చేయవలసి వచ్చినప్పుడు కనీసం ఈ మెట్ట ప్రాంతాలలో సన్న పల్లపు భూములకు సుమారుగా కనీసం 1 1/2 ఎకరాలు అయినా ఇవ్వాలంటూ నేను ముఖ్యంగా తమ ద్వారా మనవి చేయవలసి వస్తున్నది. భూములు సబ్‌డివిజన్ చేసినప్పుడు పెద్ద రైతులు అయితే వారు పదహారాలు చేసుకునేప్పుడు ఒక ఎకరమో రెండు ఎకరాలో ఒక ప్లాటు ఉన్నది. అంటే ప్లాటు రెండుగా మూడుగానో పెట్టుకునే పరిస్థితి వచ్చినప్పుడు ఒక్కొక్క ప్రాపర్టీకి బ్రాంచ్ చార్జెస్ రూపేణా సుంకాయలు చాలా కట్టుకుంటే పర లేదుగాని ఒక సన్నకారు రైతు రిటైరయ్యాక కష్టజీవులకు కష్టజీవులకు నలుగురు పుట్టగా అంటే వారికి ఉండుకున్న ఒక 20 సెంటు అనేటటువంటి కమతం నాలుగు పాయలకింద అది చీల్చుకొని చేసుకున్నప్పుడు కార్యం కాదు అదే పద్ధతి పాటించి పట్టవలసిన పరిస్థితి వర్తించడం మాత్రము గత సంవత్సరం మావేటపాలెములో కూడా నేను చెప్పాను. ఆ క్రమము ఏవిధమైన మార్పు లేకుండా ఉన్నది. దానిలో మార్పు తీసుకురావలసిందిగా నేను కోరుతున్నాను. అంతేకాకు ఈ పట్టాలు నిజంగా కార్యక్రమాలు పెట్టినప్పుడు ఆ మేరకు సర్వేలు గాని దానికి సంబంధించిన ఉద్యోగులు గాని ఈ పట్టాలు ఎవరి వంశంలో ఎవరైతే ఉన్నారో వారిదేగ ఎవరి ఎగజాయిమెంటులో ఉందో వారి పేరు చేయడానికి బదులు ఆ గ్రామానికి వెళ్ళి ఎవరి గాని ఇంటిలోకి కూర్చుని ఆయన ఇచ్చిన రిపోర్టు ప్రకారం కాగితాలమీద పట్టాలు విడుదల చేయడం జరుగుతున్నది. నిన్న గౌరవ సభ్యులు ఓటుకారు గురించి కూడా చెప్పారు ఇది చాలా శోచనీయమైన విషయం. మరొక ముఖ్యమైన విషయం ఏమిటంటే తాలూకాఫీసులలో ఫైల్సు కదలకుండా ఉంటాయి. ఈ రిజెన్యూ ఆఫీసులలో ఫైల్సు తొంగ లాగా కదిలే పరిస్థితి చేయలేకపోతే అప్పుడు ప్రభుత్వము చురుకుగా పనిచేసుకుంటూ వస్తున్నాము అనే కార్యక్రమాలు ఆశించిన స్థాయిలో జరగవు. మిగులు భూముల పంపిణీ, లంజరు భూముల పంపకం వంటి కార్యక్రమాలు జరగవు నేను ఉదాహరణకు ఒకటి చెబుతాను. మా పొన్నలూరు నియోజకవర్గంలో డిమిలాండ అనే విలేజ్, అక్కడ సర్వే నెంబర్ లేబిలింగ్‌లో ఇక్కడ పట్టాలు పట్టాకి తీసుకున్న కార్యక్రమాలు నాలుగు సంవత్సరాలు అయినా అప్పుడు ఎట్లా ఉన్నాయో అప్పుడు అట్లానే ఉన్నాయి.

ఈ నాటికి కూడా వాటి మీద ఎలాంటి ఎవార్డు రాలేదు. దానికి కారణం తాలూకాఫీసులో జరుగుతున్న జాప్యమే చిన్న నీటివనరుల విషయంలో చిన్న చిన్న చెరువులు ఉన్నాయి. ఆ చెరువులక్రింద సేద్యరైతుల కమతాలు ఉన్నాయి. ఈ చెరువు గర్భాలలో ఆక్రమణలు జరుగుతున్నాయి. ఆ ఆక్రమణలు తొలగించు చేయమని 78 నుంచి అప్పుడు ప్రభుత్వం ఒక ఎగ్జిక్యూటివ్ ఆర్డరు జారీచేసినప్పటికి అక్కడ స్థానికంగా ఉన్న ఆఫీసర్లు ఆ ఆర్డర్సుని అమలు చేయడంలేదు. ఆ విధంగా చెరువు గర్భాలలో ఆక్రమణలు ఉండడంవల్ల నీరు సక్రమంగా ఉండడం ఆ నీరు ముందుగా వచ్చినప్పుడు ఆ క్రింద ఉన్నటువంటి స్లూయిస్‌ని కొట్టి పారేయడంవల్ల బండ్లుని తెగ్గొట్టడంవల్ల ఆ చెరువుల్లో నీరు లేక క్రింద ఉన్నటువంటి రైతులు పూర్తిగా నష్టపోతున్నారు. ఇంకో విషయం. సివిల్ సప్లయిస్‌కి సంబంధించినంత వరకు ఇంతకు పూర్వం చెప్పాను. సదేసి వేలు నాలుగేసి వేలు జనాభా నిర్ణయించి ఒక షాపు ఏర్పాటు చేస్తున్నారు. అది ప్రజలకు అనుకూలంగా లేదు. కొన్ని చోట్ల కిలో పంచదారకు రెండు, మూడు కిలోమీటర్లు వెళ్లి తెచ్చుకోవలసి వస్తున్నది. ప్రజలకు ఆ పరిస్థితి అరికట్టేందుకు కొన్ని సూచనలు చేయగలిగేందుకు ప్రతి వెయ్యి జనాభాకి అయినా ప్రత్యేకంగా ఒక డిపో ఏర్పాటు చేయవలసిందిగా కోరుతున్నాను. మా జిల్లాకు సంబంధించినటువంటి పొమోలిన్ తాలూకు కుంకోణం ఉదయ వచ్చింది కాబట్టి దానిని గురించి నేను ఇప్పుడు మాట్లాడడంలేదు. తాలూకా స్థాయిలో కమిటీలు ఏర్పాటు చేసినాము అని అన్నారు. ఆ ఆల్ పార్టీసు కమిటీలు ఇంతవరకు తాలూకా స్థాయిలో ఫంక్షను కాలేదు. ఆ ఏర్పాటుజరగలేదు. ఆ కమిటీలు ఏర్పాటు చేయనిదే ఈ సివిల్ సప్లయిస్ సక్రమంగా జరుగుతుంది అనే ఆశించవలసిన అవసరం లేదు. ఇప్పుడు మిల్లర్సునుంచి 50 శాతము లెవీ చేస్తామని చెప్పి డిమాండులో ప్రాయబడి ఉంది. మిల్లర్సునుండి లెవీ చేసేదానికి బదులు సకాలములో ప్రభుత్వ యంత్రాంగము ద్వారా ఈ గవర్నమెంటు నిర్ణయించినటువంటి సపోర్టు ప్రయిసుతో బాటు రైతుల దగ్గరకి నేరుగా పోయి సకాలములో ధాన్యం కొని ఉన్నట్టయితే మనంఇచ్చినటువంటి మద్దతు ధర కేంద్రప్రభుత్వము నిర్ణయించిన అదనపు ధర గిట్టుబాటు ధర ఈ రెండూ కలిసి రైతుకి చెంది ఉండేది. అనాడు రైతులు వారికి ఉంటున్నటువంటిది కష్టాలకో ఆపదలకో అవసరాలకో అప్పటికప్పుడు ఈ పాపుకార్లకు ఇచ్చిన పరిస్థితిలో ఇప్పుడు ఈ ప్రభుత్వము నిర్ణయించినటువంటి 50 వర్సంటు లెవీ, ఈ పాపుకారు మాత్రము తప్పనిసరిగా ఈ మద్దతు ధర ప్రభుత్వము నిర్ణయించినటువంటి గిట్టుబాటు ధర రెండూ కలిసి కూడా పాపుకారుకి ఇచ్చుకోవలసిన పరిస్థితి వస్తున్నది. అది అట్లాంటి జాప్యమునల్లనే కలిగినటువంటి పరిస్థితి అని మనవి చేస్తున్నాను. గింగులు భూముల పంపిణీ విషయంలో పాతపట్నం తాలూకాకు సంబంధించి పార్టీ గంగువేట అనే విలేజిలో ఒక పెద్ద భూస్వామి దగ్గర 24 ఎకరాల మిగులుభూమి తీసుకొని ఆ మిగులుభూమికి ఇవ్వవలసిన కాంపెన్సేషను కూడా ఆ రైతుకి చెల్లించకుండా రెండు సంవత్సరాలు అయింది. ఇటువంటి వ్యవహారాలలో ప్రభుత్వము పూర్తిగా అశ్రద్ధ చేస్తున్నదని మనవిచేస్తూ ఈ అవకాశము ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుకుంటూ విరమించుకుంటున్నాను.

శ్రీ వి. వర్మరాజు (బూరుగుపూడి) :—అధ్యక్షా, ఈ వేళ ప్రవేశపెట్టిన డిమాండ్సుని బలపరుస్తూ కొన్ని సూచనలు చేస్తాను రైతులయొక్క భూములు ఇల్లస్థలాలుగా తీసుకుంటున్నారు. కాని రైతులకు ఇవ్వవలసిన కాంపెన్సేషను ఏ సంవత్సరాలలో ఇస్తున్నారు బకే క్లైములో డబ్బు ముట్టక రైతు ఇబ్బంది పడుతున్నాడు. ఏదైనా వస్తువు అమ్మితే వెంటనే డబ్బు వస్తుంది అట్లాగే భూమి పోయిందో వరు చేసుకున్నప్పుడే కాంపెన్సేషను ఇచ్చేట్లు చేయాలి. ఈ రోజు ప్రతి ఉద్యోగికి 500, 600 వరకు ఇస్తున్నారు. కాని విలేజి ఆఫీసరుకి చాల తక్కువ ఉన్నది. డిస్ట్రిక్టులో కలెక్టరుకి ఎట్లాగైతే అన్ని పనులు ఒకరికే ఉంటాయో గ్రామాలలో విలేజి ఆఫీసరుకి టాయి. కాని అతనికి గౌరవం తెడే తోక అన్నట్లు వారికి ఏ విధమైన సదుపాయము చేయడంలేదు వారికి కూడా తగినంత జీతాలు ఏర్పాటు చేయవలసిందని కోరుతున్నాను మా ఏరియాలో సీనియరుగా సన్మారు రావడంవల్ల తోటలు విపరీతంగా నష్టపోయినాయి. అన్నదున్నటువంటి ముఖ్యమంత్రి గారిదృష్టికి తేగా రిలీఫ్ ఇస్తామని అన్నారు. ఇంతవరకు రిలీఫ్ రాలేదు ఈ పర్ల తోటల రైతులు చాల ఇబ్బంది పడుతున్నారు తగవాత ఇక్కడ రోడ్డులు వెడల్పు చేయాలి అని అంటారు. అక్కడ పుంతలు కూడా ఎత్తైన చేస్తున్నారు అక్కడ ఈ బండి ఆ బండి ఎదురైనప్పుడు చాల ఇబ్బంది అవుతున్నది పుంతలు ఎత్తైన చేయకూడదని మనవి చేస్తున్నాను పట్టాలు విషయంలో ఒక నిమ్మమము వేరే అగ ఎక్కడం వస్తుంది, అది మేము విడిగొట్టము అంటున్నారు. వారు ఎరుపులేని వారు ఎక్కడ ఎంతాయిమెంటులో ఉన్నది సాగుబడిలెక్కప్రకారం తీసుకోవాలని మీరే వెళ్ళి వారికి ఏర్పాటు చేసినట్లయితే ప్రభుత్వము ఇచ్చే బెనిఫిట్స్ వారికి వస్తాయి ఎస్సైయిజు విషయంలో నా నియోజకవర్గంలో పెద్దగ్రామంలో కోరుకొండ గ్రామాని ఆక్కడ కల్లు అమ్ముకోడానికి, కలాగీలకు సెట్టి బలిజలకు అమ్ముకోడానికి వారికి ఎలులేదు. ఆ గ్రామంలో పర్మిట్లు లేదు కేవలం 400 జనభాగల జంబూపట్నం పోయి అమ్ముకోవాలి దానికి దీనికి మూడు మైళ్ళ దూరము ఉంది. అక్కడనుంచి వెళ్ళి అమ్ముకొని మళ్లా వచ్చి చెట్లు గీసుకోవాలి అంటే వారికి బాధగా ఉంది ఇది తాలూకా హెడ్‌క్వార్టర్సు కాబట్టి కోరుకొండలోనే షాపు ఏర్పాటు చేయ వలందిగా మనవి చేస్తున్నాను

శ్రీ సి హెచ్ నిరంజన్ రెడ్డి — అధ్యక్షా, టైము కొద్దిగా ఇచ్చారు కనుక 4-20 p.m. నేను మూడు డిమాండుల మీదనే మాట్లాడుతాను. మొదట ఎక్సైజు డిమాండు మీద మాట్లాడుతాను బోగస్ సొసైటీలు చేసి కొత పారిశ్రామికులు వివరీతంగా లాభపడుతున్నారు. వానుమంతాపూర్, రుస్తుంపూర్, పీరాంపూర్, చంపూరు మున్నగుచోట్ల అలా జరుగుతున్నది చింతకొండలే గ్రామం బోగిపేట తాలూకాలో ఉండి, అక్కడ అసలు గీతపారిశ్రామికులు లేరు. వేరే గ్రామాలలో పేర్లు సృష్టించి గీతపారిశ్రామికుల సంఘాలు చేసారు దానిలో ఎక్సైజు, కోపరేటివ్ ఇన్స్పెక్టర్లు లంచాలు పుచ్చుకొని ఒక్కొక్క సొసైటీకి పాలుగు వేలు. అయిదు వేలు తీసుకొని సొసైటీలు చేయడం జరిగింది. ఈ కా

కొన్ని గ్రామాలలో గీతపారిశ్రామికులను విడదీసి, గీతపారిశ్రామికేతరులు రెడ్లు మొదలైన ఇతర కులాలవారు లక్షల రూపాయలు లాభాలు సంపాదిస్తున్నారు. అన్నవరం, దొంతి, దేశ్ ముఖ్ వేమారెడ్డి, ఆల్లిపూర్ రామారావు కంట్రాక్టర్లు. గీతపారిశ్రామికులను విడదీసి, ఈ బోగస్ సంఘాలను తమ ఆధీనం చేసుకొని ఈనాడు లక్షల రూపాయిలు కాజేస్తున్నారు. ఈనెల 22వ తేదీ ముఖ్యమంత్రి ఆ ప్రాంతానికి పోయారు ఎక్కడైతే దొంతి సొసైటీలు ఉన్నాయో ఎక్కడైతే, బోగస్ సొసైటీలు వున్నాయో, ఎక్కడైతే కంట్రాక్టరు లాభం పొందుతున్నారో - ఆ రామారావు దగ్గరి వారు లంచి కూడా చేయడం జరిగింది. నా క్లెమ్ అది కాదు. గీతపారిశ్రామికులను విడదీసి విపరీతంగా లాభాలు సంపాదించేవారి దగ్గర మంత్రులు ఈ విధంగా భోజనాలు చేసినట్లయితే - అధికారులు భయపడి వారి మీద ఎలాంటి ఎక్షన తీసుకోరు. ముఖ్యంగా అన్నవరం, దొంతి గ్రామాలలో ఈవిధంగా లాభాలు పొందుతున్నారు. క్లోరల్ హైడ్రేడ్ విపరీతంగా కలుపుతున్నారు. దానివల్ల అరోగ్యం పాడవడమే కాక, ప్రాణాలు కూడా పోతున్నాయి. ధర్మ సాగరం, పొద్యూపల్లి, చిట్కుల, గ్రామాలలో సుమారు పది మంది చనిపోవడం జరిగింది. నిజామాబాదు జిల్లాలో చెక్కర పరిశ్రమ మంత్రి ఉన్నారు. ఆ ప్రాంతంలో మంథిని అనే గ్రామంలో విరల్ అనే ఆతను చనిపోయాడు. బోధన్‌లో ముబారక్‌నగర్‌లో ఒకరు చనిపోయారు. ఎల్లారెడ్డి తాలూకాలో లింగంపేట అనే గ్రామం - ఆ మంత్రి స్వంత గ్రామం అక్కడ ఒకరు చనిపోయారు క్లోరల్ హైడ్రేడ్ కలిసినట్లు కెమికల్ ఎగ్జామినర్ నుంచి రిపోర్టు కూడా వచ్చింది. 25 - 26 క్లోరల్ హైడ్రేడ్ సెంపిరు వచ్చిందని కెమికల్ రిపోర్టు వచ్చింది. నా ప్రాంతంలో క్లోరల్ హైడ్రేడ్ కలుపుతున్నారని కమీషనర్ దృష్టికి తీసుకువచ్చాను. ఆ కమీషనర్ తనిఖీకి పంపించారు. అన్నారం, దోమడుగు నర్సాపూర్‌ల్లో పట్టడం జరిగింది. వాళ్ళు పట్టారు రిపోర్టు కొరకు కేమికల్ ఎగ్జామినర్‌కు పంపించారు. ఈవిధంగా జరుగుతున్నది. ప్రధానంగా ఈ బోగస్ సొసైటీలు చేస్తున్నారు, క్లోరల్ హైడ్రేడ్ కలుపుతున్నవారు అంతా ఈనాడు మంత్రులకు స్వాగతం చెప్పడం, వారికి పూలదండలు వేయడం అది మన రాష్ట్రానికి పెద్ద నష్టం అది మంత్రులు ఆలోచించాలని కోరుతున్నాను. కమీషనర్ గట్టివారని తెలిసింది. వారిని ఉంచుతారో లేదో తెలియదు. ట్రాన్స్‌ఫర్ చేస్తారేమో తెలియదు. ఈ కంట్రాక్టర్లంతా ఆయన వెంటపడ్డారు బదిలీ చేయించమని. ఇందులో ఒక కమీషనర్‌గా నిర్ణయించిన కరువాత ఆవస్థి చూడవలసిన ఆవశ్యకత ఉంది. ఇది ఎక్సైజుకు సంబంధించిన విషయము.

ఇక రెవిన్యూకు సంబంధించిన విషయం - ఈనాడు భూసంస్కరణల చట్టాన్ని ప్రభుత్వం చిత్తశుద్ధితో అమలు జరపడంలేదని మనవిచేస్తున్నాను. ఈనాడు భూసంస్కరణల చట్టాన్ని ఈ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా విఫలం చేసిందని చెబుతున్నాను. భూస్వాములు తమ భూములు అన్యాక్రాంతం చేసుకునేందుకు, బ్లాన్సఫర్లు చేసుకునేందుకు, బినామీలు తీసుకుని భూములు కొనుక్కునేందుకు, అవకాశాలు కల్పించారు. ఇలా అన్నీ చేసిన తరువాత

భూసంస్కరణల చట్టం అమలులో ఉంటుందని చెప్పలేము. దొరికిన 12 ఎకరాల భూమి కూడా కోర్టులలో ఉంది. అది ఎప్పుడు తీర్పు అవుతుంది తెలియదు. చిత్తశుద్ధి ఉంటే రెవిన్యూ మంత్రి అమెండ్ మెంట్ తీసుకురావాలి. లేదా మేము అమెండ్ మెంట్ ఇచ్చాము -- దానిని అంగీకరించండి. ఈనాడు ఈ చట్టాన్ని అమలు జరిపేందుకు ఉన్నాము, గానీ విషం చేసేందుకు కాదని మనవిచేస్తున్నాను. పంతి దేవ్ ముఖ్ సురేందర్ రెడ్డికి 8 వేల ఎకరాల భూమి ఉంది. ఉసిరికపల్లి, గంగాలవల్లిలో 50-బి క్రింద అన్యాక్రాంతం చేశారు. లచ్మారెడ్డి వెళ్ళి చూశారు కానీ ఆయన అక్కడ లేడు శివంపేట, ఎాబర్ పల్లి దొంతి గ్రామాలలో అలా చేశారు. వెయ్యి, రెండువేల ఎకరాలు అన్యాక్రాంతం చేయడం జరిగింది. రికార్డ్సు ట్యాంపర్ చేశారు. రెవిన్యూ మంత్రికి ఆ వివరాలన్ని వాస్తవపూర్వకంగా ఇచ్చాను. ఏమి చేయలేదు. అన్నవరం గ్రామంలో సర్వే నెంబరు 161 లో 108 ఎకరాల భూమి గ్రామంలో లేనివారి పేర మహమ్మద్ హసన్ అనేవారి పేర- తాసిల్దారును కట్టుకొని చేశారు. 50 బి క్రింద అన్యాక్రాంతం చేశారు, లచ్మాపూర్ లో 1 నుంచి 59 సర్వే నెంబరు వరకు వెయ్యి ఎకరాల వరకు తమ డిక్లరేషన్ లో చూపించలేదు. అట్లాగే ఉంది. తోగిపేట నియోజకవర్గంలో కులికంటిలో నారాయణరెడ్డికి 400 ఎకరాల భూమి ఉంది. ఆయన కార్యకర్తలు విడాకులు తీసుకున్నట్లు చూపించి ట్రిబ్యునల్ వారిని కట్టుకొని, భూమిని దక్కించుకున్నారు. కార్యకర్తలు ఇద్దరూ ఒకచోటనే ఉన్నారు. సర్వే నెంబరు 181, 144 లో 20 ఎకరాలు భూమి ఉంది. రాజనరసింహ మంత్రిగారు కూడా అందులో ఉన్నారు. ఈ విషయం కూడా రెవిన్యూ మంత్రి దృష్టికి తెచ్చాను. ఆయన ఏమీ చేయడం లేదు మంత్రి ఏమన్నారంటే- ఎవరైనా వాస్తవపూర్వకంగా ఇవ్వండి చర్య తీసుకుంటాను అన్నారు. ఇచ్చి ఒక సంవత్సరం అయింది. కానీ చర్యలు లేవు. క్యాన్సిలేషన్సు లేవు. రెవిన్యూ మంత్రికి చిత్తశుద్ధి లేదు. ఈ భూసంస్కరణలు అమలు జరపాలనే ఉద్దేశం లేదు. ఇంకో సమస్య కూడా ఉంది. 10 ఎకరాలు మెట్ట, 5 ఎకరాలు మాగాణి ఉంటే రెవిన్యూ వన్ను ఎగ్జెంప్షన్ ఇచ్చారు. కానీ 5 ఎకరాల మాగాణికి ఇచ్చి మెట్ట పోర్షన్ మాత్రమే అంటే ఇది న్యాయం కాదు. కాబట్టి 5 ఎకరాలకు సంపూర్ణముగా నీటి వన్ను ఇతర వన్నులు నుంచి ఎగ్జెంప్షన్ ఇవ్వాలి. ఒక గ్రేడెడ్ టాక్సు వేయండి దాని వల్ల మనకు ఆదాయము వచ్చే అవకాశం ఉంటుంది. రాజ్ కమిటి వారు సిఫార్సు చేయడం కూడా జరిగింది. దానికి కూడా అంగీకరించాలని మనవి చేస్తున్నాను. గ్రామ పాలనాంశాలతో ఒక బ్రిహ్మాండమైన మార్పు తీసుకురావలసిన అవసరం ఉంది. గ్రామ పాలనాంశాలలో రికార్డ్సు ఆఫ్ రైట్స్ పెట్టాము. ఆర్డినెన్సు ఇష్యూ చేస్తున్నాము. కోఆపరేటివ్ సొసైటీలు ఉన్నాయి. గ్రామీణ పాలనాంశాలలో ఈనాడు విపరీతంగా లంచాలు తీసుకోవడం జరుగుతూ ఉంది. అడిగేవారు ఎవరూ లేరు. గ్రామీణ పాలనాంశాలలో ఈనాడు పెత్తందార్లు, వతన్ దార్లు ఉన్నారు. వతన్ పద్ధతి పోయింది అంటారు. గ్రామీణ పాలనాంశాలలో విపరీతంగా దోపిడి జరుగుతున్నది. విపరీతంగా లంచాలు తీసుకుంటున్నారు.

4-30 p.m.

రికార్డు ఆఫ్ రైట్స్‌లో వేలాది రూపాయల లంచాలు వసూలు చేస్తున్నారు, రెవిన్యూ మినిస్టరు గారి దృష్టికి తీసుకవచ్చాను. సింపురం, సోమకాటి, ఇంకా 10 గ్రామాలలో రికార్డు ఆఫ్ రైట్స్ కింద వేలు రూపాయలు కాజేశారు. రెవిన్యూ మినిస్టరుగారు ఏమీ చర్య తీసుకోలేదు. గ్రామీణ పరిపాలనలో మార్పులు తీసుకు రావలసిన అవసరం ఉంది. ఈనాడు స్మాల్ ఫార్మర్ ఏజన్సీ, యస్. ఆర్. ఇ. పి. కార్పొరేటివు సొసైటలు తీసుకున్నాము. గ్రామీణ ప్రాంతాలలో వతన్‌దారు వర్గాలను దోచేస్తున్నారు. వారి మీద ఏమీ చర్యను తీసుకోవడం లేదు. ఈనాడు గ్రామీణ ప్రాంతాలలో చాలా మంది చదువుకున్న యువకులు ఉన్నారు. యస్.టి. యస్ లలో చదువుకున్న వారిని గ్రామాధికారులుగా అపాయింటు చేసి బదిలీ చేసే పద్ధతిని అమలు చేసినట్లయితే ఈ గ్రామ ప్రాంతాలలో లంచగొండితనం మనము కాస్త తగ్గించిన వారమవుతాము. దీనికి చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది. ఈనాడు జిల్లా పరిపాలనలో కూడా మార్పులు తీసుకురావలసిన అవసరం ఉంది కార్పొరేషన్ నీటిపారుదల, వ్యవసాయం, పోలీసు ఈ డిపార్టుమెంటులలో అవినాభావ సంబంధము లేదు. ఈ సంబంధాలు తీసుకురావలసిన అవసరం ఉంది. నేను ప్రధానముగా కొన్ని భూముల గురించి చెప్పాలంటే భూస్వాములు పట్టాలు చేసుకొన్నారు. రెవిన్యూ మినిస్టరు గారి దృష్టికి తీసుకువచ్చాను. కిష్టాయపల్లె, ఊట్ల, దొంతి, అంగూర్, తిరుమలాపురంలలో చాలామందికి పట్టాలు ఇచ్చారు. కాని భూములు వారి అధీనములో లేవు. తిరుమలాపురం వెళ్ళాము. తనకి చూపిస్తున్నాము, చివచేరు చూపిస్తున్నాము. చాలా గ్రామాలలో హరిజనులకు పట్టాలు ఇచ్చాము కాని కబ్జా లేదు. వారి అధీనములో భూములు లేవు. ఎన్నో సార్లు రెవెన్యూ మినిస్టరు గారికి వ్రాస్తే చర్యలు తీసుకోలేదు. భూస్వాముల పట్టా చేసుకొన్న కేసులు చాలా ఉన్నాయి. సోకపల్లి, రెడ్డివల్లి, తిరుమలాపురం, తునికి, దొంతి గ్రామాలలో వేల ఎకరాల గవర్నమెంటు భూమిని భూస్వాములు పట్టా చేసుకోవడం జరిగింది. అడిగేవారు లేరు, చేసే వాళ్ళు లేరు. ప్రభుత్వోద్యోగులు లంచాలు తీసుకొని ఈ విధంగా చేయడం జరిగింది. జిల్లా పరిపాలనలో మార్పులు తీసుకురావలసిన అవసరం ఉంది. జిల్లాలలో మంత్రుల పర్యటనలు జరుగుతున్నాయి, చాలా సంతోషం. కాని మంత్రులు చేసే కార్యక్రమం ఏమిటి? ప్రజా సమస్యలను పరిష్కారం చేసేది విడిచిపెట్టి, ఇళ్ళ స్థలాల సమస్యను పరిష్కారం చేసేది విడిచిపెట్టి, ఇతర కార్యక్రమాలు విడిచిపెట్టి అన్ని శాఖల అధికారులను వెంబడి తీసుకొని పర్యటనలు చేస్తున్నారు. దీని వల్ల దుర్వినియోగం, దుబారా జరుగుతోందని మనవి చేస్తున్నాను. ఒక్క మంత్రిగారు మా జిల్లాకు పర్యటనకు వస్తే అయన పర్యటనకు రూ. 10 వేలు కావలసి ఉంటుంది. వారికి పెట్రోలు ఖర్చు, అధికారులకు ఖర్చు, దిన్నర్సు, లంచ్‌లు తప్ప ఇంకోటి లేదు. కాని సామాన్యముగా నేను కోరేది-మంత్రులు పర్యటిస్తే సామాన్య రైతుల దగ్గరకు వెళ్లాలి, వారితో మాట్లాడాలి. వారి సమస్యలు పరిష్కారం చేయాలి. వారి ఇంటలో కూర్చొని వారి సమస్యలు పరిష్కారం

చేయాలి. అట్లాగ కాకుండా ఒక సైన్యాధిపతిలా ఒక మంత్రిగారు పెడితే ఆయన వెనకాల 20 జీపులు, 30 జీపులు పరుగెడుతున్నాయి. సడిగాలి మాదిరిగా ఎమ్మెల్యే కనిపిస్తూ ఉంది. ఆడిగే వారు లేరు. ఉన్న ప్రజాధనము దుర్వినియోగం జరుగుతోందని నేను మనవి చేస్తున్నాను.

ఎండోమెంట్స్ భూములలో ఎన్నో వేల సంవత్సరాల నుంచి వేద హరిజనులు, బలహీనవర్గాల వారు సేద్యము చేసుకుంటున్నారు. కాని ఈనాడు జరుగుతున్నది ఏమిటి? ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్సు మేము సేఫ్ చేస్తామని పిటిషన్సు పెడుతున్నారు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్‌కి నాగలి పట్టడం వచ్చా, వారు భూమి దున్నగలరా? ఆ భూములు మీద ఉన్న వారిని బేదఖలు చేయడానికి ప్రయత్నము చేస్తున్నారు. తూర్పు గోదావరి జిల్లా అన్నవరంలో శ్రీవీర వెంకట సత్యనారాయణ స్వామి వారి గుడి ఉంది. దాని క్రింద 80 మంది సేద్యము చేస్తున్నారు వారు హరిజనులు, బలహీనవర్గాల వారు. ఈనాడు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు వారికి వ్యతిరేకముగా బేదఖలు చేయమని నోటీసు ఇచ్చారు ఇది మినిష్టరుగారు వెంటనే ఆలోచించాలి వారు వేద ప్రజలు, బలహీన వర్గాల వారు, హరిజనులు వారికి ఎంటనే పట్టాలు ఇప్పించి వారిని బేదఖలు చేయకుండా ఆదేశాలు పంపాలని మనవి చేస్తున్నాను దేవాలయ కమిటీలు దేవుళ్ళనే మింగేస్తున్నాయి. అడిగే దిక్కు లేదు. వీరికి ఫిక్సి, ప్రతి రోజూ పూజలు చేస్తారు, మంత్రాలు చదువుతారు, కాని పైసలు మింగేస్తున్నారు ఈ పైసలు మింగేసే వారిని దేవుడు కూడా ఏమీ చేయడం లేదు. దేవుళ్ళ పేరు పెట్టుకొని పైసలు మింగేస్తున్నారు. దొంతమ్మిల్లిలో డి. వెంకటేశం ఉన్నారు. ఆరు వేలు సుబ్రమ్మ దగ్గర మింగాడు. హనుమంతయ్య వద్ద ఆరువేలు మింగాడు, బోర్డు పైన ప్రొవిజన్ ఉంది కాని లెక్కలేదు. సికింద్రాపూర్‌లో నరసింహస్వామి దేవుడు ఉన్నాడు. రామచంద్రారెడ్డి రూ. 18 వేలు మింగాడు ఆయన దగ్గర ఏమి వసూలు చేస్తున్నారో అర్థం కావడం లేదు. రేళ్ళపాలెం దుర్మ్ము చాలా ఫేమస్. నారాయణరెడ్డి గారు రూ. 40 వేలు మింగారు. ఆడిగేవారు లేరు. దేవుళ్ళను మింగేస్తున్నారు. డబ్బులు కాజేస్తున్నారు. వీటి గురించి మంత్రిగారు ఏమి చర్యలు తీసుకుంటున్నారో తెలియదు. గతసారి 829 క్రింద ఇచ్చాను. మేడపాలెం జాతర గురించి వెడితే రిమూవ్ చేశారు కాని డబ్బు వసూలు చేశారా? సికింద్రాపూర్‌లో రిమూవ్ చేశారు కాని డబ్బులు వసూలు చేయలేదు. డి. వెంకటేశం కేసు విచారణలో ఉంది. మీరు ఎమి చేస్తారో తెలియదు. ఇకపోతే స్వాతంత్ర్యసమరయోధుల గురించి ఎవరూ చెప్పలేదు. స్వాతంత్ర్య సమరయోధులని బోగస్ సర్టిఫికేట్స్ సంపాదించుకున్న వారికి పింఛన్ సాంక్షన్ చేయాలని మా అభిప్రాయం కాదు. ఈనాడు జైలు సర్టిఫికేట్స్ ఉండాలన్నారు, కోర్టులలో వారెంటి ఇస్యూ అయి ఉంటేనే వాళ్ళకు పింఛన్ దొరుకుతుంది. ఎవరో ఒకరు బోగస్ సర్టిఫికేట్‌తో పింఛను పొందుతున్నారని ఫిర్యాదు వచ్చి కేసు పెడితే ఆ కేసులో ఇంకో 8, 10 మంది పేర్లు చేర్చి వాళ్ళకు కూడా పింఛన్ ఆపుదేయడం న్యాయంకాదు. కాబట్టి ఆల్ పార్టీ కమిటీలను వేసి ఈ

4-40 p.m.

విషయాన్నీ పునరాలోచించి వ్యాయంగా పింఛన్ రావలసిన వాళ్ళకు తగిన చర్యలు తీసుకుంటే బాగుంటుందని మనవి చేస్తున్నాను. ఇకపోతే సమయం ఎక్కువగా లేదు కాబట్టి మీ ఆదేశానుసారం ఇంతటితో ముగిస్తున్నాను.

(Sri A. Eswar Reddy in the Chair)

శ్రీ పి. వి. చౌదరి:—అధ్యక్షా, ఈ దేవాదాయ శాఖకు సంబంధించి 1 కోటి 20 లక్షల 84 వేల రూపాయల డిమాండును ఏ ఆమోదించవలసిందిగా వర్షిస్తూ పాదించిన సందర్భంలో దాదాపు 20 మంది గౌరవసభ్యులు మాట్లాడారు. మాట్లాడిన సభ్యులలో చాలా మంది సముచితమైన, సకారణమైన సలహాలు కూడా ఇవ్వడం జరిగింది. ఎండోమెంట్స్ శాఖ వారు నిర్వహిస్తున్న కార్యక్రమాలలో కొన్నింటి గురించి నేను ఇప్పుడు మనవిచేస్తాను ఈ దేవాదాయ శాఖకు ప్రభుత్వ ఎక్ చెకర్ నుండి ఒక్క పైసా కూడా లేదనే విషయం గౌరవ సభ్యులందరికీ మొట్ట మొదట నేను మనవి చేస్తున్నాను 20 వేల పైబడిన ఆదాయంగల దేవాలయాల నుండి కాంట్రిబ్యూషన్ ద్వారా వచ్చే 15 శాతం, 6 శాతం లేక 7 శాతం డబ్బుతో ఈ శాఖను నిర్వహించడం జరుగుతున్నది. ఈ శాఖలో ఎండోమెంట్ కమిషనర్, జాయింట్ కమిషనర్లు, డిప్యూటీ కమిషనర్లు, అసిస్టెంటు కమిషనర్లు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లు ఉండి ఈ విధంగా పరిపాలనా వ్యవస్థ నడుస్తున్నది. ఈ శాఖకు కావలసిన ధనం మాత్రం దేవాలయాల నుండి వచ్చేది అని మరొకమాట మీకు మనవిచేస్తున్నాను. ఇకపోతే ఇందులో జరుగుతున్న ప్రధానమైన కార్యక్రమం, "సర్వ శ్రేయోనిధి" కార్యక్రమం. ఈ శాఖకు పెద్ద మొత్తం నిధులు తిరుపతి చేవస్థానం నుంచి రాగా మిగతా దేవాలయాల నుంచి 6, 6 లేక 7 శాతం డబ్బు రావడం జరుగుతున్నది. ఈ విధంగా వచ్చిన డబ్బులో ఎస్టాబ్లిష్ మెంట్ కోసం, ఇతర కార్యక్రమాలకు అయ్యే ఖర్చులు పోగా ప్రతి సంవత్సరం కూడా ఒక కోటి రూపాయల వరకు ఇవ్వాలని ఈ 'సర్వ శ్రేయోనిధి' ఏర్పాటు చేసుకున్నట్టువంటిది. దానినుండి ఆ విధంగా గత సంవత్సరంలో దాదాపు 186 దేవాలయాలకు కోటి 57 లక్షల 4 వేల 95 వేల రూపాయలు ఇవ్వడం జరిగింది ఆ సర్వ శ్రేయోనిధి నుండి ఏ ఏ ఖర్చు పెట్టడం జరుగుతున్నదో వివరాలు చెపుతాను. పవిత్రమైన భద్రాచలం దేవాలయంలో చిత్రకూటమి అనేదానికి 12 లక్షల 46 వేలు, శ్రీశైలంలో నాలుగు వైపులా ఉన్న రాజగోపురాలకు మూడున్నర కిలోల బంగారం కూడా ఇవ్వడం జరిగింది. అట్లాగే అమరావతి దేవాలయ రెనొవేషన్‌కు 7 లక్షల 84 వేల 425 రూపాయలు ఇవ్వడం జరిగింది ఈ విధంగా అనేకమైన దేవాలయాలలో కార్యక్రమాలు జరుపుతున్న విషయం అందరికీ తెలుసు. అంతే కాకుండా 'హిందూ ధర్మ ప్రతిష్ఠానం' తరపున పూజా విధానం గురించిన పుస్తకం కూడా ప్రచురించడం జరిగింది. అంతేకాక భద్రాచలంలోనూ, ద్వారకా తిరుమలలోనూ, కోటప్పకొండలోనూ, ప్రొద్దుటూరులోనూ అర్చకుల శిక్షణకోసం పాఠశాలలు నడపడమే కాకుండా ప్రైవేటు ఆగమ పాఠశాలు నడిపే వారికి కూడా ఆర్థిక సహాయం అందిస్తూ ఉంది. దీని క్రింద 804 మందికి లబ్ధి చేకూర్చడం జరిగింది. ఇప్పటికే దాదాపు 288 మంది ఉత్తీర్ణులు

కావడం జరిగింది. అంతేకాకుండా ప్రతి సంవత్సరం మహా పవిత్రమైన దేవాలయాలలో ఉత్సవాలు జరిగే సందర్భంలో కానుకలు కూడా ఇవ్వడం జరుగుతున్నది భద్రాచలంలో కళ్యాణోత్సవం సందర్భంగా ముత్యాలు ఇవ్వడం మిగతా దేవాలయాలలో కళ్యాణోత్సవాల సందర్భంగా వస్త్రాలు ఇవ్వడం కోసం ప్రతి సంవత్సరం ప్రభుత్వం 12 వేల రూపాయలు ఇవ్వడం జరుగుతున్నది ఇక నగరానికి సమీపంలో ఉన్న కీసరగుట్ట దేవాలయం డెవలప్‌మెంట్‌కు గాను 12 లక్షల రూపాయలు సాంక్షన్ చేయడం జరిగింది. ఇంతవరకు దాదాపు 6 లక్షల రూపాయల కార్యక్రమం జరిగింది మిగతా కార్యక్రమం కూడా జరుగుతున్నది. అదే విధంగా దక్షిణాదిలో ఉన్న ఏకైక సరస్వతీ దేవాలయం ఆదిలాబాదు జిల్లాలోని బాసరలో ఉంది. అక్కడ కూడా రు. 10 లక్షల కార్యక్రమం జరుగుతున్నది. పోతే కరీంనగర్ జిల్లాలో ఉన్న ముక్తేశ్వర, కాళేశ్వర దేవాలయాలకు 30 లక్షల రూపాయలు 'వ్యవశ్రేయోనిధి' నుండి ఇవ్వడం జరిగింది. 'వ్యవశ్రేయోనిధి' నుండి ఈ రకమైన కార్యక్రమాలకు డబ్బు ఇవ్వడమే కాకుండా ప్రత్యేకంగా గత సంవత్సరం, ముందు సంవత్సరం మనం తీసుకొన్న బృహత్తర కార్యక్రమం హరిజనవాడలో గృహ నిర్మాణ కార్యక్రమం. హరిజన, గిరిజన వాడలో 10 వేల రూపాయల ఖర్చుతో దేవాలయాలు నిర్మించే నిర్ణయం కూడా తీసుకోవడం జరిగింది. ప్రతి శాసన సభా నియోజకవర్గంలోనూ శాసన సభ్యులు తెలిపిన ఒక దేవాలయాన్ని తీసుకోవాలి.

వారు వెయ్యి రూపాయిలు విరాళం ఇచ్చినట్లయితే ఒక వెయ్యి రూపాయల పనిని అక్కడ ఉన్న వారివల్ల శ్రమదానంగా తీసుకొని 10,000 రూ. లతో ఒక లైఫ్-డిజైన్‌మ తయారుచేసి వారు కోరినటువంటి దేవాలయాన్ని నిర్మించడానికి అవకాశం కల్పించడం జరిగింది శ్రీ రాముడు ఆదర్శ పురుషుడిగా అనుసరించిన విధానాన్ని గుర్తుంచుకోవడానికి వీలు వుంటుందనే ఉద్దేశంతో రామాలయం నిర్మించాలన్నాం, కాని వారు కోరినట్లుగా ఏ దేవాలయాన్ని అయినా కట్టుకోవడానికి అవకాశం ఉంది. ఇక శాసన సభ నియోజక వర్గాలలో శాసన సభ్యులు చెప్పిన దేవాలయాన్ని కట్టడమే కాకుండా ప్రతి చోటా ఖుడా సామాన్యులు కూడా కోరినట్లయితే దేవాలయాలను ఇవ్వాలన్నారు. అందుకు ఒక నిబంధనకూడా ఉంది. ఒకటి కింద అరవభాగం విరాళంగా ఇచ్చినట్లయితే వారు కోరినట్లు నిర్మించడానికి వీలు ఉంది. తెలంగాణాలో అయితేనేమి, రాయలసీమలోనైతేనేమి, మిగతా దేవాలయాల విషయంలో కూడా ఒకటి కింద అయిదవ భాగం విరాళ రూపకంగా భక్తులు ఇచ్చినా లేక దేవాలయ నిధులనుండి ఇచ్చినా మిగతా 4/5 భాగం సర్వశ్రేయోనిధినుండి ఇచ్చే అవకాశం ఉంది. అదే సర్కారు జిల్లాలలో అయితే విరాళరూపకంగా 1/3 భాగం వాళ్ళు చెల్లిస్తే 2/3వ భాగం సర్వశ్రేయోనిధినుండి దేవాలయాల పునరుద్ధరణకుగానీ, ఉన్న వాటిని బాగుచేసుకోవడానికిగాని ఇవ్వడం జరుగుతున్నది. అంతే కాకుండా దేవాలయాలకు కాంపౌండు వాల్స్‌గాని, పిల్‌గ్రిమ్ సెంటర్స్‌గాని, కళ్యాణ మండపాలుగాని మొదలైనవి నిర్మించాలంటే ప్రజలు 3/4 భాగం చెల్లించినట్లయితే

1/4 భాగం కామన్ గుడ్ ఫండునుండి ఇచ్చి వారు కోరినట్లుగా కార్యక్రమాలు తీసుకొనే అవకాశం కూడా కల్పిస్తాము. అంతేకాకుండా సింహాచలం, అన్నవరం, ద్వారకా తిరుమల, యాదగిరి గుట్ట, వేములవాడ మున్నగు చోట్ల సంస్కృత పాఠశాలలు కూడా పెట్టాము. ప్రకాశం జిల్లాలోని తిమ్మసముద్రం వద్ద కూడా ఒక పాఠశాల పెట్టాం. ఇ అప్రయోజనంగా తయారు చేయడానికి కమీషనర్ గారి ఆఫీసులో శిక్షణా కేంద్రాన్నికూడా పెట్టాము. తరువాత ఇప్పుడు 88 మంది విద్యార్థులకు స్టైపెండు ఇచ్చి 4 సంవత్సరాలు శిక్షణ ఇచ్చే ఏర్పాటు చేసాం. ఇప్పటికే మొదటి బాచి 8 మంది, రెండవబాచి 10 మంది ఉత్తీర్ణులయ్యారు. అదేకాక మరొక బృహత్ కార్యక్రమాన్ని కూడా తీసుకోవాలని ఆలోచించా . అది ఏమిటంటే శిల్ప శాలలు, తత్సంబంధ కేంద్రం. మన దేశంలో అక్కడక్కడ దేవాలయాలలో శిల్పాలను దొంగిలి చడం జరుగుతున్నది. పాశ్చాత్య దేశాలలో వాటి విలువ లెక్కకట్టలేనన్న సంగతి అందరికి తెలుసు. అటువంటి పరిస్థితులలో శిల్పకళను అభివృద్ధించిన వారి కోసం ఒక కళాశాలను పెట్టి, వారితో అలాంటి శిల్పాలను తయారు చేయించే దానికోసం కామన్ గుడ్ ఫండునుంచి 50 వేల రూపాయలు కూడా కేటాయించడం జరిగింది. ఈకార్యక్రమాన్ని విస్తృతంగాచేసి ఎస్.టి.సి. ద్వారా శిల్పాలకు పాటిస్ కంట్రిబ్యూషన్ కు ఎగుమతిచేసే విషయం కూడాలోలోన ఉందని మనవి చేస్తున్నాను. ఈ విధంగా కార్యక్రమం తీసుకుంటున్నామని మనవిచేస్తున్నాను.పబ్లిక్ గార్డెన్స్‌లో మక్కామసీదు దేవాదాయ శాఖ నిర్వహిస్తున్నది. ప్రభుత్వ నిధుల నుంచి 62 వేల రూపాయలు కూడా కేటాయించడం జరిగింది. గౌరవ సభ్యులు పంకాగారు మాట్లాడుతూ ఈ దేవాలయాలకు వచ్చే నిధులను భూములను ఏ విధంగా ఉంచాలనే విషయం చెప్పారు. చిన్న చిన్న వారికి దేవాలయ భూములు
4-50 p.m. యివ్వాలి అన్నారు. గత సంవత్సరం శాసనసభలో మనవి చేశాను. చిన్న చిన్న వారు దాదాపు ఆరు సంవత్సరాల కాలం అనుభవంలో ఉన్నట్లయితే చట్ట రీత్యా ఆక్షన్ పెట్టవలసిన కార్యక్రమం లేకుండా వారితో సంబంధిపులు జరిపి లీజ్ ఏర్పాటు చేసుకొని వారి రెండు ఇన్‌స్టాల్‌మెంట్స్‌లోనే దానిని తీర్చుకొని వారికి యిచ్చే అవకాశం వున్నది. కొనుగానే ఉండుమంచే కూడా వాని తోలగించడం లేదు ఈ విధంగా కార్యక్రమం తీసుకుంటున్నాము. లైబ్రరీ మొత్తం వాటికి సంబంధం కేటాయించాలి అన్నారు. ఈ చట్టంలో ఉన్న విషయాలను కూలంకషంగా అర్థం చేసుకొన్నట్లయితే వాటికియ్యవలసిన అవకాశం లేదు మత పరిరక్షణకు ప్రాధాన్యత ఇచ్చిన పరిపాలనకుగాని కార్యక్రమం చేపడతామని హిందూ రెలిజియస్ అండ్ చారిటబుల్ యాక్ట్‌లో వున్నది. దాని ప్రకారం చేసుకోవలసి వున్నది. మీరు గుర్తుపెట్టుకోవలసిన సంగతి ఒకటి అన్నారు అక్కడ వున్నటువంటి తిరుపతి దేవస్థానం ఉద్యోగులు స్ట్రైక్ చేసిన వెంటనే అక్కడున్నటువంటి డిపార్ట్‌మెంట్ ఆఫీసర్ మీ తాలూకా వారు పట్టుకొని నవ్వెండ్ చేసారు అది విచారణలో వున్నది. ఈ దేవాలయంలోనే

కాకుండా యితర దేవాలయాలు అన్నిటిలో ఈ విధంగా దొంగతనాలు జరుగుతున్నాయి. పెద్ద పెద్ద దేవాలయాలలో పోలీసును కూడ ఉంచడం జరిగింది. మూఢ విశ్వాసం పెంచే ఈ కార్యక్రమం చేపట్టకూడదని ఓంకార్ గారు అన్నారు. వారి చర్యవల్ల గాని, దైవానుగ్రహం వల్ల గాని వారికి అవకాశం వస్తే వారు ఆలోచించుకోవచ్చు. ఇప్పుడు మాత్రం సాధ్యం కాదు అని వినయంగా మనవి చేస్తున్నాను. గుమాస్తాల విషయం దొణంరాజు సత్యనారాయణగారు, ఓంకార్ గారు మాట్లాడినారు. కమిషనర్ గారి ఆఫీసులో ఉన్నటువంటి వారికి దేవాలయాలలో పని చేస్తున్న వారికి వ్యత్యాసం వున్నది. అది వాస్తవం. కమిషనర్ ఆఫీసులో వున్న వారు గవర్నమెంట్ ఉద్యోగస్తులు. దేవాలయాలు అనేది ఒక యూనిట్. వారికి ఇచ్చే నిధులు. ఆర్థిక పరిస్థితులలో పేర్పాటు చేయడం జరిగింది. ఇది సమంజసంగా ఉండదేమోననే అభిప్రాయం నాకు కూడ లేక పోలేదు. దీనికి సంబంధించి రాష్ట్రంలో ఉన్న ఉద్యోగులందరు ఒక మెమొరాండం యివ్వడం జరిగింది, డిప్యూటీ కమిషనర్ అధీనంలో ఉన్న దేవాలయాలు అంటే—కొన్ని లక్షల రూపాయలు ఆదాయం వచ్చేవి. అలాంటి వాటికి అక్కడున్న పరిస్థితులు, ధరలు పై స్థాయిలో వున్నాయి, వాటినిదృష్టిలో పెట్టుకొని సానుభూతితో పరిశీలన చేసి ఆ కార్యక్రమం చేపడతాము. అందులో డి. ఎ. విషయం కూడ సంప్రతింపులు జరిపారు. దానిని కూడ ఆలోచిస్తామని మనవి చేస్తున్నాను. విశాఖపట్టణంలో కొన్ని దేవాలయాలకు సి.ఎఫ్. పెడుతూ కార్యక్రమం రూపొందించాలి అన్నారు. ఎక్కడ ఆలస్యం అయినదో కనుక్కొని ఆచరణలో పెట్టి దానిని పూర్తి చేస్తామని మనవి చేస్తున్నాను, దేవాలయాలకు ప్రాపర్ ఎక్కౌంట్స్ లేవు అన్నారు. అసిస్టెంట్ కమిషనర్స్, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్ ఉన్నారు. ప్రతి సంవత్సరం ఎల్.ఎఫ్. ఆడిట్ జరుగుతుంది. కొరత ఉండి ఎక్కడైనా లేకుండా ఉన్నట్లయితే మా దృష్టికి తీసుకువచ్చినట్లయితే పేర్పాటు చేస్తామని మనవి చేస్తున్నాము. అనాధరెక్టేడ్‌గా వుండాలనే వారు దేవాలయ భూములు ఆక్రమించుకొన్నట్లయితే వెకేట్ చేయించేదానికి సెక్షన్ వున్నది. తద్వారా కార్యక్రమం జరుగుతున్నది. ఎవరో ఆక్రమించుకుంటే ఈ డిపార్టుమెంట్ ఊరికే ఉండేది లేదు. తప్పకుండా ఆ సెక్షన్ ద్వారా వెకేట్ చేయిస్తాము. అర్ముగంగారు వారి ఏరియాలో ఎన్నో దేవాలయాలు ఉన్నాయి. వాటి పునరుద్ధరణ గాని, జీర్ణోద్ధరణ గాని జరగడం లేదు. అక్కడున్నటువంటి ఆర్థిక పరిస్థితులలో నిబంధనల పరికారం కంటిన్యూషన్ యిచ్చే అవకాశం లేదు. చేపట్టాలి అన్నారు. ఏదైనా చిన్న మొత్తంలో ఉంటే ఎండోమెంట్ ద్వారా సహాయం చేసే వీలు ఉంటుంది గాని పెద్ద మొత్తాలు అయితే చేసే వీలు కాదు. వారు వివరాలు తెలియజేస్తే పరిశీలన చేస్తామని మనవి చేస్తున్నాను. వెంకట సుబ్బయ్య గారు కామన్ గుడ్ ఫండ్ నుంచి వెంకటేశ్వర దేవాలయానికి శాంక్షన్ చేసే కార్యక్రమం చేయాలి అన్నారు. వెంటనే శాంక్షన్ చేయడానికి చూస్తాము. కొండల రావుగారు సైబ్రిబల్ ఏరియాలో ఏమి జరగలేదు అన్నారు. హరిజనులు, గిరిజనులు ఏ దేవాలయం కట్టుకోవాలన్నా ఒకటికి ఆరవ భాగం చెల్లించినట్లయితే మిగతాది సి.ఎఫ్ నుంచి చేయిస్తాము అన్నారు. చెన్న మల్లప్పగారు

బంగారం దుకాణంటివి దుర్వినియోగం అవుతున్నాయన్నారు. అటువంటి వాటిపైన తగు చర్య తీసుకొని తిరిగి చేయడానికి కార్యక్రమం తీసుకుంటామని మనవి చేస్తున్నాను. దేవాలయాలు, విద్యాలయాలు ప్రక్కనే సారాలయాలు ఉన్నాయి అన్నారు. వాస్తవమే. రాయదుర్గంలో దేవాలయం ప్రక్కనే సారాలయం వున్నది. వెంటనే తొలగించమని చెప్పడం జరిగింది. ఏ స్థాయిలో వున్నది, సహచర మంత్రివర్యులు దేవాలయాల ప్రక్కన విద్యాలయాల ప్రక్కన యిలాంటివి అనుమతి యివ్వకుండా చూడాలని మనవి చేస్తున్నాను. రాజారామ్ గారు మాట్లాడుతూ వేములవాడలో జన్నికకు విడువడం అన్నారు. నాకు అర్థం కాలేదు. తిరువతి యాత్రికులకు వివరంగా చూపిస్తున్నారు అన్నారు. మిత్రులు ఆమోదించినట్లయితే మన యాత్రికులు కూడా క్యూలో పోయే దానికి సిద్ధంగా ఉన్నాము. ఆ విధంగా కోరినట్లయితే ఆచరణలో పెడతాము. లక్ష్మీకాంతమ్మగారు మాట్లాడుతూ అంబేద్కర్ పార్శ్వస్థాన్ని గురించి వివరంగా చెప్పారు. శ్రీశైలం దేవాలయానికి పశ్చిమ దిశగా ఉన్న ద్వారం. శ్రీశైలం ప్రాజెక్టు అయినట్లయితే పూర్తిగా మునిగి పోతుంది. ప్రక్కన గోడ కన్‌స్ట్రక్ట్ చేస్తున్నారు. అది అయిన తరువాత రినోవేషన్ తీసుకుంటాము. యోగ విద్యా యూనివర్సిటి పెడితే మంచిది అన్నారు. దీనిని పరిశీలన చేయవలసిన అవసరం వున్నది. యూనివర్సిటి అంటే పెద్ద కార్యక్రమం. అంతే కాకుండా ఆంధ్ర నియోజకవర్గంలో హిమాయత్ నగర్‌లో పాత మహబూబ్‌కాళి ఆసుపత్రికి సి, బి, ఐ వారు చేయలేదు అన్నారు. అది కూడ వెంటనే తీసుకొని కార్యక్రమం చేస్తాము. మిత్రులు చెప్పిన విషయాలన్నిటికినేను జవాబు చెప్పినాను అనుకుంటున్నాను. ఇంకా ప్రత్యేకంగా చెప్పినటువంటివి ఉంటే నా దృష్టి వ్యక్తిపరంగా పెట్టినట్లయితే తప్పకుండా చూస్తాను. గౌరవ సభ్యులందరు సహకరించవలసిందిగా మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

5-00 p.m.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :—మంత్రిగారు చెబుతూ—దేవాలయాల భూములు—పేదలు చేస్తున్నటువంటివి, ఎవరు కాలు చేస్తుంటే వారికి ఇవ్వాలనే ఆలోచన చేస్తాం అన్నారు. ప్రభుత్వం దానికి సంబంధించిన ఆదేశాలు ఇచ్చివుంటే, వాటిని మాకు అందజేస్తారా?

శ్రీ సిపెచ్. విఠల్ రెడ్డి :—ఈస్ట్ గోదావరి విషయం నేను చెప్పాను. అక్కడ మూడువందలమంది పేద రైతులు, బలహీన వర్గాలకు చెందిన వారు దేవుని పేర—నైవేద్యం చేస్తున్నారు. వారిని సాగులు చేస్తామని నోటీసులు ఇచ్చారు. అది ఆపాలి. నారాయణరెడ్డి అనే ఆయన 40 వేలు కొట్టేయ్యడం గురించి చెప్పాను. దానిపై ఇంతవరకు చర్య తీసుకోలేదు. గుంటూరు దేవుని వద్ద పెన్నెండువేలు కాజేశారు.

శ్రీ పి. రామనారాయణరెడ్డి (బుగ్గపల్లి) :—కొత్తగూడెం కాలూకాలో, కొంత కొండ రెవిన్యూ విలేజ్—ఎండోమెంటు భూములు పురాతన కాలం నుంచి గిరిజనులు ఫాస్ చేస్తున్నారు. వారికి పట్టాలు కల్పిస్తారా?

శ్రీ ఎ. రాజారాం :—వేములవాడలో రాజారాజేశ్వరి దేవాలయం ముందు బాలికను దేవుని పేరుతో వదులుతున్నారు. పార్వతులు అంటారు. దేవుడే తన భర్త అని వొదులుతారు, అకృత్యం సంతానం. ఈ మూఢాచారాన్ని నిర్మూలన చేస్తారా?

Sri Gulam Sandhani:—what happened to the sanction of gran to the two Mosques, one at the Public Gardens and the other, the biggest Mosque the Jumma Masjid at Charminar

శ్రీ సి. ఎఫ్. రెడ్డి :— ఎ. రాజారాంగారు అభ్యంతరం తెలిపారు. మేము ఇనస్పెక్షన్ గ్రౌండ్‌లో వెళ్లినప్పుడు నాలుగు గంటలు మాది, మంత్రులది సమయం క్యూలో వెచ్చించమంటారా?

శ్రీ కె. బి. చెన్నకుల్లప్ప :—రాయలసీమలో సంస్కృత కళాశాల గురించి మంత్రిగారు చెప్పలేదు. అలాగే తిరుపతితో బంగారు నిధులు పోతున్నవి. కారెట్లు మారిపోతున్నవి. బొంబాయికి తీసుకుపోతే అక్కడ కారెట్లు తగ్గిపోతున్నవి. ఇటువంటి విషయాలు చాలా తేలిగ్గా తీసుకుంటున్నారు. దీనివై అన్యాయం జరిగితే దేవుడు క్షమించడు.

శ్రీ పి. వి. చౌదరి :—అధ్యక్షా, రాఘవరెడ్డిగారు చెప్పిన విషయంలో స్వాహా చేసిన పెద్దమనుషులను విడిచిపెట్టడంలేదు. తగిన చర్య తీసుకుని వసూలు చేసి, అవసరమైతే శిక్షిస్తామని మనవి చేస్తున్నాను. ఎండోమెంటు యీనాదు భూములు పేదలకు ఇచ్చే విషయమై కమిషన్ ద్వారా క్రింద వున్న ఆఫీసర్సుకు ఆదేశాలు పంపించడం జరిగింది. సభ్యులకు పంపిస్తాము. రాజారాంగారు దేవుని పేర పిల్లలను దేవదాసీలుగా పెడుతున్నారన్నారు, అటువంటి ఆచారాన్ని నిర్మూలించాలన్నారు, అది సబబైనకోరిక, అది చెయ్యడానికి ప్రయత్నిస్తాం, చెన్నమల్లప్పగారు క్యారెట్లు మారడం గురించి చెప్పారు, ఎట్లా మారుతున్నవో నాకు తెలియదు, మాదృష్టికి రాలేదు, అటువంటి దేమైనా స్పెసిఫిక్‌గా వుంటే తప్పకుండా చూస్తాం, సంధానీ గారు మసీదు గురించి చెప్పారు, దాని కొరకు 62 వేల రు. లు కేటాయించటం జరిగింది.

శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ (హిమాయత్ నగర్):— అలంపూర్ దేవాలయం రెనోవేషన్, యూనివర్శిటీ గురించి వారు చెప్పిన దానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ సి. జగన్నాధరావు:— అధ్యక్షా, చాలామంది గౌరవ సభ్యులు మాట్లాడారు. చాలా చక్కని సూచనలు చేశారు. 7,93,7000 రు.లకు సంబంధించిన నా డిమాండ్సు సభముంపు వున్నాయి. సభ్యులు ఏకగ్రీవంగా యీ వద్దులను ఆమోదిస్తారనే సంపూర్ణ విశ్వాసం నాకు వున్నది.

కోఆపరేటివ్ సొసైటిస్, టి. ఎఫ్. టి. లేక ఎన్‌ఫోర్స్‌మెంటు మొదలయిన వ్యవహారాలకు సంబంధించి సభ్యులు ఎన్నో సూచనలు చేశారు. ఆల్కహాల్ డిస్ట్రిబ్యూషన్ గురించి, అవినీతి పట్ల ప్రభుత్వం గైకొనేచర్య గురించి కూడా వారు-

సూచనలు చేశారు, ముందు, టి సి. ఎస్, టి. ఎఫ్. టి గురించి చెబుతాను, ఎక్కడయితే టి సి ఎస్ వున్నాయో అక్కడ 33 కి.మీటర్లులో నిబంధనల పరిశీలన ఏదయినా వుంటే వారికిగాని, లేక సభ్యులు సూచించిన పరిశీలన యివ్వడానికి పరిశీలించడానికి ఎలాంటి అభ్యంతరం లేదు. 33 కి. మీ దూరంగాని, లేక 12 కి.మీ దూరంగాని దృష్టిలో పెట్టుకొని వీటికి ఇవ్వాలని చెప్పడం జరిగింది. అయితే అది సాధ్యంకాదని కూడా చెప్పక తప్పదు. ఎందు కంటే చాలా దూరంనుంచి తేవడంలో .టూపర్స్‌కు సదుపాయంగా వుండదని ప్రభుత్వం అనుకుంటున్నది. ఏదిఏమైనప్పటికి, వచ్చేనెల మొదటి తేదీన మేము మళ్లీ సమావేశమవుతున్నాము. టి. సి. ఎస్ వరకు అదనంగా కూడా ఇవ్వాలనే ఉద్దేశం ప్రభుత్వానికి వున్నది. ఒక మాట మాత్రం చెప్పాలి. ఈ ద్వంద్వ పద్ధతి టి. వి. ఎస్ టి. ఎఫ్. టి.వారికి సంబంధించి వీటికి, వీటికి సంబంధించి వాటికి ఇవ్వడం సమంజసం కాదని విషయం ప్రభుత్వం గుర్తించింది. గుత్తేదార్లు, స్వాగ్ధరలు ఇందులో జోక్యం చేసుకొని చేస్తున్నారు. దీనిని ప్రభుత్వం సరి చేస్తుందని మనవి చేస్తున్నాను. కాడి చెట్లు ఆంధ్రదేశంలో చాలావరకు సద్వినియోగం కావడం లేదని మనవిచేస్తున్నాను. అక్కడ చెట్లు ఎక్కువ వున్నప్పటికి, వారికి అవసరం లేనందు వల్ల ఇక్కడి కాంట్రాక్టర్లు ఆ చెట్లను ఎలాట్ చేసి, ఆ టాడిని ఇక్కడకు తీసుకొచ్చి వుపయోగించడం జరుగుతున్నది. అదనంగా పాప్లస్ పెట్టించి అక్కడనే ఆ టాడీ అమ్మించాలనే ఆలోచన ప్రభుత్వానికి వున్నది, ఆక్షన్ గద్దు చెయ్యాలనే మాట కూడ గా. సభ్యులు చెప్పారు. ఎక్కడ సొసైటీస్ ఏర్పాటయి వుంటే అక్కడ కలెక్టర్సుకు సొసైటీస్ ఏర్పాటు చేసే అధికారం అప్పగించాము. వారిద్వారా ఎన్ని సొసైటీస్ ఏర్పాటయితే వాటన్నింటి తరువాత, మిగతా వాటిని ఆక్షన్ జరుగుతుందని మనవిచేస్తున్నాను. వెన్తంచార్లు వీటిని వుపయోగించుకుంటున్నారని విమర్శించారు. సభ్యులెవరైనా ముందుకు వచ్చి ఏర్పాటుచేయ్యడం, ప్రభుత్వానికి సహకారం అందించడం చెయ్యవలసిందిగా నేను వారినివిజ్ఞప్తిస్తున్నాను. ఎలాంటి లోపం ఉన్నప్పటికి ప్రభుత్వం చర్య తీసుకుంటుందని చెప్పక తప్పదు. ట్రీటాక్సు నుంచి మినహాయింపు చేయాలని చెప్పారు. ఈరోజునే అధికారులతో మాట్లాడడం జరిగింది. నల్గొండలో రూ. 20-25 లు ట్రీటాక్సు ఉంటే మహబూబ్‌నగర్‌లో రూ. 80లు వరకు ఉంది. దీనిని రేషనలైజ్ చేయడమనేది

5-10 p.m. కొంత బాధాకరమైన విషయంగా ఉంటుందని గౌరవసభ్యులకు మనవిచేయక తప్పదు. టూపర్సు కొరకు సంక్షేమ కార్యక్రమాల గురించి చెప్పారు. నిజమే, వారు కష్టపడి పని చేసే శ్రమజీవులు. వారికి సౌకర్యాలు కలిగించే విషయంలో సహకరించవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. వారి సంక్షేమం కోసం కార్యక్రమాలు ఏర్పాటు చేశాము. రెండువేల రూపాయలు ఇవ్వాలనే మాట ఉంది. గుర్తింపు ఇన్యూరెన్సు చేసేవారికి ప్రభుత్వమే రూ. 5 లు చొప్పున కట్టించి చేసే సందర్భంలో ఇన్ కెపాసిటేట్ అనా మరణించినా రూ. 8000 ల వరకు ఇవ్వాలనే నిర్ణయం చేయడం జరిగింది. అది అమలులోనికి వచ్చిందని మనవిచేస్తున్నాను.

టూడీ ఎడల్టరేషను గురించి చెప్పారు. దీనికి ప్రత్యేకంగా ఒక ఎడిషనల్ కమిషనరు అధ్వర్యంలో ఎన్‌ఫోర్స్‌మెంటు సెల్ ఒకటి ఖాయం చేశాము. దానిని ఉపయోగించుకుంటే అర్ధరాత్రి చెప్పినప్పటికి చర్య తీసుకునే విధంగా ఏర్పాటు చేస్తామని మనవి చేస్తున్నాను. ఎడల్టరేషను గురించి విరల్ రెడ్డిగారు, ఇంకా ఇతరులు చెప్పారు. కమిషనరుగారు చెప్పినప్పటికి ఏమీ కాకపోతే ఆ రిపోర్టు వచ్చేవరకు కమిషనరుకాని ప్రభుత్వంకాని ఏమీ చేయలేదని చెబుతున్నాను. ఆ రిపోర్టు వచ్చిన తరువాత తప్పకుండా చర్య తీసుకుంటాము. కోడ్ నెంబరు వారు ఇచ్చారు. చాలా గ్రామాల పేర్లు చెప్పారు. సభ్యులందరికి తెలియదు కనుక ఆ భోగట్టా మాకు అందచేస్తే తప్పకుండా చర్య తీసుకుంటాము. ఇంతవరకు వారు ఈ విషయం ఎన్నడూ చెప్పలేదు. ఈ గడలో చెప్పినంత మాత్రంచేత చర్య తీసుకునేట్లు వీలుకాదు విజయరామరాజుగారు గల్ మోహర్ విషయం చెప్పారు. ఆ ప్రాంతంలో డిస్టిలరీ ఏర్పాటు చేయాలని చెప్పారు. ప్రైబల్సుకు సౌలభ్యంగా ఉండడానికి డైరక్టరు, డిస్టిలరీస్‌ను అక్కడకు పంపడం జరిగింది. వారికి మంచి గిట్టుబాటు ధర ఇవ్వడానికి అక్కడకు పంపాము. ఆ కార్యక్రమం జరుగుతుందని మనవి చేస్తున్నాను. రాష్ట్రంలో ఆల్కహాలు పరిస్థితి చాలా విపరీతంగా బాధాకరంగా ఉంది కనుక దీనిని ఉపయోగించి చాలనే అభిప్రాయం ఉంది. దీనిపై చర్య తీసుకుంటాము చెట్లు ప్లాంటేషను చేయడం గురించి చాలా మంది చెప్పారు. ఆ కార్యక్రమం ఇప్పటికే చేపట్టడం జరిగింది. అది కూడా జరుగుతోందని మనవి చేస్తున్నాను అడవులలో కాని బంజరు భూముల్లోకాని రాళ్ళు రప్పలు ఉన్నచోటకాని చెట్లు పెట్టాలనే కార్యక్రమం ప్రభుత్వం చేపడుతోంది తొందరలోనే అమలులోనికి వస్తుంది. కాలసిన సిబ్బందిని కూడా ఏర్పాటు చేస్తున్నామని మనవి చేస్తున్నాను రెంటల్సు రిమిషన్ ఇవ్వడం గురించి అడిగారు. డ్రాట్ పోన్ ఏరియాల్లో రాళ్లు రప్పలున్న చోట అడిగారు చాలా కష్టతరమైన విషయం. ఏదైనప్పటికి దీని విషయం కూడా ఆలోచనలో ఉంది. సముఖంగా సముద్దేశంతో ఆలోచిస్తామని మనవిచేస్తున్నాను షాప్స్ లొకేషను విషయమై ఇప్పుడే నా మిత్రులు పి.వి. చౌదరి గారు కూడా చెప్పారు. మంది ప్రక్కనే అరక్ షాప్ ఉండకూడదని చెప్పారు. నేను ఒప్పుకుంటాను ఇదివరలో ఇన్‌డిస్క్రిమినేట్‌గా ఇవ్వడం జరిగిందని చెప్పక తప్పదు. వాటిని తీయాలి అనుకున్నప్పుడు ఎంత కష్టమో గౌరవ సభ్యులు గ్రహిస్తారని మనవిచేస్తున్నాను. గౌరవ సభ్యులందరి సహకారం అవసరం. అందరూ సహకరించిన నాడు వాటిని తీయడానికి అస్కారం ఉంటుంది. లేకపోతే తీయాలి అనుకున్న మరునాడే తెల్లవారేసరికి వాకు సంబంధించిన మిత్రులు, గౌరవ సభ్యులు వచ్చి యాక్షన్ తీసుకోకుండా చూస్తారని నేను చెబితే అన్యథా భావించరని అనుకుంటున్నాను. వారి సహకారం ఉంటే ఇది సాధ్యం అవుతుందని మనవిచేస్తున్నాను. ప్రైబల్ వెల్ఫేరుకు సహకార సంఘాల గురించి కొండలరావు గారు విజయరామరాజుగారు చెప్పారు. ప్రైబల్ ఏరియాలో ప్రైబల్సు ప్రోగడానికి వారికి అవకాశం

ఇవ్వడం జరిగింది. ఈ రోజు లేదనే మాట ఒప్పుకోను. విశాఖపట్నం విషయం కొండలరావు గారు చెప్పారు. అది కోర్టులో ఉంది. దానికి వ్యతిరేకంగా చేస్తున్నాం. సబ్ జుడిస్ కనుక ఇప్పుడేమీ చేయలేము. తొందరలో చర్య తీసుకుంటాము. మొలాసెస్ విషయం అల్కహాలు విషయం సభలో కంటిన్యూయస్‌గా డిస్కషన్ జరుగుతూనే ఉంది. గౌరవ సభ్యులందరికీ నా కంటే ఎక్కువ తెలుసునని భావిస్తున్నాను.

(శ్రీ ఎం. వెంకయ్య నాయుడు :—ఆల్కహాలు సంగతి మాకేమి తెలుసు ?

(శ్రీ సిహెచ్. జగన్నాధరావు :— చాలా విషయాలు తెలుసుకుని మాట్లాడుతారు, ఓంకార్ గారు వరంగల్లుకు సంబంధించి ఇద్దరు ఉద్యోగుల విషయం చెప్పారు. వారిని బినామీ లెక్కలతో వ్యవహారం చేస్తున్నారని చెప్పారు. వారిని సస్పెన్షన్‌లో ఉంచడం జరిగిందని చెబుతున్నాను. సి.ఎఫ్. రెడ్డి గారు 12 సూత్రాల కార్యక్రమం గురించి చెప్పారు. వారు చాలా అనుభవజ్ఞులు. ఆ 12 సూత్రాలు మరల చదువుకుని వచ్చాను. ఒక మాట చెబుతాను. ఎప్పటివరకు ప్రజల నుంచి ప్రోత్సాహం కాని సంఘ సంస్కర్తల ప్రోత్సాహం కాని లేకపోతే సాధ్యం కాదని మనవి చేస్తున్నాను. వారి సహకారం ఉంటే ఇవన్నీ దూరం చేయడానికి సాధ్యం అవుతుందని చెబుతున్నాను. చెట్టు వద్ద అమ్ముకునే పద్ధతి అంటున్నారు. ఇదేదో క్రొత్త సూచన, పరిశీలించాలి. గౌరవ సభ్యులందరూ ఏకగ్రీవంగా ఈ డిమాండును ఆమోదిస్తారని ఆశిస్తున్నాను.

(శ్రీ డి. చిన మల్లయ్య :—ప్రతివిధమైన పన్నును రద్దు చేసి ఒకే విధమైన పన్ను విధానం ఏర్పాటు చేస్తారా? పరిశ్రమలను అభివృద్ధి చేస్తారా? మైహూజ్ రద్దు చేస్తారా ? కనీస వేతనాల చట్టం అమలుచేస్తారా ?

(శ్రీ ఎన్. వెంకట రత్నం నాయుడు :—రాపూరు తాలూకాలో జరిగే సారాయి ఉత్పత్తి గురించి నేను, శేషారెడ్డిగారు చెప్పాం. చర్య తీసుకుంటారా?

(శ్రీ పి. సుబ్బయ్య :—ట్రీటాక్సు రేషనలైజేషను కష్టం అన్నారు. ఎందువల్ల? ప్రభుత్వానికి మించింది ఏమి ఉంది ? పరిష్కారం చేయవచ్చును కదా.

5-20 p.m.

(శ్రీ ఆర్. వెంగారెడ్డి:—మద్రాసు రాష్ట్రానికి ఆంధ్రానుంచి అరక్ ఎక్కువగా ట్రాన్స్‌పోర్టు అవుతున్నది. దానిని అదుపుచేయడానికి చర్యలు తీసుకొంటారా?

(శ్రీ ఎం. జగన్నాధం:—గతపారిశ్రామికుల సహకార సంఘాల సమాఖ్య వుంది. అది కుంటుపడింది. దానిని పునరుద్ధరిస్తారా?

(శ్రీ ఎస్. నారాయణరెడ్డి: షాప్ సిస్టమ్‌ని విడదీసి చిల్లరచిల్లరగా పర్మిట్ రూమ్‌లకు ఒక అంగడి ఆడస్ చేయడానికి ప్రయత్నం చేస్తారా?

(శ్రీ ఎ. రాజారాం.—తెలంగాణాలో చెట్టు రేషన్ వద్ధతి ఏ స్థితి వుందో దానిని తొలగించాలని కోరాను. ట్రీటాక్స్ తీసుకోని నిర్ణయించిన చెట్లకంటే ఎక్కువ చెట్లు యిస్తారా?

(శ్రీ) బి. రామారావు:—అల్కహాల్ ఇతర స్టేట్స్ నుంచి తెచ్చుకొంటే ఇండియన్ ఆండ్ ఫారిన్ లిక్కర్స్‌కి పెర్మిషన్ యిస్తామన్నారు. అటువంటి ప్రొపోజల్ వుందా?

(శ్రీ) వి రామచంద్రయ్య:—కంట్రాక్టర్ల సౌకర్యంకోసము కొన్ని గ్రామాలను గ్రూప్స్ చేశారు. గత సంవత్సరం ఈ గ్రూప్‌లనే గ్రూప్ సొసైటీలుగా చేశారు. దీనివల్ల గిరిజనులకు నష్టం అవుతున్నది. వెల్లాల గిరిజనులను గుమాస్తాలుగా పెట్టుకొన్నారు. కనుక ఈ గ్రూపింగ్ పద్ధతిని విడదీస్తారా?

(శ్రీ) కె వెంకటరామయ్య:—ఆడ్మిషన్స్ ఎక్కువగా వుండుటవల్ల విద్యార్థులు ఎక్కువగా చనిపోతున్నారు. చేసే మంచిని గుర్తు పెట్టుకోవాలి. లేకపోతే మానుకోవాలి ఆ రకముగా కట్టడిట్టం చేస్తారా?

(శ్రీ) ఎం. వెంకయ్యనాయుడు:—రాష్ట్రములో 14 జిల్లాల్లో జీవన్మరణ సమస్య వున్నట్లు పత్రికలలో వార్తలు వచ్చాయి. ఈ ప్రాంతాలలో సారాయి దుకాణాలను శాశ్వతంగా నిలువుదల చేస్తే ఉత్తర్వులిస్తారా?

(శ్రీ) సి. జగన్నాధరావు:—చాలమంది గౌరవ సభ్యులు అనుబంధ ప్రశ్నలు వేయడం జరిగింది. వాటన్నింటికి కొద్దికాలములో సమాధానమివ్వడం కష్టము. వోట్ చేసుకొన్నాను ఏప్రిల్ 1 వ తేదీనాడు ఓవర్ ఎకప్ ఆఫ్ టీ కూర్చొని గౌరవసభ్యుల రీజనబుల్ డిమాండ్స్‌ని డిస్కస్ చేద్దామని హామీ యిస్తున్నాను.

(శ్రీ) పూల సుబ్బయ్య:—ఇంతకాలముగా లెజిస్లేటరుగా వున్నాను కాని ఇటువంటి పరిస్థితి ఎప్పుడూ చూడలేదు. కొన్నింటి సమాధానం చెప్పి తక్కిన వాటిని తరువాత చర్చిస్తాను అనడం భరవాలేదు. అంత కాల్డ్‌గా చెప్పడం న్యాయం కాదు. రోట్లో అన్నీ వేసి లొక్కడంలా వుంది. వోట్ చేసుకొన్నానని చెప్పడం ఏమిటి? టీ కి టాక్స్ ఒకచోట రూ. 2ఓ, మరోకచోట రూ 90 వుంది. దానిని రేషనలైజ్ చేయాలి 14 జిల్లాలలో కరువు పరిస్థితివుంది. ఆ ప్రాంతాలలో సారాయి దుకాణాలు లేకుండా చేస్తారా అని గౌరవ సభ్యులు అడిగారు. ముఖ్యమయినవాటికి సమాధానం చెప్పి తక్కినవి చాల వున్నాయి తరువాత డిస్కస్ చేద్దామంటే అర్థము వుంటుంది.

(శ్రీ) సి. జగన్నాధరావు:—రేషనలైజేషన్ గురించి మాట్లాడారు తప్పకుండా చర్య తీసుకొంటాము. ఇది రాఘవరెడ్డిగారు అడిగినపుడు చెప్పడం జరిగింది. వెంకయ్యనాయుడుగారు పాలసీ మేటర్ గురించి చెప్పారు. వారు గాని, ఇతర గౌరవసభ్యులు గాని ఇల్లిసిట్ డిస్టిలేషన్ అమ్మబడదు అని హామీ యిస్తే ఆలోచించడానికి సిద్ధముగా వున్నాను.

(శ్రీ) ఎం. వెంకయ్యనాయుడు:—డిపార్టుమెంటు నా చేతిలో యిస్తే హామీ యివ్వగలను. వారి చేతిలో వుంటే నేను ఎట్లా హామీ యివ్వగలను?

శ్రీ ఎన్. జనార్దన రెడ్డి—అధ్యక్షా, నా కిందిని 4 శాఖలు జిల్లా పరిపాలన, భూమి శిస్తు, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్, పర్యాటక వైపరీత్యాలు వున్నాయి. ఈ పద్దులపై నిన్నటి నుంచి గౌరవ సభ్యులు చేసిన ఉపన్యాసాలను వినడం జరిగింది రెవెన్యూ శాఖ అత్యంత పాత శాఖ ఎప్పటినుంచో వున్న శాఖ. కాలానుగుణంగా దీనిని మార్పు చేసుకొంటూ వస్తున్నాం ఈ శాఖపైన మాట్లాడేటప్పుడు గతి విమర్శకు గురి ఆవుతుంది. దానికి కారణాలున్నాయి ఈ శాఖకు గ్రాస్ రూట్ స్థాయిలో. గ్రామాధికారులు, అక్కడ నుంచి వచ్చిన మన సభ్యులు ఈ విషయం గురించి చర్చించడం సహజము. వాటిని జాగ్రత్తగా పరిశీలించడం అంతకంటే సహజము. ఈ శాఖలో ఏ మార్పులు తీసుకువస్తే బాగుంటుందనే సలహాలు ఇస్తారేమో అని ఎదురు చూశాను. ఒకటో, అరో సలహాలు తప్ప కాంక్రీట్‌గా మా వంతు నుంచి కాని అటువైపు నుంచి కాని చెప్పలేదు. భూమి శిస్తు వసూలు చేశారు. ఇంతకంటే చేశారనడం తప్ప ఈ పరిపాలన బాగు చేయడానికి సృజనాత్మకమైన సలహాలు ఇస్తున్నారేమో ఆలోచించండి. అది ఏదైనా కొన్ని జరిగిన విషయాలు, జరగనున్న విషయాలు దేశానికి, సభ్యులకు తెల్పాలని కోరిక. లాండ్ రెవిన్యూ అనేది మొగలాయీల కాలము నుంచి వుంది. ఈనాడు ప్రభుత్వానికి ఆదాయం ఏది అంటే సేల్స్ టాక్స్, మోటార్ వెహికల్స్ టాక్స్, ఎక్సైజ్ లాండ్ రెవిన్యూ నెగ్లిజిబుల్ మంచి రోజులువస్తే ప్రభుత్వం అసలు లాండ్ రెవెన్యూయే లేకుండా చేయాలనే తలంపుతో వుంది. ఆమేరకు అంజయ్యగారు ముఖ్యమంత్రిగా వచ్చిన తరువాత 5 ఎకరాలు మాగాణి,10 ఎకరాలు మెట్టకు లాండ్ రెవెన్యూని రద్దు చేయడం జరిగింది. దీనికి సంబంధించి ఒక చట్టం చేశాము. దాని గురించి ఒక విమర్శ వచ్చింది పట్టా డివిజను కాకపోవడంవల్ల గ్రామాధికారులు కలెక్ట్ చేస్తున్నారు, నిర్భంధం చేస్తున్నారని చెప్పారు. స్వయంగా నేను కలెక్టర్లకు వ్రాశాను. ఏ పేరులోనైనా సరే ఇలాంటివి జరుగుతున్నట్లు వస్తే ఆ కటింగ్స్‌ని నాకు పంపించాలని చెప్పడం జరిగింది రేడియో ద్వారా పబ్లిక్ రిలేషన్స్ డిపార్టుమెంటు ద్వారా వైడ్ పబ్లిసిటీ ఇవ్వాలని నిర్ణయించడం జరిగింది. అది చాలినంతగా లేదు. అనుభవాన్నిబట్టి వసూలు చేయాలి. పాస్ బుక్స్‌ని బట్టి వసూలు చేయాలి. సెస్ ఎంత వసూలు చేయాలో వుంది. ఇదంతా గ్రామాధికారులు చేయవలసి వుంటుంది. వారి నుంచి ప్రజలను రక్షించడానికి ఆర్డర్సు రూపములోగాని, వైడ్ పబ్లిసిటీ రూపము ఇవ్వడంగాని చేస్తుందని మనవి చేస్తున్నాను. రాఘవరెడ్డిగారు అడిగారు. ఇక్కడ చెప్పాను. లాండ్ రెవెన్యూ రెవిషన్ రూల్సు ఎప్పుడో బ్రిటిష్‌వారి కాలములో చేయబడినవి. తెలంగాణాలోను పాతకాలములో చేయబడినవి. వాటిని లిబరలైజ్ చేస్తే బాగుంటుందనే భావన వుంది. ఈరోజున ప్రకటిస్తున్నానని మనవి చేస్తున్నాను.

Now, I will explain the details of the land revenue remissions.

Remission of land revenue under rule No. 6–

గతములో 150 కే.జి.ల వరకు పంట వుంచే అంతకు తక్కువ వుంచే పూర్తి రీమిషము యిచ్చేవారు. ఈ రోజు నుండి 400 కే. జి.లు పండిన వారికి ల్యాండు రెవిన్యూ పూర్తిగా మాఫీ యివ్వడం జరుగుతుంది గతములో 150 కే. జి.ల నుండి 300 కే. జి. ల నుండి 800 కే జి.ల వరకు పండించిన దానిలో 1/2 రెమిషను యిచ్చేవారు. ఈ రోజు నుండి 400 నుండి 600 కే.జి. ల వరకు 1/2 రిమిషను యివ్వబడుతుంది. 600 పైన పండితే దానికి రిమిషను వుండదు. ఇకపోతే ప్యాడి గాకుండా-అదర్ దాన్ ప్యాడి-వంటకు 1/3 యీల్డ్ వుంచే ఫుల్ రిమిషను వుండినది. ఇప్పుడు 1/3 క్రాప్ నార్మల్ యీల్డు వుంచే ఫుల్ రిమిషను యివ్వడం జరుగుతుంది. గతములో 1/8 నుండి 1/4 వరకు వుంచే 1/2 రిమిషను యిచ్చేది యిప్పుడు 1/8 నుండి 2/8 వరకు 1/2 రిమిషను ఇవ్వడం జరుగుతుంది. 5-30 p. m.

We are giving remission of land revenue Under Rule No. 6 we are also giving remission of land revenue on dryland under Rule No, 12,

1/4 కంటే తక్కువ వుంటే ఫుల్ రిమిషను వుండేది యిప్పుడు 1/8 చేశాము. 1/4 అండ్ 3/8 వుంటే 1/2 రిమిషను 1/8 అండ్ 3/5 చేయడం జరిగింది. ఈ చర్యలు రైతులను దృష్టిలో పెట్టుకొని చేయడం జరిగింది. ల్యాండు రెవిన్యూను తగ్గించడం జరిగింది. భవిష్యత్తులో ల్యాండు రెవిన్యూను పూర్తిగా మాఫీ చేయడం జరుగుతుంది. రైతు దేశానికి వెన్నెముక అయనకు అండగా నిలబడాలనేది ప్రభుత్వ ధ్యేయమని మనవి చేస్తున్నాను అంతేగాదు. రైతులు పండించిన దానికి పశాలములో సరైన ధర రావడానికి గాను గ్రామానికి ఒక గోడౌన్ కట్టించాలని ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రయత్నం చేస్తున్నది. వరల్డ్ బ్యాంకు సహాయముతో సైవాన్సియల్ యినిస్టిట్యూషను సహాయముతో, పీర్ హౌసింగ్ కార్పోరేషను, కోఆపరేటివ్ అగ్రికల్చరల్ బ్యాంక్స్ సహాయముతో పెద్ద ఎత్తున ప్రతి గ్రామంలో ఒక గోడౌన్ కట్టి అందులో పంటను నిలవచేసి సరైన ధరలు వచ్చినప్పుడు రైతులు వికర్యించుకోడానికి అవకాశం కల్పించాలని రైతుల సంక్షేమం కొరకు ప్రభుత్వం పని చేస్తుందని మనవి చేస్తున్నాను. వ.రాస్ మెంటు జరుగుతున్నదని చెప్పారు, హాజం. కాదనడం లేదు. ఎన్నో లక్షల మంది రైతులనుండి వసూలు చేసేప్పుడు కొన్ని చోట్ల వ.రాస్ మెంటు జరుగుతున్నది. కాని గ్రామాధికారులు ఎవరైతే తప్పు చేస్తారో వారి మీద కఠినమైన చర్య తీసుకోవడం జరుగుతుంది గ్రామాధికారులకు యీ ప్రభుత్వం వచ్చిన తరువాత ఎన్నో స్కీమ్ను ద్వారా సహాయం జరుగుతున్నది ఆ విధంగా సహాయం జరిగినప్పుడు పరైనా తప్పు చేస్తే వారిమీద తీవ్రమైన చర్య తీసుకుంటామని మనవి చేస్తున్నాను.

ఈ జిల్లా పరిపాలనా విషయం. మీకు తెలుసు. గతంలో 20 తాలూకాలు వుండినవి. జిల్లాను చిన్న యూనిట్సుగా చేసి తాలూకాను పెంచి రేషనలైజేషను ఆఫ్ ఫిర్కాస్ చేయడం జరుగుతోంది. పూర్వం వున్న

ఫిరా[illegible] కా రవలులో రెవిన్యూ అడ్మినిస్ట్రేషను సరిగా లేదని ఒప్పుకుంటాను. అందువల్ల ఫిర్కా లవలులో అడ్మినిస్ట్రేషన్ సరిగా చేయాలంటే ఫిర్కా రేషనలై జేషను చేయాలనే దృక్పథముతో యిప్పుడు చేస్తున్నాము. ఇప్పుడు 800 తాలూకాలు అయినవి. ఈ సందర్భములో నాలుగు డివిజన్లు కొత్తగా చేయడం జరిగింది రెండు జిల్లాలను ఎడిషనల్‌గా యాడ్ చేయడం జరిగింది. తాలూకాల రీఆర్గనైజేషను వలనవాళ్ళ వచ్చిన పరిణామం ఫిర్కాలను అవసరంగా చేయడమేగాకుండా రేషనలై జేషను చేయడం. గ్రామాలు యాడ్ అయినవి. వీటి అన్నింటి దృష్ట్యా ఫిర్కా రేషనలై జేషను ద్వారా రెవిన్యూ అడ్మినిస్ట్రేషను వని చేస్తుంది అంతేగాదు, ప్రతి తాలూకాలో ఒక తహసిల్దారు, ఒక హెచ్ డి సి ఒక హెచ్.సి, ఇద్దరు యు. డి. సి. లు, నలుగురు ఎల్ డి సి లు, ఒక టైపిస్టు, ముగ్గురు ఎకౌండర్లు యివ్వడం జరిగింది ఇవ్వని చోట వెంటనే ఎడ్జస్ట్ చేయడం జరుగుతుంది. ఈ సందర్భములో చెప్పక తప్పదు. 54 తాలూకాలలో కొత్త బిల్డింగ్సు కట్టడానికి 2.5 కోట్లు కేంద్ర ప్రభుత్వం యిస్తే ఎంత ఖర్చు అయినాసరే అని రాష్ట్ర ప్రభుత్వం భరించాలని కొత్త బిల్డింగ్సు కడుతున్నాము. 182 రెవిన్యూ యినస్పెక్టర్సు బిల్డింగ్సు కడుతున్నాము. మాటికి నగము మంది రెవిన్యూ యినస్పెక్టర్సు గ్రామాల్లో వుండడం లేదనేది ఒప్పుకుంటాను కారణం, వసతి లేదని. అందువలనే 182 బిల్డింగ్సు రెవిన్యూ యినస్పెక్టర్సు కొరకు ఈ సంవత్సరము చేర్చి కట్టించడానికి ప్రయత్నం చేస్తున్నాము ఏర్పాటు చేయడం జరిగింది. అంతే గాకుండా 18 తాలూకాల్లో ఆఫీసు కార్యకర్తలు 01 కోట్ల రూపాయలతో కరువు ప్రాంతాల్లో చెక్ చేసి వర్కు [illegible] ప్రయోగపడుతుందని కలక్టర్లకు ఆదేశాలు యివ్వడం జరిగింది 48 సబ్ కాన్ట్రాక్టర్సులో డివ్యూటి తహసిల్దారు పోస్టులు కావాలంటే యిప్పుడు గవర్నమెంట్ 81 మార్చి నుండి. రెవిన్యూ ఇనస్పెక్టర్లు కొన్ని చోట్ల ఎల్ డి సి స్థాయిలో వున్నారు. అది 50 సంవత్సరాలు వరకు వుండేది. ఇప్పుడు 75 వర్సంటు యు డి సి లు వుండాలని నిర్ణయం జరిగింది. ఇవి అన్ని చేసినందువల్ల ఎడ్మినిస్ట్రేషన్ పటిష్టవంతానికి వచ్చి గ్రామాల్లో ఎడ్మినిస్ట్రేషను, రికార్డు ఆఫ్ రైట్సు ఎఫెక్టివ్‌గా వుంటుంది గ్రామాధికారులమీద పరైవ అజ్మాయిషీ వుండాలి. యిప్పుడున్న పేరాప్ మెంటు తగ్గించడానికి వీలుంటుందనే దృక్పథముతో ప్రభుత్వం ఈ చర్యలు తీసుకుంటున్నది మాంబరివరాజు గారు విజయనగరం జిల్లా గురించి చెప్పారు. డి. ఎఫ్ ఓ. డిస్ట్రిక్ట్ ఫారెస్ట్ ఆఫీసు, అసిస్టెంటు డైరక్టరు, ఫిషరీస్, డిస్ట్రిక్ట్ సప్లయి ఆఫీసరు, ఆర్ అండ్ బి ఎగ్జిక్యూటివ్ యింజనీరు యిరిగేషను ఎగ్జిక్యూటివ్ యింజనీరు, డిస్ట్రిక్టు రిజిస్ట్రారు పోస్టులు ఫిల్ కావలి వున్నవి అక్కడ కట్టవలసిన బిల్డింగ్సు గురించి కలక్టరుతో మాట్లాడి ఈ సంవత్సరం సాధ్యపడేటట్లు చర్యలు తీసుకుంటామని మనవి చేస్తున్నాను [illegible] గురించి చాలా మంది మెంబర్సు చెప్పుతున్నారు. వారందరికి ఆన్సర్ టైపు లేకుండా రిప్లై ఇవ్వడానికి లేదు. కాబట్టి సరిగా పని చేయడానికి డ్రిల్ చేయాలి. ఎక్కడైనా రెవిన్యూలో [illegible]

గ్రామాధికారి ఎవరైనా క్వాలిఫైడ్ వుంటే ఎల్.డి.సి. గా తీసుకోవడం జరిగింది. సుమారు ఆయిదారు వందల మందిని ఆ విధంగా రెవిన్యూ డిపార్టుమెంటులో అబ్జార్బ్ చేయడం జరిగింది. అట్లాగే గ్రామ పర్వెంట్సు వుంటే అకౌండర్సుగా రెవిన్యూ డిపార్టుమెంటులో ప్రమోట్ చేయడానికి చర్య తీసుకోవడం జరిగింది. ఎవరైనా చనిపోతే వారి పిల్లలకు రెవిన్యూ [illegible] ఇవ్వడానికి చర్య తీసుకోవడం జరిగింది. అట్లాగే గ్రామ్యు [illegible] బెనిఫిట్ ఫండు స్కీము వున్నవి. 1 పర్సంటు, డ్రైనేజ్ [illegible] రెవిన్యూ కలక్టు చేస్తే బెనిఫిటు యిస్తున్నాము. దోర్ణాల [illegible] గారు చెప్పారు, పాపం కరణాలకు పని యిచ్చారు గాని కాగితాలు లేవని స్టేషనరీ ఎలవెన్సు యిస్తున్నాము, వారి ముందే జరిగింది, కాని చాలా మరచిపోయినారు. పోతే మరొకటి ఏమంటే, గ్రామాధికారులకు ఈ సంవత్సరము నుండి రిక్రైర్ మెంటు ఏజ్ పెట్టబోతున్నాము—వారితో కన్సల్ట్ చేసి—వెకన్సీస్ వచ్చినప్పుడు ఎస్.సి ఐ.సి లకు ప్రయారిటి యివ్వడం జరుగుతుంది. 259 మందిని ఎస్.సి, ఐ.సి. వారిని ఎప్పాయింట్ చేశాము. అల్టర్నేటివ్ వెకెన్సీ వారికి ఇవ్వడం జరుగుతుంది. అదే విధంగా రాబోయే కాలంలో కూడ, రిక్రైర్ మెంటు ఏజ్ ఎంత పెట్టాలనేది నిర్ణయం చేయబోతున్నాము.

పోతే 28 లక్షల పట్టాలు డివైడ్ చేయాలి. 13 లక్షలు చేశారు. ఇంకా చర్య తీసుకుంటున్నారు. కాని ఒక యిన్సెంటివ్ స్కీము ప్రవేశపెట్టాలని ప్రభుత్వం యోచన చేస్తున్నది. ఇప్పటివరకు మిండ్లీ యిన్ని చేయాలనే టార్గెటు వుంది కాని అంతకంటే ఫ్రీమత ఎక్కువ వుంటే ఆ ఫ్రీమతను వాడుకొని ఇంకా ఎక్కువ చేయడానికి ప్రయత్నం చేయవచ్చు అట్లా చేసినప్పుడు ఓవర్ అండ్ ఎబౌ సాలరీ యిచ్చి వీటిని తొందరగా చేయించాలనే తలంపు ప్రభుత్వానికి వుందని మనవి చేస్తున్నాను. రికార్డు ఆఫ్ రైట్సు విషయం. మీకు తెలుసు. ఇప్పుడు అన్ని తాలూకాలలో ఆ పని జరుగుతున్నది. మొదట వంద తాలూకాలలో తరువాత 59 తాలూకాలలో ఇప్పుడు అన్ని తాలూకాలలో జరుగుతున్నది. పాసు బుక్స్ గురించి చెప్పారు. 67 లక్షల 40 వేలు యివ్వవలసివని. అందులో 43 లక్షల 19 వేలు పూర్తి అయినవి. ఇంకా 18 లక్షలు ఇవ్వడం జరుగుతున్నది. తొందరలోనే ఈ కార్యక్రమం పూర్తి అవుతుందనే నమ్మకం వుంది.

5-40 p. m.

ఈ సందర్భంలో సి. ఎన్. రెడ్డిగారు ఒక సలహా ఇచ్చారు. పాస్ బుక్సు విషయంలో తెలంగాణా ఏరియాలో సర్వే రికార్డ్సు అన్ని గ్రామాలలో అవైలబుల్‌గా ఉండవు కనుక మాప్ కూడా కోర్డీకరిస్తే బాగుంటుందని అన్నారు. రిజిస్ట్రేషను డిపార్టుమెంటు గురించి పెద్దగా చెప్పవలసిన అవసరం లేకపోయినా ఈ సంవత్సరం తీసుకున్న చర్య చెబుతాను. 7 అడిషనల్ సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులు పెట్టడం జరిగింది. తెలంగాణా ఏరియాలో రిజిస్ట్రేషన్ డిపార్టుమెంటు చాలా తక్కువగా ఉంది. కమక 8 జిల్లా రిజిస్ట్రార్ ఆఫీసులు పెట్టడం జరిగింది. ఒక డివ్యూటీ ఐ. జి. పోస్టు కూడా ఇచ్చి వరంగల్‌లో పెట్టడం జరిగింది. ఈ వాచురల్ కెలామిటీస్ గురించి చెబుతాను. శ్రీ చినమల్ల య్యగారు చెప్పారు,

ఇదివరకు ఇక్కడ చర్చ జరిగినప్పుడు చెప్పాను. పర్మినెంటు డ్రిల్లింగు వాటరకు. ఫాడర్ కు ఇవ్వడం జరుగుతున్నదని మనవిచేస్తున్నాను. మన ఆంధ్ర రాష్ట్రంలో ఒక వైపున వంశధార వెల్లువ, ఒకవైపున డ్రాట్, ఒకవైపున ఫైర్ యాక్సిడెంట్సు, ఒ వైపున వడగళ్ళవానలు వచ్చాయి ఈ నాలుగు రకాలైన ప్రకృతి వైపరీత్యాలు సంభవించాయి. అందువల్ల ప్రత్యేక శ్రద్ధతో డిస్ట్రిక్టు అడ్మినిస్ట్రేషను ఈ రోజున చర్యలు తీసుకొంటున్నది. ఈ సందర్భంలో ఏమి చేయాలో నిర్ణయించుటకు ఒక మీటింగు పెట్టమని శ్రీ వైపాల్ రెడ్డిగారు చెప్పారు. ప్రకృతి వైపరీత్యాలవల్ల ఈ విధంగా జరిగినప్పుడు డిస్ట్రిక్టు అడ్మినిస్ట్రేషను ఎంతైనా ఖర్చు పెట్టవచ్చును. దానికి రూల్సు ఉన్నాయి. ఒక కోడ్ ఉంది. ఆ కోడ్ ను సభలోని సభ్యులందరికీ ఇవ్వడం జరిగింది. అందులోను వడగళ్ళవాన ప్రత్యేకించి ఎక్కడైతే డ్రాట్ ఉందో అక్కడే వడింది. కనుక ఈ పరిస్థితిని ప్రత్యేకంగా ఆలోచించి ఇళ్ళకు 150 రూపాయలు ఇవ్వడమే కాకుండా స్మాల్ అండ్ మార్జినల్ ఫార్మర్సుకు అడిషనల్ గా 100 రూపాయలు సహాయం చేయాలని కలెక్టర్లకు ఆదేశాలు ఇవ్వడం కూడా జరుగుతుందని మనవి చేస్తున్నాను. ఈ కార్యక్రమాలకు జిల్లాలో 29 కోట్లవరకు ఖర్చు పెట్టడం జరిగింది ఇప్పటివరకు 8 వేల బోర్ వెల్స్ వేయడం జరిగింది సుమారు 205 రిగ్గులు పని చేస్తున్నాయి. ఇవి కాకుండా అడిషనల్ గా సంపాదించాలనే కోరిక ఉంది. ఇక ఫాడర్ విషయం చూస్తే 5,430 టన్నులు రైళ్ళ ద్వారా సరఫరా చేస్తున్నాము. ఎప్పటికప్పుడు రైల్వే అధికారులతో సంప్రదించి వేగన్ల మూవ్ మెంటు చూస్తున్నాము. ప్రత్యేకించి కమీషనర్ గారు ఆ పనిలో నిమగ్నుడై పని చేస్తున్నాడు జిల్లాలలో అక్కడక్కడ సేకరించేది అయితేనేమి రైళ్ళద్వారా నైతేనేమి 21 వేల మెట్రిక్ టన్నుల ఫాడర్ డిస్ట్రిబ్యూట్ చేయడం జరిగింది. వాటిలో కొన్ని ఇబ్బందులు ఉన్నాయి. ఈ స్కీము మనకు కొన్నది. వీటి డబ్బు అయితే పంచిపెట్టగలం గాని ఫాడర్ అయితే రవాణాచేసి చేయాలి. అయినా కష్టపడి రైల్వే ద్వారా లారీలద్వారా డిస్ట్రిక్టు అడ్మినిస్ట్రేషను చేస్తున్నదని మనవిచేస్తున్నాను. ఈ సంవత్సరం 2వ ఫైర్ యాక్సిడెంట్సు జరిగాయి. దీనివల్ల చాలా మందినష్టపడ్డారు. ఫైర్ యాక్సిడెంట్సు గురించి ఈరోజున నాకు ఒక మేసేజి వచ్చింది. వంశధారలో సుమారు రు. 8 కోట్లుతో ఇరిగేషను వర్కులద్వారా పనులు జరుగుతున్నాయి. అక్కడ పనులు జరగడంలో ప్రత్యేకంగా ఇరిగేషను డిపార్టుమెంటుతో జాగ్రత్తగా ఉన్నాయని చెప్పడం జరిగింది. రెవిన్యూ సెక్రటరిగారు వెంటనే ఆ అధికారులతో మాట్లాడి దానిని గురించి చర్యలు తీసుకోవలసిందిగా చెప్పడం జరిగింది. వారు చర్య తీసుకొంటున్నారు. నేను వచ్చేనెల 15వ తేదీ ఆ ప్రాంతంలో స్వయంగా శ్రీకాకుళం వెళ్ళి వంశధార పనులు అన్నీ చూడడం జరుగుతుందని మనవి చేస్తున్నాను. ఈ రోజున డ్రాట్ గురించి కొన్ని ఆర్డర్సు ఇవ్వడం జరిగింది, మార్చి 31వ తేదీనాటికి మీకు కావలసిన నిధులు సమకూర్చడం జరుగుతుంది అందువల్ల మీ పనులు మీరు కొనసాగించాలని కలెక్టర్లను ఈ రోజునే ఆదేశించడం

జరిగింది. నేను ఇక్కడ గతంలో చెప్పాను. ఎక్కడైతే నీళ్లులేవో అక్కడెక్కడైనా గ్రామ రైతు దగ్గర నీరు ఉంటే రెగ్యులేట్ చేసి దానివల్ల పండే పంటకు కావలసిన కాంపెన్‌సేషన్ ఇచ్చి అగ్రిమెంటు చేసుకొని ఆ నీళ్లను గ్రామ ప్రజలకు సరఫరా చేయాలని ఆదేశించడం జరిగింది. ఆయనకు మోటారు ఉన్నా ఇంజను ఉన్నా వాటి విలువ ఇచ్చి చేయాలని ఆదేశాలు వ్యవడం జరిగింది. ప్రభుత్వం ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటూ చేస్తున్నది. ద్రోణంరాజు త్యాగరాయణ గారు ఒక విషయం చెప్పారు. రెవిన్యూ వాయిదాలు వేయడం మంచిది కాదు. అటో, ఇటో తేల్చడం చేయండి, కలెక్టు చేయడమో, మానడమో చేయండని అన్నారు. పరిస్థితులు బాగుండకపోతే మొట్టమొదట వాయిదా వేసి తరువాత రెమిషను రూల్సు ప్రకారం వారికి రెమిషను ఇవ్వడం జరుగుతుంది. రెమిషను రూల్సు క్రిందకు రాకపోతే అది వాయిదా పడతుంది అని కలెక్టు ఇయర్ వసూలు చేస్తారు. శ్రీ సి.ఎన్. రెడ్డిగారు మాట్లాడుతూ ఏట్వారీకి రిజిస్ట్రేషను చేసే హక్కులు ఇమ్మని అన్నారు. వారికి రిజిస్ట్రేషను కూడా ఇస్తే ఇంకా చిక్కులు వస్తాయి. అవసరమైతే రిజిస్ట్రేషను డిపార్టుమెంటునే ఇంకా పెంచుకోవచ్చునని మనవిచేస్తున్నాను. వారు చెప్పినట్లు చేయడం మంచిది కాదని మనవి చేస్తున్నాను. శ్రీ రాఘవరెడ్డిగారు తక్కాపీ లోన్సు గురించి చెప్పారు. నేను నల్గొండ జిల్లాకు వెళ్ళినప్పుడు వారు చెప్పారు ఈ లోనింగు సిస్టం ఒక పాయింటులో లేకపోతే దానివల్ల చిక్కులు వస్తాయనే భావన ఉంది. అది కోఆపరేటివ్ ఇనిస్టిట్యూషనుద్వారా ఉండాలి. కోఆపరేటివ్ ఇనిస్టిట్యూషన్సు సరిగాలేవని అంటే దానిని సరిచేసుకోవడం ఒక్కటే మార్గమని మనవిచేస్తున్నాను. వారు ఇంకొక విషయం కూడా చెప్పారు. లాండు ముటేషన్సులో తెలంగాణా ఆంధ్రాలో బేసిక్ డిఫరెన్సు ఉంది అని చెప్పారు. ఆంధ్రాలో ఒక లాండు రిజిస్ట్రేషను జరిగిన వెంటనే తహశీల్దారునుంచి రెవిన్యూ ఇన్‌స్పెక్టరుకు, అక్కడినుంచి గ్రామాధికారికి పోయి ఆలస్యం లేకుండా ముటేషను జరిగిపోతుంది, ఇక్కడ తిరిగి జమాబంది జరగడమే కాని తరువాత ఏమీ జరగదని చెప్పారు. ఆ మేరకు ఆదేశాలు ఉన్నాయని నేను తెలుసుకున్నాను. ఇక్కడ అదేవిధంగా జరగడం లేదని విన్నాను దానిని ఇంప్లిమెంటు చేయడానికి ఎఫెక్టివ్ చర్యలు తీసుకుంటాను. నేను అప్పుడే రెవిన్యూ అధికారులకు చెప్పడం జరిగింది. దానికి ఏవిధమైన చర్యలు తీసుకోవాలో నాకు తెలుపమని చెప్పడం జరిగింది. శ్రీ ఓంకార్ గారు, వెంకయ్యనాయుడుగారు సవేరా సాల్టును గురించి చెప్పారు. నిజమే. సూళ్ళూరుపేటలో పులికాట్ సరస్సు దగ్గర 11 వేల చిల్లర ఎకరాలు ఎ.పి.ఐ.డి.సికి లీజుకు ఇవ్వడం జరిగింది. ఎ. పి. ఐ. డి. సి వారు సవేరా మెరైన్ వారితో జాయింటు వెంచరుతో చేస్తున్నారు. అదే కాదు, నెల్లూరు జిల్లాలోనే కాదు, కోస్తా పార్శాలలో కొన్ని లక్షల ఎకరాలు సాల్టు పండించేవి మనకు ఉన్నాయి. సాల్టు ద్వారా ఇండస్ట్రీస్ చేసేవి చాలా ఉన్నాయి. నిన్న బాగారెడ్డిగారు చెప్పారు. డకన్సుకు ఐదరు దగ్గర మనం కొన్ని వేల ఎకరాలు ఇచ్చాము. ఆ విధంగా ఒంగోలులో ఇచ్చాము, తూర్పు గోదావరి జిల్లాలో

ఇచ్చాము. బ్లాకిష్ వాటర్ ఫిష్‌ను ఇస్తున్నాము. ఎవరు వచ్చి అడిగినా నేను ఇస్తాను. ఆంధ్ర ప్రదేశ్‌లో ఇండస్ట్రీస్ బాగా డెవలప్ చేయాలనే మనస్తత్వం ఈ ప్రభుత్వానికి ఉన్నప్పుడు ఆ విధంగా చేయాలి. శ్రీ వెంకయ్య నాయుడును చెప్పమనండి, ఇంకెవరినైనా చెప్పమనండి. ఎవరు చెప్పకపోయినా నేను ఎన్ని వేల ఎకరాలైనా న్యాయమైన దానికి లీజుకు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాను. దీనిలో తప్పేమీ లేదు. ఇండస్ట్రీస్ డెవలప్ చేస్తున్నాము. ఇండస్ట్రీస్‌ను డెవలప్ చేయడానికి ఈ ప్రభుత్వం సంకల్పించింది. ఎవరైనా ముందుకు వస్తే మేము చేస్తాము అని నేను నెల్లూరు జిల్లాలో చెప్పాను. పులికాట్ లేక్‌లో షెల్ దొంగిలించుకునే స్మగ్లర్లను మద్రాసులో, ఇక్కడ లీజు తీసుకొని ఉన్నారు. నేను రెవిన్యూ మినిస్టరు అయిన తరువాత డిస్ట్రిక్టు కలెక్టరుకు ఇచ్చిన మొట్టమొదటి ఆదేశం ఇదే. లైమ్ షెల్ స్మగల్ కావడంవల్ల సూళ్ళూరుపేటలో వచ్చే ఒక సిమెంటు ఫ్యాక్టరీ పోయింది. పాణ్యం సిమెంటు కంపెనీవారు వైట్ సిమెంటు ఫ్యాక్టరీ పెడతామని చెప్పి ఈ స్మగ్లర్లను దెబ్బకు తట్టుకోలేక వెళ్లిపోయారు. ఈ స్మగ్లర్లను అరికట్టడానికి మీరు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆ లీజు హోల్డర్సు అంతా నా దగ్గరకు వచ్చారు. దీనివల్ల మీ లీజులో ఏ పోర్షను అడ్డం వస్తుందో చెప్పండి అది తొలగిస్తామని అన్నాను, తరువాత వారు కనిపించలేదు నేను మంత్రిగా లేనప్పుడు అన్నా డి.ఎమ్. కె వారు మద్రాసువారు వెళ్ళి దీనిని గురించి శ్రీమతి ఇందిరా గాంధీగారి దగ్గర రిప్రజంటు చేశారు. దీనివల్ల ఫిషరీసుకు నష్టం జరుగుతుందని చెప్పారు. వారికి ఇచ్చిన లాండులో వెయ్యి ఎకరాలలో అర మీటరు లోతు నీళ్లు ఉంటాయి. అందులో ఫిషింగు జరుగుతుందా అని అడుగుతున్నాను. ఇది ఫిష్ ద్వారా ప్రచారంచేసి అన్యాయం జరుగుతున్నదని కోర్టుకు వెళ్ళారు. నేను రెవిన్యూ అడ్మినిస్ట్రేషనును మళ్లీ అడిగాను. దీనిలో ఫిషింగుకు అవకాశం లేదని చెప్పారు. ఫిషరీస్ డైరక్టరును పంపించాము. వారు వచ్చి చెప్పారు, అక్కడ రాయల కాలువ ఉంది. అక్కడ రొయ్యలు ఎక్కువ ఉంటాయి. అందుకు అది రొయ్యల కాలువ అయింది. ఆ కాలువ సముద్రంలో చేరే దగ్గర నుంచి ఈ రొయ్యలు మందలుగా చేరి పులికాట్ లేక్‌కు వచ్చే అవకాశం ఉంది కనుక ఆ అవకాశాలు పోకుండా చేస్తే చాలు అని చెప్పడం జరిగింది, దీనిని బట్టి, 78 ఫిషింగు రిపోర్టునుబట్టి చేసినటువంటిది ఇది, హైకోర్టు ఏమి అన్నదంటే 11,500 ఎకరాలలో సుమారు 2 వేల ఎకరాలలో there will be a remote change of affecting fishing. ఈ 2 వేల ఎకరాలు ఇవ్వగలవా ఇస్తాము, 9 వేల ఎకరాలు ఇచ్చి వేయాలని అన్నారు, అక్కడ లాజిస్టిక్స్, ఫిషింగ్ హార్బు ఇన్ని చేస్తే నేను ఏమి అవాలి? జిల్లాలో 5 కోట్లతో వచ్చే ఒక ఇండస్ట్రీ పోయింది, దీనిని నేను ఏమి అనాలి? సంగీతతత్వం అనాలా? సర్వయ్యనాయుడుగారికి పాక్కు ఉంది, నాకు మాక్కు ఉన్నా నేను ఆ పని చేయదలచుకోలేదు. జిల్లాలో ఒక ఇండస్ట్రీ రావలసి ఉన్నప్పుడు ఎక్కరేజీ చేయవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. మనం తప్పుదారి పట్టించి దీని వెనుక ఏదో గోల్‌మాల్ ఉందని ప్రచారం చేయడం మొదలు పెట్టి పవిత్రమైన ఈ సభలో అక్రమం ఆపాదించడం మాత్రం

మంచిది కాదని మనవిచేస్తున్నాను. ఇది సంకుచితత్వానికి సంకుచిత 5-50 p.m.
మనస్తత్వానికి పరాకాష్ట అని మనవిచేస్తున్నారు. నేను చెబుతున్నాను, ఇది ఇంకా ఎవరైనా అడిగి వారికి ఇవ్వకుండా వాళ్లకు ఇచ్చి ఉంటే సామాన్, నేను తీసుకవస్తాను. దానిని గురించి లేదూ ఇంకా ఎవరైనా అడగండి నేను ఇవ్వడానికి సిద్ధముగా ఉన్నాను.

శ్రీ ఎం. వెంకయ్యచౌదరి: గిరిమీద మేడం ప్రభుత్వ మినిస్టరుకి పిటిషన్ పెట్టుకున్నారు. డైరెక్టర్ ఆఫ్ ఫిషరీస్‌కి ఆ పిటిషను వచ్చింది. దానిమీద ఎంక్వయిరీ జరిగింది. డైరెక్టర్ ఆఫ్ ఫిషరీస్ వెళ్లి ఎంక్వయిరీ చేశారు. ఎంక్వయిరీ చేసి ప్రభుత్వానికి రిపోర్టు ఇచ్చారు. 68 గ్రామాలలో 1841 కుటుంబాలు ఉన్నాయి ఈ ఫిషరీస్ మీద ఆధారపడి ఉన్నాయి. పిటి వలన వారు నష్టపోతారు, చాలా పరోపాధి పోతుంది అట్లా

".....As regards leasing of about 13,000 acres for salt production, the area will be condoned, the brackish waters will be stored in resevoirs and feeder channels and passed on to facilitate the waters in increasing their salinity and all the surface of area will have high chloride salt deposited and the salinity of the neighbouring waters will still increase due to drainage into lake waters, during rains or floods, which will naturally affect the productivity of the lake.

The direct income derived by Government by way of leasses of land and factory purposes will not be commensurate with the value of the produce, i.e., the salt and fishery in the area, the direct and indirect income derived by hundreds of people by fishery in addition to their employment for obout three months and the nutritive food supply to public. Hence in view of humanitarian considerations, the salt manufacturing at this area may be discouraged and some other sites either in Gudur taluk or Nellore taluk may be shown to the party for the salt manufacturing purpose where fishermen population is not depending on those waters." అని అసిస్టెంటు డైరెక్టరు ఫిషరీస్ వారు రిపోర్టు ఇచ్చారు. తరువాత మంత్రిగారు this lease was given in favour of A.P.I.D.C, అంటున్నారు. కాదు ఎ.పి.ఐ.డి.సి.తో సవేరా ఎగ్రిమెంటు వెంచారే ఆ ఆర్డరు నా దగ్గర ఉంది కదా. వారు ఇచ్చిన ఆర్డరే. ఈ ఆర్డరులో చూడండి. జి.ఓ. నంబరు 1811 డేటెడ్ 21-4-1980లో స్పష్టంగా చెప్పారు. దీనిలో వారికి ఫేవర్ బుల్‌గా ఇచ్చారు. తక్కువ లీజు ఇచ్చారు. అందువల్ల అనుమానాలకు దారితీస్తూ ఉంది, ఈ విధంగా చార్జెస్ ఉన్నాయి, ఈ విధంగా ఫేవర్ మెన్ బాధ పడుతున్నారు. దానిమీద విచారణ జరిపించండి అని అంటే, దానిమీద కుంతకోణము ఉంది అని అంటే ఏదో పరాకాష్ట అది అని అంటారు. What all I say is a fact.

(శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి :—నేను క్లియరుగా చెబుతున్నాను. I have done through thoroughly and I am satisfied. Even with regard to 2000 acres, the matter was temporarily stayed by the High Court. We will definitely examine. ఫిషర్ మెన్‌ని ఇబ్బంది పెట్టాలనే మా ప్రభుత్వం మాకు లేదు. కాని ఇట్లాంటివి జరిగేప్పుడు ఎన్నో పొలిటికల్ పార్టీస్ ఉంటాయి. పొలిటికల్ ఇంటరెస్టు ఉంటుంది. లోకల్ ఇంటరెస్టు ఉంటుంది. వాటికి మనం ఈల్డు అయితే మనం ఇండస్ట్రీస్ పెట్టలేము. 25 కోట్లతో స్టీలు ప్లాంటు కడుతూ ఉంటే చాల గ్రామాలు తరలించవలసి వచ్చింది. ఇందులో 2,500 మందికి ఉద్యోగాలు రాబోతున్నాయి.

(శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :—స్మగ్లర్ల చేతిలోనికి.....

(శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి :—స్మగ్లర్ల చేతిలోనికి వయచేసి వెంకయ్య నాయుడుగారిని పోవద్దని మనవిచేస్తున్నాను. వారికి తెలియదేమో నేను అన్ని పంపిస్తాను. నాతోరమ్మన మనండి తీసుకువెళ్లి చూపిస్తాను. నాకేమీ ఆక్షేపణలేదు. డిస్ట్రిబ్యూషన్ ఆఫ్ లాండు గురించి పెద్దలు వెంకయ్యనాయుడు గారు అన్నారు, మీరు సిల్వర్ జూబిలీ పెట్టారు ఏమీ పంచలేదు అని, 27,265 ఎకరాలు ఈ సిల్వర్ జూబిలీ మంతలో పంచాము. మొత్తం ఇవ్వటికి 89 లక్షల 97 ఎకరాలు పంచితే 12 లక్షలమంది బెనిఫిషరీస్‌కి ఇస్తే దానిలో 27,265 ఎకరాలు సిల్వర్ జూబిలీ నెలలోనే పంచాము. ఏమీ జరగలేదు అంటే అది తెలుసుకుని చెబితే మంచిది. కాని అది పూర్తిగా జరిగిందని నేను చెప్పడం లేదు. ఇంకా జరగవలసింది చాల ఉందని మనవి చేస్తున్నాను. అలాగే ఈ లాండు గ్రాబింగులో కూడా ముఖ్యమంత్రిగారు ఒక మీటింగు పెట్టి అపొజిషన్ పార్టీ వారిని కూడా పిలవడం జరిగింది. వారు కూడా వోజరు అవడం జరిగింది. పరిశీలించి ఒక కమిటీ వేసి ఆ కమిటీ ద్వారా 28-6-1980 వ తేదీ తరువాత ఎన్ని ఇట్లు ఈ మాదిరిగా గ్రాబింగు చేశారు, లాండు ఎంతమటుకు తీసుకున్నారు అని రిపోర్టు ఇవ్వమనడం జరిగింది. అది ఈ రోజు వా ఆఫీసుకు వచ్చింది అని మనవిచేస్తున్నాను. గొట్టుముక్కల రామచంద్రరాజుగారు అన్నారు. డి. పారమ్ పట్టాలు ఇచ్చినా, కూడా తీసుకువచ్చినా, గవర్నమెంటు పబ్లిసిటీ పరిశీలనకై ప్రత్యేకమైన పరిస్థితులలో తీసుకున్నప్పుడు వాటిని డెవలప్ చేసి వాటిమీద రుణాలు తెచ్చి వాటిమీద ఇబ్బంది పడనప్పుడు పరిశీలనగా కొన్ని దగ్గర మేము కన్సిడరు చేయడం జరిగింది. మేము అప్పుడు కూడా కాంపెన్‌సేషను అంతకుముందు ఏమీ లేనప్పుడు మేము 300 రూపాయలదాకా ఈ కాంపెన్‌సేషను ఇవ్వడం జరిగుతుందని మనవి చేస్తున్నాను. సీతయ్య రెడ్డిగారు నాకు ఇప్పుడే పిటిషన్ ఇవ్వడం జరిగింది. ఆయన చాల గ్రామాలను గురించి చెబుతూ ఉంటాడు. కొండురి ఇచ్చివారు గాని కబ్జా ఇవ్వలేదని మాకు చెప్పినారు. నేను కలెక్టరుగారితో వీటిని చెక్ చేసి స్పెషల్ డ్రైవు ఇచ్చి ఒక రూపములో వీటిని సాల్వు చేస్తానని మనవి చేస్తున్నాను. కట్ మోషన్సు అన్నిటికి జవాబులు పంపిస్తానని మనవి చేస్తూ ఈ డిమాండ్సుని ఆమోదించవలసిందిగా కోరుతున్నాను.

(శ్రీ) కె. వెంకటరామయ్య :— రెవెన్యూ [illegible] కొత్త తాలూకాలు, కొత్త జిల్లాలు ఏర్పాటు అయినాయి [illegible] తాలూకా ఏర్పాటు చేస్తామన్నారు. అన్ని తరు[illegible] ఎనౌన్స్‌మెంటు చేసే [illegible] ఏర్పాటు చేయవలసిందిగా కోరుతున్నాను.

(శ్రీ) కె. బి. చెన్న మల్లప్ప :—అధ్యక్షా, ప్రతి సంవత్సరం కరువుకాటకాలకు గురి అవుతున్నటువంటి అనంతపురం వంటి జిల్లాలకు శాశ్వతంగా కరువు నివారణ చేసే పథకాలు వేసి దానికి ప్రత్యేకమైన బడ్జెటుని కేటాయించాలని మనవిచేశాను. దానిని గురించి మంత్రిగారు ఏమీ తలవు ఇవ్వలేదు.

(శ్రీ) డి.కె. సమరసింహారెడ్డి (గద్వాల్):—కన్‌సల్ టేటివ్ కమిటీను ఉంచితే వాటికి సంబంధించిన విషయాలు మంత్రిగారితో చర్చించడానికి అవకాశం ఉంటుంది. అందుచేత వాటి విషయంలో సత్వర చర్యలు ఏమైనా తీసుకుంటున్నారా ?

(శ్రీ) బి. నిరంజనరావు (మల్లేశ్వరం) :—ఈ పాస్ బుక్‌లలో రిమార్క్సు కాలములో ఒకటి ఉంది రైతు ఎంత బాకీ ఉన్నాడో వ్రాయడంలేదు. తరువాత 1964 ఆర్.ఆర్. పట్టు విషయంలో వోటీసు ఇచ్చే నిషయం చాలా తోపథూయిష్టముగా ఉంది. ఆర్.ఆర్. పట్టుని సవరణ చేస్తారా ?

(శ్రీ) కె.వి ఆర్.ఎన్. పద్మనాభరాజు :—ట్రీయిబల్ ఏరియాస్‌ని సవరేటు డిస్ట్రిక్టుగా చేయడానికి ప్రభుత్వం ఏమైనా అభిప్రాయానికి వచ్చిందా ?

(శ్రీ) ఎన్. వెంకటరత్నం నాయుడు:—మంత్రిగారు చెబుతూ కిస్తు రెమిషన్ ఈ వేళ నుంచి అని అన్నారు. మరల రేపు డిపార్టుమెంటువారు క్లారిఫికేషన్ అడుగుతారు అందుచేత ఈ ఫసలీకి ఉందా లేదా అనేది చెప్పాలని, తరువాత బాగాకు బోర్డు కొన్ని అప్పులు ఇచ్చారు. దానిమీద దావానోటీసులు ఇచ్చారు. అప్పుకు ఉన్న కరువు పరిస్థితిని బట్టి దానిమీద ఏమైనా చర్య తీసుకుంటారా ?

(శ్రీ) ఎఫ్. రాఘవరెడ్డి :—కొన్ని తాలూకాలలో రికార్డు ఆఫ్ రైట్స్‌లో 6-00 p. m
తప్పులు ఉన్నాయి. పోషుఖ ఉన్న భూమి కూడా ఎంటర్ కాలేదు. వాటిని రెక్టిఫయ్ చేసే ప్రయత్నం చేస్తారా ?

(శ్రీ) పూల సుబ్బయ్య :—గ్రామోద్యోగుల వ్యవస్థ మారుస్తామని చెప్పారు. కర్ణాటక పాట్టర్న్‌లో ఏ పాట్టర్న్‌తో చేస్తామని చెప్పారు. ఇప్పుడు ఏదో చేయాలనే ఆలోచనలో ఉన్నారు ? అగ్రికల్చర్ కంటక్టివ్ వ్యవస్థగా [illegible] ఎగ్జామినర్లు, సూపర్‌వైజర్లు, తాలూకాలలో కరువు కాటకాలు ఎక్కువగా వున్నాయని, కలిగినప్పుడు వస్తున్నారు. వారికి రెమ్యూనరేషన్ ఇవ్వడంలేదు. రెండు [illegible] ఇవ్వాలని ఉన్నారు. వారికి తిండి పెట్టిస్తారా, లేదా ?

(శ్రీ రామచంద్రయ్య :—మా నియోజకవర్గంలో గిరిజనులకు 54, 55 క్రింద 25 మందికి పట్టాలు ఇచ్చారు. వారికి ప్రతి సంవత్సరం దున్నుకునే పరిస్థితులు లేకుండా ఉన్నాయి. ఫారెస్టు డిపార్టుమెంటు వారు వారిని ఇబ్బందులు పెడుతున్నారు వారికి శాశ్వతంగా పట్టాలు ఇప్పిస్తారా ?

(శ్రీ ఎల్ ఆంజనేయులు :—కొంతమందికి మాత్రమే పాస్ బుక్కులు ఇచ్చారు. మిగతా వారికి కూడా ఇస్తారా ?

(శ్రీ సిహెచ్ విరల్ రెడ్డి :—భూసంస్కరణల చట్టంలో అవకతవకలు సవరించేందుకు, ఇచ్చిన డక్ల రేషన్లు పునర్విచారణ చేసేందుకు మంత్రి ఒక చట్టం తీసుకు వస్తానని చెప్పారు. ఇప్పటికి కూడా ఆ చట్టం తీసుకురాలేదు. ఆ చట్టం తెచ్చేందుకు మంత్రి ప్రయత్నం చేస్తారా ?

(శ్రీ డి. కొండలరావు:—నేను మంత్రికి మనవిచేశాను—ఈ భూమి కొనుగోలు రిజిస్ట్రేషను చేయడంలో ట్రయిబల్ ఏరియాలో రెండు రకాలుగా విధించి చేస్తున్నారు—ఒకదానిలో నూటికి రు. 2 తీసుకొంటున్నారు, రెండు కాసులో నూటికి రు. 11 లు వసూలు చేస్తున్నారు అని, రెండిటి ట్రయిబల్సుకు ఒకే రేటు వర్తించాలని ఆదేశాలు ఇస్తారా ?

(శ్రీ ఎస్. శ్రీవిరావు .....వాసుబుక్కులు ఇచ్చిన దగ్గిర బ్యాంకులకు పోతే వాటి మీద అప్పులు ఇవ్వడం లేదు. దానిని అమోదించి అప్పులు ఇచ్చేట్లు చేస్తారా ?

(శ్రీ బి సమ్మయ్య :—ఆర్బన్ ల్యాండ్ సీలింగు వల్ల ఆర్బన్ ఏరియాల్లో హరిజనులకు ఇళ్ళ స్థలాలు ఇవ్వడంలేదు. ఇబ్బంది అవుతున్నది. ఆర్బన్ ల్యాండ్ సీలింగు చట్టంలో ఇందుకు తగిన సవరణలు తీసుకువచ్చేందుకు చర్యలు తీసుకుంటారా ?

Sri Gulam Samdani :—Regarding remission of land revenue, is it per acre or per hectare. Then, regarding custody of documents, there must be some time-only one year or so. But still the patwaris are keeping the documents with them

(శ్రీ బి. రామారావు:—మంచి రోజులు వస్తే రెవిన్యూ రద్దు చేస్తామన్నారు. అందరికి మంచిదే. వారిది ఉదారమైన చిత్తం. పోరంబోకులలో అనేక సంవత్సరాలుగా నివసిస్తున్నవారు ఉన్నారు. వారికి పట్టాలు యిస్తారా? ఈ పోరంబోకుల దున్నుకునే పేద హరిజనులు ఉన్నారు. వారికి పట్టాలు ఇచ్చేందుకు చర్య తీసుకుంటారా ?

(శ్రీ ఎన్. జనార్దనరెడ్డి :—గుంతకల్లు తాలూకా విషయం చెప్పారు. ఈ తాలూకాలు అన్నీ ప్రస్తుతం రికన్సిడరేషన్‌లో పెట్టాము. అది వ్యాయమైన కోరిక. ఆలోచిస్తాము. సెకండరమెన్స్ బిల్డెటు విషయం చెప్పారు. డ్రౌటు ఉన్న రాయలసీమ ప్లాను బిల్డెటు ఉంటుంది. ఇటువంటి పరిస్థితులలో ఖర్చు పెట్టే కోట్ల రూపాయలు అక్కడ ధారపోయకుండా వర్కింగ్ లేపన్ బ్యాంకును

మొదలైన నీటివనరుల పనులు ఈ బడ్జెట్‌లోనే పూర్తి చేయాలని ఆదేశాలు ఇచ్చాము. నిరంజన్‌రావుగారు రికార్డు ఆఫ్ రైట్స్ సవరణ చేయాలని అన్నారు వారు కన్సల్టేటివ్ కమిటీలో ఈ విషయం చెపితే ప్రభుత్వం చెయడానికి సిద్ధంగా ఉంది. పద్మనాభరాజుగారు ట్రయిబల్ జిల్లా కావాలన్నారు. విజయనగరం జిల్లా అన్నారు. అది అయింది. ఇప్పుడు ట్రయిబల్ జిల్లా అంటున్నారు అది అవసరమే. గోదావరి తీరాన ఆ జిల్లా ఏర్పాటు చేసే విషయం ఆలోచిస్తాము. రాఘవరెడ్డి గారు రికార్డు ఆఫ్ రైట్స్ గురించి చెప్పారు. దానిని పరిశీలిస్తాను. పూల సుబ్బయ్యగారు గ్రామాధికారుల వ్యవస్థ మార్చడం గురించి చెప్పారు. నేను ఆ విషయం ఎప్పుడు చెప్పినట్లు లేదు. అయినా నేను ఆత రికార్డ్సు వెరిఫయ్ చేస్తాము. ఫారెస్టు ల్యాండ్సు గురించి చెప్పారు. వాటి విషయంలో భారత ప్రభుత్వం నుంచి ఖచ్చితమైన ఆదేశాలు ఉన్నాయి. ఫారెస్టు ల్యాండ్సులో ఎవ్వరూ ఎన్‌క్రోచ్‌మెంట్స్ చేయకూడదని మనవి చేస్తున్నాను. కాసనసభ్యుల దృష్టికి కూడా ఈ విషయం తీసుకువచ్చి వారి అందరి సహకారం కూడా కోరుతున్నాను. ఫారెస్టులలో పోడు వ్యవసాయం అని ఒకటి, రెండు సంవత్సరాలు చేసుకొనే పద్ధతి ఉంది. అటువంటి వాటివల్ల మన అటవీ సంపదను పెంచుకోలేము, అంజనేయులుగారు పాస్‌బుక్స్ విషయం అన్నారు. ఇంకా 18 లక్షల పాసు ఇవ్వాలి. 28 లక్షలు ప్రింటింగ్‌కు ఇచ్చాము. త్వరలో పూర్తి చేస్తాము. విఠల్ రెడ్డిగారు భూసంస్కరణల విషయం చెప్పారు. దానికి కేబినెట్ సబ్‌కమిటీ వేశారు. ఆలోచించి తరువాత సభ ముందు పెడతాము. కొండలరావుగారు ట్రయిబల్ ఏరియాలో రిజిస్ట్రేషన్ గురించి చెప్పారు. దానిని వివరంగా పరిశీలించి సహాయం చేస్తాము. (శ్రీ)పతిరావుగారు పాస్ బుక్స్ మీద బ్యాంక్సులో లోన్సు ఇచ్చే విషయం చెప్పారు దానికి వార్లమెంటు చట్టం చేయవలసి ఉంటుంది. భారత ప్రభుత్వాన్ని మనం అడగడం జరిగింది. ఆ చట్టం వచ్చినప్పుడు లోన్సు ఇవ్వడం జరుగుతుంది. కోపరేటివ్ బ్యాంక్సుకు సంబంధించినంత వరకు కోపరేటివ్ చట్టంలో ఈ ప్రొవిజన్ పెట్టడం విషయం ఆలోచిస్తాము. సమ్మయ్యగారు అర్బన్ ల్యాండ్ సీలింగ్ చట్టం విషయం చెప్పారు. దాని గురించి తరువాత మాట్లాడే అవకాశం ఉంది. అప్పుడు మాట్లాడవచ్చు. రామారావుగారు వేదల గుడిసెల గురించి చెప్పారు. ప్రభుత్వ పాలసీ-ఎక్కడ ప్రభుత్వ ల్యాండు ఉంటే అది, లేకపోతే వేరే ల్యాండు ఎక్వయిర్ చేసి వేద వారికి ఇవ్వాలని. కానీ ఎక్కడన్నా ఎన్‌క్రోచ్‌మెంట్స్ ఉంటే వాటి మీద చట్ట ప్రకారం చర్య తీసుకోవలసి ఉంటుంది. వారికి వేరే దగ్గిర ఇవ్వడం జరిగింది. తిరిగి కావాలంటే నేను పరిశీలిస్తాను. 6-10 p.m.

(శ్రీ) జి. రాజారాం :— అధ్యక్షా, నా డిమాండుపైన గౌరవసభ్యులు ఎవరూ కూడా ఒక కట్ మోషన్ ఇవ్వలేదు. అంటే అందరూ సంతృప్తికరంగా ఉన్నారని అందుకొరకు వారికి నా ధన్యవాదాలు తెలుపుతున్నాను. ఈ డిమాండును పాస్ చేయాలని కోరుతున్నాను.

శ్రీ యం. మాణిక్‌రావు :— అధ్యక్షా, ఈ రెండు రోజులలో 88 మంది మాట్లాడారు. ఈ 88 మందిలో కొంతమంది వ్యవసాయ శాఖామాత్యుల దర్శనము చేసుకొని, తరువాత రెవెన్యూ మినిష్టరు గారి దర్శనము చేసుకొని, అది అయినాక షుగర్, సివిల్ సప్లయిస్ మినిష్టరుగారి దర్శనము. అలసిపోయాక ఎక్సయిజ్ డిపార్టుమెంటుకు వెళ్లారు. అక్కడ అయినాక లాస్ట్‌కి రెండురోజుల నుంచి ఏమైనా చెపుతారనుకున్నాను. 88 మందికి విశ్వాసము ఏమిటంటే రాష్ట్రంలో ఎక్కువగా ఆదాయము వచ్చేది ఈ ఒక్క శాఖకేనని, చక్కగా చేస్తున్నారు, చేసే అవకాశం ఇవ్వాలని అనుకుంటున్నారని నేను వారందరికి ధన్యవాదాలు చెపుతున్నాను. ప్రత్యేకంగా ముగ్గురుసభ్యులు సలహాలు ఇచ్చారు. ఈ రాష్ట్రానికి 41 శాతం కమర్షియల్ టాక్సెస్ నుంచే వస్తుంది. ధరలు పెరగడం వల్ల, కమర్షియల్ టాక్సు ఆక్టులో కొన్ని మార్పులు ప్రవేశపెట్టడం వల్ల రెవెన్యూ బాగా పెరుగుతోంది. ఈ సంవత్సరం కనీసం 28 శాతం రెవెన్యూ పెరిగింది. ఈ సంవత్సరం రు. 275 కోట్లు టార్గెటు ఎచీవ్ అవుతుంది. ఇది సరిపోదు ఇంకా ఎక్కువ ఆదాయం చేయాలని ఆలోచించడం జరిగింది. రెండు మూడు మాసాలలో 4, 5 డివిజన్లలో పరిస్థితి గమనుకొని—మీ అందరికి తెలుసు రాయలసీమలో కరువు. మా టార్గెటు రు. 15 కోటు అయితేమూడు నాలుగు కోట్లు తగ్గింది. ఈ రోజు రాయలసీమలోనూ, తెలంగాణాలోనూ కరువులేకుండా ఉంటే రు. 270 కోట్ల కన్నా ఎక్కువ పోయే అవకాశం ఉంది. ఈ కారణం వల్ల అక్కడక్కడ షార్టుఫాల్ అయింది. But we have achieved the total target ఈ డిపార్టుమెంటులో—ప్రత్యేకంగా గ్రామాలలో ఫీల్డు ఆఫీసర్సు ఉంటారు. ప్రతి తాలూకాకు ఒక ఎసిటివో లేకపోతే డిసిటివో ఉండాలని చెప్పి రెండు మూడు తాలూకాకు ఒక ఆఫీసరు ఉంటే సరిపోదని వారం క్రిందటే ముఖ్యమంత్రిగారితో, ఫైనాన్సు మంత్రిగారితో, వారి డిపార్టుమెంటు వారితో మాట్లాడడం జరిగింది. దీనికి రు. 88 లక్షలు ఫీల్డుస్టాఫ్ కోసం ఖర్చవుతుంది. ఈ ఫీల్డుస్టాఫ్ — ఎసిటివోస్, డిసిటివోస్ 80, 70 మందిని వేసిపెంచే అవకాశం ఉంది. ప్రతి తాలూకాకు ఎసిటివో అవసరం. ఉండాలి అనే ఉద్దేశము ప్రభుత్వానికి ఉంది. భారీ అండ్ మీడియం ఇండస్ట్రీస్ నుంచి చిన్న చిన్న ఇండస్ట్రీస్ ఉన్నాయి. చిన్న చిన్న చేతివృత్తుల వారి మీద కూడ కమర్షియల్ టాక్సెస్ పెట్టడం వల్ల వారికి చాలా బాధ కలుగుతోంది. ప్రభుత్వం స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ పట్టికుల్లోకి భారీ మీడియం ఇండస్ట్రీస్‌లో ఉన్న వారికి రిలీఫ్ ఇవ్వాలనే ఆలోచన ఉంది. ఈ మార్కెట్ యార్డ్‌లలో గాని, రైస్ మిల్స్ పరిధిలోగాని ఉన్న స్టాఫ్ సరిపోకపోతే ఒక్కొక్క సర్కిల్‌కి అక్కడ ఉన్న వారు రైస్ మిల్స్ తీసుకుంటారు కాబట్టి ఫీల్డు స్టాఫ్‌ను పెట్టుకుంటే దాని వల్ల కూడా రెవెన్యూ పెరుగుతుందనే ఉద్దేశం మాకు ఉంది. ఈ రెండున్నర మాసాలలో హైదరాబాదు నగరములో డివిజన్ 1, 2, 3 లలో ఎన్‌ఫోర్స్‌మెంట్స్ స్క్వాడ్స్ పెట్టాము. దాని వల్ల ఇంకా, ఇవన్నర రూపాయలు కొన్ని రోజులలో వచ్చింది. మొత్తము రాష్ట్రములో ఒక ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్

పెట్టాలనే ఆలోచన ఉంది. ఎవేజను జరుగుతోందని గౌరవసభ్యులు చెప్పారు. పత్రికలలో వచ్చింది. దీనిని ఎట్లా చేయాలి we can control to some extent ప్రభుత్వానికి ఉద్దేశం ఉంది. రెండు మూడు మాసాలలో స్టాఫ్ రికూట్‌మెంటు అయ్యాక చేస్తామని చెప్పి మనవి చేస్తున్నాను. డిపార్టుమెంటల్ సెక్యూరిటీ ఇనిస్టిట్యూట్స్ ఉన్నాయి. పని చేసే వారికి కొన్ని విషయాలు చెపుతున్నాము. వాని రెండే డిమాండ్సు ఉన్నాయి — నెంబరు. 10, 50. so far we are collecting Rs 19.25 crores రు 22 కోట్లకు ఎంటర్ టెయిన్‌మెంటు టాక్సు వెళ్లాలనే ఆలోచన ఉంది. ఎవేజన్ జరుగుతోందని ఈ వారం, పది రోజులలో పత్రికలలో చదివాము. హైదరాబాదు సిటీలో 6 థియేటర్స్ మీద రెయిడ్ చేశాము. మూడు రోజుల క్రిందటే ఒక థియేటర్ మీద రెయిడ్ చేశాము. దీని వల్ల ఆదాయం పెరుగుతూ ఉంది. ఈ డిపార్టుమెంటులో అక్కడక్కడ కరప్షను ఉందని చెప్పి ఈ రెండు రోజులలో నాకు సభ్యులు చెప్పారు. డిపార్టుమెంటులో పూర్తిగా లేదని నేను అనడం లేదు. కాని దానికి మీ సహాయం, సహకారం ఉంటే తప్పక రూపుమాపుతామని మనవి చేస్తున్నాను. ఈ టాక్స్ ఎవేజన్‌కు మరి తెలంగాణాలో ప్రత్యేకంగా అగ్రికల్చరల్ మార్కెట్ కమిటీలు ఉన్నాయి. వీటిని కంట్రోలు చేస్తున్నాము. మార్కెటు కమిటీలు లేని చోట్ల కొన్ని ఇబ్బందులు ఉన్నాయి. కొత్త కమిటీలు వస్తున్నాయి. వీటివల్ల టాక్స్ కలక్షను పెరుగుతుందని మనవి చేస్తున్నాను, ఈ సంవత్సరం 275 కోట్లు రూపాయలు. బహుశా దీనిని రు. 320 కోట్లు పోయేలా కలక్టు చేస్తామని చెపుతూ, 38 మందికి ధన్యవాదాలు చెపుతూ, ఈ డిపార్టుమెంటు మీద విశ్వాసము ఉంచి కట్ మోషన్స్ లేకుండా అన్నిటిని విత్‌డ్రా చేసుకొని ఈ డిమాండును మంజూరు చేయాలని కోరుతున్నాను.

(శ్రీ) బి. నిరంజన రావు :— కమర్షియల్ టాక్సు ఆఫీసర్సుగా సెక్షన్ ఆఫీసర్సును తీసుకోవాలని ఉంటే ఎక్కువ స్కేల్‌లో ఉన్న అసిస్టెంటు సెక్రటరీస్ టు గవర్నమెంటును ఎందుకు తీసుకోవాలి. వీరు ఎక్కువ స్కేలులో ఉన్నారు. సెక్షన్ ఆఫీసర్సును సిటిజోన్‌గా తీసుకుంటే బాగుంటుంది.

(శ్రీ) కె. వెంకటరామయ్య :— కమర్షియల్ టాక్స్ అఫిషియల్స్ ఔట్ సైడ్ డి బిజినెస్ అవర్స్ దాడి చేస్తున్నారు. రాత్రి పూట, తొమ్మిది గంటలు దాటాక బిజినెస్ ప్రెమిసెస్ కాని గోడౌన్స్ గాని చెక్ చేయకూడదు, అటు వంటి ఆదేశాలు ఇస్తారా?

(శ్రీ) యల్. ఆంజనేయులు :— పంపాబాద్ చెక్ పోస్టు దగ్గర ఇరుప్రక్కల వాహనాలు అపుతూ ఉండడం వల్ల వచ్చే పోయే వాహనాలకు ఆటంకం కలుగుతోంది. దీనిని నివారించడానికి ఆలోచన ఏమైనా ఉందా?

(శ్రీ) బి. రామారావు :— మోటారు స్పేర్ పార్టుస్ పైన మనరాష్ట్రములో ఇతర రాష్ట్రముల కన్నా యన్.టి.లో తేడా ఉంది. ఇక ఛార్జీ పైరు కావాలంటే రు. 450, రు. 460 ఎక్కువ అవుతోంది. మద్రాసులో అయితే తక్కువ.

మద్రాసులో 8 శాతం యస్‌టి అయితే ఇక్కడ 16 శాతం యస్‌టి దీనిని తగ్గించే ఏర్పాటు చేస్తారా? ఇండస్ట్రీస్ పెట్టినవారు కొన్ని రాష్ట్రాలలో 8 నుంచి 5 సంవత్సరాల వరకు వారి ప్రొడక్ట్స్ మీద యస్‌టి వేయడం లేదు. అటువంటి ఆలోచన చేసి ఇక్కడ కూడా తగ్గిస్తారా?

శ్రీ పూల సుబ్బయ్య :- మినిస్టరుగారు విశ్వాసం కోరారు. వారు మినిస్టరు అయిన తరువాత రోజుకు కోటి రూపాయల టాక్స్ ఏవేజను జరుగుతుందని స్టేట్ మెంటు ఇచ్చారు. వారు టాక్స్ ఏవేజ్ లేకుండా కలక్టు చేసినట్టయితే కరువు ప్రాంతాలలో పెచ్చించడానికే ఉపయోగపడుతుంది అందువేత పకడ్‌బందిగా వసూలు చేస్తారా? పెల్లం విషయంలో రాయితీ ఇచ్చి యస్‌టి తొలగిస్తామని ప్రభుత్వం చెప్పింది. ఇది ఏమైనా ఆలోచిస్తారా?

6.20 p.m. శ్రీ యం. మాణిక్‌రావు :— సెక్షను ఆఫీసర్లను, సూపరిటెండెంట్స్‌ను ఎ.సి.టి.ఓ.లుగా కన్సిడర్ చేయాలని నిరంజనరావు గారు చెప్పారు. ఇతర రాష్ట్రాలలో గాని, మన రాష్ట్రంలో గాని, సెక్రటేరియట్ సర్వీసెస్‌కు డైరెక్టరేట్ సర్వీసెస్‌కు వ్యత్యాసం వుంది. సెక్రటేరియట్ స్టాఫ్‌కు మొదటి నుంచి కొంత ప్రివిలేజ్ ఉంది. కాని ఈ విషయంలో ఒక రేపియో పెట్టాం, అంతే కాని వేరే వ్యత్యాసం ఏమి లేదని మనవి చేస్తున్నాను ఇకపోతే షంషాబాద్ వద్దనున్న చెక్‌పోస్ట్ వద్ద లారీలు నిలబడడం వల్ల ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతున్నదని మిత్రులు అంజనేయులు గారు చెప్పారు. చెక్ పోస్టులు ఉన్న ప్రాంతాలలో రెవెన్యూ డిపార్ట్‌మెంటు వుండి కొంత భూమి తీసుకొని ట్రాఫిక్‌కు అంతరాయం కాకుండా చేయాలనే విషయం పరిశీలనలో ఉంది. దానికి కొంత సమయం పడుతుందని మనవి చేస్తున్నాను. ఇక పోతే రామారావు గారు మాట్లాడుతూ పెర్లు, టూత్‌పౌడర్ విషయంలో మాఫీ ఇవ్వాలని చెప్పారు. పైర్ వుమరియు టూత్‌పౌడర్ విషయంలో తమిళనాడులో 10.5 కేరళలో 9.5 మనకు 18 ఉంది. ఈ విషయంలో పైర్ మాన్యుఫాక్చరర్స్ నుండి రిప్రజెంటేషన్స్ కూడా వచ్చాయి. ఆ విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉంది. ప్రక్కనున్న రాష్ట్రాలలో ఉన్న రేట్స్‌ను కూడా దృష్టిలో పెట్టుకొని ఆలోచన చేస్తున్నాం. We are thinking.

శ్రీ వి. రామారావు:— ఇండస్ట్రీస్‌కు ఇతర రాష్ట్రాలలో 8, 4 సంవత్సరాలు ఎగ్జెంప్షన్ ఇస్తున్నారు, కాబట్టి మన రాష్ట్రంలో కూడా ఇవ్వాలి.

శ్రీ యం. మాణిక్‌రావు :—మహారాష్ట్రలో ఇతర రాష్ట్రాలలో 8 సంవత్సరాలు 5 సంవత్సరాలు సేల్స్ టాక్స్ కట్టకుండా ఇండస్ట్రీస్‌కు కొన్ని ఇన్సెంటివ్స్ ఉన్నాయి, The total sales tax— that also we are considering. We are thinking to give in backward area, it is not generally to all places. పేక్‌వర్డ్ ఏరియాస్‌లో ఆ విధంగా చేయాలని ఉంది కాని అన్ని ప్రాంతాలకు కాదు.

(శ్రీ పూల సుబ్బయ్య:— బెల్లం మీద సేల్స్ టాక్స్ తొలగిస్తామని ప్రభుత్వం చెప్పింది, కాబట్టి దానిని తొలగిస్తారా? ఇక పోతే ఇక్కడ రోజుకు ఒక కోటి రూపాయల వరకు సేల్స్ టాక్స్ ఎవేషన్ జరుగుతుందని వారు స్టేట్ మెంట్ ఇచ్చారు. కాబట్టి మరి ఆ సేల్స్ టాక్సును వసూలు చేసి కరువు ప్రాంతాలలో వెచ్చిస్తారా?

(శ్రీ యం. మాణిక్ రావు :— రోజుకు ఒక కోటి రూపాయలు అంటే వంవత్సరానికి 360 కోట్లు ఎవేషన్ జరుగుతున్నదంటే మనం ఎటుపోతున్నాం. కాబట్టి ఇది సరికాదు. It has been wrongly printed. I have not said.

Sri Poola Subbiah:—You have not contradicted. So it goes without saying.

Sri M. Manik Rao:— I have contradicted. It has come in some papers. వేరేచోట రాలేదు. Even now I assure the House that definitely I have decided to plan for Hyderabad city. If there is separate directorate definitely we are going to get some revenue. ఎందుకంటే ఈ రోజు తమిళనాడులోగాని, మహారాష్ట్రలోగాని ఎన్‌ఫోర్స్‌మెంటు డైరక్టరేట్ వపరేటుగా పెట్టారు. అదే పాట్నాలో ఎన్‌ఫోర్స్‌మెంటు డైరక్టరేటు ఇక్కడ కూడా వపరేటుగా పెట్టాలని చేస్తున్నాం. ఒక్క 20,26 రోజులలో చిన్న స్టాఫ్ ద్వారానే కనీసం 4 ఈ. రెండు 4 ఈలదాకా కలెక్ట్ చేశాము. ఇక బెల్లంగురించి వారు చెప్పారు, సేల్స్ టాక్సు పెంచాలనే ఆలోచనేవుంటుంది కాని తగ్గించాలని ఆలోచన లేదు

Sri Poola Subbaiah :—It was an assurance given on the floor of the House.

Sri M. Manik Rao :— I will go through the record. I am not denying. If the record is there, I will look. I am not promising even if it is on the record. I will consider the whole thing.

చైర్మన్ :—రాత్రిపూట వారాంట్ మెంటు జరుగుతున్నదని వేంకట్రామయ్య గారు అంటున్నారు.

(శ్రీ కె. మాణిక్ రావు:— మా ఎస్టాబ్లిష్‌మెంటు రాత్రిపూట పనిచేస్తుంది.

Sri K. Venkatartmajah: —According to rules, they cannot inspect.

(శ్రీ యం. మాణిక్ రావు :— హైదరాబాదు, విజయవాడ వంటి పట్టణాలలో దుకాణాలు ఒకచోట, ఇండ్లు మరొకచోట ఉంటాయి. హైదరాబాదులో చూస్తే అబిడ్స్‌లో దుకాణాలు ఉంటే వారి ఇండ్లు పత్తర్ గట్టీలోనో ఉంటాయి. కాని జాలూకా హెడ్ క్వార్టర్సులో ముందు దుకాణాలూ, వాటి వెనుక ఇండ్లు

ఉంటాయి దుకాణంలోకి పోవాలంటే వెనుకనుంచైనా రావాలి. ముందు నుంచైనా పోవాలి. ఆ విధంగా రాలిపూట పోవాలని నేను అనుకొని కొన్ని చోట్ల రాలిపూట పోలేనే దొంగకుక్కాయి, పగటిపూట దొరకవు.

శ్రీ టి. వెంటస్వామి :—అధ్యక్షా, రెవెన్యూ తరువాత ముఖ్యమైన సబ్జక్టు సివిల్ సప్లయిస్. సివిల్ సప్లయి శాఖకు రు. 6 కోట్ల 7 లక్షల 55 వేల బడ్జెట్ డిమాండును ప్రతిపాదించిన సందర్భంలో చాలా మంది గౌరవ సభ్యులు మాట్లాడారు. సివిల్ సప్లయిస్ డిపార్టుమెంటు సక్రమంగా పనిచేయడం లేదని, బ్లాక్ మార్కెటింగ్ పెరిగిపోతున్నదనీ చాలా మంది సభ్యులు మాట్లాడారు అన్నారు. ఇప్పుడు ఉండే విషయం మాత్రం నేను సభ్యులకు మనవిచేస్తున్నాను. దాదాపు 40 వేల టన్నుల బియ్యం మన రాష్ట్రంలో ఫెయిర్ ప్రైస్ షాప్స్ ద్వారా అమ్మడం జరుగుతున్నది. మొత్తం రాష్ట్రంలో దాదాపు 25 వేల ఫెయిర్ ప్రైస్ షాప్స్ ఉన్నాయి. వాటిద్వారా పంపిణీ చేయడం జరుగుతున్నది. అది కూడా గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ద్వారా రైస్ మీసుకొని పంపిణీ చేయడం జరుగుతున్నది. అంతేకాక 14, 500 మెట్రిక్ టన్నుల గోధుమలు మన రాష్ట్రానికి ఇస్తారు. అందులో 8 వేల మెట్రిక్ టన్నులపై చిలుకు ఫ్లోర్ మిల్స్‌కు ఇవ్వడం జరుగుతున్నది. ప్రజలకు 4 వేల మెట్రిక్ టన్నులకు పైగా డిస్ట్రిబ్యూట్ చేయడం జరుగుతున్నది. ఇకపోతే చక్కెర విషయంలో కూడా గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుంచే ఆర్డర్స్ వచ్చిన తరువాతనే 21 వేల టన్నుల చక్కెర డిస్ట్రిబ్యూషన్ సిస్టంలోకి తీసుకువస్తాము. ఇకపోతే ఎడిబుల్ విషయం తీసుకొంటే పోయిన సంవత్సరం ఆగస్టు వరకు 10 వేల టన్నుల వరకు దొరుకుతూ ఉండేది. ఈ వేళ పొద్దుగూకు కూడా ఈ విషయం మాట్లాడినాం. ఇక్కడ కూడా చర్చకు వచ్చింది. ఒక్కసారే 2 వేల టన్నులకు తీసుకువచ్చారు మళ్లీ ఫిబ్రవరి నెలలోపోయి 2 వేల టన్నులు తీసుకురావడం జరిగింది. డిస్ట్రిబ్యూషన్ తగ్గినందువల్ల ఎడిబుల్ ఆయిల్స్ ధర పెరిగిన మాట నిజమే, అందులో ఏమి అనుమానం లేదు. ఈ విషయం గురించి వెంకయ్య నాయుడుగారు కూడా మనవి చేసారు అది నిజంగా వచ్చినట్లయితే రేట్స్‌ను కంట్రోల్ చేయడానికి వీలుగా ఉండేది. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఫారిన్ నుంచి తెప్పించుకొనే పామోలిన్ ఆయిల్ కోటా తగ్గినందువల్ల మనకు కూడా తగ్గించి వేసారు. బెంగాలుకు 5 వేల టన్నులు ఇస్తుంటే మన రాష్ట్రానికి 4,200 టన్నుల వరకు ఇస్తున్నారు. కర్ణాటక, తమిళనాడు, తదితర రాష్ట్రాలకు మన కన్నా తక్కువ ఇస్తున్నారు, కొన్ని చోట్ల 2 వేల టన్నులు కూడా లేదు. కాని అక్కడ కూడా ధర పెరిగిపోయింది. ఇకపోతే కిరోసిన్ విషయం కూడా మాట్లాడారు. ఈ విషయంలో కూడా పొద్దుగూకు ఒక ప్రశ్నకు సమాధానం చెప్పాను 85 వేల లీటర్స్ కిరోసిన్ మనకు ఇస్తున్నారు కాని మనకు 40 వేల లీటర్లదాకా అవసరం ఉంది. కాబట్టి అక్కడికక్కడ సరిపోతున్నది. అదే విధంగా 85 వేల లీటర్ల డీజిల్ ఆయిల్ మనకు ఇవ్వడం జరుగుతున్నది. దానికి కొరత లేదు, ప్రజలకు బాగానే దొరుకుతున్నది. ఈ అరు కూడా ఎసెన్షియల్

కమిటిస్ కింద గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుండి తీసుకొని పాపులచ్చారా సరఫరా చేయడం జరుగుతున్నది ఇక్కడే సభ్యులు మాట్లాడుతూ ఎడిబుల్ ఆయిల్స్ ధర ఎందుకు పెరిగిపోతుందని అన్నారు. నేను ఇంతకు ముందే చెప్పాను ఈ హౌస్‌లో కూడా మనవిచేసాను. ఇది మన రాష్ట్రంలోనే కాదు భారత దేశం మొత్తంలోనే ఎడిబుల్ ఆయిల్స్ తక్కువగా ఉన్నాయి అందులోనూ డ్రాట్ కండిషన్ వచ్చినందువల్ల ఎడిబుల్ ఆయిల్ తక్కువవుతూ ఉంది ఫారిన్ కంట్రీస్ నుంచి తెప్పించిన మాట గౌరవ సభ్యులకు తెలుసు. అందులో మరకు ఇంకా తగ్గడం వచ్చింది. ఒక నెలలో 10 వేల టన్నులు తెచ్చిన రాష్ట్రం ఇప్పుడు 2 వేల టన్నులకు దగ్గరగానే రావడం విపరీతంగా పెరిగిన మాట నిజమే. దానికి డిస్ట్రిబ్యూషన్ సిస్టములో కూడా చాలా లోటుపాట్లు ఉన్నాయి అందువల్లనే ఆ విషయంలో మేము చర్య తీసుకున్న మాట గౌరవ సభ్యులకు తెలుసు. కాంట్రాక్ట్ పోయిన తరువాత ఎందుకు కారని వెంకయ్యనాయుడుగారు యివ్వాళ ఉదయం మాట్లాడుతూ అన్నారు. వారు చేసినటువంటి తప్పులు పట్టింది మాత్రం మేము. చర్య తీసుకోవడానికి వీలు లేదు. ఏది తీసుకున్నాగాని 6.30 p.m.
వారు కోర్టు హాయం తీసుకొని ఆపుకుంటూ సంవత్సరాల కొలదీ చేస్తున్నారు. నేను వచ్చిన తరువాత నేను చూచాను ఎన్నో ఉన్నాయి సివిల్ సప్లయిస్ డిపార్టుమెంట్‌లో ఉండే పొరపాట్లు నేను ప్రశ్నల సందర్భంలో చెప్పినాను ఎన్నోసార్లు నాకు యిచ్చిన రిప్రజంటేషన్ ఫైనల్ రిపోర్ట్ కాన్ఫరెన్సులో కూడ నేను చెప్పే ప్రయత్నం చేశాను. ఇందులో ఉండేటటువంటి చెడు విషయాలను దూరం చేయాలని ప్రయత్నం చేస్తూ ఉంటే కూడ మెంబర్స్ సహించడం లేదు మాటి మాటికి ఒక పదం నేర్చుకున్నారు కరప్షన్. కరప్షన్. కరప్షన్. హౌస్‌లో యింకొకటి నడవనే నడవదు నేను 20, 25 సంవత్సరాలు అసెంబ్లీలో పార్లమెంట్‌లో సభ్యుడిగా ఉన్నాను. సిస్టమాటిక్‌గా ఫాక్ట్ అండ్ ఫిగర్స్‌తో కరప్షన్‌ను పూర్తిగా చేస్తూ మాట్లాడితే అసెంబ్లీ స్టాండర్డు పెరుగుతుంది. ఏ మంత్రివర్యులను తీసుకొన్నా కరప్షన్ అంటూ ఉంటారు నేను వచ్చిన తరువాత రెండు కోట్ల రూపాయల వరకు పట్టాము. ఎంతో మందిని అరెస్ట్ చేశాము. వారు స్టాక్స్ ఎక్కడెక్కడ పెట్టినా గాని బినామీలు వారు గట్టిగా పని చేసి పెట్టెటటువంటి ప్రయత్నం చేసి మార్కెట్‌లో ఆ వస్తువులు తీసుకువచ్చే ప్రయత్నం చేశాము. మెంబర్స్ అవన్నీ చదువుతూ ఉన్నారు. మళ్ళీ కరప్షన్ అంటున్నారు. ఏదైనా ఫాక్ట్స్ అండ్ ఫిగర్స్ తీసుకొని డిపార్టుమెంట్‌లో ఈ కరప్షన్ వున్నది దీనిని దూరం చేయమని సజెషన్ యిచ్చినట్లయితే తప్పకుండా చేస్తాము. మెంబర్స్ ఒకటే పాట పాడతారు. మంత్రులు మంత్రులు. మంత్రులకు సంబంధం లేదని ఎంత గట్టిగా చెప్పినా గాని అంటూ ఉంటారు. అది మంచిది కాదు.

శ్రీ ఎన్. ఎస్. ఎస్. రెడ్డి :—కరప్షన్ నేషనలైజ్ చేయండి.

శ్రీ జి. వెంకటస్వామి :—బెంగాల్‌లో కేరళలో కాలేదు. ఇక్కడ నేషనలైజ్ అవుతుందా ? బెంగాల్, కేరళలో చేసి యిక్కడ డిమాండ్ చేయండి.

చూస్తాము. ప్రైసెస్ పెరుగుతున్నాయి. ప్రతి ఎసెన్షియల్ కమోడిటీ ప్రైస ఎందుకు పెరుగుతున్నది. కారణాలు వెతకాల్సిన అవసరం ఉన్నది. విరల్ రెడ్డి గారికి, రాజేశ్వరరావుగారికి తెలుసు. దేశంలో ఎంతో ఎక్కువ ప్రైస్ రెయిజ్ ఎందుకు అవుతున్నది పెట్రోల్ మెయిన్ ఎనర్జీ. దాని ప్రైస్ పెరిగిన కొద్ది యిక్కడనే కాదు. మొత్తం ప్రపంచమంతటా యిన్ఫ్లేషన్ వస్తున్న విషయాన్ని మనం చూస్తున్నాము. చదువుకున్నవారు, ఎకనామిస్ను కాపాడే టందుకు మాట్లాడే వాళ్లలో గుప్పిడన్ని మంది అడుగులు మంచి నేను ఉన్నానని చెబుతున్నాను. కొన్ని ఎక్కడున్నాయని దానిని తీసివేసేటందుకు నేను హామీ యిస్తున్నాను. నాకు అది సాధ్యం కాదని దానిని పట్టి శిక్ష చేయకుండా ఉంటే నేను కాబినెట్‌లో ఉండనని మనవి చేస్తున్నాను ఇండస్ట్రీలో డిజేకరణన్‌ను ఎట్లా దూరం చేయాలని రాత్రింబవళ్లు ఆలోచన చేస్తున్నాను తుమ్ముంగం అని ప్రొద్దుగల చూడగానే అయ్యేది కాదు. ఇక్కడ మేము ఏ యాక్షన్ తీసుకోగానే హైకోర్టుకు పోతారు. ఎంప్లాయీస్ మీద యాక్షన్ తీసుకుంటే యూనియన్ ద్వారా కోర్టుకు పోయిస్తే తీసుకి వస్తారు. ఈ రెండూ లేకుండా చేయండి అసెంబ్లీలో పాస్ చేయండి. ఒక్క బిల్లులో క్లిన్ ఎడ్మినిస్ట్రేషన్ యిస్తాను, ఎక్కడ ఎసెన్షియల్ కమోడిటీస్ పట్టుకొన్నా కోర్టులో పోయిస్తే తీయకుండా చేయండి. చట్టం తేవడానికి ఆలోచన చేస్తున్నాము. అది లేనట్లయితే ఎసెన్షియల్ కమోడిటీస్ కంట్రోల్ చేయడం కష్టమని మనవి చేస్తున్నాను. ఇన్ని రోజుల నుంచి యిన్ని వేల కేసులు తీసుకొన్నారు, వేరే రాష్ట్రానికి పంపించినారని పట్టుకుంటే, హైకోర్టుకు అయిదుగురు పోయారు. హైకోర్టులో వేరే అడిగారు. విడుదల అడిగారు. ఒక హైకోర్టు బెంచ్ విడుదలను రిజెక్ట్ చేసినది, రెండవ బెంచ్ విడుదల చేసినది. అంతే కాదు హోటల్ ప్రైసెస్ మీకు తెలుసు. హోటల్ ప్రైసెస్ ఫిక్స్ చేయాలని అప్పీ తెచ్చి హోటల్ మాట్లాడి హోటల్ ప్రైసెస్ ఫిక్స్ చేసిన తరువాత ఏడుగురు హోటల్ వారు కోర్టుకు పోయారు. తెల్లవారెవరకు స్టే తీసుకవచ్చారు. ఆ ఏడుగురు హోటల్ వారు మేము టూరిజం క్రింద ఉండే వారము టూరిజం హోటల్‌కు ఎక్కువ రేట్స్ ఉండాలి, ప్రైసెస్ రెయిజ్ చేయాలి అన్నారు. కోర్టు నుంచి విత్‌డ్రా చేయండి. మీ రేట్స్ స్టాండర్డ్ మేము ఫిక్స్ చేసాము అన్నాము. మేము ఫిక్స్ చేసిన రేట్స్ మీద ఎంతకం పెట్టారు చేస్తాము అన్నారు. కోర్టులో విత్‌డ్రా చేయలేదు. నెలరోజులు నడిపించి మరీ యింక్రీజ్ చేశారు. మీరు అంటే కోర్టులో స్టే ఆర్డరు. ఎట్లా ? ప్రభుత్వాన్ని గట్టిగా నడిపించి వీరిని హైలో వేసి కంట్రోల్ చేయాలనే ఉద్దేశ్యంతో మేము పోతూ ఉంటే ఒక దిక్కు కోర్టు స్టే యిస్తారు. ఉద్యోగులపై చర్య తీసుకుంటాము అంటే ఎసోసియేషన్ వస్తుంది. ఎసోసియేషన్ పోతే కోర్టు స్టే ఆర్డరు వస్తుంది. వారిని సస్పెండ్ చేయలేము డిస్‌మిస్ చేయలేము. ఇవన్నీ ఉన్నా చట్టాల ప్రకారంగా చేసుకుంటూ పోతూ డిపార్టుమెంటులో ఉండే కరప్షన్‌ను. సమాజంలో ఉండే కరప్షన్‌ను దూరం చేయాలని ఆలోచన చేస్తున్నాము. వీరప్పన్‌ను మార్కులు తీసుకుని

ఎసెన్షియల్ కమోడిటీస్ వరకు కోర్టుకు పోయే ఎందుకు లీలు లేదనే చట్టానికి అప్పో జిషన్ వారు సహాయం చేసినట్లయితే అన్ని పైసలతోనే పైసిస్ కంట్రోల్ చేయగల్లుతున్నాము, బాకు మార్కెటీర్సును పట్టి పే పైసిస్ పెరగకుండా చేస్తామని మనవి చేస్తున్నాను. మెంబర్స్ ఎంతోమంది మాట్లాడారు ఓంకార్ గారు, రాజేశ్వర రావుగారు. పూల సుబ్బయ్యగారు, విరల్ రెడ్డిగారు, చిన్న మల్లయ్యగారు, వెంకయ్యనాయుడు గారు, యింకా ఎంతో మంది మాట్లాడారు వారంతా మాట్లాడిన పాయింట్స్ చేసినది ఒకటే. డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ బాగాలేదని. అది కరెక్టు. నేను మాకాను అర్బన్ ఏరియాలో సిస్టమాటిక్‌గా కార్డ్సు పైన యిచ్చే మాట నిజమే. గ్రామాలలో ఉన్న లోటు పాట్లన్నీ నేను ఒప్పుకుంటాము. అక్కడ ఉండే తాసిల్దారు చేస్తున్న పనులు సక్రమంగా లేవని విషయాన్ని ఈ ఫ్లోర్ మీద ఒప్పుకునేటంత ధైర్యంగా ఉన్నాను. మొత్తము సిస్టమును మార్చాలనే ఉద్దేశ్యంతో మెంబర్స్‌కు వాయిదా యిస్తున్నాను ఇప్పుడు ఏ సిస్టమ్ ఉన్నదో ఆ సిస్టమ్ బాగా లేదు. దానిలో సంస్కరణలు తీసుకురావాలనే ఉద్దేశ్యంలో ఉన్నాను గ్రామ గ్రామాలకు చక్కెర పోవాలి, ఆయిల్ పోవాలి. గోధుమలు, బియ్యం యివన్నీ పోయేటట్లు ఆలోచన చేస్తున్నాము. అవన్నీ బందోబస్తు చేయాలన్నట్లుగా, ఆలోచన చేస్తున్నాము 5 టోన్స్ చేసి ఆయిల్ డిస్ట్రిబ్యూషన్ ఉండేది. షుగర్ డిస్ట్రిబ్యూషన్ ఉండేది, దానిని మార్చివేసి నార్మల్‌లో వెయ్యడం మొదలు పెట్టాము. వారి కాంట్రాక్టు ఖతం కాగానే 5 టోన్స్‌కు బదులు, 28 జిల్లాలకు—జిల్లా జిల్లాకు ట్రాన్స్‌పోర్టు కాంట్రాక్టు చెండరు కాల్ చేసి వారు అయిల్ తీసుకువచ్చి కలెక్టరుకు ఒప్పజెప్పి కలక్టరు సలహాకు తీసుకోవాలని రూల్ పెట్టి ఆ కంట్రాక్టు ఏడుదల చేశాము. ఈ ఆయిల్ అయిదుగురు కూడి విశాఖపట్టణం నుంచి యింకో డిస్ట్రిక్టుకు పోతున్నదా, యింకో ఊరికి పోతున్నదో తెలియదు. అని జరిగివాయి. అని పట్టాము. బొంబాయికి పోతున్నదో, మద్రాసుకు పోతున్నదో తెలియదు. ఇక్కడ ఆయిల్ రాలేదు, షుగర్ రాలేదు అని గ్రామ గ్రామాన ప్రజలు బాధ పడుతున్న విషయం కనుక్కొని డిస్ట్రిక్టువైజ్ కలెక్టరుకు ఆయిల్ అందజేయాలి. వారి సలహాలు తీసుకోవాలి. విజిలెన్స్ ద్వారా, డిస్ట్రిక్టులో ఉండే సివిల్ సప్లయిస్ ఆఫీసరు ద్వారా ప్రతి తాలూకా, గ్రామానికి సప్లయి కావాలని చట్టం తీసుకువస్తున్నాము. ఈ సిస్టమ్‌ను మార్చి క్రొత్త సిస్టమ్‌ను తీసుకువస్తామని వారికి వాయిదా యిస్తున్నాను. ఈ బ్లాక్ మార్కెట్‌ను, యా 6.40 p.m.
హోర్డింగ్‌ను అపాలంటే విజిలెన్స్ పటిష్టంగా ఉండాలి. దీనికి సంబంధించి ప్రభుత్వం వద్ద ఒక ప్రపోజల్ వుంది. దానిని అమలు జరుపడానికి ఇక కోటి రుపాయలు అవుతుందని అంచనా, సంవత్సరానికి రూపాయిం గాను వర్కింగ్ ఇక్కడ తెలపకుంటాను. మేము రెండు కోట్లు ఇస్తున్నాం ఖర్చులేదు ఒక కోటి రుపాయలు విజిలెన్స్‌పై ఖర్చు అయినా ఖర్చులేదు అని మేము చెప్పాము. విజిలెన్స్ గట్టిగా వుంటే యీ బ్లాక్ మార్కెట్, హోర్డింగ్ తగ్గిపోతుంది.

తరువాత, యూ పల్సెస్ 6, 7, - రు.ల చొప్పున పోయినవి. సివిల్ సప్లయ్స్ కార్పొరేషన్ ద్వారా తాండూరు, ఖమ్మం యిలా రెండు సెంటర్స్‌లో ప్రొక్యూర్ చేసి పెట్టాము. అక్కడి ధరకు ఈ పప్పులు ప్రజలకు అందజేయాలని అదే రకంగా, ఎన్నో విషయాలలో కొత్త కొత్త స్కీమ్స్ తీసుకురావాలనే ఉద్దేశం వున్నది. హోటల్ పెర్మిషన్ విషయంలో-సభ్యులు ఎప్పుడూ ఆబోకా హోటల్, సరోవర్ హోటల్‌కు వెళతారు, మైసూర్ కేఫ్, గుల్‌మహల్ హోటల్ వంటివి కూడా వున్నాయి; వాటికి కూడా వెళ్ళిచూడండి. నిన్ననే ఒక మీటింగు పెట్టాము వారికి వార్నింగు ఇచ్చాము. ఒక ఫ్లయింగ్ స్క్వాడ్ ఇవాళ్టి నుంచే స్టార్ట్ చేశాము. వారు ఉదయం నుంచి రాత్రి వరకు హోటల్స్ అన్నీ తిరిగి చూసి, యూ ఫిక్స్ చేసిన పెర్మిషన్ ప్రకారంగా చేస్తున్నారో లేదో చూస్తారు హోటల్స్ వారిని ఇప్పటివరకూ ఎక్కడ అరెస్టు చేయలేదు. ఇక, రేపటి నుంచి మాత్రం హోటల్ వాళ్ళని వదిలేది లేదు. వారు ఫిక్స్ చేసిన పెర్మిషన్ ప్రకారంగా నడవకపోతే ఈ చట్టాన్ని పూర్తిగా అమలుజరుపుతాం. ఈ ఫ్లోర్ నుంచి నేను ఎనౌన్స్ చేస్తున్నాను-ప్రభుత్వం వద్ద వారు సంతకం పెట్టిన ప్రకారం, ఆ పెర్మిషన్‌కు వారు, ఆ పెయిట్‌కు యివ్వాలి. ఆ విధంగా వారు అమలు జరుపకపోతే మా ఫ్లయింగ్ స్క్వాడ్ ద్వారా, విజిలెన్స్ ద్వారా యాక్షన్ తీసుకోవడం జరుగుతుంది. ఒకసారి వారు బ్రేయిక్ చేశారు. పెర్మిషన్ తిరిగి ఫిక్స్ చేశాము. మళ్ళీ వారు సుప్రీం కోర్టుకు వెళ్ళారు. ఎప్పుడయితే మేము మంచి పనులు గట్టిగా చెయ్యాలని అనుకుంటున్నామో అప్పుడు వారు కోర్టుకు వెళ్ళి స్టే ఆర్డరు తీసుకు వస్తున్నారు. అందువలన, చట్టాలలో మార్పు రావాలని నేను యించాక మనవిచేశాను.

అధ్యక్షా, ప్రొక్యూరుమెంటులో కూడా చాలా ఇబ్బందున్నాయి. ఇప్పుడు మన రాష్ట్రంలో పండించిన పంట - పాడి - వేరే రాష్ట్రాలకు వెళ్ళి పోతున్నది. నేను అపోజిషన్ మెంబర్సుకు చెప్పాను - ఇప్పుడు ఫుయిర్ ప్రైస్ షాపులో, కోటా రేషన్ బియ్యం అంతా సప్లయ్ అవుతున్నది. అది అంతా కంట్రోలు రేటుకు దొరకుతున్నది. హైదరాబాద్ పట్టణంలో 50 కిలోల వరకు యిస్తున్నారు. గ్రామాలలో కూడా; క్వింటాల్ కావాలన్నా ఇవ్వమని ఇన్‌స్ట్రక్షన్స్ ఇవ్వడం జరిగింది.

శ్రీ ఎం. వెంకయ్య నాయుడు :—హైదరాబాదులో అమలులో వుంది, గ్రామాలలో ఎక్కడ వుంది ? అ ఇన్‌ఫర్‌మేషన్ సరి కాదు.

శ్రీ బి. వెంకటస్వామి :—ఈ సంవత్సరం ప్రొక్యూర్‌మెంట్ పది అంశాలు చెయ్యాలి అన్నారు. వేరే రాష్ట్రాల నుంచి ఇక్కడకు వచ్చి ఓపెన్‌గా తీసుకు పోతున్నారు. ఆ విధంగా అయిదారు అంశాలు తున్నాం పాడి అయిటు రాష్ట్రాలకు పోతున్నది. మన రాష్ట్రంలో ధరలు పెరిగిపోతున్నాయి. మీరేమైనా సలహా ఇవ్వమని ప్రతిపక్ష సభ్యులను నేను రెండు మూడు సార్లు, డిస్కషన్‌లో, అడిగాను. వారిని కోఆపరేట్ చెయ్యవలసిందిగా కోరుతున్నాను. అలాగే, పైసలకు రూపాయలు పెంచాము, అందుకు కోటి రూపాయలు పోయింది అంటున్నారు, అయితే

ఎక్కువ రేటు పెట్టి కొంటున్నారు కాబట్టి. ఎవరూ ఎఫ్.సి.ఐ వద్దకు, సివిల్ సప్లయ్స్ వద్దకు రావడం లేదు. ఈ సంవత్సరం మన రాష్ట్రంలో ఎంత అవసరమో అంతా కూడా ప్రొక్యూర్ చేస్తామని చెబుతున్నాను, అందుకు ప్రయత్నం చేస్తున్నాం. ఈ విషయాలలో ప్రతి పక్ష సభ్యులను సలహాలు ఇవ్వవలసిందిగా నేను కోరుకున్నాను.

సివిల్ సప్లయ్స్ డిపార్టుమెంటు ఈ విషయాలలో కొన్ని కొత్త స్టెప్స్ తీసుకుని, మార్పులు తీసుకవచ్చి, ప్రజలకు సౌకర్యం కలిగించే ప్రయత్నం చేస్తుంనిమనవిజేస్తున్నాను. కరప్షన్ తగ్గించాలని ప్రయత్నిస్తున్నాం. బ్లాక్ మార్కెట్, హోర్డింగ్‌చేసే వారిని తప్పకుండా కఠినంగా శిక్షించే ప్రయత్నం చేస్తామని నేను సభ్యులకు హామీ యిస్తున్నాను. కోర్టుల సహాయం తీసుకుని వారు తప్పించుకొనడానికి ప్రయత్నిస్తున్నప్పటి, చట్టంలో మార్పుచేసి, వారిపై యాక్షన్ తీసుకుని, ఈ పైరసీని కంట్రోల్ చేస్తామని మనవిజేస్తున్నాను. కట్ మోషన్స్‌ను విత్‌డ్రా చేసుకుని ఈ సివిల్ సప్లయ్స్ డిమాండును ఏకగ్రీవంగా ఆమోదించవలసిందిగా సభ్యులను కోరుతూ నేను ముగిస్తున్నాను.

(శ్రీ) డి. కె. సమరసింహారెడ్డి :— అధ్యక్షా, ప్రజాస్వామ్య వ్యవస్థ పరిరక్షణలో కోర్టులు కూడా ఒక డామినెంట్ రోల్ ప్లే చేస్తాయి. పరీక్షించడానికి కోర్టులను బ్లేమ్ చెయ్యడం సమంజసం కాదు, It indicates some sort of inefficiency from the department. There is collusion between the officials and also some of the Government Pleaders. Steps must be taken to check it. ఈ విషయాన్ని ఆ విధంగా చూడకపోవడం, ఆడలేక మద్దెల ఓడన్నట్లుగా అవుతుంది.

(శ్రీ) జి. వెంకటస్వామి :—ఈ విషయాలు నేను ఓపెన్‌గా చెప్పాను. నేను రేపు పోయినాఫర్వాలేదు. మేము మంచి పని చేస్తున్నప్పుడు మాకు వస్తున్న అడ్డంకుల గురించి చెబుతుంటే సభ్యులకు ఎందుకు కోపం రావాలి.

(శ్రీ) పి. అమ్మిరెడ్డి :—ఈ సంవత్సరం సివిల్ సప్లయిస్ సెంటర్సు ఓపెన్ చెయ్యరని, ఎఫ్. సి. ఐ. ద్వారా కొంటారని అనుకుంటున్నారు. ఈ సెంటర్సు ఓపెన్ చేస్తున్నారో, లేదో చెప్పాలి,

(శ్రీ) సి. వి. శేషారెడ్డి :—హోటల్స్ వారు స్టే తెచ్చారు అన్నారు, అటువంటి హోటల్సుకు కంట్రోల్డ్ కమొడిటీస్ సప్లయ్ చెయ్యడం నిలుపు చేస్తారా ?

(శ్రీ) పూల సుబ్బయ్య :—మంత్రిగారు సలహా ఇవ్వమన్నారు, గ్రామాలలో వుండే ఫెయిర్ ప్రైస్ షాపులకు బియ్యం, చక్కెర, కిరోసిన్, పామొలిన్ ఆయిల్ వగైరాలు సప్లయ్ చేసి, అక్కడ పంపిణీ అఖిలపక్ష కమిటీల ద్వారా చేయిస్తారా ? గ్రామ, తాలూకా, జిల్లా, రాష్ట్ర స్థాయిలలో అఖిలపక్ష కమిటీలను నియమించి వాటిద్వారా యీ పంపిణీ కార్యక్రమం జరిగేటట్లు చూస్తారా ?

(శ్రీ జి. వెంకటస్వామి :—అటోకి నవ్వ తక్కిన చోట్ల అంతా చేశాము.

(శ్రీ ఎం. వెంకటస్వామినాయుడు :—సెమి డ్రై చేయ్యరు వారికి సబ్సిడీ యిచ్చినటుగాని, కన్‌సూమర్‌ను ఉద్దరించడానికి గాను రైస్‌కు గాడా సబ్సిడీ యిచ్చి, హయిన్ కోర్స్ చాగ్గి బిల్ పెట్టి కార్పొరేషన్ వెయ్యకుండా ప్రతిపక్షం నుంచే భరించే ఆలోచన చేస్తారా? తమరు దీని విషయం ఆలోచించకపోతే ఇప్పుడు మనం ఆలోచించినమాని జనాన్ని రక్షించుటారా? ఈ పద్ధతి మద్యాసులో అమలులో వుంది.

6.50 p.m. (శ్రీ జి. వెంకటస్వామి :—మద్యాసు పద్ధతి వ్యత్యాసం 60-70 కోట్లు ఉన్నది చేస్తున్నారు. ఎవరు కూడా ప్రయత్నం చేస్తున్నాము.

(శ్రీ ఎన్. ఎస్. ఎన్. రెడ్డి :—అవినీతి లేదని మంత్రిగారు చెప్పారు. గుమస్తా నుంచి పై వరకు కరప్షను ఉంది హోటల్సువారితో మాట్లాడిన మరునాటి నుంచి ధరలు పెరుగుతున్నాయి వాటిని రికడతారా?

(శ్రీ కె. బి. చెన్న మల్లప్ప : రేటు ఫిక్స్ చేసిన తరువాత హోటల్సులో క్వాలిటీ బాగా తగ్గిపోయింది. దానిని మెరుగు పరుస్తారా?

(శ్రీ కె. వెంకటస్వామయ్య : నాహనో ఎమెర్జెన్సీ మీసుకుని హోటల్సులో రేట్లు కంట్రోల్‌లు చేసాము. కాని క్వాలిటీ పరంగా పడిపోయింది. ఉదాహరణకు కామత్ హోటలు. దానిని కూడా మేము టేక్ చేయాలి

(శ్రీ ఎస్. నారాయణ రెడ్డి : పామాలిన్ నూనె పేరుతో వనస్పతి నూనెతో కలిపి అమ్ముతున్నారు. దానిని ఏం చేస్తారు?

(శ్రీ జి. వెంకటస్వామి : ఫుడ్ ఇన్స్‌పెక్టర్ తీసుకుంటున్నాం. ఎంత తీసుకున్నా పెరుగుతూనే ఉన్నాయి. ఐదు గంటలు ఆయిల్ కింగ్‌ను పట్టిన తరువాత వచ్చే అయిలు కూడా శుభ్రపరచి అమ్ముతున్నారు. ఎట్లా చేయాలో ఆలోచనలో ఉన్నాము. హోటల్సు విషయంలో వెంకటస్వామి ఇడ్లి వెంకటస్వామి దోసె, వెంకటస్వామి బిర్యాని అంటున్నారని అన్నారు. వారికి మంటగా ఉంది. మంటతో ఈ మాట అంటున్నారు. తిట్టలేరు కనుక తిట్టినట్లుగా ఇస్తారు.

Chairman:—Except the Cut Motion No. 120, 160 and 166, the remaining cut motions are not pressed. So I am putting the following three cut motions to vote. The questions is:

To reduce the allotment of Rs. 30,86,66,800 for District Administration by Rs. 100.

భూపాలపల్లిలో (వరంగల్ జిల్లా) అచ్చటి నివాసములు తాలూకా కేంద్రముగా మార్చుమని చెప్పినా కూడా పరిశీలన చేయవందుకు నిరసనగా—

To reduce the allotment of Rs. 6,18,21,000 for Land Revenue Department by Rs. 100.

భూసంస్కరణలను మెండింగ్ ఉంచినందుకు నిరసనగా--

To reduce the allotment of Rs. 3,05,60,200 for Stamps and Registration by Rs. 100.

పెద్దకాగితాల అమ్మకంకు మాత్రమే వున్నకారణం, చిన్నకాగితాలపై ఫీజు మినహాయింపు ఇచ్చి మిగతా వాళ్ళకులకు ఇవ్వని పద్ధతికి నిరసనగా--

The cut motions were negative.

Chairman :—The question is:

That the Government be granted a sum not exceeding Rs. 1,20,84,000 under Demand No XXXIII Administration of Religious Endowments.

That the Government be granted a sum not exceeding Rs. 7,93,07,000 under Demand No. IX-- Excise Administration

That the Government be granted a sum not exceeding Rs. 30,86,66,800 under Demand No. VI— District Administration.

That the Government be granted a sum not exceeding Rs. 6,18,21,000 under Demand No. VII– Land Revenue Department.

That the Government be granted a sum not exceeding Rs. 3,05,60,200 under Demand No. VIII– Stamps and Registration.

That the Government be granted a sum not exceeding Rs. 9,49,92,000 under Demand No. XXX– Relief on Account of Natural Calamities.

That the Government be granted a sum not exceeding Rs. 7,18,78,000 under Demand No. X– Commercial Taxes Administration.

That the Government be granted a sum not exceeding Rs. 22,34,42,300 under Demand No. L– Compensations and Assignments to Local Bodies and Panchayati Raj Institutions,

That the Government be granted a sum not exceeding Rs. 3,51,52,000 under Demand No. XIX Political and other Pensions.

That the Government be granted a sum not exceeding Rs. 5,07,55,000 under Demand No. XXVI Civil Supplies Administration.

The Motions were adopted and the Demands granted.

7-00 p.m The House, now stands adjourned till 8.30 a.m tomorrow, the 26th March, 1981.

(The House, then adjourned till 8.30 a.m. on 26th March, 1981.)